అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

సోమవారం 31-7-2023

సంపుటి : 9 సంచిక : 211 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | www.navatelangana.com | 12 పేజీలు వెల : 6.50

పీఎస్ఎల్‌వీసీ-56 సక్సెస్



వివరాలు 5లో..

మధ్యప్రదేశ్‌లో మరో దారుణం



- సత్నా జిల్లాలో మైనర్‌పై లైంగికదాడి
- నాలుగు రోజుల వ్యవధిలో ఇది రెండో ఘటన



భోపాల్ : బీజేపీ పాలిత మధ్యప్రదేశ్ రాష్ట్రంలో బాలికలు, మహిళలకు భద్రత కరువైంది. సత్నా జిల్లాలోని ఒక గ్రామంలో ఒక బాలిక (17)పై లైంగికదాడి జరిగింది. నిందితుడు (19)ని పోలీసులు అరెస్టు చేశారు. నాలుగు రోజుల క్రితమే ఇక్కడ ...5లో

ఆగని అమానవీయం




- దేశంలో 6,253 మంది మాన్యువల్ స్కావెంజర్లు
- సామాజిక న్యాయ మంత్రిత్వ శాఖ యాప్ ద్వారా గుర్తింపు
- ఈ సంఖ్య సరైనదో.. కాదో.. తెలియదంటున్న మంత్రిత్వ శాఖ
- నేడు మంత్రిత్వ శాఖ సమావేశం

వివరాలు 5లో..

పిల్లల అక్రమ రవాణాలో యూపీ టాప్

- 2, 3 స్థానాల్లో బీహార్, ఆంధ్రప్రదేశ్
- హోటళ్లు, దాబాల్లోనే అత్యధికంగా బాల కార్మికులు




న్యూఢిల్లీ : పిల్లల అక్రమ రవాణాలో బీజేపీ పాలిత ఉత్తర ప్రదేశ్‌లో తొలి స్థానంలో ఉందని ఓ ఎన్జీఓ సంస్థ అధ్యయనంలో వెల్లడైంది. 2, 3 స్థానాల్లో బీహార్, ఆంధ్రప్రదేశ్ ...5లో

శాకాహారులే ఇక్కడ కూర్చోవాలి

- ఐఐటీ బాంబేలో వివక్ష

IIT BOMBAY



ముంబయి : ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ) బొంబాయిలో మాంసాహారులపై వివక్ష వెలుగుచూసింది. క్యాంటీన్‌లో "శాకాహారులు మాత్రమే ఇక్కడ కూర్చోవాలి" అని రాసి వున్న పోస్టర్లను కొందరు విద్యార్థులు ట్విట్టర్‌లో పోస్ట్ చేయడంతో ఈ ఘటన వెలుగు ...11లో

బతుకింతేనా..!

పంచాయతీ కార్మికుల అరణ్య రోదన

క్యాబినెట్, అసెంబ్లీ సమావేశాల వైపు ఆశగా ఎదురుచూపు

- మల్టీపర్పస్ వద్దంటున్న జీపీ కార్మికులు
- కారోబార్లు, బిల్‌కలెక్టర్ల ప్రమోషన్లు కొలిక్కి వచ్చేనా!
- డిమాండ్లు నెరవేర్చే దాకా సమ్మెలోనే అంటూ అల్టిమేటం
- నేడు కలెక్టరేట్ల ఎదుట ధర్నాలు



తెలంగాణ పల్లెలకు గ్రామపంచాయతీ కార్మికులే బ్రాండ్ అంబాసీడర్లు. ఊరి కంపునంతా భరిస్తూ శుద్ధి చేస్తున్నారు. మనఊర్లకు జాతీయ స్థాయిలో గుర్తింపు తెస్తున్నారు. అవార్డులు వచ్చేలా కష్టపడుతున్నారు. చుట్టపోడు చచ్చినా..పండుగొచ్చినా..పబ్బమొచ్చినా ఊరు మొఖం చూసి సెలవులు తీసుకోకుండా శ్రమిస్తున్నారు. ఇంత చేస్తున్నా వాళ్ల కష్టాన్ని పాలకులు గుర్తించడం లేదు. ప్రభుత్వ కాంట్రాక్టు ఉద్యోగులకు పీఆర్సీ కింద 30 శాతం వేతనాలు పెంచిన రాష్ట్ర సర్కారు జీపీ కార్మికులకు మాత్రం వెయ్యి రూపాయల వేతనం పెంచి గొప్పలు చెప్పకుంటున్నది. 90 శాతం నిరక్షరాస్యులు..ఆపై దళితులు అయినందువల్లో ఏమోగానీ వారిని చిన్నచూపే చూస్తున్నది. తమ న్యాయమైన కోర్కెలను నెరవేర్చాలని సమ్మె చేస్తుంటే కక్షపూరితంగా వ్యవహరిస్తున్నది. బెదిరిస్తున్నది. సమ్మెలో భాగంగా సోమవారం కలెక్టరేట్ల ముట్టడికి జేఏసీ పిలుపునిచ్చింది. సరిగ్గా ఇదే సమయంలో క్యాబినెట్ జరుగుతుండటంతో తమ పట్ల రాష్ట్ర సర్కారు సానుకూలంగా స్పందిస్తుందని కొండంత ఆశతో గ్రామపంచాయతీ కార్మికులు ఎదురుచూస్తున్నారు. వారి ఆశల్ని రాష్ట్ర ప్రభుత్వం ఎంత వరకు నెరవేరుస్తుందో చూడాలి.

నవతెలంగాణ బ్యూరో–హైదరాబాద్

రాష్ట్రంలో 12769 గ్రామపంచాయతీ లున్నాయి. అందులో ప్రభుత్వ లెక్కల ప్రకారం 36,500 మంది పంచాయతీ కార్మికులు పనిచేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఒక్కొక్కరికి రూ.8,500 వేతనం ఇస్తున్నది. మేడే సందర్భంగా వెయ్యి రూపాయలు పెంచింది. అయితే, వాస్తవానికి గ్రామాల్లో పంచాయతీ కార్మికుల సంఖ్య 50 వేల వరకు ఉంది. ప్రభుత్వం మాత్రం అధికార లెక్కల ప్రకారమే వేతనాలు ఇస్తున్నది. దీంతో ఆ వేతనాలనే క్షేత్రస్థాయిలోని కార్మికులందరూ పంచుకుంటున్నారు. దీంతో వారికి నెలకు నాలుగైదు వేల రూపాయలకు మించి రావడం లేదు. ఈ అరకొర వేతనాలతో బతకలేకనే పంచాయతీ కార్మికులు ...5లో

వెనుకబడినోళ్లు కాబట్టే..

- గ్రామ పంచాయతీ కార్మికులు, ఉద్యోగుల జేఏసీ చైర్మెన్ పాలడుగు భాస్కర్

పంచాయతీ కార్మికులు వెనుకబడ్డోళ్లు, చదువురానోళ్లు అని రాష్ట్ర సర్కారు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్టు కనిపిస్తున్నది. ఈ ధోరణి సరిగాదు. వెంటనే చర్చలకు పిలిచి సమస్యలను పరిష్కరించాలి. ఇవి ...5లో

పెండింగ్ హామీలపై నజర్

సిద్ధమై రండి : మంత్రులకు సీఎం కేసీఆర్ దిశా నిర్దేశం

- 'ఎన్నికల కోణం'లోనే సమావేశం



నేడు రాష్ట్ర క్యాబినెట్

నవతెలంగాణ బ్యూరో – హైదరాబాద్

శాసనసభకు త్వరలో జరుగనున్న ఎన్నికలల్లో గెలుపే లక్ష్యంగా సీఎం కేసీఆర్ పావులు కదుపుతున్నారు. అందులో భాగంగా సోమవారం పలు కీలక నిర్ణయాలను వెలువరించనున్నారు. అందుకోసమే రాష్ట్ర మంత్రివర్గం ప్రత్యేకంగా భేటీ కానుంది. తెలంగాణ ఏర్పడిన నాటి నుంచి ఇప్పటి వరకూ ప్రజలకు ఇచ్చిన హామీలతోపాటు ఇవ్వని పలు అంశాలను కూడా అమలు చేసి చూపించామంటూ కేసీఆర్ చెబుతూ వస్తున్నారు. తమను ప్రతీ ఎన్నికల్లోనూ ఓటర్లు ఆదరించటానికి ఇదే ప్రధాన కారణమంటూ ఆయన పునరుద్ఘాటిస్తున్నారు. కానీ, వివిధ తరగతులు, పలు వర్గాలకు చేయాల్సిన పనులు ఇంకా మిగిలే ఉన్నాయని ఇటు ప్రతిపక్షాలు, అటు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. వాటిపై ప్రభుత్వం కూడా విమర్శలపాలవుతూ ఉన్నది. ఈ నేపథ్యంలో గతంలో హామీ ఇచ్చి... అమలు కాకుండా పోయిన ముఖ్యమైన, ప్రజలకు అత్యంత అవసరమైన, వారికి తక్షణం లబ్ది చేకూర్చే అంశాలపై దృష్టి సారించాలంటూ సీఎం... మంత్రులను ఆదేశించారు. అలాంటి విషయాలను మంత్రివర్గంలో చర్చించి, తక్షణమే నిర్ణయాలను వెలువరిద్దామంటూ అందుకనుగుణంగా క్యాబినెట్‌కు ప్రిపేరై రావాలంటూ మంత్రులను కేసీఆర్ ఆదేశించినట్టు తెలుస్తోంది.

అధికార వర్గాలు కూడా సోమవారం జరిగే క్యాబినెట్... పక్కా ఎన్నికల కోణంలోనే ...11లో



లింగ సమానత్వం తర్వాతే ఏకత్వం



వ్యక్తిగత చట్టాల మార్పులతోనే యూసీసీ అమలు సాధ్యం

- మణిపూర్‌పై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం
- సీఎం రాజీనామా చేయాలి
- టీఎస్‌యూటీఎఫ్ సమావేశంలో : సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ.రాఘవులు

వివరాలు 11లో..

ఆగస్టు 18న బీఆర్ఎస్ తొలి జాబితా..!

- 75 నుంచి 105 మందితో ఒకేసారి ప్రకటన
- పార్టీ ప్రాధాన్యతలు.. అవసరాలే ముఖ్యం...
- బలాబలాలు, గెలుపోటముల మేరకే సర్దుబాట్లు
- టిక్కెట్లపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు గులాబీ బాస్ స్పష్టత

వివరాలు 11లో..

మణిపూర్ హింస కట్టడిలో విఫలం

బీరేన్ సర్కార్ బాధ్యత వహించాలి

- రాష్ట్రంలో రోజు రోజుకూ క్షీణిస్తున్న పరిస్థితి
- సాధారణ స్థితిని పునరుద్ధరించాలి
- బాధితుల గోస వర్ణనాతీతం
- సహాయక శిబిరాల్లో 'దయనీయమైన' పరిస్థితి
- తెగల మధ్య ఘర్షణలకు తెర దించాలి.. లేకుంటే దేశ భద్రతకు సమస్యలు : మణిపూర్ గవర్నర్ అనుసూయా ఉకీకి ఇండియా కూటమి ఎంపీల వినతి

నవతెలంగాణ–న్యూఢిల్లీ బ్యూరో

మణిపూర్‌లో మే 3న హింస ప్రారంభమైనప్పటి నుంచి దాదాపు మూడు నెలల పాటు పరిస్థితిని నియంత్రించడంలో ప్రభుత్వ యంత్రాంగం పూర్తిగా విఫలమైందని నిస్సందేహంగా నిర్ధారణకు వచ్చామని ప్రతిపక్ష ఎంపీలతో కూడిన ఇండియా కూటమి బృందం స్పష్టం చేసింది. మణిపూర్‌లో తెగల మధ్య ఘర్షణలకు సత్వరమే తెర దించకపోతే, దేశ భద్రతకు సంబంధించిన సమస్యలు ఉత్పన్నమవుతాయని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించింది. అనిశ్చిత, భయం నెలకొన్నాయని, ఈ తీవ్రమైన పరిస్థితిని ఎదుర్కోవటానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎటువంటి బలమైన చర్యలు తీసుకోలేదని విమర్శించింది. రెండు రోజుల పాటు మణిపూర్‌లో పర్యటించి, ఘర్షణల బాధితులను కలుసుకొని, తెలుసుకొన్న విషయాలను ఆదివారం ఇంఫాల్‌లోని రాజ్ భవన్‌లో గవర్నర్ అనుసూయా ఉకీని కలిసి 21 మంది ఎంపీల బృందం నివేదించింది. ఈ సందర్భంగా సంయుక్తంగా మూడు పేజీల వినతిపత్రాన్ని సమర్పించారు. తెగల మధ్య ఘర్షణలతో సాధారణ జన జీవనం అస్తవ్యస్తంగా మారిన ...11లో

పేదలకు ఇండ్లు నిర్మించి ఇవ్వాలి

వర్షాలకు నష్టపోయిన వారిని ఆదుకోవాలి : సీపీఐ(ఎం) నేతలు చెరుపల్లి సీతారాములు, ఎస్. వీరయ్య

- వరంగల్, హన్మకొండ ముంపు ప్రాంతాల్లో సీపీఐ(ఎం) బృందం పర్యటన



నవతెలంగాణ– వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

భారీ వర్షాలతో తీవ్రంగా నష్టపోయిన గుడిసెవాసులకు వెంటనే ఇండ్లను నిర్మించి ఇవ్వాలని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుకుపల్లి సీతారాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం వరంగల్, హన్మకొండ నగరాల్లోని ముంపు ప్రాంతాలను సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్యతో కలిసి చెరుపల్లి సందర్శించారు. హన్మకొండ నగరంలోని గోపాలపురం చెరువు ప్రాంతంలో భారీ వర్షాలకు గుడిసెలు కొట్టుకుపోయి కట్టు బట్టలతో మిగిలిన బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా చెరుపల్లి మాట్లాడుతూ.. తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. గోపాలపురం చెరువు వద్ద పేదలు వేసుకున్న గుడిసెలు భారీ వర్షాలకు కొట్టుకుపోవడంతో పేదలు కట్టుబట్టలతో మిగిలారు. ఎగువ ప్రాంతం నుంచి వచ్చే వరద కాలువను భద్రకాళి చెరువులోకి మళ్లిస్తే గోపాలపురం చెరువుకు నీరు వచ్చే అవకాశం లేదన్నారు. అధికారులు ఈ విషయం తెలిసినా, అలా చేయకుండా వరదను ఇటు మళ్లించడంతో గుడిసెలు కొట్టుకుపోయాయని తెలిపారు. తమ పార్టీ స్థానిక నాయకులు జిల్లా కలెక్టర్‌ను కలిసి సమస్య ...5లో

రేషన్ మ్యుటేషన్స్ కోసం పడిగాపులు..!

కార్డుల్లో పేర్ల నమోదుకు ఆఫీసుల చుట్టూ జనం

- హైదరాబాద్ జిల్లాలోనే 80వేలకుపైగా దరఖాస్తులు..
- నెలనెలా రేషన్ కోటా, సంక్షేమ పథకాలకు దూరమవుతున్న నిరుపేదలు
- తమ చేతిలో ఏమీ లేదంటున్న అధికారులు
- రాష్ట్ర వ్యాప్తంగా ఇదే సమస్య
- ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటేనే అవకాశం



నవతెలంగాణ–సిటీబ్యూరో

హైదరాబాద్ నగరంలోని అడిక్‌మేట్ ప్రాంతానికి చెందిన నగేష్(పేరుమార్చాం) ఓ ప్రయివేటు సంస్థలో పనిచేస్తున్నాడు. ఆయనకు భార్య, ఇద్దరు పిల్లలున్నారు. రేషన్ కార్డులో ఇద్దరు పిల్లల పేర్లను చేర్చాలని పౌరసరఫరాల శాఖ అధికారులను సంప్రదించగా.. వారి సూచన మేరకు మీ–సేవలో దరఖాస్తు చేసుకున్నాడు. కానీ ఆయనకు రెండునర్నేండ్లుగా ఎదురుచూపులే మిగిలాయి. ఇప్పటివరకు రేషన్ కార్డులో వారి పిల్లల పేర్లు నమోదు కాలేదు. వాస్తవానికి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాల లబ్ది పొందాలంటే అతని ఇద్దరు పిల్లల పేర్లు తప్పనిసరిగా ఉండాలి. అలా లేకపోవడంతో ప్రతి నెలా కొడుకుల కోటాకు సంబంధించిన రేషన్ బియ్యం పొందలేకపోతున్నాడు. ఓ సాధారణ ఉద్యోగి పరిస్థితే ఇలావుంటే.. రోజువారి కూలీ పనిచేసుకునే కుటుంబాల పరిస్థితి ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. ఇది ఒక్క నగేష్‌కు ఎదురవుతున్న సమస్యే కాదు. రాష్ట్రంలోని వేలాది మంది సమస్య. అలాగే, ఐదేండ్లలోపు ఉన్న పిల్లల పేర్లు కార్డుల్లో ఎక్కినా రేషన్ బంద్ చేసిన ప్రభుత్వం.. ఆ పిల్లలకు 9 ఏండ్లు వచ్చినా పునరుద్ధరించకపోగా కార్డులో నుంచి పేర్లనే తొలగించింది. ఇదేమని సంబంధిత అధికారులను అడిగితే.. "మేమైతే తీయలేదు.. పేరు ఎలా ...5లో

గురుకులంలో కండ్ల కలకలం..!

వేగంగా విస్తరిస్తున్న బ్యాక్టీరియా

- కంటి సమస్యలతో బాధపడుతున్న పిల్లలు..పెద్దలు
- అత్యధిక కేసులు నమోదు



నవతెలంగాణ– ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి, జైపూర్

మంచిర్యాల జిల్లా జైపూర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో విద్యార్థులు కండ్ల కలకతో బాధపడుతున్నారు. ఈ నెల 24తేదీన తొలుత పది మంది పిల్లలకు కండ్ల కలక వచ్చింది. విద్యార్థులు పక్క పక్కనే కూర్చోవడంతో మూడు రోజుల్లోనే 250మందికి వ్యాపించింది. వెంటనే అప్రమత్తమైన అక్కడి వైద్యాధికారులు పాఠశాలలో మెడికల్ క్యాంపు నిర్వహించి చికిత్స అందించారు. పిల్లలంతా ఒకే దగ్గర ఉండటంతో ఈ వ్యాధి వేగంగా వ్యాప్తి చెందిందని వైద్యులు చెబుతున్నారు. ప్రస్తుతం అనేక చోట్ల ఈ వ్యాధితో పిల్లలే కాకుండా పెద్దలు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

ఈ వ్యాధి సాధారణమైనదే అయినా.. వారం రోజులపాటు బాధితులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోంది. ప్రస్తుతం విద్యాసంస్థల్లోనే కాకుండా ఇతర జన సమూహాలు ఉన్న ప్రాంతాల్లోనూ ఈ బ్యాక్టీరియా వేగంగా వ్యాప్తి చెందడం ఆందోళనకరంగా మారుతోంది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో వందల సంఖ్యలో కేసులు నమోదవుతున్నట్టు తెలుస్తోంది. కంటి గుడ్డు చుట్టూ ఉండే తెల్లని పొర, కంటి రెప్పల వెనుక ఉండే పొరను కంజెక్టైనా అంటారు. కండ్లు తెరిచి ఉండటంతో దుమ్ము, ధూళి, వేడి, చలి, నీటితో ఇన్‌ఫెక్షన్‌తో ఈ వ్యాధి వచ్చే అవకాశం ఉంటుంది. మామూలుగా బ్యాక్టీరియా ద్వారా సంక్రమించిన కండ్ల కలక వారం రోజుల్లో తగ్గిపోతుంది. కండ్ల కలక వచ్చిన వారిలో కండ్లు ఎర్రబారటం, నీరు కారడం, కంటి రెప్పలు వాపు లేదంటే ఉబ్బిపోవడం, నిద్రలో కనురెప్పలు ...5లో

మందుల దందా..!

అడ్డగోలుగా అమ్మకాలు | మెడికల్ షాపుల ఇష్టారాజ్యం

• డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండానే విక్రయాలు • పట్టించుకోని ఔషధ నియంత్రణ అధికారులు..!

నవతెలంగాణ-సిటీబ్యూరో



మీకు తల తిరిగిపోతుందా..? జ్వరం వస్తోందా..? కడుపు నొప్పి, ఒళ్లు నొప్పులతో భరించలేకుండా ఉన్నారా..? నిద్ర పట్టడం లేదా..? వాంతులు, విరేచనాలు అవుతున్నాయా..? అయితే ఏం ఫర్వాలేదు. భయపడాల్సిన అవసరమూ లేదు. డాక్టర్లను కలిసి సమయం వెచ్చించాల్సిన అవసరం అంతకన్నా లేదు. కేవలం విషయం చెబితే చాలు..! మెడికల్ షాపుల్లో అన్ని రకాల మందులను ఇచ్చేస్తారు. ఎన్ని కావాలంటే అన్ని దొరుకుతున్నాయి. డాక్టర్ ప్రిస్క్రిప్షన్ అవసరమే లేదు. ఏ మందులు వేసుకోవాలో..! రోజుకు ఏయే సమయాల్లో ఎన్ని వేసుకోవాలో కూడా వారే చెప్పేస్తున్నారు..!.

హైదరాబాద్, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాల్లో రిటైల్, హోల్‌సేల్ మెడికల్ షాపులు మొత్తం దాదాపు 10వేల వరకు ఉంటాయి. చిన్నా పెద్ద దుకాణాల్లో దాదాపు రూ.3 వేల నుంచి రూ.లక్షల్లో వ్యాపారం జరుగుతూ ఉంటుంది. ప్రతి రోజూ దాదాపుగా రూ.10 కోట్ల వరకు వ్యాపారం జరుగుతుందని అంచనా. రెండు జిల్లాల్లోని చాలా మెడికల్ షాపులు డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండానే మందులు ఇస్తున్నాయి. అది ఉంటేనే మందులు ఇవ్వాలని నిబంధన ఉన్నా.. చాలా చోట్ల అమలు కావడం లేదు. సమస్యను చెబితే చాలు.. మందులు ఇచ్చేస్తున్నారు. డ్రగ్ కంట్రోల్ అధికారులు అప్పుడప్పుడు తనిఖీలు చేయడం, నామమాత్రంగా కేసులు నమోదు చేసి, చేతులు దులిపేసుకోవడం తప్పితే ఈ దందాను శాశ్వతంగా అరికట్టలేకపోతున్నారు.

దగ్గినా.. తుమ్మినా.. అనుమానమే..

అసలే వర్షాకాలం.. తుమ్మినా.. దగ్గినా.. అనుమానమే. దీనికి తోడు డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ లాంటి సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం కూడా ఉంది. దీంతో చిన్నపాటి దగ్గు, జ్వరం లక్షణాలు కనిపించినా హైదరాబాద్ జనం మెడికల్ షాపులకు పరుగులు పెడుతున్నారు. దీన్ని ఆసరాగా చేసుకుంటున్న కొంత మంది దుకాణాదారులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు.

రోగి లేదా కుటుంబీకులు మందులు కావాలి అంటే.. ఎలాంటి ప్రిస్క్రిప్షన్ లేకుండానే మందులు ఇచ్చేస్తున్నారు. కార్డియాలజీ, సైక్రియాట్రి, న్యూరాలజీ, బ్రెయిన్ స్ట్రోక్, డయాబెటిక్, బీపీ, యూరిన్ -ఇన్ఫెక్షన్ వంటి మందులను డాక్టర్ ప్రిస్కిప్షన్ లేకుండా ఇవ్వకూడదు. ఇందులో హైడోస్, లో డోస్ ఉంటాయి. రోగ తీవ్రత, రోగి వయసును బట్టి డాక్టర్లు డోసులను నిర్ణయిస్తారు. ప్రిస్కిప్షన్‌పై డాక్టర్ ఎన్ని మందులు రాశారో.. ఆ మేరకే ఇవ్వాలి. రోగి మరోసారి అడిగితే కూడా ఇవ్వకూడదు. కానీ ఈ నిబంధనలు ఎక్కడా అమలుకు నోచుకోవడం లేదు.

మత్తు పదార్థాలకు అలవాటు పడ్డవారు కొన్ని రకాల సిరప్‌లు వాడుతున్నారు. కోరెక్స్, సెన్సిల్ వంటి ఔషధాలు కొంత మత్తు కలిగిస్తాయి. మాదకద్రవ్యాలు దొరకని సమయంలో వాటికి బానిసైనవారు ఈ సిరప్‌లు వినియోగిస్తూ ఉంటారు. ఈ తరహా సిరప్‌లను డాక్టర్ రాసిస్తేనే రోగికి ఇవ్వాలి. కానీ హైదరాబాద్, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాల్లోని కొన్ని మెడికల్ షాపుల్లో ఎవరు ఎన్ని అడిగితే అన్ని ఇచ్చేస్తున్నారు. నిషేధిత డ్రగ్స్, కాల పరిమితి దాటినా, నకిలీ మందులను సైతం యథేచ్ఛగా అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారు. డాక్టర్ రాసిన ఔషధాలు లేకుంటే మెడికల్ షాపుల్లో వాటికి బదులుగా మరో కంపెనీ మందులను అంటగడుతున్నారు.

డాక్టర్ ప్రిస్క్రిప్షన్ తప్పనిసరి
ఆకుల సంజయ్‌రెడ్డి, ఫార్మకాలజిస్ట్ రాష్ట్ర అధ్యక్షులు, తెలంగాణ ఫార్మా సొసైటీ

డాక్టర్ ప్రిస్కిప్షన్ లేనిదే మెడికల్ షాపుల్లో మందులను విక్రయించరాదు. ఒక వేళ విక్రయిస్తే డ్రగ్స్ అండ్ కాస్మోటిక్ యాక్ట్ 1940, రూల్స్ 1945 ప్రకారం చర్యలు తీసుకోవాలి. నిబంధనలకు విరుద్ధంగా హెచ్, హెచ్1, షెడ్యూల్డ్ ఎక్స్ డ్రగ్స్‌ను అమ్మరాదు. రూల్స్ పాటించని మెడికల్ షాపులపై ఔషధ నియంత్రణ అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలి.

స్పౌజ్ బదిలీలు చేపట్టండి

• విద్యా శాఖ మంత్రికి మహిళా ఉపాధ్యాయుల వినతి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఎస్‌జీటీ, పీఈటీ, భాషా పండితులు, మిగిలిపోయిన స్కూల్ అసిస్టెంట్, మిస్సింగ్ స్పౌజ్ బదిలీలను చేపట్టాలని మహిళా ఉపాధ్యాయిలు కన్నీటి పర్యంతమయ్యారు. హైదరాబాద్‌లోని విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డిని ఆమె నివాసంలో ఆదివారం కలిసి వేడుకున్నారు. జనవరిలో ప్రభుత్వం కేవలం 615 స్కూల్ అసిస్టెంట్ స్పౌజ్ బదిలీలను మాత్రమే చేసిందని, మిగిలిన 1500 ఎస్‌జీడీ, భాషా పండితులు, పీఈటీల స్పౌజ్ బదిలీల విషయాన్ని సీఎం కేసీఆర్ దష్టికి తీసుకెళ్లి సాధ్యమైనంత తొందరగా జరిపించాలని కోరారు. ఇందులో మెజారిటీ బాధితులు మహిళ ఉపాధ్యాయిలే ఉన్నారని, వారు ప్రతిరోజు కుటుంబాన్ని వదిలిపెట్టి వందల కిలోమీటర్లు ప్రయాణం చేస్తూ తీవ్ర శారీరక, మానసిక ఆందోళనకు లోనవుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ సమస్యకు ఆమె సానుకూలంగా స్పందించి సీఎం దష్టికి తీసుకెళ్తానన్నారు.అనంతరం దారుసలాంలోని మజ్లీస్‌పార్టీ కార్యాలయానికి వెళ్లి ఎంపీ అసుదుద్దీన్ ఓవైసీని కలిసి తమ గోడును వెళ్ళబోసుకున్నారు. తాము ప్రతిరోజు నరకయాతన అనుభవిస్తున్నామని, తమ బాధను సీఎంకు తెలియజేయాలని వేడుకున్నారు. దానికి ఆయన తక్షణమే స్పందించి ఆయన సీఎంకు లేఖ రాశారు.

నూతన విద్యావిధానాన్ని రద్దు చేయాల్సిందే

ఆగస్టు 1న ఛలో రాజ్ భవన్ : ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్రకమిటీ పిలుపు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాజ్యాంగ స్ఫూర్తికి భిన్నంగా, పేద వర్గాలకు చదువును దూరం చేసే నూతన జాతీయ విద్యావిధానం-2020ను రద్దు చేయాలని కోరుతూ ఆగస్టు 1న 'ఛలో రాజ్‌భవన్' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర కమిటీ తెలిపింది. ఆదివారం నిర్వహించిన ఎస్‌ఎఫ్‌ఐ ముఖ్య కార్యకర్తల సమావేశంలో రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఆర్ఎల్ మూర్తి, టి.నాగరాజు మాట్లడుతూ దేశంలో రాజ్యాంగ స్ఫూర్తికి భిన్నంగా కేంద్ర ప్రభుత్వం నూతన జాతీయ విద్యావిధానాన్ని తీసుకొచ్చిందని, ఇది ప్రభుత్వ విద్యకు నష్టం చేసి ప్రయివేట్, కార్పొరేట్లకు లాభం చేసేవిధంగా ఉందన్నారు. ప్రాథమిక విద్యారంగంలో డ్రాపౌట్స్ పెంచడంతోపాటు మళ్ళీ వర్ణ, కుల వ్యవస్థ తీసుకుకొచ్చేందుకు కుట్ర చేస్తున్నారని తెలిపారు. పరిశోధన, ఫెలోషిప్ లేకుండా విదేశీ యూనివర్శిటీలే ఈ దేశంలోకి స్వేచ్ఛగా వచ్చే విధానాలను ఈ నూతన విద్యావిధానం పేరుతో అమలు చేయాలని చూస్తున్నారని చెప్పారు. యూజీసీ రద్దు చేసి ప్రయివేట్, ప్రభుత్వ వ్యక్తుల భాగస్వామ్యంతో గవర్నింగ్ బాడీని తీసుకురావడం అంటేనే విద్యను పూర్తిగా ప్రయివేటీకరణ చేయడమేనని పేర్కొన్నారు. ఆరెస్సెస్ ఎజెండా విద్యరంగంలో అమలు చేసేందుకే సిలబస్ మార్పులు తీసుకురావడం, జాతీయోద్యమ వీరుల చరిత్రలు మార్చడం, డార్విన్ సిద్ధాంతాన్ని మార్చడం లాంటివి చేస్తున్నారని వివరించారు. తెలంగాణ రాష్ట్ర విద్యార్థులకు విభజన హామీలను అమలు చేయడం లేదని, ఉన్నత విద్యాసంస్థలను ఇవ్వడం లేదని విమర్శించారు. గిరిజన యూనివర్శిటీనీ కేటాయించడం లేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్నత విద్యను కేంద్ర ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నదని తెలిపారు. రాష్ట్ర యూనివర్శిటీల విద్యార్థులకు ఫెలోషిప్ ఇవ్వడం లేదని, మోడీ వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు బకాయిలు విడుదల చేయలేదని అన్నారు. వీటన్నింటికి నిరసనగా ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో ఆగస్టు 1న ఛలో రాజ్‌భవన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.రజనీకాంత్, హైదరాబాద్ జిల్లా కార్యదర్శి కె.అశోక్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు లెనిన్‌గువేరా, జిల్లా ఉపాధ్యక్షుడు స్టాలిన్ తదితరులు పాల్గొన్నారు.



మోడీ గొప్పలు..మునుగుతున్న బ్యాంకులు

• బ్యాకింగ్ వ్యవస్థ బలపడిందట..మొండి బకాయిలు తగ్గాయని ప్రధాని బుకాయింపు • భిన్నంగా వాస్తవ చిత్రం

ఉపాధి మేళాలో నియామక పత్రాలు పంపిణీ చేసిన సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ తన పాలనలో బ్యాంకింగ్ వ్యవస్థ ఎంత పటిష్టవంతంగా ఉన్నదో వివరించారు. అదే సందర్భంలో గత ప్రభుత్వ హయాంలో ఆ వ్యవస్థలో చోటుచేసుకున్న అవకతవకలను ఎత్తిచూపారు. తన హయాంలో పరిస్థితి మారిందని, ఇప్పుడు చాలా మెరుగుదల కన్పించిందని ఆయన చెప్పుకొచ్చారు. ప్రపంచంలో బ్యాంకింగ్ వ్యవస్థ బలంగా ఉన్న దేశాల సరసన మన దేశం కూడా చేరిందని గొప్పలు చెప్పారు. వాస్తవానికి ప్రభుత్వరంగ బ్యాంకులు నిట్టనిలువున మునిగిపోతున్నాయి.



న్యూఢిల్లీ : బ్యాంకింగ్ వ్యవస్థను బలోపేతం చేసే పేరుతో మోడీ ప్రభుత్వం కొత్త దారులు వెతికిందన్న మాట మాత్రం వాస్తవం. ముఖ్యంగా మొండి బాకీలు తగ్గాయని చెప్పుకోవడానికి పారు బకాయిలను మాఫీ చేయడం మొదలు పెట్టారు. రిజర్వ్‌బ్యాంక్ సమాచారం ప్రకారమే 2022-23 ఆర్థిక సంవత్సరంలో రూ.2.09 లక్షల కోట్ల రుణాలను రద్దు చేశారు. గత తొమ్మిది సంవత్సరాలలో మొత్తం రూ.13.50 లక్షల కోట్ల రుణాలు రద్దయ్యాయి. బాకీలు వసూలయ్యే అవకాశాలు లేనప్పుడే బ్యాంకులు వాటిని మాఫీ చేస్తాయి. బ్యాంకింగ్ వ్యవస్థలో వచ్చిన మరో మార్పు ఏమంటే బ్యాంకులు అందించే ప్రతి సేవకూ రుసుము వసూలు చేయడం. సొమ్మును డిపాజిట్ చేయడం నుంచి విత్‌డ్రా చేసుకోవడం వరకూ అన్ని లావాదేవీల పైనా ఛార్జీలు వడ్డిస్తున్నారు. వీటి ద్వారా వినియోగదారుల నుంచి వేల కోట్ల రూపాయలు దండుకుంటున్నారు. ఖాతాలో కనీస మొత్తం ఉంచని వినియోగదారుల నుండి కూడా కోట్లాది రూపాయలు ముక్కు పిండి మరీ వసూలు చేస్తున్నారు.

2023 మార్చితో అంతమైన ఆర్థిక సంవత్సరంలో బ్యాంకులు రూ.2.09 లక్షల కోట్ల రుణాలు మాఫీ చేశాయి. దీంతో గత ఐదు సంవత్సరాలలో బ్యాంకులు మాఫీ చేసిన రుణాల మొత్తం రూ.10.57 లక్షల కోట్లకు చేరిందని సమాచార హక్కు చట్టం కింద అడిగిన ప్రశ్నకు రిజర్వ్‌బ్యాంక్ సమాధానం చెప్పింది. రుణ మాఫీల కారణంగా మొండి బాకీల మొత్తం గణనీయంగా తగ్గిపోయింది. అంతేకాదు...రుణాల ఎగవేతదారుల సంఖ్యా తగ్గింది. 2018 మార్చితో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో స్థూల పారు బకాయిలు రూ.10.21 లక్షల కోట్లు ఉంటే ఈ సంవత్సరం మార్చి నాటికి అవి రూ.5.55 లక్షల కోట్లకు తగ్గిపోయాయి. మొండి బాకీల రద్దే దీనికి కారణం. రిజర్వ్‌బ్యాంక్ సమాచారం ప్రకారం 2012-13 ఆర్థిక సంవత్సరం నుండి బ్యాంకులు రద్దు చేసిన పారు బకాయిల మొత్తం అక్షరాలా రూ.15,31,453 కోట్లు.

అయితే ఇక్కడ గమనించాల్సిన విషయమేమంటే బకాయిలను రద్దు చేసినప్పటికీ బ్యాంక్ పుస్తకాలలో మాత్రం వాటిని 'ఇప్పటికీ వసూలు కాని రుణాలు'గానే చూపుతున్నారు. గత మూడు సంవత్సరాలలో బ్యాంకులు రూ.5,86,891 కోట్ల రుణాలు మాఫీ చేయగా వాటిలో వసూలైంది కేవలం రూ.1,09,186 కోట్లు మాత్రమే. దీనర్థం రద్దు చేసిన రుణాలలో బ్యాంకులు కేవలం 18.60% మాత్రమే వసూలు చేయగలిగాయి. రద్దు చేసిన వాటితో కలిపి గత మూడు సంవత్సరాలలో బ్యాంకులకు ఎగవేసిన రుణాలు రూ.10.32 లక్షల కోట్లు. 2021 మార్చిలో బ్యాంకులు రద్దు చేసిన రుణాలు రూ.2,02,781 కోట్లు ఉండగా అవి 2022 మార్చి నాటికి రూ.1,74,966 కోట్లకు తగ్గాయి. అయితే 2023 మార్చి నాటికి అవి రూ.2,09,144 కోట్లకు పెరిగాయి. బ్యాంకులు తమ పుస్తకాలలో పారు బకాయిలను తగ్గించుకునేందుకు ఎగవేతదారుల రుణాలను రద్దు చేస్తున్నాయి. రద్దు చేసిన రుణాలలో బ్యాంకులు వసూలు చేసినది చాలా తక్కువ. 2020-21లో రూ.30,104 కోట్లు, 2021-22లో రూ.33,534 కోట్లు, 2022-23లో రూ.45,548 కోట్లు మాత్రమే వసూలు చేశాయి.



ఏదైనా బ్యాంక్ రుణాన్ని రద్దు చేస్తే ఆ మొత్తం బ్యాంక్ ఆస్తుల పుస్తకం నుండి కనుమరుగవుతుంది. బ్యాంక్ నుండి రుణం తీసుకున్న వ్యక్తి దానిని తిరిగి చెల్లించడంలో విఫలమైనప్పుడు లేదా రుణ వసూలుకు చాలా తక్కువ అవకాశం ఉన్నప్పుడు రుణాలు రద్దవుతాయి. రుణాలు రద్దు చేసిన తర్వాత కూడా వాటిని వసూలు చేసుకునేందుకు బ్యాంకులు ప్రయత్నాలు కొనసాగిస్తూనే ఉంటాయి. ఇందుకోసం అనేక మార్గాలు అవలంబిస్తాయి. రుణంలో అసలు లేదా వడ్డీని 90 రోజులలో చెల్లించలేకపోతే అది పారు బకాయి అవుతుంది. సంవత్సరాలుగా రుణాలను మాఫీ చేస్తున్నప్పటికీ ఎగవేతదారుల పేర్లను బ్యాంకులు కానీ, రిజర్వ్‌బ్యాంక్ కానీ వెల్లడించడం లేదు. ఎస్‌బీఐకి సంబంధించి 2022-23లో రుణాల రద్దు కారణంగా పారు బకాయిలు రూ.24,061 కోట్లు తగ్గాయి. అదే పంజాబ్ నేషనల్ బ్యాంక్‌లో రూ.16,578 కోట్లు, యూనియన్ బ్యాంక్‌లో రూ.19,175 కోట్లు, సెంట్రల్ బ్యాంక్‌లో రూ.10,258 కోట్లు, బ్యాంక్ ఆఫ్ బరోడాలో రూ.17,998 కోట్ల మేర పారు బకాయిలు తగ్గాయి.

బ్యాలన్స్ షీట్‌ను ఎప్పటికప్పుడు 'క్లీన్'గా ఉంచడం కోసం బ్యాంకులు పారు బకాయిలను రద్దు చేస్తూనే ఉంటాయి. ఒకవేళ రద్దు చేసిన పారు బకాయిలు వసూలైతే ఆ మొత్తాన్ని మళ్లీ లాభనష్టాల ఖాతాలో చేరుస్తారు. ఆర్‌బీఐ సమాచారం ప్రకారం గడచిన మూడు సంవత్సరాలలో ప్రభుత్వ రంగ బ్యాంకులు రూ.3,66,380 కోట్ల రుణాలను అంటే 62.45% రుణాలను రద్దు చేశాయి. రుణాల వసూలు ప్రక్రియకు చాలా కాలం పడుతుంది. ఎందుకంటే ఎక్కువగా ఉద్దేశపూర్వకంగా ఎగవేసిన వారి రుణాలనే రద్దు చేస్తారు. వీరి కార్యకలాపాలలో ఎలాంటి పారదర్శకత, విధానము ఉండవు.

మణిపూర్ మంటలకు కారణం ఆర్ఎస్ఎస్ భావజాలమే

- మళ్లీ మనువాదాన్ని తెచ్చే దుష్ట ఆలోచన
- వైరుధ్యాలను విద్వేషాలుగా మారుస్తున్న బీజేపీ : సామాజిక కార్యకర్త దేవి



సహజ వనరులను కార్పొరేట్లకు అప్పగించే కుట్ర

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మణిపూర్‌లో చెలరేగిన ఘర్షణలకు సంఘ్ పరివార్ భావజాలమే కారణమని సామాజిక కార్యకర్త దేవి విమర్శించారు. కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) రాష్ట్ర అధ్యక్షులు జాన్‌వెస్లీ అధ్యక్షతన ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మణిపూర్ మంటలకు కారకులెవరు? అనే అంశంపై నిర్వహించిన సదస్సులో ఆమె మాట్లాడారు. మనువాదాన్ని మళ్లీ తేవాలనే దుష్ట ఆలోచనతో ఆర్ఎస్ఎస్ మణిపూర్‌లో ఘర్షణలను రెచ్చగొట్టిందని విమర్శించారు. మణిపూర్‌లోని సహజ వనరులను కార్పొరేట్లకు, ముఖ్యంగా ఆదానీకి అప్పగిస్తానని మోడీ ఇచ్చిన మాట నిలబెట్టుకునేందుకు ఈ ఘర్షణలను ప్రేరేపించారని తెలిపారు. ఇందుకు అడ్డుగా ఉండి మణిపూర్ భూహక్కులకు రక్షణ కల్పిస్తున్న రాజ్యాంగాన్ని సవరించేందుకు కుకీలపై, మైతీలను ఎగదోశారని వివరించారు. బీజేపీ రాజకీయ ప్రయోజనాల కోసం ఆయా రాష్ట్రాల్లో ఉన్న ప్రజల మధ్య వైరుధ్యాలను విద్వేషాలుగా మార్చుకుంటున్నదని ఆగ్రహం వ్యక్తంచేశారు.

1949లో అక్కడి వారి హక్కులను పరిరక్షిస్తామనీ, భూమి, సహజ వనరుల దోపిడీకి అవకాశం లేకుండా ప్రత్యేక చట్టం ద్వారా రక్షణ కల్పిస్తామని హామీతో మణిపూర్ రాష్ట్రం దేశంలో విలీనం అయిన విషయాన్ని గుర్తుచేశారు. మణిపూర్ ఘర్షణలు ఆకస్మికంగా జరిగినవి కావనీ, అంతకు ముందే కుకీల ప్రయోజనాలు కాపాడే హిల్లేరియా కమిటీకి చైర్మెన్‌గా అక్కడి సీఎంను నియమించారని తెలిపారు. మైతీలను ఎస్టీల్లో చేరిస్తే తమ భూమి పోతుందనే భయం కుకీల్లో పెరిగిందని తెలిపారు. దీంతో కుకీ విద్యార్థులు పెద్ద ఎత్తున ర్యాలీ తీశారని గుర్తుచేశారు. అదే సమయంలో బీజేపీ మైతీ మహిళాపై కుకీలు లైంగిక దాడి చేశారనే ప్రచారాన్ని మైతీల్లో వ్యాప్తి చేసి రెచ్చగొట్టి పెద్ద ఎత్తున ఘర్షణలకు కారణమైందని తెలిపారు. ఈ ఘర్షణలకు ముందు అక్కడ కుకీలకు చెందిన డీజీపీతో సహా పలువురిని ప్రాధాన్యత లేని పోస్టుల్లోకి బదిలీ చేశారని చెప్పారు.

ముస్లీంలపైకి హిందువులను రెచ్చగొడుతూ ఆరుసార్లు అధికారం కైవసం చేసుకున్న గుజరాత్ తరహాలో మణిపూర్‌లో బీజేపీ ప్రయత్నిస్తున్నదని జాన్‌వెస్లీ విమర్శించారు. ఆ కుట్రలకు 200 మంది చంపబడ్డారనీ, నాలుగైదు వేల మందికి తీవ్ర గాయాలయ్యాయనీ, 60 వేల మంది శిబిరాల్లో తలదాచుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి మతఘర్షణలు దేశమంతా వ్యాప్తి చేసేందుకు బీజేపీ ప్రయత్నిస్తున్నదని విమర్శించారు. తెలంగాణ సాయుధ పోరాటాన్ని హిందూ-ముస్లీం ఘర్షణగా ప్రజల్లోకి తప్పుడు సమాచారం తీసుకెళ్లేందుకు రజాకార్ ఫైల్స్ సినిమా తీస్తున్నారని వివరించారు. కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్‌బాబు మాట్లాడుతూ, మణిపూర్‌లో బీజేపీ కుట్రలపై జిల్లాల వారీగా సదస్సులు నిర్వహించనున్నట్టు తెలిపారు.

మణీపూర్‌లో కుకీలందరు క్రైస్తవులు, మైతీలందరూ హిందువులనే తప్పుడు ప్రచారం చేయడాన్ని ఖండించారు. తక్షణం మణిపూర్ ముఖ్యమంత్రి బీరెన్ సింగ్ రాజీనామా చేయాలనీ, అక్కడ రాష్ట్రపతి పాలన విధించాలనీ, సైన్యాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సదస్సులో టీపీఎస్‌కే రాష్ట్ర కార్యదర్శి జి రాములు ప్రసంగించారు. కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు నాగార్జున, ఎం కురుమయ్య, ఆరూరి కుమార్, ఎం.ప్రకాష్ కరత్, రాష్ట్ర సహాయ కార్యదర్శి డి.రాధాకష్ణ, టి.సురేష్, కోట గోపి, దుర్గం దినకర్, డి. రామ్మూర్తి, సోమారపు రవి, రాష్ట్ర కమిటీ సభ్యులు కే కావ్య శ్రీ, కోడిరెక్క రాధిక, బి.లలిత, పి.పరశు రాములు, గుర్రం దేవేందర్, ఓ.సాంబయ్య, పి.అశోక్, ఎస్.బాలపీరు, టి.దేవదానం బి.బాలకిషన్, హైదరాబాద్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు ఎం దశరథ్, బి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

మోకాళ్లపై నిలబడి.. చెవిలో పువ్వులతో నిరసన

- కొనసాగిన గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె
- సమ్మెకు దూదిమెట్ల బాలరాజ్ సంఘీభావం



నవతెలంగాణ- విలేకరులు

గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె 25వ రోజు ఆదివారం కొనసాగింది. వారికి పలువురు సంఘీభావం తెలిపి అండగా నిలిచారు. యాదాద్రిభువనగిరి జిల్లా వలిగొండ మండలంలో జీపీ కార్మికులు మోకాళ్లపై నిలబడి నిరసన తెలిపారు. తుర్కపల్లి మండలంలో సమ్మెకు తెలంగాణ రాష్ట్ర గొర్రెలు, మేకల అభివృద్ధి సంస్థ చైర్మెన్ దూదిమెట్ల బాలరాజుయాదవ్ సంఘీభావం తెలిపారు. నల్లగొండ జిల్లాలోని తిప్పర్తి మండలంలో దున్నపోతుకు వినతిపత్రం అందజేసి నిరసన తెలిపారు. నాంపల్లిలో జీపీ కార్మికుల సమ్మెకు మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సంఘీభావం తెలిపారు. కాంగ్రెస్ నాయకులు సంఘీభావం తెలిపి కార్మికులకు మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేశారు. నార్కట్‌పల్లిలో కార్మికులు గుండు గీయించుకుని నిరసన తెలిపారు.

ఉమ్మడి రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా 25వ రోజు పంచాయతీ కార్మికుల సమ్మె కొనసాగింది. మంచాల మండల కేంద్రంలో కార్మికులు చెవిలో పువ్వులు పెట్టుకుని నిరసన తెలిపారు. వికారాబాద్ జిల్లా తాండూర్‌లో ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. మహబూబ్‌నగర్ జిల్లా భూత్పూర్ మండల కేంద్రంలో గ్రామపంచాయతీ సమ్మె శిబిరాన్ని గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘాల జేఏసీ చైర్మెన్ నల్లవెల్లి కురుమూర్తి, ఐద్వా జిల్లా నాయకులు వి.పద్మ సందర్శించి మద్దతు తెలిపారు. అనంతరం వంటావార్పు కార్యక్రమం నిర్వహించారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో కార్మికులు ఆకులు తింటూ నిరసన తెలిపారు.

శ్రీ చైతన్య కళాశాలల వ్యవస్థాపకులు బీఎస్‌రావు సంతాప సభ

- పాల్గొన్న మంత్రులు కేటీఆర్, తలసాని, ఇతర పార్టీల నేతలు



నవతెలంగాణ-గండిపేట్

శ్రీ చైతన్య విద్యాసంస్థల వ్యవస్థాపకులు డాక్టర్ బీఎస్‌రావు సంతాప సభను రంగారెడ్డి జిల్లా నార్సింగిలో ఆదివారం నిర్వహించారు. నార్సింగ్‌లోని హోం కన్వెన్షన్ ఫంక్షన్ హాల్‌లో ఈ కార్యక్రమం జరిగింది. మంత్రులు కేటీఆర్, తలసాని శ్రీనివాస్, ఎమ్మెల్సీ కవిత, తెలంగాణ జన సమితి అధ్యక్షులు కోదండరామ్, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, ఇతర ప్రముఖులు హాజరై బీఎస్‌రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఎమ్మెల్యేలు ప్రకాష్‌గౌడ్, మాగంటి గోపీనాథ్, ఎమ్మెల్సీలు, వివిధ పార్టీల నాయకులు, ఇతర ప్రముఖులు, శ్రీ చైతన్య కళాశాలల నిర్వాహకులు పాల్గొన్నారు.

విద్యుత్ సబ్సిడీలతో 72.41 లక్షల మందికి లబ్ది

- 27.48 లక్షల వ్యవసాయ కనెక్షన్లకు ఉచిత విద్యుత్
- ఐ అండ్ పీఆర్ ప్రకటన

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న విద్యుత్ సబ్సిడీల వల్ల 72.41 లక్షల మంది వినియోగదారులకు లబ్ది చేకూరుతున్నదని సమాచార, పౌర సంబంధాల శాఖ వెల్లడించింది. ముఖ్యమంత్రి కే చంద్రశేఖరరావు మార్గనిర్దేశంలో తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్‌రంగం వెలుగులు జిమ్ముతున్నదని పేర్కొన్నారు. స్వరాష్ట్రం వచ్చాక ఇప్పటి వరకు గృహ, వ్యవసాయ రంగాలకు రూ.50 వేల కోట్లకు పైగా సబ్సిడీలు ఇచ్చినట్లు తెలిపారు. 27.48 లక్షల వ్యవసాయ కనెక్షన్లకు నాణ్యమైన ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నదని వివరించారు. రాష్ట్రం ఏర్పడిన అతి కొద్ది కాలంలోనే విద్యుత్ కోతలను అధిగమించి అన్ని రంగాలకు నిరంతర నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తున్న రాష్ట్రంగా తెలంగాణ ఆవిర్భవించిందనీ, దీనికి ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు దార్శనికతే ప్రధాన కారణమని తెలిపారు. విద్యుత్ ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధించేందుకు అమలు చేస్తున్న ప్రణాళికలు సత్ఫలితాలు ఇస్తున్నాయన్నారు. 2014 లో 7,778 మెగావాట్ల విద్యుత్ ఉత్పాదక సామర్థ్యాన్ని, 2023 నాటికి 18567 మెగావాట్లకు పెంచగలిగారని చెప్పారు. ఉత్పత్తి, సరఫరా వ్యవస్థలను బలోపేతం చేసేందుకు తొమ్మిదేండ్లలో రాష్ట్ర ప్రభుత్వం రూ.97,321 కోట్లను ఖర్చు చేసిందని తెలిపారు. రాష్ట్రంలో అల్పాదాయ, బడుగు, బలహీనవర్గాలకు విద్యుత్ చార్జీలను ప్రభుత్వమే భరిస్తుందనీ, నెలకు 0-50 యూనిట్స్ విద్యుత్ వినియోగించే గృహ వినియోగదారులు 35 లక్షల 61 వేల 809 కుటుంబాలు ఉన్నాయని పేర్కొన్నారు. నెలకు 101 యూనిట్స్ లోపు విద్యుత్ వాడుతున్న షెడ్యూల్ కులాల వినియోగదారులు 1 లక్ష 25 వేల 433మంది ఉండగా, షెడ్యూల్డ్ తెగల వినియోగదారులు 2 లక్షల 95 వేల 114 మంది ప్రభుత్వ నిర్ణయంతో లబ్దిపొందుతున్నారని తెలిపారు.

నెలకు 250 యూనిట్ల లోపు విద్యుత్ వాడుతున్న 6,494 మంది పౌల్ట్రీ ఫార్మ్ దారులు, 32,654 హెయిర్ కటింగ్ సెలూన్‌ల నిర్వాహకులు, 65,806 లాండ్రీ షాపుల వారు, 56 దోభీ ఘాట్స్ లబ్దిదారులు విద్యుత్ సబ్సిడీ ప్రయోజనం పొందుతున్నారన్నారు. వీరితో పాటు 5,011 పవర్‌లూమ్‌లకు, 39 స్పిన్నింగ్ మిల్స్‌కు సబ్సిడీపై ప్రభుత్వం విద్యుత్ సరఫరా చేస్తున్నదని వివరించారు. ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీ విద్యుత్‌తో ఆర్థిక వ్యవస్థకు జవసత్వాలు లభించాయని అభిప్రాయం వ్యక్తం చేశారు.

రైతు సమస్యలపై దశలవారీగా ఆందోళనలు

- ఆగస్టు మొదటివారంలో ఎంపీలకు వినతిపత్రాలు
- వచ్చేనెల 9,10 తేదీల్లో నిరవధిక ధర్నాలు
- నవంబర్‌లో ఉమ్మడి జిల్లాల వారీగా బస్సుయాత్రలు : ఎస్‌కేఎం పిలుపు



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

కేంద్ర ప్రభుత్వం రైతాంగానికి రాతపూర్వకంగా ఇచ్చిన హామీల అమలు కోసం దశల వారీగా ఆందోళనలు నిర్వహించాలని సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కేఎం) పిలుపునిచ్చింది. ఆగస్టు మొదటివారంలో ఎంపీలకు వినతిపత్రాలు సమర్పించాలని కోరింది. వచ్చేనెల 9,10 తేదీల్లో నిరవధిక ధర్నాలు నిర్వహించాలని పేర్కొంది. నవంబర్‌లో ఉమ్మడి జిల్లాల వారీగా బస్సుయాత్రలు చేపట్టాలని నిర్ణయించినట్టు తెలిపింది. ప్రజాసంఘాలతో కలిసి రైతాంగ హక్కుల కోసం ఉద్యమించనున్నట్టు పేర్కొంది. అక్టోబర్ 26,27,28 తేదీల్లో ఢిల్లీలో మహాపడావ్‌లో పాల్గొలని పిలుపునిచ్చింది. ఆదివారం హైదరాబాద్ విద్యానగర్‌లోని మార్క్స్‌భవన్‌లో ఎస్‌కేఎం రాష్ట్ర కన్వీనర్లు టి. సాగర్, పశ్యపద్మ, వి.ప్రభాకర్, మండల వెంకన్న, మామిడాల బిక్షపతి, జక్కుల వెంకటయ్య, బి. ప్రసాద్ తదితరులు విలేకర్లతో మాట్లాడారు.

రైతుల సమస్యలను పరిష్కరించకపోతే, వచ్చే ఎన్నికల్లో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు పూనుకుంటామని హెచ్చరించారు. కనీస మద్దతు ధరల చట్టం చేయాలని డిమాండ్ చేశారు. విద్యుత్ సవరణ బిల్లుని ఉపసంహరించాలని కోరారు. ఏకకాలంలో రైతుమాఫీ చేయాలనీ, రైతులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. రైతులకు అనుకూలంగా ఫసల్ బీమా పథకాన్ని సవరించాలని కేంద్రాన్ని కోరారు. రాష్ట్రంలో అర్హులైన పోడు రైతులందరికీ పట్టాలు ఇవ్వాలనీ, కౌలు రైతులను గుర్తించి, వారికి రుణార్హత కార్డులు అందేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పభుత్వాన్ని డిమాండ్ చేశారు. రుణభారంతోనే రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

అందుకే రుణవిమోచన చట్టాన్ని ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. ధరణి పోర్టల్‌లోని లోపాలను సవరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఎస్‌కేఎం సదస్సులో రైతు, వ్యవసాయ, స్వచ్ఛంద సంస్థలు కూడా భాగస్వాములు కావాలన్నారన్నారు. ఉత్తరాఖండ్, పంజాబ్, హర్యానా తదితర రాష్ట్రాల్లో కమిటీల నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. రైతు ఉద్యమ సందర్భంగా ప్రధాని మోడీ ఇచ్చిన హామీలన్నీ అమలయ్యే వరకు ఎస్‌కేఎం పెద్ద ఎత్తున పోరాడుతుంన్నదని హెచ్చరించారు.

శాంతించిన గోదావరి

- భద్రాచలం ఏజెన్సీలో తగ్గుముఖం
- ఊపిరి పీల్చుకున్న ఏజెన్సీ వాసులు
- పునరావాస కేంద్రాల్లోనే వరద బాధితులు
- రాకపోకలు పునరుద్ధరణ



నవతెలంగాణ - భద్రాచలం

ఉరుకులు, పరుగులతో ఏజెన్సీ వాసులను తీవ్ర భయభ్రాంతులకు గురిచేసిన గోదారమ్మ ఎట్టకేలకు శాంతించింది. శనివారం అర్ధరాత్రి నుంచి గోదావరి తగ్గుముఖం పట్టింది. భద్రాచలం వద్ద 53 అడుగులు దాటి గోదావరి ప్రవహించడంతో అధికారులు మూడో ప్రమాద హెచ్చరికను జారీ చేసిన విషయం విదితమే. 56 అడుగుల పైగా గోదావరి ప్రవహించింది. కానీ ఆదివారం ఉదయం 9 గంటలకు 54.70 అడుగులు ఉన్న గోదావరి, మధ్యాహ్నం ఒంటిగంటకు 53.10, 6 గంటలకు 50.90 అడుగులకు చేరి రాత్రి 7 గంటలకు 54.40 అడుగులకు తగ్గింది. భద్రాచలం, దుమ్ముగూడెం, చర్ల మండలాల్లో పలు ప్రధాన రహదారులపైకి చేరిన వరద నీరు తొలగడంతో ఆదివారం మధ్యాహ్నం నుంచి రాకపోకలకు వీలు కలిగింది. వరద బాధితులు పునరావాస కేంద్రాల్లోనే తలదాచుకుంటున్నారు.

పూర్తిస్థాయిలో గోదావరి తగ్గుముఖం పట్టే వరకు, పరిశుభ్రత చర్యలు చేపట్టే అంతవరకు ముంపు ప్రభావిత గ్రామాల ప్రజలు పునరావాస కేంద్రాల్లోనే ఉండాలని అధికారులు సూచించారు. పూర్తిస్థాయిలో గోదావరి తగ్గుముఖం పట్టిన అనంతరం ఎవరెవరి ఇండ్లు ముంపుకు గురయ్యాయో, పంట నష్టంపై అధికారులు సర్వే జరిపి త్వరలోనే అంచనాలు వేయనున్నారు.

బూర్గంపాడు మండలం సారపాక ఐటీసీలో పునరావాస కేంద్రాన్ని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు సందర్శించి బాధితుల సమస్యలు తెలుసుకున్నారు. బూర్గంపాడు జెడ్పీటీసీ మధ్యాహ్న భోజన సౌకర్యం కల్పించారు. గోదావరి ముంపు ప్రాంతాల్లో పలు స్వచ్ఛంద సంస్థలు బాధితులకు నిత్యావసర సరకుల పంపిణీ చేశాయి. భద్రాచలం, బూర్గంపాడు మండలంలోని పలు గ్రామాలకు రోడ్లపై వరద నీరు తగ్గడంతో రాకపోకలు కొనసాగిస్తున్నారు. మున్నేరు ముంపు ప్రాంతాలైన ఖమ్మం నగరంలోని మోతీనగర్, దంసలాపురం, అగ్రహారం, బొక్కల గడ్డ, ఖమ్మం రూరల్ మండలం జలగంనగర్, పెద్ద తండాలో పట్టణానికి చెందిన పల్లా కిరణ్‌కుమార్ నిత్యావసరాలు, దుస్తులు పంపిణీ చేశారు. అశ్వాపురం మండలంలోని ముంపు ప్రాంతాల్లో టీపీసీసీ సభ్యులు పోలేబోయిన శ్రీవాణి పర్యటించారు.

వరద బాధితులను ఆదుకోవాలి

- కుటుంబానికి 50కేజీల బియ్యం ఇవ్వాలి
- రూ. 10వేలు ఆర్థిక సాయం చేయాలి : తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

వరద బాధితులను ఆదుకోవాలనీ, వారికి పునరావాస కార్యక్రమాలను తక్షణం చేపట్టాలని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం (టీఏజీఎస్) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మిడియం బాబురావు, పూసం సచిన్ ఆదివారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పంట నష్టపోయిన రైతాంగానికి ఎకరాకు రూ.50వేలు సాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. మారుమూల గ్రామాల మధ్య తెగిన రోడ్లను, కరెంట్ సౌకర్యాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. నిరాశ్రయులైన వారందరికి కుటుంబానికి 50 కేజీల బియ్యం, రూ.10వేలు ఆర్థిక సాయం తక్షణం అందించాలని విజ్ఞప్తి చేశారు.

పంటలు నష్టపోయిన, రైతాంగానికి ఎకరాకు రూ.50వేలు ఆర్థిక సాయం అందించాలని కోరారు. వానలకు తడిసి కూలి పోయిన ఇండ్ల స్థానంలో డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.

మంత్రివర్గ సమావేశంపై ఆశలు

- ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి : టీఎస్ఆర్టీసీ జేఏసీ విజ్ఞప్తి

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ఆర్టీసీ కార్మికుల సమస్యలపై చర్చించి, నిర్ణయం తీసుకుంటామని ముఖ్యమంత్రి కార్యాలయం చేసిన ప్రకటనను స్వాగతిస్తున్నట్టు టీఎస్ఆర్టీసీ కార్మిక సంఘాల జేఏసీ ప్రకటించింది. ఈ మేరకు వివిధ పత్రికల్లో వార్తలు వచ్చాయనీ, ప్రభుత్వం కార్మికుల ఆశలు వమ్ముకాకుండా జీతభత్యాలు, ఉద్యోగ భద్రత, బాండ్ల డబ్బులు తదితర సమస్యల పరిష్కారానికి నిర్ణయం తీసుకోవాలని ముఖ్యమంత్రికీ, మంత్రివర్గ సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నట్టు జేఏసీ చైర్మెన్ కే రాజిరెడ్డి, కన్వీనర్ వీఎస్ రావు, కో కన్వీనర్ కత్తుల యాదయ్య తెలిపారు. ఈ మేరకు తమ డిమాండ్లను వివరిస్తూ సోమవారంనాడొక పత్రికా ప్రకటన విడుదల చేశారు.

ఇవీ డిమాండ్లు...

1. ఆర్టీసీలో వెల్ఫేర్ బోర్డులను రద్దు చేసి, కార్మిక సంఘాలను అనుమతించాలి.
2. హైకోర్టు ఆదేశాల ప్రకారం గుర్తింపు సంఘం ఎన్నికలు వెంటనే జరపాలి.
3. ఆర్టీసీ కార్మికులకు రావల్సిన 2017, 2021 వేతన సవరణలు ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా అమలు చేయాలి.
4. డ్రైవర్, కండక్టర్లకు సంపూర్ణ ఉద్యోగ భద్రత కల్పించాలి.
5. ప్రజా రవాణా వ్యవస్థను కాపాడాలి. ఆర్టీసీ అప్పులను ఈక్విటీగా మార్చాలి. రాష్ట్ర బడ్జెట్‌లో 2 శాతం నిధులు కేటాయించి, వాటిని విడుదల చేయాలి.
6. సంస్థకు రావల్సిన రాయితీల డబ్బులు ఏనెలకు ఆ నెలే ఇవ్వాలి.
7. హైకోర్టు ఆదేశాల ప్రకారం ఆర్టీసీ యాజమాన్యం సీసీఎస్‌కు ఇవ్వాల్సిన డబ్బులు చెల్లించాలి.
8. కార్మికులపై పనిభారాలు, పని ఒత్తిడి తగ్గించాలి. కొత్త బస్సులు కొనాలి. కొత్త నియామకాలు చేపట్టాలి.
9. టూరిస్ట్ పర్మిట్ తీసుకుని స్టేజీ క్యారేజ్‌గా తిప్పుతున్న అక్రమ రవాణాను అరికట్టాలి. వైట్ నెంబర్ ప్లేట్ కార్ల అక్రమ రవాణాను అరికట్టాలి
11. రెండు డీఏలను అరియర్స్‌తో అమలు చేయాలి. 136 నెలల డిఏ అరియర్స్ చెల్లించాలి.
12. చనిపోయిన ఉద్యోగుల పిల్లలకు, మెడికల్ అన్ ఫిట్ అయిన వారి కుటుంబ సభ్యుల పిల్లలకు రెగ్యులర్ ప్రాతిపాదికన ఉద్యోగాలు ఇవ్వాలి.
13. రిటైర్ అయిన వారికి చెల్లించాల్సిన డబ్బులు వెంటనే చెల్లించాలి.

16 శాతం ఐఆర్‌నే ఫిట్ మెంట్‌గా ఇస్తామనీ, లేదా అదనంగా కొంత కలిపి ఇస్తామంటూ లీకులు ఇవ్వడాన్ని ఆర్టీసీ జేఏసీ ఖండిస్తుందని తెలిపారు. ఇప్పటికే 80 నెలల నుండి నిరీక్షిస్తున్న ఆర్టీసి కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా జీతాలు పెంచాలని విజ్ఞప్తి చేశారు.

మణిపూర్ ఘటనలపై నిరసన

- క్రైస్తవుల శాంతి ర్యాలీలు
- సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో దిష్టిబొమ్మ దహనం



నవతెలంగాణ- విలేకరులు

మణిపూర్ రాష్ట్రంలో దారుణ ఘటనలు, క్రైస్తవులపై దాడులపై రాష్ట్ర వ్యాప్తంగా ఆదివారం నిరసన కార్యక్రమాలు జరిగాయి. క్రిస్టియన్లు ర్యాలీలు తీశారు. ఆ రాష్ట్రంలో శాంతిని పరిరక్షించాలని, మారణకాండను అరికట్టాలని కోరారు.

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని మేడ్చల్ పట్టణంలో క్రైస్తవులు నిర్వహించిన శాంతి పరిరక్షణ ర్యాలీలో ప్రజాశాంతి పార్టీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కేఏ పాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మణిపూర్ రాష్ట్రంలో శాంతిని పరిరక్షించాలని కోరారు. దేశానికి ప్రధాని మోడీ క్షమాపణలు చెప్పి రాజీనామా చేయాలని, ఆ రాష్ట్ర డీజీపీని సస్పెండ్ చేయాలని కోరారు. మణిపూర్ ఘటనలను సుమోటోగా తీసుకొని విచారణ చేపట్టాలని కోరుతూ భారత ప్రధాన న్యాయమూర్తికి లేఖ రాసినట్టు చెప్పారు.

మణిపూర్‌లో జరిగే మారణకాండను అరికట్టి, ప్రజల మధ్య నెలకొన్న మతాల పోరును నిలువరించి శాంతిని నెలకొల్పాలని హైదరాబాద్ ఎల్బీనగర్ క్రిస్టియన్ ఫాస్టర్ల ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ కేవీయన్ జాకబ్ మాట్లాడుతూ.. వెంటనే రాష్ట్రపతి జోక్యం చేసుకొని మణిపూర్ మంటలను ఆర్పడానికి కృషి చేయాలని కోరారు.

సూర్యాపేట జిల్లాలోని గరిడేపల్లిలో సీపీఐ(ఎం), సీపీఐ ఆధ్వర్యంలో జాతీయ రహదారిపై నిరసన వ్యక్తం చేశారు. చివ్వెంల మండలంలో మన్నా చర్చి ఫాస్టర్ శ్యామూల్ ఆధ్వర్యంలో శాంతిర్యాలీ నిర్వహించారు. యాదాద్రిభువనగిరి జిల్లా సంస్థాన్‌నారాయణపురం మండలంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ప్రధాని మోడీ దిష్టిబొమ్మ దహనం చేసి.. రాస్తారోకో నిర్వహించారు. మణిపూర్ అల్లర్లకు వ్యతిరేకంగా సంగారెడ్డిలో సేవ్ మణిపూర్ నినాదంతో వేలాది మంది క్రిష్టియన్ల శాంతి ర్యాలీ తీశారు

నేడు రాష్ట్రానికి కేంద్ర బృందం

- వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటన : కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

వరద నష్టాన్ని అంచనా వేయడానికి సోమవారం రాష్ట్రంలో కేంద్ర అధికారుల బృందం పర్యటించనున్నదని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ అధికారుల బృందంలో వ్యవసాయ, ఆర్థిక, జలశక్తి, విద్యుత్, రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖల అధికారులు, స్పేస్ డిపార్ట్‌మెంట్‌కు చెందిన నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ అధికారులు ఉంటారని తెలిపారు. ఆ బృందానికి నేషనల్ డిజాస్టర్ మేనేజ్ మెంట్ అథారిటీ (NDMA) సలహాదారులు కునాల్ సత్యార్థి నాయకత్వం వహిస్తారని పేర్కొన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ఈ బృందం పర్యటించి జరిగిన నష్టాన్ని అంచనావేయడంతోపాటుగా.. రాష్ట్ర ప్రభుత్వం అందించనున్న వివరాలను కూడా జతపరుస్తూ కేంద్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పించనున్నది.

మాజీ మంత్రి నారాయణపై పోలీసులకు ఫిర్యాదు

- తనను వేధిస్తున్నారని తమ్ముడి భార్య ఆరోపణ

నవతెలంగాణ- మియాపూర్



ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి నారాయణపై ఆయన తమ్ముడి భార్య ప్రియాపొంగుళూరు ఆదివారం హైదరాబాద్ రాయదుర్గం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కుటుంబ సభ్యులు కొన్నేండ్ల నుంచి తనను మానసికంగా,శారీరకంగా వేధిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ముఖ్యంగా బావ నారాయణ తనను మానసికంగా హింసిస్తూ. శారీరకంగా వాడుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. తనకు న్యాయం చేయాలని ఫిర్యాదు చేసినట్టు ఆమె మీడియాకు తెలిపారు. ఇదిలా ఉంటే, ఈ విషయంపై కొద్ది రోజులుగా సోషల్ మీడియాలో చర్చ జరుగుతోంది. ప్రియా పొంగుళూరు తనకు జరిగిన అన్యాయంపై సోషల్ మీడియాలో పోస్టు చేయగా. దాన్ని ఆ మె భర్త ఖండిస్తూ పోస్టు చేశాడు. ఈ క్రమంలో ఆమె రాయదుర్గం పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేయడం చర్చనీయాంశంగా మారింది.

విమానాశ్రయంలో 1.329 కిలోల బంగారం పట్టివేత

- బంగారం విలువ రూ.81.6 లక్షలు

నవతెలంగాణ-శంషాబాద్



అక్రమంగా తరలిస్తున్న బంగారాన్ని శంషాబాద్ ఆర్‌జీఐ ఎయిర్‌పోర్టులో ఆదివారం హైదరాబాద్ కస్టమ్స్ అధికారులు పట్టుకున్నారు. కస్టమ్స్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. ఓ ప్రయాణికుడు చెన్నయ్ నుంచి హైదరాబాద్‌కు వస్తున్నాడు. అయితే, విమానం అంతకు ముందు అబుదాబి నుంచి చెన్నయ్‌కి ప్రయాణించింది. ఆ సమయంలో వెనుక టాయిలెట్‌లోని వాష్ బేసిన్ కింద ప్రయాణికుడు బంగారం పేస్ట్ దాచాడు. కస్టమ్స్ సుంకం చెల్లింపును ఎగవేసి ఎయిర్‌పోర్ట్ నుంచి రహస్యంగా బంగారం పేస్ట్‌ను రవాణా చేయడానికి ప్రయత్నించాడు. విశ్వసనీయ సమాచారం మేరకు అధికారులు అతన్ని తనిఖీ చేశారు. ప్యాంట్ పాకెట్లలో దాచిన 1329 గ్రాముల బంగారం పేస్ట్‌ను స్వాధీనం చేసుకున్నారు.దీని విలువ రూ. 81.6 లక్షలు ఉంటుంది. ప్రయాణికుడిని కస్టమ్స్ చట్టం 1962 కింద అరెస్టు చేశారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఆర్టీసీ కార్మికుల సమస్యలపై క్యాబినెట్ నిర్ణయం తీసుకోవాలి

- టీఎస్ఆర్టీసీ జేఏసీ డిమాండ్

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ముఖ్యమంత్రి కేసీఆర్ అధ్యక్షతన జరిగే రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారంపై నిర్ణయం తీసుకోవాలని టీఎస్ఆర్టీసీ కార్మిక సంఘాల జేఏసీ డిమాండ్ చేసింది. ఈ మేరకు జేఏసీ చైర్మెన్ ఈ అశ్వత్థామరెడ్డి, కన్వీనర్ కే హన్మంతు ముదిరాజ్ ఆదివారంనాడొక పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఆర్టీసీ కార్మికులకు రావల్సిన రెండు వేతన సవరణలు, పెండింగ్ బకాయిలు ఇవ్వాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం పదేండ్లుగా ఆర్టీసీ కార్మికులకు అనేక హామీలు ఇచ్చిందనీ, కానీ ఏ ఒక్కటీ నెరవేర్చలేదన్నారు. చట్ట వ్యతిరేక డ్యూటీలతో కార్మికులు ఆర్థికంగా, శారీరకంగా, మానసికంగా మనోవేదనకు గురై ప్రాణాలు కోల్పోతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. సంస్థలో కార్మిక సంఘాల కార్యకలాపాలను అనుమతించి, గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలని కోరారు. సీసీఎస్ బకాయిలు చెల్లించాలని విజ్ఞప్తి చేశారు.

ఆఖరి కావ్యం....

బుల్లెట్
బట్టలు తొడుగుకుంటుందా
శూలం
చీరలు చుట్టుకుంటుందా

ఇప్పుడు నువ్వు వివస్త్రగా ఊరేగించిన
నేను అంతే

మందుపాతరనై
నీ మదోన్మాదాన్ని
కూకటివేళ్ళతో సహా పెకలిస్తాను
నిప్పులు చిమ్మే ఈటెనై
నీ రాజ్యాధికార కోరికను
తునాతునకలు చేసేస్తాను

అనుకుంటున్నావ్ కానీ
నువ్వు ఊరేగించినది
నా నగ్న దేహాలనని
అవి పూర్తిగా
నీ కుళ్లు కుతంత్రాల గుర్తులు
భ్రమ పడుతున్నావ్ కానీ
నువ్వు చిత్రించి పంచిపెట్టింది
నా వివశత్వాలని
అవి మీ పైశాచికత్వపు ఆనవాళ్ళు

గో టు హెల్
పురుషుడా గో టు హెల్
మీరు విధించిన
సిగ్గూ మానాల చట్రం చుట్టూ తిరగలేక
ఏక పక్ష నీతీ న్యాయాల
ఈలల్ని భరించలేక
తరాలుగా అలసిపోయాం

కమ్ ఆన్
మగువా కమ్ ఆన్
చరిత్ర నిండా నింపబడ్డ
మానవమానాల బరిలో నలిగి
మతోన్మాద కూపపు శాపంగా మిగిలి
ఇంకెన్నాళ్ళని ఏడుస్తూ కూర్చుందాం

పిచ్చోడి చేతిలో రాయిలా
ఇప్పుడు మన శీలం
దోచుకోబడుతోంది
ఆడుకోబడుతోంది
ఎరగా వాడుకోబడుతోంది

మూర్ఖుల మదిలోని ఆలోచనలా
ఇప్పుడు మన దేహం
అధికార వాంఛలకు
అడ్డగోలు పాలకులకు
నియంతృత్వ పోకడలకు
నిలయమౌతోంది
ఊరేగింపులు
ఊరడింపులు మధ్యన నలిగున్న
మన అంతరాత్మలకైన గాయాన్ని
ఇక రేగనీయవద్దు
స్వ పర కాష్టాల కాల్చివేతలతో
ఛిద్రమైన దేహాలకు
ఆలోచనల చితిని అంటించకండి

జాగో మహిళా జాగో
మన దింగంబర ఊరేగింపు
మనకో మేలుకొలుపు
ఈ స్వతంత్ర భారతాన
జరిగిన వస్త్రాపహరణ
ఇంటింటి పాంచాలుల శపథానికి
ఒక పూనిక
కూలబోతున్న
దుష్ట దైత్య పాలనకు
తుది సూచిక....

- సుధా మురళి

నవతెలంగాణ దర్వాజ 4
సోమవారం 31-7-2023 ‖ హైదరాబాద్

మారాల్సింది మనమే తల్లులారా!

యుగాలు మారినా
తరాలు మారినా
మానవ మృగాలు మారలేదు

రాజ్యాలు మారినా
ప్రభుత్వాలు మారినా
పాలకుడి హింస మారలేదు

నాగరికతలు మారినా
సంస్కృతులు మారినా
నగ్న హృదయాల
ఊరేగింపులు మారలేదు

అమ్మతనంపై చెలరేగే
రాక్షసత్వం మారలేదు



అవనిపై ఆధిపత్యం మారలేదు

ఆత్మరక్షణ ఆయుధాలుగా
పోరాట ఫిరంగుల్లా
మారాల్సింది మనమే తల్లులారా!

(మణిపూర్ మహిళా ఉదంతం సాక్షిగా)

- విశ్వ జంపాల, 7793968907

దేశాన్ని బతికించుకుందాం

రాలిన ఆకు మీద
దగ్గరగా ఒత్తిల్లుకొని
తలవంచి మొలకెత్తే
చిరు మొలకలం
మూరెడు నీడ
జానెడు కడుపు
తీరని బతుకులాటలో
పండు రాలుతున్నం
అడవుల్లో లోయలో
పర్వతాలో సముద్రాలో
ప్రమాదాలకు ప్రాణం ఫణం చేసి
గిరిగిసుకున్నోళ్లం
ప్రజలం సార్ ప్రజలం
నాటి
నిండు సభను దాటి
నేడు
వలువలొలిచారు సార్
వలువలొలిచారు
వీళ్ళనేమనాలి ?
బజార్లు తిప్పారు సార్
బజార్లు తిప్పారు
అమ్మలు గుర్తు రావాలి కదా సార్ !
అక్క చెల్లెల్లు గుర్తు రావాలి కదా సార్ !
కారే నెత్తుటి బొట్టులో
పోయే శ్వాస చలినెగళ్ళలో
తనను తాను చూసుకోవాలి కదా సార్
మా ప్రాణం !
యాత్ర నార్యంతైనా
మననం కావాలి కదా సార్ !
గార్గి మైత్రేయి
మహామహుల దేశంలో
సామాన్యులం
మన దాకా వచ్చినాంక
నమ్మకమెట్లా కుదరాలే సార్ !
రాచరికం వద్దనుకున్నాం
నియంతృత్వం కాదనుకున్నాం
రాజ్యాంగం రాసుకున్నాం
ప్రజాస్వామ్యం కోరుకున్నాం
అంతా ఉట్టిదే అయితే
దేశం ఒక అబద్ధం !
పాలన ఒక వంచన !
బతికించుకుందాం సార్
మనం బతికించుకుందాం
దేశాన్ని బతికించుకుందాం.

- బెల్లంకొండ సంపత్ కుమార్
9908519151

Uniform human code

కాలీ కాలని పచ్చిక మైదానంలో
అక్కడక్కడా అగుపించే
పచ్చని గరిక దేహాల్లా..
ఊరేగిన మానాలు భంగమై,
గుండెలు పగిలి ప్రాణం మిగిలిన
మనుషుల భవిష్యత్తు స్వప్నానికి
ఓ వాగ్దానం చేద్దాము

తెగిపడున్న చేతులు, కాళ్ల
తడికలకెక్కిన శరణు కోరని తలలు
బురదలో కూరుకుపోయిన
అవయవాలు ఎవరివని ఆలోచించకు
ఏదొక దేహానికి అతికించి అంటుకట్టు
ఏకరీతి రక్త ప్రవాహం జరుగుతుంది
ముఖం, బాహువులు, తొడలు,
పాదాల ఆధారిత పుట్టుకలు రద్దై
ఏకరీతి రక్తాన ఏకమయ్యే
మనిషి సంగమాన
జాతి రహిత, వర్గ రహిత,
కుల రహిత, మత రహిత
కొత్త మనిషి మొలుస్తాడు
ఓ నవ మానవాళి తీగను అల్లుతాడు

వాడు కొమ్మల్ని విస్తరిస్తాడు ఏకరీతిన
రెమ్మల్ని అంకురిస్తాడు ఏకరీతిన
నీడనిస్తాడు ఏకరీతిన
కాస్తాడు ఏకరీతిన
పూస్తాడు ఏకరీతిన
హత్తుకుంటాడు ఏకరీతిన

Need uniform human code
ఓ ఏకరీతి మానవ సమూహాన్ని
కూడదీసుకుందాము రండి

జరిగిన జీవన విధ్వంసం నుండి
ఓ ప్రయోజనాన్ని ఆశిస్తున్న ఆశావాదిని

- వెంకటేష్ పువ్వాడ, 7204709732

రాజ్యాంగ నైతికతను వాగ్దానం చేస్తున్న 'హరిప్రియ' కవిత్వం

తెలంగాణ తెలుగు మాగాణం. తెలుగు భాషా సాహిత్యాల అవిర్భానికి తల్లి వేరు. 'అచ్చ తెనుగు కబ్బమునకు,' దేశీయ కళా సంపదలకు పెట్టిన పేరు. వీరోచితమైన ఈ మట్టిబడిలో అపురూపమైన సాంస్కృతిక చైతన్యం జీవనదిలా పచ్చపచ్చగా ప్రవహిస్తుంటుంది. ప్రభావశీలమైన ఎన్నో ప్రజా పోరాటాలు పురుడు పోసుకున్న ఈ సమర క్షేత్రంలో నవచేతనా భరితమైన జీవన గీత నింగి చెవులు మారుమోగేలా నిరంతరం ప్రతిధ్వనిస్తుంటుంది. జాతిని మేలుకొలిపే బతుకు పాటల కడలి ఈ నేలపై నిత్యం పోటెత్తుతుంది. అందువల్లనే ఇక్కడ గడ్డిపోచ కూడా కృపాణమై గర్జిస్తుంది. ఇచట పుట్టిన చిగురు కొమ్మైనా చేవతో స్ఫూర్తి పరిమళాలను ప్రసరిస్తుంది.

- డా కోయి కోటేశ్వరరావు, 9440480274

తెలంగాణలో ఆంధ్ర కవులు పూజ్యము అన్న ముడుంబ రాఘవాచార్యుల దురహంకారాన్ని ఖండిస్తూ, గోలకొండ కవుల సంచికను ప్రకటించి తెలంగాణ సాహిత్య ప్రతాపాన్ని సురవరం ప్రపంచానికి చాటి చెప్పారు. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ నేపథ్యంలో, అనంతర కాలంలో తెలంగాణ గొప్ప సాహిత్య, సాంస్కృతిక చైతన్యం నవ నవోన్మేషంగా వెల్లివిరుస్తుంది. ఈ సాంస్కృతిక సామ్రాజ్యంలో పెద్దలతో పాటూ పిన్నలూ మేము సైతం అంటూ కవన కదనరంగంలో కలం దువ్వుతున్నారు. సాంఘిక ఉద్యమాల ప్రేరణ, సామాజిక మాధ్యమాల ప్రభావం, గురువుల ప్రోత్సాహంతో అభిరుచి కలిగిన విద్యార్థులు సృజన రంగం వైపు చూపు సారిస్తున్నారు. 'చిన్నారి పొన్నారి చిరుత కూకటి నాడే' విద్యార్థులు చిరుపొత్తాలను వెలువరించి, సుప్రసిద్ధ కవి పండితుల మన్ననలందుకుంటున్నారు.

భారతదేశంలోనే ఒక ప్రతిష్టాత్మకమైన విద్యాసంస్థగా, విశిష్ట సాహిత్య, సాంస్కృతిక, కళా కేంద్రంగా కూడా విరాజిల్లుతున్న ప్రభుత్వ సిటీ కళాశాల (హైదరాబాద్) విద్యార్థులు మంచి కవిత్వం రాస్తూ, పుస్తకాలు వెలువరిస్తున్నారు. 1948లోనే ఈ కళాశాలలో అధ్యాపకులు 'తెలుగు సాహితీ సమితి' స్థాపించి ప్రతి సంవత్సరం అనేక సాహిత్య కార్యక్రమాలను నిర్వహించారు. ఆచార్య ఖండవల్లి లక్ష్మీనిరంజనం, ఆచార్య బిరుదురాజు రామరాజు, చెలమచెర్ల రంగాచార్యులు, ఆచార్య జి.వి. సుబ్రహ్మణ్యం వంటి ఉద్దండ కవి పండితులు, సిటీ కళాశాలలో కొంతకాలం తెలుగు అధ్యాపకులుగా విధులు నిర్వహించి విద్యార్థుల్లో సాహిత్య చైతన్యాన్ని కలిగించారు. తెలుగు, ఉర్దు, హిందీ, కన్నడ, మరాఠి, ఆంగ్లం వంటి బహుముఖీన భాషా, సాహిత్య సంస్కృతులకు సిటీ కళాశాల ఆలవాలంగా నిలిచింది. ఆరు భాషలకు సంబంధించిన విద్యార్థుల రచనలతో ఆ రోజుల్లో కళాశాల వార్షిక సంచిక వెలువడటం అరుదైన విషయం. ఒకప్పుడు ఈ కళాశాలలో విద్యనభ్యసించిన కాళోజీ నారాయణ రావు, డా.పరుచూరి గోపాలకృష్ణ, జె కె భారవి, ఆచార్య యస్.వి. సత్యనారాయణ, డా. బైరెడ్డి కృష్ణారెడ్డి, మందలపర్తి కిశోర్ తదితరులు రచయితలుగా, విమర్శకులుగా ప్రఖ్యాతిగాంచారు. మఖ్దూమ్ మొహియుద్దీన్ వంటి గొప్ప ప్రజా కవి కవితా గానంతో సిటీ కళాశాల తరగతి గదులు ఎరుపెక్కాయి. డా. వెలిచాల కొండలరావు, పరిమళా సోమేశ్వర్, యాకూబ్, శ్రీకాంత్, కోయి కోటేశ్వరరావు లాంటి కవులు, రచయితలు కళాశాలలో పాఠాలు బోధిస్తూనే విద్యార్థుల్లో ఎప్పటికప్పుడు సృజనోత్తేజాన్ని కలిగించారు. నాలుగేళ్ల క్రితం శ్రీనిధి (డిగ్రీ మొదటి సవత్సరంలోనే) 'రాలిన చుక్కలు' అనే కవితా సంపుటిని వెలువరించింది.




చిన్నపట్ల హరిప్రియ సంగారెడ్డి జిల్లా జోగిపేట సమీపంలోని కేరూర్ గ్రామంలో శ్రీలత, విఠల్ గౌడ్ దంపతులకు జన్మించింది. బాల్యం నుండే హరిప్రియ జ్ఞాన పిపాస, సృజన జిజ్ఞాస కలిగిన విద్యార్థిని. ప్రస్తుతం ప్రభుత్వ సిటీ కళాశాలలో బి.కామ్ తృతీయ సంవత్సరం చదువుతుంది. ఒకవైపు చదువుల్లో రాణిస్తూనే, మరొక వైపు సాహిత్య, సాంస్కృతిక, రంగాల్లో మెరుగైన ప్రతిభ కనబరుస్తూ, మునుముందుకు సాగిపోతుంది. గత రెండు ఏండ్లలో సిటీ కళాశాల తెలుగుశాఖ నిర్వహించిన అంతర్జాతీయ, జాతీయ భాషా, సాహిత్య సదస్సుల్లో, కార్యశాలల్లో, కవి సమ్మేళనాల్లో హరిప్రియ క్రియాశీలకంగా పాల్గొనటమే కాకుండా, ఈ కార్యక్రమాల ప్రేరణతో కర్తృత్వానికి పుటం పెట్టుకొని, తన గుండెల్లో వెల్లువెత్తుతున్న భావవాహినికి అక్షర రూపం ఇస్తూ 'తొలి ఉషస్సు' పేరుతో కవితా సంపుటి తీసుకువచ్చింది. సాధారణంగా ఈ తరం విద్యార్థులు రాసే కవిత్వంలో ఆత్మాశ్రయ ధోరణి ఎక్కువ కనిపిస్తుంది. చాలామంది విద్యార్థులు ఊహా ప్రేయసి వలపుల వానల్లో తలమునకలుగా తడిసిపోతూ ప్రణయైక భావంతో కవిత్వం రాస్తుంటారు. ఇలాంటి శైలి ఒకింత హరిప్రియ కవిత్వంలో లేకపోలేదు. అయితే ఇక్కడే హరిప్రియ ఆగిపోలేదు. ప్రధానంగా కుటుంబ సంబంధాల ఔన్నత్యం, మానవ సంబంధాల ఆవశ్యకత బాల్యానుభూతుల నెనరు, ఈనాటి స్త్రీల అస్తిత్వ వేదన, పరువు హత్యల హింస, దేశభక్తి భావన, పర్యావరణ స్పృహ తదితర అంశాలను హరిప్రియ సరళ సుందరంగా కవిత్వీకరించింది. అమ్మ, నాన్న, గురువు ఈ త్రిమూర్తులను నుండి అంది పుచ్చుకున్న మౌలిక సంస్కారాన్ని, విశ్వజనీనమైన వారి అనుబంధాన్ని, ఉమ్మడి కుటుంబంలో పరిమళించే ఆత్మీయతల మాధుర్యాన్ని సముచితంగా హరిప్రియ అక్షర బద్ధం చేసింది.



"కూర్మిని వాగ్దానంచేసే కుటుంబ అనుబంధం / విశ్వజనీన గమనానికి విలువైన ఇంధనం" అంటూ వసుధైక కుటుంబ విశిష్టతను తన కవిత్వంలో ఆవిష్కరించింది. సర్వేంద్రియాల్లో ప్రధానమైన నేత్రాలను హరిప్రియ సరికొత్త చూపుతో దర్శించింది. **"పెదవి దాటని మాటలెన్నింటినో / బయటపెట్టే మాధ్యమాలు / గుండె లోతుల్లో దాచుకున్న ప్రేమని/ పరిమళించే సంకేతాలు/ ఎడతీరని బాధను కడతేర్చే క్రమంలో/ కన్నీటి వర్షపు జల్లులు కురిపించే విశాల మేఘాలు"** అంటూ నిశితమైన భావ గరిమతో నాయనాలను ప్రతిభావంతంగా అభివర్ణించింది.

గత రెండు సంవత్సరాల్లో సిటీ కళాశాల తెలుగుశాఖ నిర్వహించిన అంతర్జాతీయ, జాతీయ భాషా, సాహిత్య సదస్సుల్లో, కార్యశాలల్లో, కవి సమ్మేళనాల్లో హరిప్రియ క్రియాశీలకంగా పాల్గొనటమే కాకుండా, ఈ కార్యక్రమాల ప్రేరణతో కర్తృత్వానికి పుటం పెట్టుకొని, తన గుండెల్లో వెల్లువెత్తుతున్న భావవాహినికి అక్షర రూపం ఇస్తూ 'తొలి ఉషస్సు' పేరుతో కవితా సంపుటి తీసుకు వచ్చింది.



"చితి మంటలపై చిరునవ్వు కురిపించే శాంతి స్వరూపం నీవు సేవలో కన్న తల్లివై/, వైద్యశాలకు మూలస్తంభమై/ సర్వ రోగాలను బాగు చేసే ప్రేమ ఔషధం నీవు" అంటూ 'నర్సు త్యాగనిరతి'ని కవిత్వంలో ఉన్నతీకరించింది. రోగార్తుల గుండెల్లో ప్రేమ వర్షం కురిపించే నర్సు సేవా నిరతిని 'శ్వేత పావురం' అనే కవితలో ఆర్ద్రంగా కొనియాడింది **"ఆకు పచ్చని చీర కట్టుకున్న నిండు ముత్తైదువ నా దేశం/ నీలి రంగు సెలయేరై పరుగులు తీసే పసిపాప నా దేశం"** అంటూ ఉదాత్తంగా మాతృదేశాన్ని కీర్తించింది.

"ఒక విప్లవం నా దేశం/ ఒక వీరత్వం నా దేశం/ ఒక సాహసం నా దేశం" అంటూ జాతీయోద్యమ కవిలా దేశ చారిత్రక వైభవాన్ని వర్ణిస్తూనే, దేశంలో జరుగుతున్న అవాంఛనీయ ధోరణులను కూడా సునిశితంగా విమర్శించింది.

"నా దేశ కీర్తికి తల మీద కిరీటం నేను/ బహుళ సంస్కృతులను దేవించే మాహామాత నేను/ ప్రపంచంలోనే అతి పెద్ద రాజనీతి సారం నేను/ దేశ ప్రజల భుజాలపైనున్న కర్తవ్యం నేను/ రాజ్యాంగ నైతికతను తెలుసుకొని/ కుల మతాలను మరచి/ మానవత్వాన్ని గెలిపించండి' దేశ పౌరులందరికీ శిరోధార్యమైన దేశ రాజ్యాంగమే సంభాషిస్తున్నట్లు సాగిన కవితతో రాజ్యాంగ నైతికతను కాపాడాలని హరిప్రియ పిలుపునిస్తుంది. ఈ పిలుపు దిశగా తమ కార్యాచరణను మలుచుకున్న వారే నిజమైన దేశ భక్తులని సమున్నత ఎరుకతో హరిప్రియ నిర్దేశిస్తుంది. హరిప్రియ కవిత్వం రాజ్యాంగ నైతికతను వాగ్దానం చేస్తుంది. ఈ 'తొలి ఉషస్సు' సంపుటిలో 'నేను పిలవని అతిథి' అనే కవిత హరిప్రియ కవన గరిమకు తార్కాణంగా నిలుస్తుంది. **"పిలవకుండానే ప్రతి నెలా వచ్చి పలకరిస్తావు /వచ్చే రాగానే నన్ను మలిన పరుస్తావు/ నాకు జీవం పోసే ప్రాణానికి నువ్వే మూలం / నీ తొలి పరిచయం నన్ను నాకు అమ్మాయిగా గుర్తు చేస్తే/ నీ నుండి నాకు దొరికిన విరామం నన్ను అమ్మను చేస్తుంది'** ప్రతి నెలలో స్త్రీ అనుభవించే సహజ సిద్ధమైన శారీరక బాధను, మానసికమైన మౌన వేదనను ఆర్ద్రంగా అభివ్యక్తీక రించడంతో పాటు ఆ, వేదనా విరామంలో నుండి మాతృత్వం పురుడు పోసుకుంటుందనే తాత్విక భావనను హరిప్రియ అద్భుతమైన కవితగా మలిచింది. హరిప్రియ కవిత్వంలో వస్తు వైవిధ్యం ఉంది. కవితా రూపం పట్ల హరిప్రియ మరింత శ్రద్ధ పెట్టాల్సిన అవసరమెంతైనా ఉంది. హరిప్రియ తెలుగులోనే కాదు ఆంగ్లంలో కూడా కవిత్వం రాస్తుంది. ఇప్పుడిప్పుడే కథలు కూడా రాస్తుంది. ప్రభుత్వ సిటీ కళాశాల శతాబ్ది ఉత్సవాలు జరుపుకుంటున్న శుభ సందర్భంలో ఈ విద్యా మాహా వృక్షం నీడలో కవయిత్రిగా మారిన హరిప్రియ కవితా సంపుటిని' శ్రీమతి సుశీలా నారాయణ రెడ్డి ట్రస్ట్ వారు ప్రచురించడం హరిప్రియ అదృష్టం.

"నా తరుణ కావ్యలతికలా నాడు పైకి
ప్రాక లేక దిక్కులు సూడ, నీ కరాలు
సాచి లేత రేకులకు కెంజాయ లద్ది
మించు పందిళ్ల పైకి పాకించినావు" అని సి. నారాయణ రెడ్డి తనకు దాశరథి ఇచ్చిన ప్రోత్సాహాన్ని కృతజ్ఞతాపూర్వకంగా స్మరించుకున్నారు. మళ్లీ ఈ రకమైన గొప్ప ప్రోత్సాహాన్ని సుశీల నారాయణ రెడ్డి ట్రస్టు కొత్త తరం సాహితీవేత్తలకు అందిస్తూ వ్యయ ప్రయాసలకోర్చి వారి తొలి పుస్తకాలను ముద్రించటం ఎంతో అభినందనీయం. నవయువ రచయిత్రుల్లో చిగురిస్తున్న భావ లతలకు ఈ ట్రస్టు చలువ పందిళ్ళు వేస్తుంది. 'తొలి ఉషస్సు' తో సమకాలీన సాహిత్యంలోకి అడుగు పెడుతున్న హరిప్రియకు శుభ స్వాగతం. అభినందనలు.

నా దేశంలో...



మానవత్వం చచ్చిపోయింది
విలువలకు వలువలు విప్పిన విషనాగులు
నా దేశ గౌరవాన్ని నడిరోడ్డులో
నగ్నంగా ఊరేగిస్తూ
దేవతలు నడయాడే చోటుని
పట్టపగలే నట్టనడి వీధుల్లో
కామంధుల చెరలో నా దేశం నలిగిపోతోంది
ఇక్కడ ఇలాంటి సంఘటనలు
నిత్యం బహుజనులపై జరగడం పరిపాటే
కళ్ళుండీ చూడలేని ఏలికలున్నంత కాలం
కింది వాడెప్పుడు గాయ పడుతుండాలి
ఉన్నతులకేదైనా జరిగితే
ఎన్‌కౌంటర్లతో నూకలు చెల్లించి
శభాషనిపించుకుంటారిక్కడ
మనువాదమే ఇక్కడొక సమాంతరరేఖ
బహుజనులే గులాములై సలాం కొడుతుంటే
సిగ్గులేని జీవన గమనం
బయటకు రాని ఊరేగింపులెన్నో

(మణిపూర్ సంఘటనకు నిరసనగా)

- సి. శేఖర్ (సియస్సార్), 9010480557

సాహితీ వార్తలు

తెలుగు సాహిత్యం - వ్యాధులు
వ్యాసరచనలకు ఆహ్వానం

తెలుగు సాహిత్యం - వ్యాధులు అనే అంశం మీద వ్యాసరచన నిర్వహిస్తున్నట్టు రావులపాటి సీతారాం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రాచీన సాహిత్యం మొదలుకొని ఆధునిక సాహిత్యంలోని అన్ని ప్రక్రియలలో ప్రస్తావితమైన వ్యాధుల గురించి అధ్యయణ విశ్లేషణలతో కూడిన వ్యాసాలు (15 పేజీలకు మించకుండా) ఆహ్వానిస్తున్నారు. ఆసక్తి కలిగిన వారు అక్టోబర్ 30లోగా సీతారాం, 6-2-46/హెచ్, జమ్మిబండ, చెరువు బజార్, ఖమ్మం - 507001, తెలంగాణ చిరునామాకు పంపవచ్చు. ఎంపికయిన వ్యాసాలను రవళి సాహితీ సమాఖ్య ప్రచురిస్తుంది. వివరాలకు 9866563519 నంబరు నందు సంప్రదించవచ్చు.

3న 'ఇప్పపూలు' ఆవిష్కరణ

ప్రతిభా ప్రచురణలు (ఖమ్మం), తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సంయుక్త నిర్వహణలో గిరిజన సంచార తెగల కథలు 'ఇప్పపూలు' ఆవిష్కరించనున్నారు. హైదరాబాద్‌లోని రవీంద్రభారతి కాన్ఫరెన్స్ హాలులో ఆగస్టు 3న నిర్వహించే ఈ కార్యక్రమానికి డా.ఎస్. రఘు అధ్యక్షత వహిస్తారు. డా. గుమ్మడి అనురాధ పుస్తకావిష్కరణ చేస్తారు. నిఖిలేశ్వర్ ముఖ్య అతిథిగా, విశిష్ట అతిథిగా డా. మామిడి హరికృష్ణ హాజరవు తారు. డా. అమ్మంగి వేణుగోపాల్ గ్రంథ పరిచయం చేస్తారు.

వాగ్దేవి కళాపీఠం
లేఖా రచన పోటీలు

వాగ్దేవి కళాపీఠం ఆధ్వర్యంలో అంతర్జాతీయ అంతర్జాల లేఖా రచన పోటీలు నిర్వహించనున్నారు. ఈ లేఖా రచన పోటీలు అంతర్జాలంలో జూమ్ మాధ్యమం ద్వారా నిర్వహించబడును. నిర్వాహకులు ఇచ్చిన నమూనా లేఖాంశంలోని ఒక అంశంపై లేఖ రాయవలసి ఉంటుంది. ఇందులో 1) ప్రియదర్శిని విభాగం - (10 సం. నుండి 20 సం.), 2) సంజీవదేవ్ విభాగం - (20 సం. పైబడిన వారందరూ) విభాగాలు ఉంటాయి. ఆసక్తి కలిగిన వారు ఆగస్టు 6లోగా దరఖాస్తు చేసుకోవాలి. వివరాలకు 9391356105, 80191 83152, 8520973202 (వాట్సప్) నంబర్ల నందు సంప్రదించవచ్చు.

అబలలు కారు



వాళ్లను కాదు
నగ్నంగా మీ ద్వేషాన్ని...,
మీ కామాన్ని ఊరేగించారు

వాళ్ల కాదు
మీ మగత్వం, మీ బరితెగింపు
బలహీనం

ఇది కదా..
మీ ఆధిక్యతా ప్రదర్శన?
ఇంత హేయాతి హేయం కదా..
మీ అహంభావ ప్రకటన?

థూ..!
అత్యంత అల్పమైన
నీచమైన
ఈ తోవన పడి
మీరు చేరే గమ్యం ఏది?
క్రూరమైన గుంపు గుత్తగా
సాధించే లక్ష్యమేది?

మీ నైచ్యాన్ని కాదు
ఇప్పుడు నగ్నంగా
ప్రపంచ వీధిన
విశ్వగురువుగా చాటిన దేశాన్ని
అనుసరణీయమన్న సంస్కృతిని
ఊరేగిస్తున్నారు

బలహీనత
మీ అహంకారానిది కాదు
అసమర్థ సమర్థనది
అర్ధాంగీకారానిది
దాని తుప్పట్టిన తాళాన్ని
బద్దలు కొట్టిన
ఆ ఇద్దరు అబలలు కారు
అసలైన బలవంతులు

- మడిపల్లి రాజ్‌కుమార్
99496 99215

ఎవరు

ఎవరు రగిల్చిన చిచ్చు మనిషితనం కాలిపోతుంది
జాతుల పోరులో ఆడబిడ్డలని
ఫణంగా పెడుతున్నదెవరు
ఎక్కడివీ కత్తులు పచ్చని నేలన
విద్వేషం ఏరులై పారుతోంది
సోదరుల మధ్య గట్టు పంచాయితీ పెట్టిందెవరు...

వెలుగు కళ్ళు మూసివేసి చీకటిని ప్రేమిస్తుంది ఎవరు
జనమంతా ఓటర్లై ఎందుకు కనిపిస్తున్నారు
ఏ ఓట్లు మనవి ఏ ఓట్లు మనవి కావు
చెవులను మూసుకుని నోటికి తాళం పెట్టుకున్నదెవరు...

అందరి మనసులు తెల్ల కాగితాలు
ఆకలి కడుపుకు అన్నమే మతం
ఖాళీ చేతులకు పనే కులం
కంచెల గీతలు గీస్తున్నదెవరు...

వీధి వీధినా పిశాచాల విజయయాత్ర వికటాట్టహాసం
మూత్రంతో మానవత్వాన్ని మసి చేస్తున్నదెవరు
పాతాళం నుండి మొలుచుకొచ్చిన శవాలకి ప్రాణప్రతిష్ట
తల్లి నగ్నత్వాన్ని ఊరేగిస్తున్న ఈ రక్కసులెవరు...

- అశోక్ గుంటుక, 9908144099



మృత నగ్నత్వం

మానవత్వాన్ని నడిబజారుల్లో
నగ్నత్వాన్నీ ఊరేగిస్తున్న ఉన్మాదం
అమానుషంగా అనాగరికంగా
కవాతు చేస్తున్న వైనం

అమ్మ తనాన్ని, ఆడ తనాన్ని
మర్మాంగం విశ్వదర్శనమై
తలలు దించుకోనే స్థాయిలో
తడుముతూ కాళ్ళతో తంతూ
అంగాంగాలను తడిమి తడిమి చూస్తూ
పాశవిక ఆనందముతో వివస్త్రను చేస్తూ
మేటీలు కుకీల దాడి ప్రతిదాడుల మధ్య
తలదించుకునేలా భారతం వెలిగిపోతుంది

సిగ్గు ఎగ్గు లేకుండా
మట్టి మనుషులు ఆడే
నాటకపు కుమ్ములాటలో
తెగల మధ్య చిచ్చుపెట్టిన తగాదాలు
ఎప్పటికీ అరనీ చితిమంటల ఆవేశాల మధ్య
మౌనమైన అధికార అంధకారం

కనులుండి చెవులతో
మాటలుండి బలంతో
ఏమి చేయలేని
ఆడే నపుంసక పాత్రలే
నేడు దర్శనమిస్తున్నాయి

- డాక్టర్ పగిడిపల్లి సురేందరు
8074846063

నవతెలంగాణపై స్పందన
ఫోన్ చేయాల్సిన నంబరు : 9490099016

పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నవతెలంగాణలో మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తెస్తే.. పత్రికకు మరింత పదును పెట్టే వీలుంటుంది. ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 6 గంటలవరకూ పత్రికపై మీ అభిప్రాయాలను 9490099016కు తెలియచేయవచ్చు. మీరు చెప్పేది స్పష్టంగా, సూటిగా, క్లుప్తంగా ఉండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే మా అడ్రస్ : స్పందన, నవతెలంగాణ తెలుగు డైలీ, ఎం.హెచ్ భవన్, ప్లాట్ నెం.21/1, ఆజామాబాద్, ఆర్టీసీ కళ్యాణమండపం దగ్గర, బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్ - 20.

లక్షలు పెట్టు..పోస్టు పట్టు!

- రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లోని
- తహశీల్దార్ పోస్టులకు భారీగా డిమాండ్
- రూ.10లక్షలు ఇస్తేనే అనుకున్న మండలం
- ఇదీ రెవెన్యూశాఖ బాగోతం



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో రెవెన్యూ శాఖలో జరరగుతున్న బదిలీలు కాసుల వర్షం కురిపిస్తున్నాయి. రానున్న ఎన్నికల నేపథ్యంలో ఈనెల 31వరకు బదిలీలు పూర్తిచేయాలని ఎన్నికల సంఘం ఆదేశాలు జారీచేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇప్పటికే స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, డిప్యూటీ కలెక్టర్లు, ఆర్‌డీఓ బదిలీల ప్రక్రియను రెవెన్యూశాఖ పూర్తిచేసింది. ఇక మిగిలింది తహసీల్దార్ల బదిలీలు మాత్రమే. ధరణి వచ్చిన తర్వాత తహసీల్దార్లకు పెద్దగా అధికారాల్లేకపోయినా గ్రేటర్ హైదరాబాద్ చుట్టూ ఉన్న మండలాల పోస్టులు మాత్రం హాట్‌కేక్‌లా మారాయి. లక్షల రూపాయలు ఇచ్చి ఈ పోస్టులను కొనుగోలు చేస్తున్నారంటూ జోరుగా ప్రచారం జరుగుతున్నది. ఇప్పటికే ధరణితో వివాదాల్లో ఉన్న ఈ శాఖ బదిలీలతో మరింత విమర్శలపాలవుతోంది.రాష్ట్రంలో 33 జిల్లాలు, 71 రెవెన్యూ డివిజన్‌లు ఉన్నాయి. వీటిల్లో 613 మండలాలు ఉన్నాయి. వీటిలో గ్రేటర్ హైదరాబాద్ శివారుప్రాంతాల్లోని రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజ్‌గిరి, సంగారెడ్డి, యాదాద్రి జిల్లాల్లో రియల్‌ఎస్టేట్ వ్యాపారం జోరుగా సాగుతున్నది. ఈ నేపథ్యంలో సంబంధిత జిల్లాల్లోని మండలాల తహసీల్దార్ పోస్టులకు భారీగా డిమాండ్ పెరుగుతున్నది.

పోస్టుకు రూ.10లక్షలు

రెవెన్యూ శాఖలో కీలకంగా ఉన్న తహసీల్దార్ల బదిలీలు కాసుల వర్షం కురిపిస్తున్నాయి. రంగారెడ్డి జిల్లాలోని 27, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలోని 15, సంగారెడ్డి జిల్లాలోని 5 మండలాలు, యాదాద్రి జిల్లాల్లోని 17 మండలాల పోస్టులకు డిమాండ్ బాగా పెరిగింది. ఒక్కో పోస్టుకు రూ.10లక్షల చొప్పున నడుస్తున్నదని వినికిడి. దీని కోసం జోరుగా పైరవీలు జరుగుతున్నాయని ప్రచారం జరుగుతున్నది. హైదరాబాద్‌లోనూ ఇదే తంతు జరుగుతున్నదని, తహసీల్దార్ల పోస్టింగ్‌లకు ఓ ఉద్యోగ సంఘం నేత, సబ్‌రిజిస్ట్రార్ల పోస్టులకు మరో ఉద్యోగ సంఘం నేత బాధ్యత తీసుకుని ఈ తంతంగాన్ని నడిపిస్తున్నారని ప్రచారం జరుగుతున్నది.

పిల్లల అక్రమ రవాణాలో యూపీ టాప్

ఉన్నాయి : కరోనా ముందు, అనంతర కాలంలో ఢిల్లీలో పిల్లల అక్రమ రవాణా కేసుల్లో 68 శాతం పెరుగుదల నమోదైనట్టు తెలిపింది. ప్రపంచ మానవుల అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఆదివారం ఈ నివేదికను విడుదల చేసింది. గేమ్స్ 24/7, నోబెల్ బహుమతి గ్రహీత కైలాష్ సత్యార్థికి చెందిన చిల్డ్రన్స్ ఫౌండేషన్ (కేఎస్-సీఎఫ్) సంయుక్తంగా 21 రాష్ట్రాల్లోని 262 జిల్లాల్లో "చైల్డ్ ట్రాఫికింగ్ ఇన్ ఇండియా : ఇన్‌సైట్స్ ఫ్రమ్ సిట్యుయేషనల్ డేటా అనాలసిస్ అండ్ ది నీడ్ ఫర్ టెక్ డ్రివెన్ ఇంటర్వెన్షన్ స్ట్రాటజీస్ " అంశంపై అధ్యయనం చేశాయి.2016 - 2022 మధ్య కాలంలో అత్యధికంగా పిల్లల అక్రమ రవాణా జరిగిన తొలి మూడు రాష్ట్రాల్లో యూపీ, బీహార్, ఆంధ్రప్రదేశ్ ఉన్నాయని ఆ అధ్యయనం పేర్కొంది. 18 ఏండ్ల కంటే తక్కువ వయస్సు ఉన్న 13,549 మంది పిల్లలు రక్షించినట్టు తెలిపింది. రక్షించిన చిన్నారుల్లో 80 శాతం మంది 13 నుంచి 18 ఏండ్ల వయసులోపు వారు ఉండగా, 13 శాతం మంది తొమ్మిదేండ్ల నుంచి 12 ఏండ్లలోపు వారు ఉన్నారని, రెండు శాతానికి పైగా తొమ్మిదేండ్ల కంటే తక్కువ వయసు ఉన్న వారు ఉన్నారని నివేదిక వెల్లడించింది. దేశవ్యాప్తంగా ఇది విస్తృతమైన సమస్యగా మారుతుందని సూచించింది. పిల్లల అక్రమ రవాణా వివిధ వయసుల పిల్లలను ప్రభావితం చేస్తుందని, ఇది విస్తృతమైన సమస్యగా మారుతుందని తెలిపింది. బాలకార్మికులు ఎక్కువగా ఉన్న పరిశ్రమల వివరాలను నివేదిక వెల్లడించింది. హోటళ్లు, దాబాల్లో గరిష్ట సంఖ్యలో 15.6 శాతం బాల కార్మికులు పనిచేస్తున్నారని, ఆటోమొబైల్ లేదా రవాణా పరిశ్రమలో 13 శాతం, గార్మెంట్స్‌లో 11.18 శాతం మంది పనిచేస్తున్నారు. ఐదు నుంచి ఎనిమిదేండ్ల లోపు పిల్లలు కాస్మెటిక్స్ పరిశ్రమలో ఉన్నారని నివేదిక పేర్కొంది. వివిధ రాష్ట్రాలో పిల్లల అక్రమ రవాణా కేసుల్లో పెరుగుదల ఉన్నప్పటికీ, ఉత్తరప్రదేశ్‌లో ఆ సంఖ్య గణనీయంగా ఉందని తెలిపింది. ప్రీ-కోవిడ్ దశలో 2016-2019 మధ్య 267 సంఘటనలు, కోవిడ్ అనంతర దశలో 2021-2022 మధ్య 1214 సంఘటనలకు పెరిగింది. కర్నాటకలో 18 రెట్లు పెరిగి, 6 నుంచి 110 సంఘటనలు నమోదయ్యాయి. అయినప్పటికీ ప్రభుత్వాలు, వివిధ సంస్థలు బాల కార్మిక వ్యవస్థకు అడ్డుకట్టవేసేందుకు ప్రయత్నించాయని నివేదిక తెలిపింది. పిల్లల అక్రమ రవాణాను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి సమగ్రమైన అక్రమ రవాణా నిరోధక చట్టం అత్యవసరంగా తీసుకురావాలని నివేదిక పేర్కొంది.

పీఎస్ఎల్‌వీసీ-56 సక్సెస్

సూళ్లూరుపేట : తిరుపతి జిల్లాలోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ షార్ నుంచి ఇస్రో ఆదివారం మరో వాణిజ్యపరమైన రాకెట్ ప్రయోగాన్ని విజయవంతంగా నిర్వహించింది. సరిగ్గా ఉదయం 6.31 గంటలకు మొదటి ప్రయోగ వేదికపై నుంచి పీఎస్ఎల్‌వీసీ-56 (పోలార్ సాటిలైట్ లాంచ్ వెహికల్) రాకెట్ ద్వారా సింగపూర్‌కు చెందిన డిఎస్-సార్ ఉపగ్రహంతోపాటు మరో ఆరు నానో ఉపగ్రహాలను భూమి నుంచి 535 కిలోమీటర్ల లోఎర్త్ కక్ష్యలో నిలిపింది. ఈ ఏడు ఉపగ్రహాల బరువు 442.5 టన్నులు మాత్రమే. తక్కువ బరువుగల ఉపగ్రహాలను ప్రయోగిస్తున్న కారణంగా కోర్ అలాన్ తరహాలో స్ట్రాపాన్లు లేకుండా ఈ రాకెట్‌ను శాస్త్రవేత్తలు నిర్మించి ప్రయోగించారు. కోర్ అలాన్ తరహాలో ఇది 17వ ప్రయోగం. సింగపూర్‌కు చెందిన ఏడు ఉపగ్రహాలలో డిఎస్ ఎస్‌ఆర్ ముఖ్యమైనది. సింగపూర్‌లోని ఎస్‌టి ఇంజనీరింగ్ వారు దీన్ని రూపొందించారు. అక్కడి స్పేస్ ఏజెన్సీతో కలిసి రూపొందించిన ఈ ఉపగ్రహం రాత్రి పగలూ స్పష్టమైన చిత్రాలు తీసి శాస్త్రవేత్తలకు పంపించే సామర్థ్యం కలిగి ఉంది. ఒక మీటరు రిజల్యూషన్‌తో ఫొటోలు తీయగలదు. దీన్ని రాడార్ ఇమేజింగ్ ఎర్త్ అబ్జర్వేషన్ శాటిలైట్‌గా అక్కడ శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. పీఎస్ఎల్‌వీసీ-56 ద్వారా ప్రయోగించిన వాటిలో నాన్ యంగ్ టెక్నాలజికల్ యూనివర్సిటీ (ఎన్‌టియు)కు చెందిన ఆర్కేడ్, వెలాక్స్ ఎఎం, స్కూబ్-2, ఎలైనా ప్రయివేట్ లిమిటెడ్‌కు చెందిన ఒఆర్‌బి-12, స్ట్రైడర్, ఎన్‌యుఎస్‌కు చెందిన గెలాసియా-2, సింగపూర్‌లోని న్యూస్పేస్ ప్రయివేట్ లిమిటెడ్‌కు చెందిన నులియన్ ఉపగ్రహాలు ఉన్నాయి. పిఎస్ఎల్‌వి సిరీస్‌లో ఇది 58వ ప్రయోగం. ఇప్పటివరకు 57 పిఎస్ఎల్‌వి రాకెట్ల ప్రయోగం జరిగింది. ఇస్రో ఇప్పటి వరకూ 92 రాకెట్లను షార్ నుండి ప్రయోగించింది. 34 దేశాలకు చెందిన 424 ఉపగ్రహాలను వాణిజ్యపరంగా ప్రయోగించి సత్తా చాటింది. తాజా ప్రయోగంతో ఇస్రో ప్రయోగించిన విదేశీ ఉపగ్రహాల సంఖ్య 431కు చేరుకుంది. పిఎస్ఎల్‌విసి-56 ద్వారా ప్రయోగించిన ఏడు ఉపగ్రహాల బరువు 422 కిలోలు. అందులో ప్రధానమైన డిఎస్ సార్ ఉపగ్రహం బరువు 352 కిలోలు. పిఎస్ఎల్‌విసి-56 ప్రయోగం జరిగిన తరువాత 19.30 నిమిషాలకు మొదటి ఉపగ్రహం డిఎస్ సార్ ఉపగ్రహాన్ని కక్ష్యలో విజయవంతంగా నిలిపారు. అనంతరం ఆరు నానో ఉపగ్రహాలను కక్ష్యలో నిలపడంతో ఈ ప్రయోగం పూర్తి స్థాయిలో విజయవంతమైనట్లు ఇస్రో చైర్మన్ ఎస్.సోమనాథ్ ప్రకటించారు.

అంతరిక్ష పరిశోధనలో మరో చరిత్రకు ఇస్రో ముందడుగు
అంతరిక్ష వ్యర్థాల నిర్మూలనకే ఈ పరిశోధన

అంతరిక్ష పరిశోధనలో ఎప్పటికప్పుడు కొత్త తరహా ప్రయోగాలు చేపడుతున్న ఇస్రో మరో సరికొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టింది. పీఎస్ఎల్‌వీసీ-56 రాకెట్‌లో డి ఆర్బిటింగ్ ఎక్స్పరిమెంట్ చేశారు. ఈ రాకెట్ నాలుగో దశ ఉపగ్రహాలను విడిచిపెట్టిన తర్వాత మరింత కిందికి దిగేలా ప్రయోగించారు.

ఆగని అమానవీయం

న్యూఢిల్లీ : ఎన్ని విమర్శలు వెల్లువెత్తుతున్నా.. దేశంలో ఇంకా మాన్యువల్ స్కావెంజర్ల వ్యవస్థ కొనసాగుతూనే ఉంది. ప్రస్తుతం దేశంలో 6,253 మంది మాన్యువల్ స్కావెంజర్లు ఉన్నారని కేంద్ర సామాజిక న్యాయ మంత్రిత్వ శాఖకు చెందిన ఒక యాప్ గుర్తించింది. అయితే ఈ సంఖ్య ప్రామాణికమైనదో.. కాదో.. తెలియదని సదరు మంత్రిత్వ శాఖ చెబుతుంది. జిల్లాల్లో మాన్యువల్ స్కావెంజింగ్ పరిస్థితిని సమీక్షించాలని ఇప్పటికే రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులకు లేఖ రాసినట్లు కేంద్ర ప్రభుత్వం తెలిపింది. జులై 31న మంత్రిత్వ శాఖ సమావేశం ఏర్పాటు చేసింది. మాన్యువల్ స్కావెంజర్లుగా ఉపాధిని నిషేధించడం, మాన్యువల్ స్కావెంజింగ్‌ను అంతం చేయడానికి వారికి పునరావాసం కల్పించడం చట్టం 2013ను పార్లమెంట్ ఆమోదించి 10 ఏళ్ల గడిచినా కూడా ఇంకా మాన్యువుల్ స్కావెంజర్ల గుర్తింపులోనే మంత్రిత్వ శాఖ ఉండటం విచారకరం. ఈ చట్టంలో సెక్షన్ 2(1)(జి) ప్రకారం 'మాన్యువల్ స్కావెంజింగ్'ను 'అపరిశుభ్రంగా ఉన్న మరుగుదొడ్ల నుంచి మానవ మలాన్ని ఎత్తి చర్యగా' నిర్వచించారు.

ఈ చట్టం ఆమోదించిన ఏడు నెలల తరువాత, అంటే 2014 మార్చిలో సుప్రీంకోర్టు మాన్యువల్ స్కావెంజర్స్‌కు పునరావాసం కల్పించడానికి, వారికి ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించాలని కేంద్రాన్ని ఆదేశించింది. అప్పటి నుంచి కేంద్ర ప్రభుత్వం మాన్యువల్ స్కావెంజర్లను గుర్తించేపనిలోనే ఉంది. దేశంలో ఉన్న అపరిశుభ్రమైన మరుగుదొడ్లు, వాటికి అనుసంధానించబడి ఉన్న మాన్యువెల్ స్కావెంజర్లను గుర్తించడానికి కేంద్ర సామాజిక న్యాయ మంత్రిత్వ శాఖ 2020 డిసెంబరు 24న 'స్వచ్ఛత అభియాన్' అనే మొబైల్ యాప్‌ను ప్రారంభించింది.

దీని ద్వారా 6,253 మంది మాన్యువల్ స్కావెంజర్స్‌ను గుర్తించారు. అయితే ఈ సంఖ్య సరైనదా.. కాదా.. అనే విషయం తెలియదని మంత్రిత్వ శాఖ చెబుతుంది. ఎందుకంటే ఈ యాప్ ద్వారా ఎవ్వరైనా తమ పేర్లను నమోదు చేసుకోవచ్చునని చెబుతుంది. దీనిని క్షేత్రస్థాయిలో నిర్ధారించడానికి ప్రోగ్రామ్ మోనటరింగ్ యునిట్ (పిఎంయు) బృందంతో ఒక కార్యక్రమాన్ని నిర్వహించినట్లు కూడా తెలిపింది.

అయితే ఇప్పటి వరకూ ఒక్క అపరిశుభ్రమైన మరగుదొడ్డిని కూడా నిర్ధారణ చేయలేదు. యాప్‌లో మాత్రం మరగుదొడ్ల చిత్రాలు, మాన్యువల్ స్కావెంజర్ల వివరాలు నమోదై ఉన్నట్లు కనిపిస్తుంది. మరోవైపు, నేషనల్ సఫాయి కారంచారి ఫైనాన్స్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎన్ఎస్‌కెఎఫ్‌డిసి) సమాచారం ప్రకారం దేశంలో ఇప్పటి వరకూ 58,098 మంది మాన్యువల్ స్కావెంజర్లను గుర్తించారు. అయితే ఈ సంఖ్య కూడా వాస్తవ సంఖ్యను ప్రతిబింబించడం లేదని, ఈ సంఖ్యలోని వారంతా ప్రస్తుతం వృతిలో కొనసాగడం లేదని కేంద్రం చెబుతుంది. దేశంలోని మొత్తం 766 జిల్లాలో 551 జిల్లాలను మాన్యువల్ స్కావెంజర్లరహిత జిల్లాలుగా గుర్తించామని, మిగిలిన 215 జిల్లాల సమాచారం కోసం వేచిచూస్తున్నామని తెలిపింది. తమిళనాడు, బీహార్, చత్తీస్‌గఢ్, పుదుచ్చేరి, రాజస్థాన్, హిమాచల్‌ప్రదేశ్, సిక్కిం, లడఖ్, త్రిపుర రాష్ట్రాలు తమ అన్ని జిల్లాలను మాన్యువల్ స్కావెంజర్స్‌రహిత జిల్లాలుగా ప్రకటించాయి.

2014 అక్టోబర్ నుంచి స్వచ్ఛ భారత్ మిషన్ (గ్రామీణం) పథకం కింద 17 కోట్ల పరిశుభ్రమైన మరగుదొడ్లను, స్వచ్ఛ భారత్ మిషన్(పట్టణం) ద్వారా 62.81 లక్షల మరగుదొడ్లను నియమించామని కేంద్రం చెబుతుంది. ఇది మాన్యువల్ స్కావెంజింగ్ నిర్మూలనకు దోహదం చేసిందని కేంద్రం చెబుతుంది.

అయితే 2013 నుంచి ఇప్పటి వరకూ మురుగ కాల్వలు, సెప్టిక్ ట్యాంక్‌లను ప్రమాదకర పరిస్థితుల్లో శుభ్రం చేస్తూ 663 మంది మరణించారు. వీటిలో 648 కేసుల్లో ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. వీటిలో 631 కేసుల్లో పరిహారాన్ని కూడా ప్రభుత్వం చెల్లించింది.

అలాగే, మాన్యువల్ స్కావెజంర్ల గుర్తింపు కోసం జాతీయస్థాయిలో జనాభా గణన నిర్వహించాలని నేషనల్ కమిషన్ ఫర్ సఫాయి కరంచారీస్(ఎన్‌సిఎస్‌కె) చేసిన సిఫారసును కూడా కేంద్రం 'సాధ్యం కాదు' అని తోసిపుచ్చింది. మాన్యువల్ స్కావెంజర్ల గుర్తింపు అనేది వారు పనిచేసే స్థలం, లేదా యజమాని సూచనతో ధ్రువీకరణతో ముడిపడిఉంటుందని, అంతేకానీ స్వీయప్రకటనతో మాన్యువల్ స్కావెంజర్లను గుర్తించలేమని ప్రభుత్వం స్పష్టం చేసింది. జనాభా గణనతో ఇలాంటివి సాధ్యం కాదని తెలిపింది.

బతుకింతేనా..!

(మొదటిపేజీ తరువాయి)

సమ్మెలోకి దిగారు.

మల్టీపర్పస్ విధానం రద్దు చేయమంటున్నారు...

గతంలో ప్రతి ఊరిలోనూ సఫాయి కార్మికులు, చెత్త సేకరించేవారు, వాటర్‌మెన్లు, ఎలక్ట్రీషియన్లు, కారోబార్లు, బిల్ కలెక్టర్లుండేవారు. ఎవరి పని వారే చేసేవారు. ప్రస్తుతం మల్టీపర్పస్ విధానంలో అన్ని పనులనూ కార్మికులతోనే చేయిస్తున్నారు. దీంతో వారు ప్రమాదాలకు గురై చనిపోతున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పారిశుధ్య కార్మికుడ్ని బలవంతంగా విద్యుత్ స్తంభం ఎక్కించగా కరెంట్ షాక్‌కు గురై మరణించిన విషయం విదితమే. నల్లగొండ జిల్లా వేములపల్లి, మిర్యాలగూడ, సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలాల్లో ట్రాక్టర్ డ్రైవింగ్ పట్ల అనుభవం లేక కార్మికులు చనిపోయిన విషయం తెలిసిందే.

ఇలా రాష్ట్రంలో 200 మందికిపై పంచాయతీ కార్మికులు తమ ప్రాణాలను కోల్పోయారు. ఆ కుటుంబాలన్నీ నేడు రోడ్డున పడ్డాయి. గతంలో ఆత్మగౌరవంతో బతికిన కారోబార్లు, బిల్‌కలెక్టర్లు నేడు మల్టీపర్పస్ విధానంతో చెత్తసేకరిస్తున్నారు. మోరీలు తీస్తున్నారు. కొత్తగా పాఠశాలలు, ఐసీడీఎస్ కేంద్రాలు, గ్రంథాలయాలు ఊడ్చటం, మరుగుదొడ్లు కడగటం వంటి పనులను జీపీ కార్మికులకే అంటగట్టారు. అందువల్ల 'ఏ శాఖలోనూ లేని మల్టీపర్పస్ విధానం మాకెందుకు? రద్దు చేయండి' అని జీపీ కార్మికులు చేస్తున్న డిమాండ్ న్యాయసమ్మతమైనదే.

సామాజిక భద్రత అడగటం నేరమా?

చెత్తసేకరణ, మోరీలు తీయడం వంటి రోజువారీ విధులతో జీపీ కార్మికులు తరుచూ రోగాలపాలవుతున్నారు. సొంత ఖర్చులతోనే వైద్యం చేయించుకుంటున్నారు. ఈ నేపథ్యంలోనే తమకు ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని కోరుతున్నారు. గతంలో జానారెడ్డి పంచాయతీ రాజ్ శాఖ మంత్రిగా ఉన్న సమయంలో వారికి పీఎఫ్, ఈఎస్ఐ అమలు చేస్తూ సర్క్యులర్ జారీ చేశారు. కానీ, క్షేత్రస్థాయిలో అమల్లోకి రాలేదు. 2015లో సమ్మె సందర్భంగా పీఎఫ్, ఈఎస్ఐ అమలు చేస్తామని మంత్రి కేటీఆర్ హామీనిచ్చారు. ఎనిమిదేండ్లవుతున్నా అతీగతీ లేదు. మండలాన్ని యూనిట్‌గా తీసుకుని తమకు ఈఎస్ఐ, పీఎఫ్ అమలు చేయాలని కార్మికులు కోరుతున్నారు. సీఎం కేసీఆర్ ప్రకటించిన ఎస్‌కేడే పథకం ఒకటుందనే విషయమే చాలా మంది కార్మికులకు తెలియదు. కార్మికులు తమకు పోస్టల్ ఇన్సూరెన్స్ కింద ఏటా రూ.399 ప్రీమియం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. కార్మికులు సహజ మరణం పొందితే రూ.5 లక్షలు, ప్రమాదాల్లో మరణిస్తే రూ.10 లక్షల సహాయం ఆ పథకం కింద ఇచ్చే వెసులుబాటు అందులో ఉంది. దీనికి ఏటా కోటిన్నర రూపాయలు కేటాయిస్తే జీపీ కార్మికులందరికీ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించొచ్చు. ఏటా లక్షల కోట్ల రూపాయల బడ్జెట్ ప్రవేశపెట్టే రాష్ట్ర ప్రభుత్వానికి ఆ అమౌంట్ పెద్ద మొత్తమేమీ కాదు.

దశాబ్దాలుగా పనిచేస్తున్నారు..పర్మినెంట్ చేస్తే తప్పేంటి?

రాష్ట్ర ప్రభుత్వం ఆయా రంగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులు, లెక్చరర్లను పర్మినెంట్ చేసిన విషయం విదితమే. పంచాయతీ కార్మికులు దశాబ్దాల తరబడి వంశపారంపర్యంగా పనిచేస్తున్నారు.

ఎవ్వరూ చేయడానికి ముందుకు రాని పనిని భరిస్తూ చేస్తున్న తమని కూడా పర్మినెంట్ చేయాలని కోరుతున్నారు. వారి డిమాండ్ ఏ కోణాన చూసినా న్యాయ సమ్మతమైనదే. అన్ని అర్హతలున్న తమను సహాయకార్యదర్శులుగా నియమించాలని కారోబార్లు, బిల్‌కలెక్టర్లు డిమాండ్ చేస్తున్నారు. డిగ్రీ, ఇంటర్ చదివిన వారి కోరికా న్యాయమైనదే.

సమాన పనికి సమాన వేతనమే అడుగుతున్నరు కదా!

జీవో 60 ప్రకారం మున్సిపాల్టీల్లో పనిచేసే పారిశుధ్య కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం రూ.16,500, కారోబార్లు, బిల్‌కలెక్టర్లు, ఎలక్ట్రీషియన్లు, పంపు ఆపరేటర్లకు రూ.19 వేల వేతనాన్ని ఇస్తున్నది. మున్సిపాల్టీల్లోనూ, పంచాయతీల్లోనూ కార్మికులు చేసే పని ఒక్కటే. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనమైనా చెల్లించాలని వారు అడుగుతున్నారు. లేదంటే పీఆర్సీ నివేదిక చెప్పినట్టుగా తమకు కనీస వేతనం ఇవ్వాలని కోరుతున్నారు. ఇప్పుడిస్తున్న వేతనాల సొమ్ముకు అదనంగా మరో రూ. 32 కోట్లు కేటాయించి ట్రెజరరీ ద్వారా చెల్లిస్తే వారి వేతన డిమాండ్ పరిష్కారమవుతుంది. సబ్బులు, పరికరాలు, చీపర్లు, ఇతరత్రా అవసరాల కోసం కూడా జీపీల నుంచి ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని కోరుతున్నారు.

వెనుకబడినోళ్లు కాబట్టే..

(మొదటిపేజీ తరువాయి)



తమ వల్ల అవుతాయి. మిగిలినవి భవిష్యత్‌లో పరిష్కరిస్తాం అని సర్కారు చెబితే సరిపోతుందికదా? ఈ నాన్చివేత ధోరణి ఎందుకు? ఉద్యోగులందరికీ వేతనాలు పెంచారు మంచిదే. మేమేమీ వద్దనట్లేదు. పంచాయతీ కార్మికులకు వెయ్యి రూపాయలు పెంచి మేం పెంచాం..మేం పెంచాం అని సీఎం, మంత్రి చెప్పుకోవటం ఏం బాగోలేదు. పీఆర్సీ నివేదిక చెప్పిన కనీస వేతనం పంచాయతీ కార్మికులకు కూడా వర్తింపజేయాలి కదా. జీపీ కార్మికులను పర్మినెంట్ చేయాలి. మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలి. కారోబార్లు, బిల్‌కలెక్టర్లకు ప్రమోషన్లు కల్పించాలి. ఈ డిమాండ్లను నెరవేర్చేదాకా పోరాటం కొనసాగుతుంది.

వీఓఏల బతుకులు దుర్భరం


- వేతన పెంపు ఫైలు చర్చకొచ్చేనా? పర్మినెంట్ అయ్యేనా?
- రూ.3,900 వేతనంతో బతకలేక ఇక్కట్లు
- క్యాబినెట్ సమావేశం వైపు ఆశగా ఎదురుచూపు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్



గ్రామ సంఘాల సహాయకులు ఊరికి చైతన్య దీపికలు. మహిళలు పొదుపు చేసుకునేలా ప్రోత్సహించడంలోనూ, సర్కారు నుంచి వారికి రుణాలిప్పించడంలోనూ, తిరిగి కట్టించడంలోనూ సంధాన కర్తలుగా వ్యవహరిస్తున్నారు. ఊరికి ఎమ్మెల్యే, మంత్రులొచ్చినా...అభివృద్ధి కార్యక్రమాలు తలపెట్టినా ఇల్లిల్లూ తిరిగి మహిళలందర్నీ కచ్చీరు కాడ పోగేసి విజయవంతం చేస్తారు. మంత్రులు, సీఎం పెట్టే సభలన్నింటికీ బతిమిలాడి..నచ్చజెప్పి ఆడోళ్లను తరలించడంలోనూ వీరిదే కీలక పాత్ర. గ్రామస్థాయిలో ఇంతటి కీలక రోల్ పోషిస్తున్న వీఓఏల విషయంలో రాష్ట్ర సర్కారు మొండిగా వ్యవహరిస్తున్నది. 44 రోజులు సమ్మె చేస్తే పట్టించుకోలేదు. జీతాల పెంపు, తదితర డిమాండ్ల పరిష్కారం ఫైలు పెండింగ్‌లో ఉందని మభ్యపెట్టింది. సమ్మె విరమించినా నేటికీ ఏ ఒక్క సమస్య కూడా పరిష్కారానికి నోచుకోలేదు. ఎన్నికల ముందు చివరి క్యాబినెట్‌లోనైనా తమ వేతనాల సమస్య, పర్మినెంట్, డిమాండ్ల పరిష్కారం హామీలు చర్చకు వస్తాయని కొండంత ఆశతో వీఓఏలు ఎదురుచూస్తున్నారు. సర్కారు కరుణిస్తుందా? ఎప్పటిలాగే నిరాశపరుస్తుందా? అనే వేచిచూడాల్సిందే.

రాష్ట్రంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ(సెర్ప్)లో 17,606 మంది గ్రామ సంఘాల సహాయకులు (వీఓఏలు) పనిచేస్తున్నారు. గ్రామాల్లో మహిళా సంఘాలను ఏర్పాటు చేస్తున్నారు. మహిళల్లో ఆర్థిక, సామాజిక చైతన్యాన్ని పెంచడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. చిన్న, చిన్న వ్యాపారాలు చేసుకునేలా ప్రోత్సహించి వారికి ప్రభుత్వం నుంచి లోన్లు ఇప్పిస్తున్నారు. వాటిని తిరిగి ప్రతినెలా చెల్లించేలా ప్రోత్సహిస్తున్నారు. డ్వాక్రా మహిళా సంఘాల లావాదేవీలన్నింటినీ పుస్తక నిర్వహణ చేస్తున్నారు. ఎస్‌హెచ్‌జీ లైవ్ మీటింగ్ పెట్టి అన్ని సంఘాల వివరాలను ఆన్‌లైన్‌లో ఎంట్రీ చేస్తున్నారు. మహిళా సంఘాల పనులే కాకుండా ప్రభుత్వం చేపడుతున్న అన్నిరకాల సంక్షేమ పథకాలను విజయవంతంగా నిర్వహిస్తున్నారు. ఇంతటి పని చేస్తున్న వీరిని తెలంగాణ ఉద్యమ సమయంలో కాంట్రాక్టు ఉద్యోగులతో పాటు రెగ్యులర్ చేస్తామని సీఎం కేసీఆర్ హామీ నిచ్చారు. రాష్ట్రమొచ్చి తొమ్మిదిన్నరేండ్లు దాటుతున్నా ఆ అంశం పట్టాలెక్కలేదు. ఇదిలా ఉండగా మరోవైపు సర్కారు రోజుకో కొత్త పనిని అంటగడుతున్నది. వీఓఏలకు కొత్త, కొత్త సర్వేలు చేయాలని ఆదేశిస్తున్నది. చేయనంటే పీకేస్తామని బెదిరిస్తున్నది. ఇన్నేండ్ల నుంచి పనిచేస్తున్నాం ఎప్పటికైనా పర్మినెంట్ కాకపోతుందా? అన్న ఒకే ఒక ఆశతో వీఓఏలు కష్టాలను పంటికింద భరిస్తూ పనిచేస్తూ పోతున్నారు. ఇంతజేస్తున్నా కనీస వేతనమైనా దక్కుతుందా? అంటే అదీ లేదు. సెర్ప్ నుంచి కేవలం రూ.3,900 గౌరవ వేతనమే లభిస్తున్నది. నిత్యావసర వస్తువుల ధరలు రోజు రోజుకి ఆకాశాన్ని అంటుతున్న తరుణంలో వారి కుటుంబాలు గడవటం కష్టమవుతున్నది. ఎందరో మహిళల బతుకుల్లో వెలుగులు నింపుతున్న వీఓఏల బతుకులు మాత్రం చీకట్లోనే మగ్గుతున్నాయి.



వీఓఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలి
ఐకేపీ వీఓఏ ఉద్యోగుల సంఘం గౌరవాధ్యక్షులు ఎస్వీ రమ

వీఓఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి. వీఓ గ్రేడింగ్‌తో సంబంధం లేకుండా సొంత ఖాతాల్లో జమచేయాలి. స్త్రీనిధి ఇన్సెంటివ్ పెంచి ఇవ్వాలి. అర్హులైన వారికి సీసీలుగా ప్రమోషన్లు కల్పించాలి. రూ. 10 లక్షల బీమా సౌకర్యం కల్పించాలి. ప్రతి గ్రామ సంఘానికీ ల్యాప్ ట్యాప్, నెట్ సౌకర్యం కల్పించాలి.

మధ్యప్రదేశ్‌లో మరో దారుణం

(మొదటిపేజీ తరువాయి)

ఒక బాలికపై లైంగిదాడి చోటు చేసుకున్నది. మళ్లీ ఇప్పుడు అలాంటి ఘటనే జరగటం అక్కడి మహిళల్లో ఆందోళన కలిగిస్తున్నది.పోలీసులు, బాధితురాలి కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం.. శుక్రవారం ఈ ఘటన చోటుచేసుకున్నది. యువతి కుటుంబ సభ్యులు రామ్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో నిందితుడిని శనివారం అరెస్టు చేశారు. నిందితుడు విజయ్ సాకేత్ (19) శుక్రవారం మధ్యాహ్నం నిర్జన ప్రాంతంలో బాలికపై దారుణానికి ఒడిగట్టాడు. అయితే, ఈ ఘటన గురించి ఎవరికీ చెప్పొద్దని నిందితుడు బాధిత బాలికను చంపుతామని బెదిరించాడు. భయాందోళనకు గురైన బాలిక తన ఇంటికి తిరిగి వచ్చిన తర్వాత జరిగిన సంఘటన గురించి కుటుంబ సభ్యులకు తెలియజేయలేదు. అయితే, ఎట్టకేలకు జరిగిన ఘటనను శనివారం రోజు బాధితురాలు తన కుటుంబ సభ్యులకు వివరించింది. దీంతో కుటుంబసభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు నిందితుడిని అరెస్టు చేసి పోక్సో, ఐపీసీలోని పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.

గురువారం సాత్నా జిల్లాలోని మైహార్ పట్టణంలోని ఒక ప్రసిద్ధ దేవాలయాన్ని నిర్వహించే ట్రస్ట్‌లో పనిచేస్తున్న ఇద్దరు వ్యక్తులు 12 ఏండ్ల బాలికపై లైంగికదాడి చేసి గాయపరిచారు. ఇద్దరు నిందితులు రవీంద్ర కుమార్, అతుల్ భడోలియాలను ఈ సంఘటన తరువాత అరెస్టు చేశారు. అయితే, రాష్ట్రంలో బాలికలు, మహిళలు, గిరిజనులపై దాడులు నిత్యకృత్యమవటం పట్ల మహిళ సంఘాలు, గిరిజన సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. బీజేపీ సర్కారు వైఫల్యంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.

నిలకడగా బుద్ధదేవ్ ఆరోగ్యం

- వెంటిలేటర్‌పై కొనసాగుతున్న చికిత్స



కోల్‌కతా : పశ్చిమబెంగాల్ మాజీ ముఖ్యమంత్రి, సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు బుద్ధదేవ్ భట్టాచార్య (79) ఆరోగ్యం క్లిష్టంగానే ఉన్నా, నిలకడగా ఉందని వైద్య నిపుణులు తెలిపారు. శనివారం తీవ్ర అస్వస్థతకు గురవడంతో ఆయనను నగరంలోని ఉడ్‌ల్యాండ్స్ ఆస్పత్రికి తరలించిన సంగతి తెలిసిందే. బుద్ధదేవ్ కొంతకాలంగా ఊపిరితిత్తుల సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారు.

గురుకులంలో కండ్ల కలకలం..!

(మొదటిపేజీ తరువాయి)

అంటుకోవడం వంటి లక్షణాలు ఉంటాయి.

వాతావరణ మార్పులే కారణమా..?

ఈ కండ్ల కలక వ్యాధి వేగంగా విస్తరించేందుకు వాతావరణ మార్పులే కారణమని తెలుస్తోంది. ఈ వ్యాధి ప్రతి ఏటా సాధారణంగా వచ్చేదే అయినా ఈసారి ఎక్కువ కేసులు నమోదవుతున్నాయి. భారీ వర్షాలు కురవడం.. వాతావరణంలో మార్పులు చోటుచేసుకోవడంతో ఈ బ్యాక్టీరియా వేగంగా విస్తరించేందుకు కారణమైందని తెలుస్తోంది. ఒకరి నుంచి మరొకరికి వేగంగా విస్తరిస్తుండటంతో పిల్లలు, పెద్దలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆందోళన చెందాల్సిన అవసరం లేదని యాంటీబాయాటిక్ మందులు వాడితే సరిపోతుందని వైద్యులు చెబుతున్నారు. కంటిని శుభ్రంగా ఉంచుకోవాలని, బయటికి వెళ్లి వచ్చిన తర్వాత గోరు వెచ్చటి నీటితో ముఖం, కండ్లను కడుక్కొని మెత్తటి శుభ్రమైన టవల్‌తో తుడుచుకోవాలని సూచిస్తున్నారు.

అందరికీ తగ్గిపోయింది
డా.అనిల్‌కుమార్, మెడికల్ ఆఫీసర్, జైపూర్

కండ్ల కలక వ్యాధి ప్రస్తుతం అంతటా వస్తోంది. మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో సుమారు 250మంది విద్యార్థులు ఈ వ్యాధితో ఇబ్బందులు పడ్డారు. పాఠశాలలో ఇప్పటి వరకు తొమ్మిది వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి చికిత్స అందించాం. ప్రస్తుతం విద్యార్థులందరూ కోలుకున్నారు. ఆరుగురు విద్యార్థులకు మాత్రమే చికిత్స కొనసాగిస్తున్నాం. ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.

మణిపూర్ ప్రభుత్వాన్ని రద్దు చేయాలి

- దేశ ప్రజలకు బీజేపీ శత్రువు :మద్దికాయల అశోక్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

మణిపూర్ ప్రభుత్వాన్ని రద్దు చేసి, అక్కడ రాష్ట్రపతి పాలన అమలు చేయాలని ఎంసీపీఐ(యు) జాతీయ కార్యదర్శి మద్దికాయల అశోక్ డిమాండ్ చేశారు. ఆదివారం హైదరాబాద్‌లోని ఓంకార్ భవన్‌లో ఆ పార్టీ జాతీయ కార్యవర్గ సమావేశాలు జరిగాయి. ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ దేశంలో బీజేపీ ప్రజావ్యతిరేక పాలన కొనసాగిస్తున్నదని తెలిపారు.వామపక్షాలు బలహీనంగా ఉండటంతోనే మతోన్మాదచర్యలు ఊపందుకున్నాయని తెలిపారు.ఎన్నికల్లో లబ్దిపొందేందుకు మతం, ప్రాంతం ఆధారంగా దేశాన్ని విభజిస్తున్నదని పేర్కొన్నారు. దేశంలో ఆర్ఎస్ఎస్ మనువాద ఎజెండా శరవేగంగా అమలు జరుగుతున్నదన్నారు.

రేషన్ మ్యుటేషన్స్ కోసం పడిగాపులు..!

(మొదటిపేజీ తరువాయి)

పోయిందో మాకూ తెలియదు.. పేరు చేర్చడం కోసం మళ్లీ దరఖాస్తు చేసుకోండి.." అనే సమాధానం వస్తోంది.తెలంగాణ ప్రభుత్వం సుదీర్ఘకాలం తర్వాత జులై 2021లో కొత్త రేషన్ కార్డులు జారీ చేసిన విషయం తెలిసిందే. కానీ పాత కార్డుల్లో మార్పులు చేర్పులు, పేర్లు చేర్చడం చేయలేదు. ప్రస్తుతం పౌర సరఫరాల శాఖకు హైదరాబాద్ జిల్లాలోని తొమ్మిది సర్కిళ్ల పరిధిలో 613 పౌరసరఫరాల షాపుల్లో అన్ని రకాల రేషన్ కార్డులు కలిపి 6.36లక్షలు ఉన్నాయి. అయి తే, పాత కార్డుల్లో ఎవరైనా కుటుంబ సభ్యుల పేర్లను చేర్చాలంటే ఆ శాఖ ఆమోదం తెలపడం లేదు. ఫలితంగా ఎంతో మంది సంక్షేమ పథకాలకు అర్హత కోల్పోతున్నారు. ప్రధానంగా ముఖ్యమంత్రి సహాయ నిధి, ఉపకార వేతనాలు, కల్యాణలక్ష్మి, షాదిము బారక్, ఆసరా పింఛన్లు, విద్యాసంవత్సరం సమయంలో కుల, ఆదాయ, ఈబీసీ సర్టిఫికేట్స్ వంటి దరఖాస్తులకు ఆహార భద్రత కార్డునే ప్రామా ణికంగా తీసుకోవడంతో నానా అవస్థలు పడాల్సి వస్తోంది. పాత రేషన్ కార్డుల్లో అదనంగా కుటుంబ సభ్యులను చేర్పించడానికి పౌర సరఫరాల శాఖకు తొమ్మిది సర్కిళ్ల పరిధిలో ఏడేండ్ల కాలంలో దాదాపు లక్షకుపైగా దరఖాస్తులు రాగా.. 82-85వేల మధ్యలో దరఖాస్తులు పెండింగ్ లోనే ఉన్నాయి.

రేషన్ కార్డుల్లో పేర్ల నమోదు నిరంతర ప్రక్రియగా..

ఇదిలావుంటే ఆహారభద్రత కార్డు కలిగిన కుటుంబాల్లో ఎవరైనా మరణిస్తే వారి పేర్లను రేషన్ కార్డుల నుంచి వెంటనే తొలగించేస్తున్నారు. నెలనెలా వారికి వచ్చే కోటా బియ్యాన్ని కూడా ప్రభుత్వం మినహాయిస్తోంది. కానీ కొత్త సభ్యులను చేర్చే విషయంలో మాత్రం సానుకూలమైన నిర్ణయం తీసుకోవడం లేదు. కొత్త సభ్యులను చేర్పించడానికి మీ సేవా కేంద్రాల్లో దరఖాస్తులను స్వీకరిస్తున్నా.. కార్డుల్లో నమోదు చేయడానికి పౌరసరఫరాల శాఖ ఆమోదం తెలపడం లేదు. దీనివల్ల ఎంతో మంది తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ చెప్పులరిగేలా తిరుగుతున్నా ఉపయోగం లేదు. ముఖ్యంగా ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి వలస వెళ్లిన వారు కార్డు బదిలీ కోసం, పెండ్లి చేసుకొని పిల్లలు పుట్టిన వారి పేర్లు నమోదు చేసుకోవడం కోసం, పెండ్లి చేసుకొని అత్తవారింటికి వచ్చిన వారి పేర్ల నమోదు కోసం, మొదటి నుంచి కార్డులో పేర్లు నమోదు కాని వారు, విడిపోయిన కుటుంబాల వారు.. ఇలా వివిధ కారణాలతో దరఖాస్తు చేసుకున్న వారున్నారు. వీటన్ని పరిష్కారానికి ప్రభుత్వ ఆదేశాలు వచ్చే వరకు ఆగాల్సిందేనని అధికారులు చెబుతున్నారు. మరణించిన వారి పేర్లను రేషన్‌కార్డు నుంచి తొలగించినట్టుగానే.. కుటుంబంలో ఎవరైనా సభ్యులు చేరితే వారి పేర్లను ఎప్పటికప్పుడూ చేర్చడం నిరంతర ప్రక్రియగా కొనసాగాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.

పేదలకు ఇండ్లు నిర్మించి ఇవ్వాలి

(మొదటిపేజీ తరువాయి)

పరిష్కారానికి కృషి చేస్తారని బాధితులకు భరోసా ఇచ్చారు. వరద ముంపు నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలు, క్షేత్రస్థాయిలో బాధితుల ఇబ్బందులను సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తామన్నారు.

ప్రధానికి పట్టింపేది..? : ఎస్. వీరయ్య

రాష్ట్రంలో భారీ వర్షాలతో అనేక గ్రామాలు, నగరాలు మునిగినా ప్రధాన మంత్రికి పట్టింపు లేదని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్య విమర్శించారు. రాష్ట్రంలో వరదలతో భారీ నష్టం వాటిల్లినా ప్రధాని స్పందించి ఏరియల్ సర్వే చేసిన దాఖలాలు లేవన్నారు. తాము బాధితులను పరామర్శించే వరకు కూడా అధికారులు ఈ ప్రాంతాలను సందర్శించకపోవడాన్ని తప్పుపట్టారు. అధికారులకు కనీసం సోయి లేకుండా పోయిందని విమర్శించారు. మడికొండ రైల్వే ట్రాక్ కింద కల్వర్ట్ వెడల్పు పెంచితే ఎంఎస్ నగర్ మునిగేది కాదన్నారు. చిన్న జాగ్రత్త తీసుకుంటే ఇంత విపత్తు సంభవించేది కాదని చెప్పారు. వరంగల్, హన్మకొండ జిల్లాల్లో రూ.474 కోట్ల మేరకు నష్టం వాటిల్లిందని అధికారులు ప్రకటించడాన్ని తప్పుపట్టారు. ఏ ప్రాంతంలోనూ పరిశీలించకుండానే అధికారులు ఏ ప్రాతిపదికన నష్టాన్ని అంచనా వేశారని ప్రశ్నించారు. ఇప్పుడు వరదలు వస్తే.. ఆ నష్టపరిహారాన్ని రాష్ట్ర ప్రభుత్వం వచ్చే ఏడాది ఇచ్చే దుస్థితి వుందని ఆవేదన వ్యక్తం చేశారు. మడికొండ ఎంఎస్ నగర్‌లో బాధిత మహిళల రోదన హృదయ విదారకంగా వుందన్నారు. భద్రకాళి చెరువును టూరిజం స్పాట్ చేయడానికి చెరువు చుట్టూ గోడ కట్టి కట్ట వద్ద వదిలేశారని, దీంతో అదే ప్రాంతంలో గండి పడి పలు కాలనీలు మునిగిపోయాయని చెప్పారు. పోతననగర్‌కు వచ్చినవాళ్లంతా గండిని చూసి పోతున్నారని, మా బతుకులు ఎవరూ చూడటం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాంని అన్నారు. పోతననగర్‌లో చాలా ఇండ్లు కూలిపోయాయన్నారు. భారీ వర్షాలతో కూలిపోయిన పేదల ఇండ్లను రాష్ట్ర ప్రభుత్వమే నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. నెల రోజులకు సరిపడా ఆహార పదార్థాలు, కిరాణ సామానును పేదలకు పంపిణీ చేయాలన్నారు. దెబ్బతిన్న ఇండ్లను సర్కారే మరమ్మతులు చేయించాలని కోరారు. ముంపు ప్రాంతాల్లో వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున్న వెంటనే మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలన్నారు. ఈ పర్యటనలో సీపీఐ(ఎం) హన్మకొండ జిల్లా జిల్లా కన్వీనర్ బొట్ల చక్రపాణి, కమిటీ సభ్యులు వాంకుడోతు వీరన్న, సారంపల్లి వాసుదేవరెడ్డి, టి.ఉప్పలయ్య, గొడుగు వెంకట్, మిశ్రిన్ సుల్తానా తదితరులు ఉన్నారు.

ఘనంగా తీజ్ పండుగ వేడుకలు



నవతెలంగాణ - సంతోష్ నగర్

యాకత్‌పురా నియోజకవర్గ ఐఎస్‌సదన్ డివిజన్ పరిధిలోని గిరిజన ఆడపిల్లల ఆధ్వర్యంలో తండా ఆవరణలో ఆదివారం గిరిజన సాంప్రదాయ సంస్కృతిక అనవాయితీగా వస్తున్న ఆషాడ మాసంలో జగదాంబ తల్లి బంజారా తీజ్ పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ మధుకర్ రెడ్డి హాజరై మాట్లాడారు. ఈ తీజ్ పండుగను పెండ్లికాని ఆడపిల్లలు 9 రోజల పాటు నిర్వహిస్తారని తెలపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, సభ్యులు పాల్గొన్నారు.

'ఈవెంట్స్‌కు నందు ఆర్మీ ఉచిత శిక్షణ'



నవతెలంగాణ - చైతన్యపురి

ఇండియన్ ఆర్మీలో ప్రిలిమ్స్‌లో సెలెక్ట్ అయ్యి ఈవెంట్స్ కోసం ప్రిపేర్ అవుతున్న విద్యార్థిని విద్యార్థులందరికీ నందు ఆర్మీ ఫౌండేషన్ ఉచిత శిక్షణ ఇస్తుందని చైర్మన్ లాల్ నాయక్ తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఆయన మాట్లాడుతూ నందు ఆర్మీ తరఫున ఇండియన్ ఆర్మీ కోసం ఉచితంగా శిక్షణ ఇవ్వబడుతుంది అని, ఈవెంట్ కోసం అద్భుతమైన 400 మీటర్ల ట్రాక్ సౌకర్యం ఉందన్నారు. ఉదయం, సాయంత్రం ఫిజికల్ ఈవెంట్ కార్యక్రమం నిర్వహించబడుతుందన్నారు. తెలంగాణలో జరిగిన ఎస్ఐ, పీసీ ఈవెంట్లో దాదాపు 1700/1600 విద్యార్థులు సెలెక్ట్ అయినట్లు తెలిపారు. ఇండియన్ ఆర్మీ ఈవెంట్స్‌కు ప్రత్యేకమైన శిక్షణతో పాటు శ్రద్ధ చూపడం జరుగుతుందన్నారు. 50 మందికి ఒక ప్రత్యేక బ్యాచ్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్క విద్యార్థినీ విద్యార్థులు ఈ అద్భుతమైన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆగస్టు 1 నుండి రిజిస్ట్రేషన్ ప్రక్రియ మొదలవుతుందని పేర్కొన్నారు.

నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి



- మేయర్ పారిజాత నర్సింహారెడ్డి

నవతెలంగాణ- బడంగ్ పేట్

నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని మేయర్ పారిజాత నర్సింహారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 23వ డివిజన్‌లోని ద్వారక హిల్స్ కాలనీలో చేపట్టిన కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణం పనులు, 29వ డివిజన్‌లోని గాంధీ నగర్ మహిళా భవన నిర్మాణ పనులను బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్ రాళ్లగూడెం సంతోషి శ్రీనివాస్ రెడ్డితో కలిసి ఆదివారం మేయర్ పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రభుత్వ నిధులతో చేపట్టే భవనాల నిర్మాణ పనుల్లో కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. ఆ పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి వచ్చేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రాళ్లగూడెం శ్రీనివాస్ రెడ్డి, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరికలు



- మంత్రి సబితా ఇంద్రారెడ్డి

నవతెలంగాణ - బడంగ్ పేట్

సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి అన్నారు. బీజేపీ పార్టీ లీగల్ సెల్ కో కన్వీనర్ టేకుల భాస్కర్ రెడ్డి తన అనుచరులతో కలిసి ఆదివారం మంత్రి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు 400 మందికి సబితా ఇంద్రారెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తర్వాత మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షుడు రామిడి రాంరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో భాస్కర్ రెడ్డి మాట్లా డుతూ నా ప్రాంత అభివృద్ధిని ఆకాంక్షిస్తూ పార్టీలో చేరుతున్నానని అన్నారు. కార్పొరేటర్ రోహిణి రమేష్ ముదిరాజ్‌కు అన్ని విధాలుగా నా సహాయ సహకారాలు అందిస్తూ వారితో పాటు ముందుకు నడుస్తానని అన్నారు. అనంతరం మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ సహకారంతో, కోట్లాది రూపాయల నిధు లతో మహేశ్వరం నియోజకవర్గ అభివృద్ధి, సం క్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని తెలి పారు. రైతులకు నిరంతర 24 గంటల ఉచిత విద్యుత్, మిషన్ భగీరథ పథకంలో ఇంటింటికీ తాగునీరు అందిస్తున్న ఏకైక రాష్ట్ర ప్రభుత్వం బీఆర్ఎస్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ రోహిణి రమేష్ ముదిరాజ్, సీనియర్ నాయకులు పెద్దబావి ఆనంద్ రెడ్డి, బీమిడి జంగారెడ్డి, సంరెడ్డి వెంకట్ రెడ్డి, పి.సమరసింహారెడ్డి, ఫ్లోర్ లీడర్ సూర్యగంటి అర్జున్, కార్పొరేటర్లు యాతం పవన్ కుమార్ యాదవ్, పెద్దబావి శ్రీనివాస్ రెడ్డి, లిక్కీ కృష్ణా రెడ్డి, ఏనుగు రాంరెడ్డి, చుక్క శివకుమార్, నాదర్ గుల్ రైతు సహకార సంఘం బ్యాంకు చైర్మన్ మర్రి నరసింహా రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు జగన్మోహన్ రెడ్డి, యువ నాయకులు పి.నాగ నందీశ్వర్ రెడ్డి, మున్సిపల్ కార్పొరేషన్ బీసీ, ఎస్సీ సెల్ అధ్యక్షులు కే. జంగయ్య, పి.సంతోష్ కుమార్ పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం

బడంగ్ పేట్ :

సీఎం సహాయనిధి పేదలకు ఓ వరం అని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న 9వ డివిజన్ నాదర్ గుల్ గ్రామానికి చెందిన డొప్ప సునీత భర్త కుమార్‌కు సీఎం సహాయ నిధి కింద రూ.1లక్ష 50వేలు విలువ గల చెక్కు మంజూరైంది. ఈ మేరకు ఆదివారం ఆ చెక్కును స్థానిక బీసీ సెల్ అధ్యక్షులు



కే.జంగయ్యతో కలిసి మంత్రి లబ్దిదారులకు అందజేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం పేదల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛంద సంస్థల సేవలు ప్రశంసనీయం

- ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ ఇండస్ట్రీస్ రాష్ట్ర అధ్యక్షులు మీలా జయదేవ్

నవతెలంగాణ-సిటీబ్యూరో

స్వచ్ఛంద సంస్థల సేవలు ప్రశంసనీయమని ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ ఇండస్ట్రీస్ రాష్ట్ర అధ్యక్షులు మీలా జయదేవ్ అన్నారు. ఆదివారం చిక్కడపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఎన్.జీ.వోస్ అసోసియేషన్, తెలంగాణ ఆధ్వర్యంలో, సూట్స్ కేర్ నెట్ వర్క్, అక్షర ఫౌండేషన్, తెలంగాణ వారి సౌజన్యంతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. స్వచ్ఛంద సంస్థలు అన్నీ ఒకే వేదికను ఏర్పాటు చేసుకొని సమష్టిగా కృషి చేయడం అభినందనీయం అన్నారు. ఎన్.జీ.వోస్ అసోసియేషన్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు యాస రాంకుమార్ రెడ్డి మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు కలసికట్టుగా పని చేస్తూ సమాజ సేవకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం రక్తదాతలకు సూట్స్ కేర్ సంస్థ ఇచ్చే రూ. 3 లక్షల ఇన్సూరెన్స్ ఆవశ్యకత, రూరల్



డెవలప్ మెంట్, సీఎస్ ఆర్ ఫండ్స్, కేంద్ర, రాష్ట్రప్రభుత్వాల ప్రాజెక్టుల నిధులు, విధులు, మార్గాలు, నాబార్డు నిధులు, విధులు, మార్గాలు, సీఎస్ఆర్ ఫండ్స్ డాక్యుమెంటేషన్, ఆడిట్ పై డాక్టర్ సోమశేఖర్ రెడ్డి, ప్రొఫెసర్ భవాని శంకర్, ఐలా ఈశ్వరయ్య, కే నిమ్మయ్య, చక్రవర్తి, సీమాఖాన్ అవగాహన కల్పించారు. ఈ సదస్సులో కొమర్రాజు వాసుదేవ, ఆర్.వెంకట్ రెడ్డి, మద్ది రాజలింగంగౌడ్, సొల్లేటి ఉపేంద్రాచారి, వేణుగోపాల్ రెడ్డి, స్వప్న కిషోర్, నాగరాజు, సుధాకర్, మధుసూదన్ రెడ్డి, మున్నంగి నాగిరెడ్డి, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

అస్తవ్యస్థంగా మారిన కాలనీల్లో పర్యటన



నవతెలంగాణ - బడంగ్ పేట్

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న అల్మాస్ గూడ 24వ డివిజన్‌లో అస్తవ్యస్తంగా మారిన ఎంఆర్ ఆర్ కాలనీ, జయశంకర్ కాలనీల్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నవ్వారు మల్లారెడ్డి ఆదివారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అండర్ గ్రౌండ్ డ్రయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండటంతో అంతర్గత రోడ్లు అన్నీ నీట మునిగి బురదమయంగా మారాయని తెలిపారు. ఎంఆర్ఆర్ కాలనీ ఇళ్లలోకి డ్రయినేజీ, చెరువులోని మురుగునీరు రావడంతో దాదాపు 50 మంది కుటుంబీకులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తామన్న చెరువుల సుందరీకరణ పనులు పూర్తి కాకపోవడంతో రెండేండ్లుగా ఎంఆర్ఆర్ కాలనీ పక్కన ఉన్న కోమటికుంట చుట్టూ జయశంకర్ కాలనీ, వైఎస్ఆర్ కాలనీలు, రాజీవ్ గృహకల్పకు మురుగు నీరుతో పాటు చెరువు నీరు రోడ్లపై పారుతుందని తెలిపారు. మురుగు నీరు సాఫీగా పోవటానికి ట్రంక్ లైన్ ఏర్పాటు చేస్తున్నామని ప్రజా ప్రతినిధులు చెప్పారని..కానీ అది పూర్తి కాలేదన్నారు. ఇప్పటికైన స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు అంతర్గత రోడ్లు వేయాలని, అండర్ గ్రౌండ్ డ్రయినేజీ పనులు త్వరగా పూర్తి చేయాలని కోరారు.

21 కాలనీ వాసుల నిరసన

- కనీస వసతులు లేకున్నా పన్నులు చెల్లిస్తున్నాం
- అభివృద్ధి చేయకపోతే మెయిన్ ట్రంక్ లైన్ మూసివేస్తాం
- పలు కాలనీ వాసుల హెచ్చరిక



నవతెలంగాణ-వనస్థలిపురం

డ్రైనేజీ ట్రంక్ లైన్ ఏర్పాటు చేయాలని కోరుతూ 21 కాలనీలల్లో నివసించే స్థానికులు ఆదివారం శివార ప్రాంత కాలనీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఎనిమిదేండ్లుగా 21 కాలనీలల్లో సుమారుగా ఐదు వేల మంది కుటుంబ సభ్యులు నివసిస్తున్నట్లు తెలిపారు. ఈ కాలనీలల్లో కనీస వసతులు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. బీఎన్‌రెడ్డి డివిజన్ పరిధిలోని గాయత్రీ నగర్ -1, 2, శ్రీనివాస కాలనీ, సౌభాగ్యనగర్, బృందావన్ వెడ్స్, భాగ్య కాలనీ, జిక్కిడి నగర్ కాలనీ, జిక్కిడి రామచంద్ర నగర్ కాలనీ, పాపి రెడ్డి కాలనీ, మహాలక్ష్మి నగర్, విజయనగర్ తదితర కాలనీవాసులు కనీస వసతులు లేకున్నా పన్నులు చెల్లిస్తున్నట్లు తెలిపారు. అయినా అభివృద్ధికి నోచుకోవట్లేదని చెప్పారు. డ్రైనేజీ ట్రంక్ లైన్ ఏర్పాటు, మంచినీటి పైప్ లైన్, రోడ్ల అభివృద్ధి పనులు చేపట్టకపోతే.. మెయిన్ ట్రంక్ లైన్ మూసివేస్తామన్నారు. వర్షాకాలం వస్తే ఇంట్లోంచి బయటకు వచ్చే పరిస్థితి లేదన్నారు. 8 సంవత్సరాలుగా ఐదువేల కుటు ంబాలు పన్ను చెల్లిస్తూ..అభివృద్ధికి నోచుకోలేక తీవ్ర ఇబ్బం దులు పడుతున్నామన్నారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని కాలనీలల్లోని సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ నిరసనలో సంజీవరెడ్డి, చిత్ర రంజన్, రవికుమార్, సరస్వతి, ఆంజనేయులు, ఎస్కే అంజాద్ అలీ, నంద కిషోర్‌తో పాటు సుమారు ఐదు వేల మంది పాల్గొన్నారు.

'ఆగస్టు రెండో వారంలో మాదిగల మరో విశ్వరూప మహాసభ'



నవతెలంగాణ-హయత్‌నగర్

ఆగస్టు రెండో వారంలో నిర్వహించనున్న మాదిగల మరో విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ కోరింది. ఈ మేరకు ఆదివారం నిర్వహించిన సమావేశంలో మహాజన సోసిలిస్ట్ పార్టీ ఎల్బీనగర్ నియోజకవర్గ ఇంచార్జి బత్తిన సుధాకర్ మాట్లాడారు. మాదిగల ఆకాంక్ష నెరవేరే అంతిమ ఉద్యమం అన్నారు. అందుకే ఎల్బీనగర్ నియోజకవర్గం నుండి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహాజన సోషలిస్ట్ పార్టీ ఎల్బీనగర్ నియోజకవర్గం కార్యదర్శి ప్రకాష్ మాదిగ, డివిజన్ నాయకులు శేఖర్, రాజు, రవి, బస్తీ నాయకులు మౌలాలి, మాదిగ పెద్ద హుస్సేన్ మాదిగ, కృపారాజు మాదిగ, నాగరాజు, అశోక్, కిరణ్, నాగరాజు, ఎల్లయ్య, పెంటయ్య, ఏలియా, ఆదామ్, వెంకటేశ్, ధనరాజు, రాము, రవి పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యాన్ని రక్షించండి.. మణిపూర్‌ను కాపాడండి





నవతెలంగాణ - హయత్ నగర్

మణిపూర్‌లో జరిగే మారణకాండను అరికట్టి, ప్రజాస్వామ్యాన్ని రక్షించి మణిపూర్‌ను కాపాడాలని ఎల్బీనగర్ క్రిస్టియన్ పాస్టర్ల ఆధ్వర్యంలో ఆదివారం శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ కేపీఎస్ జాకబ్ మాట్లాడుతూ రాష్ట్రపతి జోక్యం చేసుకొని మణిపూర్ మంటలను ఆర్పడానికి కృషి చేయాలని కోరారు. మణిపూర్‌లో జాతుల మధ్య నెలకొన్న విభేదాలను మతాలకు పులమడం తగదని, వెంటనే అక్కడ నెలకొన్న అల్లర్లను అరికట్టే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ నియోజకవర్గ పాస్టర్స్, క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం. దేవానంద్, బి.వి.ప్రసాద్, స్టేట్ క్రిస్టియన్ జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ ఎం.సాల్మన్ రాజ్, టైటస్, సన్నీ, సురేష్, కృపావరం, ఆనంద్, పరమేశ్వరరెడ్డి యేసుపాదం, జాన్ తదితరులు పాల్గొన్నారు.

నేడు డయల్ యూవర్ డీఎం

నవతెలంగాణ-హయత్ నగర్

నేడు డయల్ యూవర్ డీఎం కార్యక్రమం ఉంటుందని హయత్ నగర్1,2 డిపో మేనేజర్‌లు రఘు, శ్రీనివాసరావులు ఆదివారం ఓ ప్రకటలో పేర్కొన్నారు. ఆర్టీసీ బస్‌లలో ప్రయాణం చేస్తున్న ప్రయాణికులకు ఏమైనా సమస్యలు, ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. అదేవిధంగా సూచనలు, సలహాల కోసం 7382800957, 9959226419 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

మహిళా ఉద్యోగినిపై సీఐడీ ఎస్పీ వేధింపులు

నవతెలంగాణ - చైతన్యపురి

ఓ మహిళా ఉద్యోగినిపై లైంగిక వేధింపులకు పాల్పడ్డ సీఐడీ ఎస్పీపై కేసు నమోదైన ఘటన చైతన్యపురి పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం చోటుచేసుకుంది. బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం..టీఎస్ఎస్ పీడీసీఎల్‌లో సీనియర్ అసిస్టెంట్‌గా బాధితురాలు పనిచేస్తుంది. కొంత కాలం కిందట సరూర్ నగర్ స్టేడియంలో జాతీయ పోటీలకు సిద్ధం అవుతున్నపుడు..సీఐడీ ఎస్పీ కిషన్ సింగ్ తనపై కన్ను వేశాడు. ఈ క్రమంలో తాను ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నట్టు చెప్పి వాటికి హాజరుకావాలని కిషన్ సింగ్ చెప్పాడు. పరిచయం పెంచుకుని మొబైల్ నెంబర్ తీసుకున్నాడు. తర్వాత ఆమెకు అభ్యంతరకర మెసేజీలు, ఫొటోలు, వీడియోలు పంపించి ఇబ్బందులకు గురిచేశాడు. ఈ మధ్య కాలంలో ఎస్పీగా పదోన్నతి పొంది సీఐడీకి బదిలీ అయినా.. వేధింపులు మాత్రం ఆపలేదు. దీంతో బాధితురాలు చైతన్యపురి పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

శక్తిపీఠంలో ప్రత్యేక పూజలు చేసిన కార్పొరేటర్



నవతెలంగాణ-వనస్థలిపురం

బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని సాగర్ హౌసింగ్ కాంప్లెక్స్ రేణుక రాజేశ్వరి శక్తిపీఠం మోల్లూరి నవీన్ శర్మ ఆధ్వర్యంలో ఆదివారం గృహ పీడల నిరువృత్తికై నిర్వహించిన ఋణ విమోచన గణపతి, నృసింహ సహిత శ్రీ లక్ష్మీ హావణమును, సామూహిక 66వ హెూమ గుండాల కార్యక్రమం నిర్వహించారు. దీంట్లో కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు మహేందర్ రెడ్డి, పార్టీ రంగారెడ్డి అర్బన్ జిల్లా కార్యవర్గ సభ్యులు నరసింహారెడ్డి, నాయకులు రాజేందర్ రెడ్డి, ముత్యాలు, పవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చేతివృత్తులు ఉత్పత్తి కేంద్రాలు కావాలి



- తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మెన్ జూలూరు గౌరీశంకర్

నవతెలంగాణ-సిటీబ్యూరో

బీసీల జీవన ప్రమాణాలు పెంచేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి చేస్తున్నారని తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరు గౌరీశంకర్ అన్నారు. కులవృత్తులను ఆధునీకరించుకోవాలని అందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించాలన్న బహత్తర ఆలోచనతో తెలంగాణ ప్రభుత్వం అడుగులు వేస్తుందని తెలిపారు. విశ్వకర్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎల్.బి.నగర్ లోని భాగ్యనగర్ ఫంక్షన్ హాలులో ఆదివారం విశ్వకర్మల వివాహ పరిచయవేదిక కార్యక్రమానికి జూలూరు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో సగానికి పైగా ఉన్న బీసీల జీవితాల్లో వెలుగులు నిండితేనే రాష్ట్రాభివద్ధి వేగవంతంగా జరుగుతుందన్న ఆలోచన కేసీఆర్‌కు ఉందన్నారు. ఈ నేపథ్యంలోనే సంపద పెంచాలి -సంపద పంచాలి" అన్న లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ముందుకు సాగుతుందని తెలిపారు. బీసీల కోసం రాష్ట్రప్రభుత్వం అందించే ఒక లక్ష రూపాయల సాయం నిరంతరంగా కొనసాగుతుందన్నారు. చేతివత్తుల వారికి అందించే ఈ సాయం వల్ల బీసీల జీవనప్రమాణాలు పెరిగే అవకాశం ఉందన్నారు. చేతివృత్తుల్ని ఆధునీకరిస్తే ఉత్పత్తులు గణనీయంగా పెరుగుతాయని వాటిని దేశవిదేశాలకు ఎగుమతులు చేస్తే బహుజనులు బలమైన శక్తులుగా ఎదుగుతారని తెలిపారు. ఒకనాటి ఆది ఇంజనీర్లుగా వున్న విశ్వకర్మలు నేటికాలపు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని పొందిన సష్టికర్తలుగా మారవలసి ఉందన్నారు. వ్యవసాయానికి నాగలిని, ఇంటికి గడపను, గహనిర్మాణానికి ముగ్గులు పోసిన నాగరిక సమాజానికి నాంది పలికిన విశ్వకర్మలు సాంకేతిక విజ్ఞాన విప్లవాలను సొంతం చేసుకుని రాష్ట్రాభివద్ధిలో దేశపురోగతిలో కీలకపాత్ర పోషించే దశకు ఎదగాలన్నారు. విశ్వకర్మలు సంపదను పెంచే శక్తులుగా ఎదగాలన్న ధ్యేయంతోనే కేసీఆర్ సమాలోచనలు చేస్తున్నారని తెలిపారు.

విశ్వకర్మల బిడ్డలు సర్వరంగాలను ప్రభావితం చేసే శక్తులుగా ఎదగాలని ఇందుకోసం తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న సాయాన్ని సంపూర్ణంగా వినియోగించుకోవాలన్నారు. ఒకనాటి పాత హైదరాబాద్ రాష్ట్రంలో అత్యధిక అక్షరాస్యులుగా విశ్వబ్రాహ్మణులు నిలిచారని గుర్తు చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో విశ్వబ్రాహ్మ ణులకు చేయూత కరువైందని, అత్యధికంగా ఆత్మహత్యలు జరిగాయని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత విశ్వబ్రాహ్మణుల జీవనప్రమాణాలు పెంచేందుకు కషి ముమ్మరంగా జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి విశ్వకర్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు అడ్లూరి రవీంద్రాచారి అధ్యక్షత వహించారు. ఈ సభలో ఆంధ్రప్రదేశ్ విశ్వకర్మ, విశ్వబ్రాహ్మణ సంఘం ప్రధాన కార్యదర్శి దువ్వూరి నరసింహాచారి, తెలంగాణ రాష్ట్ర ఆత్మగౌరవ భవనం ట్రెజరర్ రవీంద్రాచారి, అప్పగిరి చెలిమోజు సీఐ మాధవరావు తదితరులు పాల్గొన్నారు. విశ్వకర్మల అభ్యున్నతి కోసం నిరంతరం శ్రమిస్తున్న ఫెడరేషన్ అధ్యక్షుడు రవీంద్రాచారి దంపతులను జూలూరు ఈ సందర్భంగా సన్మానించారు.

కనుల పండువగా బోనాల వేడుకలు



నవతెలంగాణ- చైతన్యపురి

సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక బోనాల పండుగ అని విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. ఆర్కేపురం డివిజన్‌లోని ఖిల్లా మైసమ్మ దేవాలయంలో ఆదివారం నిర్వహించిన బోనాల వేడుకలకు మంత్రి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా దేవాలయ సిబ్బంది మంత్రి సబితా ఇంద్రారెడ్డికి దేవాలయ విశిష్టతను తెలిపే పుస్తకాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ, షాబాద్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నెంటురి రవీందర్ రెడ్డి, రామ్ నర్సింహ గౌడ్, గొడుగు శ్రీనివాస్, న్యాలకొండ శ్రీనివాస్ రెడ్డి, రామాచారి ముప్పిడి లింగస్వామి గౌడ్, కొంద్ర శ్రీనివాస్, శ్రీమన్నారాయణ, వెంకటేష్ గౌడ్,పెంబర్తి శ్రీని వాస్, ఎస్కే మహమ్మద్, రమేష్, నియోజక వర్గం మహిళ వర్కింగ్ ప్రెసిడెంట్ పటేల్ సునీత రెడ్డి, డివిజన్ అధ్యక్షురాలు ఊర్మిల రెడ్డి, పుష్పలత రెడ్డి, స్వప్న రెడ్డి, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ -వనస్థలిపురం



బోనాల పండుగను పురస్కరించుకొని బీఎన్‌రెడ్డి డివిజన్ ఆఫీసర్ కాలనీలోని రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయ కమిటీ ఆహ్వానం మేరకు ఆదివారం మాజీ కార్పొరేటర్ లక్ష్మీ ప్రసన్న రామ్మోహన్ గౌడ్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ఫౌండర్ చైర్మన్ గంగం ప్రేమ్‌నాథ్, కాలనీ అధ్యక్షుడు బాలాజీ, ముద్దగౌని చంద్రకాంత్ గౌడ్, తిరుమలేష్, రాజశేఖర్, మోహన్ రెడ్డి, సుమన్, రామ్మోహన్, అమృత, స్పందన, పావని, యాదగిరి, మహేష్ గుప్తా పాల్గొన్నారు.

నవతెలంగాణ- వనస్థలిపురం

బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని ఆఫీసర్స్ కాలనీలో కొలువై ఉన్న రేణుక ఎల్లమ్మ దేవాలయంలో ఆదివారం దేవాలయ కమిటీ, ఆఫీసర్ కాలనీ వాసుల సంఘం ఆధ్వర్యంలో



బోనాల వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ ఫౌండర్ చైర్మన్ గంగం ప్రేమ్ నాథ్ ఎమ్మెల్యే ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం సీఐ జలంధర్ రెడ్డి, బీఎన్‌రెడ్డి డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు కటిక రెడ్డి అరవింద్ రెడ్డి, నాయకులు రాంబాబు, బాలాజీ నాయక్, తిరుమలేష్ గౌడ్, నేతాజీ, రామ్మోహన్, సుమన్ పాల్గొన్నారు.

నవతెలంగాణ-వనస్థలిపురం



బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ పరిధి ఆఫీసర్స్ కాలనీలోని రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయంలో ఆదివారం నిర్వహించిన బోనాల పండుగకు రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి, కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డిలు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ వేడుకలలో ఆలయ చైర్మన్ గంగం ప్రేమనాథ్, కాలనీ అధ్యక్షులు బాలాజీ, పార్టీ డివిజన్ నాయకులు ముత్యాలు, రాజేందర్ రెడ్డి, పవన్ రెడ్డి, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ- చైతన్యపురి



ఆర్కేపురం డివిజన్ పరిధిలో ఆషాడ మాసం బోనాల పండుగ సందర్భంగా ఆదివారం రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి డివిజన్‌లోని వివిధ దేవాలయలను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు.

రాజ్యాధికారాన్ని సాధించుకుని ఆత్మగౌరవంతో ఉందాం

- హుజురాబాద్ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర ఎన్నికల కమిటీ నిర్వాహణ చైర్మెన్ ఈటల రాజేందర్



నవతెలంగాణ - నాగోల్

దేశ జనాభాలో సగభాగం ఉన్న బీసీ కులాలు ఐక్యమత్యంతో ఒకతాటిపై నిలిచి.. ఓటు హక్కును సక్రమంగా ఉపయోగించుకొని రాజ్యాధికారాన్ని సాధించుకొని ఆత్మగౌరవంతో ఉందామని హుజరాబాద్ ఎమ్మెల్యే, రాష్ట్ర బీజేపీ ఎన్నికల కమిటీ నిర్వహణ చైర్మన్ ఈటల రాజేందర్ అన్నారు. నాగోలులోని శుభం కన్వెన్షన్ హాల్లో బీసీ సమాజ్ ఆధ్వర్యంలో బీసీ, ఎంబీసీ సంఘాలు ఈటల రాజేందర్‌కు ఆదివారం ఆత్మీయ సత్కార సన్మానం చేశారు. దీంట్లో 130 బీసీ కులాల పెద్దలు పాల్గొని ఈటల రాజేందర్ ను పూల మాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఈటల మాట్లాడుతూ సమాజంలో అందరూ సమానత్వం, ఆత్మగౌరంతో ఉండాలంటే...పేదరికం, కష్టసుఖాలను ఎరిగిన వారికి రాజ్యాధికారం కల్పిస్తే అది సాధ్యం అవుతుందని వివరించారు. ఇటీవల కురిసిన వర్షాలకు చాలా మంది సర్వం కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై రాష్ట్ర బీజేపీ తరఫున కేంద్రం హెూం శాఖ మంత్రిని కలిసినట్లు తెలిపారు. అంతేకాదు వరద ముంపునకు గురైన ప్రాంతాలను గుర్తించి, సర్వే చేయించి వారిని ఆదుకోవాలని కోరినట్లు తెలిపారు. వెంటనే ఆ ప్రాంతాలను సందర్శించి.. సర్వే చేసి, జరిగిన నష్టాన్ని గుర్తించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, ప్రముఖ జర్నలిస్ట్ విట్టల్, నిర్వాహకులు సూర్యారావు, నాగపరిమిల, సతీష్ సాగర్, బీజేపీ నాయకులు సామ రంగారెడ్డి, చింతల సురేందర్ యాదవ్, ఆయా కుల సంఘాల అధ్యక్షులు, బీసీ కులాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి : సీఐ కౌశిక్



నవతెలంగాణ- జవహర్‌నగర్

సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలనిజవహర్ నగర్ సీఐ కౌశిక్ ప్రజలకు సూచించారు. జవహర్ నగర్ కార్పొరేషన్‌లోని సేవాలాల్ అండాలో సైబర్ నేరాలు, కమ్యూనిటీ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఫేస్‌బుక్‌లో తెలియని వ్యక్తులు ఫ్రెండ్ రిక్వెస్ట్ పెట్టినప్పుడు యాక్సెప్ట్ చేయకపోవడమే మంచిదన్నారు. షాపింగ్ మాల్ థియేటర్స్‌కు వెళ్లినప్పుడు మీకు గిఫ్ట్ వస్తుందని చెప్పే వారి మాటలు నమ్మొద్దని సూచించారు. తెలియని నెంబర్ల నుంచి ఫోన్ వస్తే ఎత్తవద్దని తెలిపారు. కాలనీలోకి కొత్త వ్యక్తులు వచ్చినప్పుడు 100కు డయల్ చేయాలన్నారు.

కరెంట్ స్తంభాన్ని ఢీ కొట్టిన బైక్.. ఇద్దరి మృతి, ఒకరికి గాయాలు

నవతెలంగాణ-శామీర్‌పేట

ద్విచక్రవాహనంపై వెళ్తూ కరెంట్ స్తంభాన్ని ఢీ కొట్టి ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే దుర్మరణం చెందారు. ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన శామీర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలోని బాబాగూడలో ఆదివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..వనపర్తి జిల్లా, కొత్తకోట మండలానికి చెందిన మహేష్ (20), తన తమ్ముడైన కృష్ణ(10)ను శామీర్‌పేట్ ఏరియాలోని గురుకుల పాఠశాలలో దించడానికి కేటీఎం బైక్‌పై వెళ్లారు. వారితోపాటు మరో వ్యక్తి ముగ్గురూ ఒకే బైక్‌పైన వెళ్తుండగా శామీర్‌పేట్-బాబాగూడ మధ్యలో పాత మసీద్ దగ్గరకు రాగానే బైక్ అదుపు తప్పి రోడ్డు పక్కనే ఉన్న కరెంట్ స్తంభానికి ఢీ కొట్టింది. దీంతో మహేష్, కృష్ణ ఇద్దరూ అక్కడికక్కడే మృతిచెందారు. మరో వ్యక్తికి తీవ్ర గాయాలు కాగా చికిత్స నిమిత్తం గాంధీ హాస్పిటల్‌కి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

అంబేద్కర్ ప్రపంచ మేధావి : అభినందన్‌రెడ్డి



నవతెలంగాణ-కాప్రా

అంబేద్కర్ ప్రపంచ మేధావి అని బీజేఆర్ కాలనీ వాస్తవ్యులు అభినందన్‌రెడ్డి అన్నారు. అంబేద్కర్ యువ జన సంఘం ప్రతినిధి తాడూరి గగన్ కుమార్ ఆధ్వర్యంలో చేపట్టిన అంబేద్కర్ జ్ఞానమాల కార్యక్రమాన్ని జమ్మిగడ్డ బీజేఆర్ కాలనీలో నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ అంబేద్కర్ చిత్రపటానికి కాప్రా మెకానిక్ అసోసియేషన్ సభ్యులు పూలమా లవేసి నివాళులర్పించారు. అనంతరం అభినందన్ రెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ ప్రపంచంలోనే గొప్ప మేధావి అని తెలిపారు. ఆయన రాసిన రాజ్యాంగంతోనే నేడు ప్రతీ పౌరుడు స్వేచ్ఛగా బతకగలుగుతున్నారని పేర్కొన్నారు. బడుగు బలహీన వర్గాలకే కాకుండా భారత దేశ ప్రజలందరి కోసం పాటుపడ్డారని గుర్తుకు చేశారు. ఆదివారంతో జ్ఞానమాల 61వారానికి చేరింది. బీజేఆర్ కాలనీ అధ్యక్షులు రహీం, సభ్యులు నరసింహాచారి, కొండ ల్, దయానంద్, నరేందర్‌రావు, నాగేష్, జాషువా, రాములు, బుల్లెట్ భాషా తదితరులు పాల్గొన్నారు.

ప్రతిపక్షాల మాటలు నమ్మొద్దు

- కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి
- బీజేపీ, కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరికలు



నవతెలంగాణ-శామీర్‌పేట

కాంగ్రెస్, బీజేపీ పార్టీ నాయకుల మాయమాటలు నమ్మి మోసపోవద్దని, తెలంగాణ అభివృద్ధి కేసీఆర్‌తోనే సాధ్యమని కార్మిక శాఖ మంత్రి చామకుర మల్లారెడ్డి అన్నారు. మేడ్చల్ నియోజకవర్గంలోని ఆయా మండలాలకు చెందిన ప్రతిపక్ష పార్టీలకు చెందిన పలువురు నాయకులు, మహిళలు ఆదివారం మంత్రి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి మల్లారెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో జరుగుతున్న రాష్ట్ర అభివృద్ధిని చూసి ఇతర పార్టీల నాయకులు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలతో సబ్బండ వర్గాలకు న్యాయం జరుతుందన్నారు. ఎవరు ఎన్ని కుట్రలు చేసినా వచ్చే ఎన్నికల్లో మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. పార్టీ కోసం కష్టపడి పనిచేస్తున్న వారిని గుర్తించి సముచితస్థానం కల్పిస్తామన్నారు. పార్టీలో చేరిన వారిలో ఎంసీపల్లి మండలానికి చెందిన బీజేపీ నాయకులు చంద్ర కాంత్ రెడ్డి, నందు, సాయి కిరణ్, మేడ్చల్ మండలంనుంచి అక్షయ్, ఆదికేశవ్‌రెడ్డి, బాలురెడ్డి, గోపాల రెడ్డి, ప్రజ్వల్ తదితరులు చేరారు. బీజేపీ, కాంగ్రెస్‌ను వీడి వంద మంది బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో మేడ్చల్ నియోజక వర్గం ఇన్‌చార్జి మహేందర్ రెడ్డి, డీసీఎంఎస్ వైస్ చైర్మెన్ మధుకర్ రెడ్డి, తుంకుంట మున్సిపాల్టీ చైర్మెన్ కారంగుల రాజేశ్వర్ రావు, ఎంపీపీలు ఎల్లుబాయి బాబు, హారిక మురళీగౌడ్, జడ్పీటీసీ అనిత లాలి, ఏఎంసీవైస్ చైర్మెన్ శ్రీకాంత్ రెడ్డి, బీఆర్ఎస్ ఎంసీపల్లి మండల అధ్యక్షుడు మల్లేష్ గౌడ్, శామీర్ పేట అధ్యక్షుడు సుదర్శన్, కౌన్సిలర్లు, స్థానిక ఎంపీటీసీలు, సర్పంచులు, కో ఆప్షన్ సభ్యులు, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, చంద్రశేఖర్ యాదవ్, దయానంద్ యాదవ్, అఫ్జల్ ఖాన్, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

కూరగాయల మార్కెట్‌లో ఫ్రిజ్ ఏర్పాటు

- ప్రారంభించిన ఎమ్మెల్యే బేతి, బండారి లక్ష్మారెడ్డి



నవతెలంగాణ-కాప్రా

కుషాయిగూడ మార్కెట్‌కు వచ్చే ప్రజల దాహం తీర్చేందుకు బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మార్కెట్‌లో ఫ్రిజ్‌ను ఏర్పాటు చేశారు. ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థా పకులు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బండారి లక్ష్మారెడ్డి ఫ్రిజ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కూరగాయల మార్కెట్‌కు ఎంతో మంది ప్రజలు వస్తారని తెలిపారు. వారి తాగునీటి అవసరం కోసం ఫ్రిజ్ ఏర్పాటు చేసిన లక్ష్మారెడ్డిని అభినందించారు. అనంతరం లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అనేక సేవా, సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మీర్‌పేట్, హెచ్‌బీ కాలనీ డివిజన్ కార్పొరేటర్ ప్రభుదాస్, ఏఎస్‌రావు నగర్ డివిజన్ ప్రెసిడెంట్ కాసం మహిపాల్ రెడ్డి, సార అనిల్, జంపాల్ రెడ్డి, మార్కెట్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

బోనాల పండుగకు హాజరైన ఎమ్మెల్యే బేతి



నవతెలంగాణ-కాప్రా

కుషాయిగూడలోని కూరగాయల మార్కెట్‌లో వర్తక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాల పండుగకు ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తెలంగాణ ప్రభుత్వం పండుగలకు పెద్దపీట వేస్తుందన్నారు.

కార్యక్రమంలో బీఎల్ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కాసం మహిపాల్ రెడ్డి, డప్పు గిరిబాబు, సార అనిల్ ముదిరాజ్, శ్రీనివాస్ రెడ్డి, రంగు ప్రసాద్ గౌడ్, సురేష్, గంప కృష్ణ, సార వినోద్, ఉపేందర్, శ్యామ్, రాకేష్, కుషాయిగూడ కూరగాయల వర్తక సంఘం అధ్యక్షుడు ఆకిటి శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి భూపతి వెంకటేష్ గుప్తా, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారం కోసం ఎమ్మెల్యే బేతి పర్యటన



నవతెలంగాణ-కాప్రా

ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి సమస్యల పరిష్కారం కోసం మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్‌రెడ్డి తో కలిసి ఆదివారం పర్యటించారు. న్యూ నర్సింహానగర్, ఎన్టీఆర్ నగర్, జయశంకర్ కాలనీ, శాంతినగర్, ఓల్డ్ మీర్పేట్, నర్సింహానగర్, అన్నపూర్ణా కాలనీ, లక్ష్మీనగర్, శ్రీనివాసనగర్ కాలనీల్లో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటి ఇంటికి తిరుగుతూ ప్రజల నుంచి సమస్యలు తెలుసుకున్నారు. తాగునీరు, కలుషిత నీరు, తాగునీటి లోప్రెజర్ సమస్య, వంగిపోయిన విద్యుత్ స్తంభాల ఆధునీకరణ, వీధి దీపాల ఏర్పాటు, మురికి కాలులో వ్యర్థాలను తొలగింపు, ఓపెన్ నాలాపై కప్పు నిర్మాణం, మాన్యువల్స్ ఏర్పాటు, డ్రయినేజీ, ఓపెన్ నాలా ఆధునీకరణ, మ్యాన్ హెూల్స్ ఏర్పాటు, లీకేజీ సమస్యను పరిష్కరించి ఆసరా పెన్షన్స్ ఇప్పించాలని స్థానిక కాలనీల ప్రజలు ఎమ్మెల్యేను కోరారు.ఆయన వెంట కాసం మహిపాల్ రెడ్డి, గిరిబాబు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు .

రేవంత్‌రెడ్డి..బిల్డప్ రాజకీయాలు మానుకో



- మాజీ మేయర్ బొంతు రామ్మోహన్

నవతెలంగాణ-ఉప్పల్

రేవంత్‌రెడ్డి బిల్డప్ రాజకీయాలు మానుకోవాలని మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ అన్నారు. కేసీఆర్ పై రేవంత్‌రెడ్డి చేసిన అనుచిత వాఖ్యలకు నిరసనగా ఉప్పల్ రింగ్ రోడ్డు కూడలి వద్ద నగర మాజీ మేయర్ బొంతు రాంమ్మోహన్ ఆధ్వర్యంలో గంధం జోష్నానాగేశ్వరరావు, బొంతు శ్రీదేవి, బన్నాల ప్రవీణ్, మేకల హనుమంత రెడ్డి, గొల్లూరు అంజయ్యలతో కలిసి టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా బొంతు రామ్మోహన్ మాట్లాడుతూ.. ప్రజా సమస్యలపై పార్లమెంట్‌లో ప్రశ్నిస్తావని ఎన్నుకుంటే ఐదేండ్లుగా మల్కాజిగిరి పార్లమెంటు పరిధిలో ఒక్క సమస్యను కూడా పట్టించుకోలేదన్నారు. అలాంటి నీకు కేసీఆర్, కేటీఆర్‌లపై మాట్లాడే హక్కు లేదని విమర్శించారు. పార్లమెంటులో ఏనాడైనా ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్‌పై ప్రశ్నించావా అని ఎద్దేవా చేశారు. ఇకనైనా రేవంత్‌రెడ్డి బిల్డప్ రాజకీయాలు మానుకోవాలని హితవు పలికారు. ప్రశ్నించే గొంతునని ఐదేండ్లుగా మల్కాజిగిరి ప్రజలను మోసం చేస్తున్నావని మండిపడ్డారు. కేసీఆర్, కేటీఆర్‌లను విమర్శిస్తే ఊరుకోబోమని తేల్చి చెప్పారు. కబడ్దార్ రేవంత్‌రెడ్డి ఇప్పటికైనా పుండాకోర్ రాజకీయాలు మానుకోవాలని హెచ్చరించారు. కార్యక్రమంలో నందికొండ శ్రీనివాస్ రెడ్డి, మేకల మధుసూదన్ రెడ్డి, కొక్కొండ జగన్, రమేష్, బింగి శ్రీను, కొండల్ రెడ్డి పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



- ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి

నవతెలంగాణ-ఉప్పల్

ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దాంతో ఎవరికీ ఎలాంటి అనారోగ్యాలు దరిచేరవని ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి అన్నారు. ప్రతి ఆదివారం పది నిమిషాలు అనే కార్యక్రమాన్ని ఆయన నివాసంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మన ఇండ్లలో వర్షపు నీరు నిలవకుండా తొలగించే కార్యక్రమం ప్రతి ఇంట్లో చేయాలని సూచించారు. ప్రతి వార్డుల్లోని ప్రజలకు అవగాహన కల్పించాలని ఉప్పల్ సర్కిల్ ఎంటమాలజిస్ట్ నరేష్ రెడ్డి, ఎంటమాలజీ సిబ్బందిని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వరరెడ్డి, గరిక సుధాకర్, దేవులపల్లి యాదగిరి పాల్గొన్నారు.

మణిపూర్‌లో శాంతిని నెలకొల్పాలి

- ప్రజాశాంతి పార్టీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కే.ఏ. పాల్



నవతెలంగాణ-మేడ్చల్

మణిపూర్‌లో శాంతిని నెలకొల్పాలని ప్రజా శాంతి పార్టీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కే.ఏ. పాల్ అన్నారు. ఆదివారం మేడ్చల్ పట్టణంలో మణిపూర్ బాధితులకు అండగా క్రైస్తవులు నిర్వహించిన శాంతి పరిరక్షణ ర్యాలీకి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మణిపూర్‌లో అల్లర్లను నియంత్రించడంలో విఫలమైన రాష్ట్ర ముఖ్యమంత్రి బీరేన్ సింగ్, హెూంమంత్రిలు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మూడు నెలలుగా వందలాది మంది చనిపోయిన వారి పట్ల మాట్లాడకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన ప్రధాని నరేంద్ర మోదీ దేశానికి క్షమాపణలు చెప్పి రాజీనామా చేయాలన్నారు. మత రాజకీయాలను పక్కన పెట్టి వెంటనే ఆ రాష్ట్ర డీజీపీని సస్పెండ్ చేయాలని కోరారు. మణిపూర్ ఘటనను సుమోటోగా తీసుకొని విచారణ చేపట్టాలని భారత ప్రధాన న్యాయమూర్తికి లేఖ రాసినట్లుగా గుర్తు చేశారు. చిన్నారుల మరణాల వార్తలు తెలుసుకుని నరేంద్ర మోదీ మణిపూర్‌లో శాంతి భద్రతలు కాపాడాలని కోరారు.

ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి



- మాజీ మేయర్ బొంతు రామ్మోహన్

నవతెలంగాణ-కాప్రా

అమ్మవారి ఆశీస్సులతో ప్రజలం దరూ సుభిక్షంగా ఉండాలని మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ అన్నా రు. బోనాల సందర్భంగా కుషాయి గూడ పరిధిలోని పలు ఆలయాలను రామ్మోహన్ దంపతులు సందర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనం తరం వారు మాట్లాడుతూ.. ప్రజలంతా అమ్మవారి ఆశీస్సులతో సుభిక్షంగా ఉం డాలని కోరారు. ఆదివారం ఉప్పలమ్మ, పోచమ్మ బోనాలకు, కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో శ్రీ మైస మ్మ, పోచమ్మ ఆలయాల్లో బోనాలు నిర్వహించారు. కుషాయిగూడ కూరగాయల మార్కెట్ వర్తక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాలకు హాజరయ్యారు. కార్యక్రమంలో చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్, మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గంధం నాగేశ్వరరావు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిలో 18వ వార్డు ముందంజ : కౌన్సిలర్



నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ మున్సిపాల్టీ పరిధిలోని 18వ వార్డు అభివృద్ధి పథంలో దూసుకెళ్తోందని కౌన్సిలర్ భవానీ రాఘవేందర్‌గౌడ్ అన్నారు. ఆదివారం మున్సిపాల్టీ పరిధిలోని 17, 18వ వార్డులకు రూ.20లక్షల నిధుల వ్యయంతో చేపట్టబోయే సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ మంత్రి మల్లారెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ మర్రి దీపికా నర్సింహారెడ్డిల సహకారంతో వార్డులో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. మిగిలిన పనులను సైతం త్వరలోనే పూర్తిచేస్తామని వెల్లడించారు. కార్యక్రమంలో కృష్ణమూర్తి పంతులు, మోహన్ రావు పంతులు, శ్రీనివాస్, వెంకటేష్, రామకృష్ణ, రాజులతో పాటు కాలనీవాసులు పాల్గొన్నారు.

ఘనంగా బీరప్ప బోనాలు



- జవహర్ నగర్ మేయర్ కావ్య

నవతెలంగాణ-జవహర్‌నగర్

బీరప్ప ఆశీస్సులతో రాష్ట్రం అభివృద్ధి జరగాలని, ప్రతి గ్రామం లో చెరువులు నిండటంతో రైతులు సంతోషంగా ఉన్నారని మేయర్ మేకల కావ్య అన్నారు. ఆదివారం జవహర్‌నగర్ కార్పొరేషన్‌లో బీరప్ప బోనాల పండుగ సందర్భంగా మేయర్ బోనమెత్తి బీరప్పకు సమ ర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బోనాలు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు నిలయమని తెలిపారు. బీరప్ప కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరారు. సీఎం కేసీఆర్ విజన్‌తో కాళేశ్వరం ప్రాజెక్టుతో చెరువులు నింపి రైతాంగానికి బాసటగా నిలచారని పేర్కొన్నా రు. రైతును రాజును చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. శ్రావణ మాసంలో నిర్వహించే బోనాలతో వర్ష కాలంలో సంభవిం చే అంటు రోగాలు దరిచేరవని పేర్కొన్నారు. జవహర్ నగర్ కురుమ సంఘం నాయకుడు బీఆర్ఎస్ జిల్లా నాయకులు మేకల అయ్యప్ప ఆధ్వర్యంలో బోనాలు నిర్వహించారు. డప్పుచప్పులతో, పోతరాజుల విన్యాసాలతో ఆలయ ప్రాంగాణమంతా మారుమోగింది. కార్యక్రమంలో మేడ్చల్ నియోజవకర్గ ఇన్‌చార్జి చామకూర మహేందర్‌రెడ్డి, డిప్యూటీ మేయర్‌రెండ్డి శెట్టి శ్రీనివాస్, కార్పొరేటర్లు, ముర్గేష్, రాంచందర్, మేరు సతీష్, నాయకలు ఆలూరి రాజశేఖర్, సతీష్ గౌడ్, మనోధర్‌రెడ్డి, యువజ న నాయకుడు మేకల భార్గవ్ రామ్, ప్రసాద్ గౌడ్, ఆలయ కమిటీ సభ్యులుపాల్గొన్నారు.

వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌దే అధికారం : భీమిడి జైపాల్‌రెడ్డి

- తూంకుంట మున్సిపాల్టీలో వివిధ వార్డులకు అధ్యక్షుల ఎన్నిక



నవతెలంగాణ-శామీర్‌పేట

బీఆర్ఎస్ ప్రభుత్వంపై ప్రజానీకం విసిగిపోయారని వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని తూంకుంట మున్సిపాల్టీ అధ్యక్షుడు భీమిడి జైపాల్‌రెడ్డి ధీమా వ్యక్తంచేశారు. ఆదివారం తూంకుంట మున్సిపాల్టీ దేవరయాంజాల్‌లో మున్సిపాల్టీ అధ్యక్షుడు భీమిడి జైపాల్‌రెడ్డి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో 10,11,13,16 వార్డులకు కాంగ్రెస్ కమిటీలను ఎన్నుకున్నారు. 10వ వార్డు అధ్యక్షుడిగా గుడిసెని హరికృష్ణ, బీసీసెల్ అధ్యక్షుడిగా చింతోజి భిక్షపతి, ఎస్సీసెల్ అధ్యక్షుడిగా నానిగళ్ల రవిని ఎన్నుకున్నారు. 11వ వార్డు అధ్యక్షుడిగా ఎల్లెంకి గౌతమ్ గౌడ్, బీసీసెల్ అధ్యక్షుడిగా కుక్కునూరు నాగరాజు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా మోటే నరేష్, ఉపాధ్యక్షులుగా పూదరి శశాంక్‌గౌడ్, ప్రధాన కార్యదర్శిగా మామిన్ల హరివర్ధన్ (కమలాసన్), ఎన్ఎస్‌యూఐ అధ్యక్షులుగా తూంకుంట భరత్ గౌడ్ ఎన్నికయ్యారు. 13వ వార్డు అధ్యక్షుడిగా నాలిక మహేందర్, ఎన్నికయ్యారు. 16వ వార్డు అధ్యక్షుడిగా గొడుగు బాలకృష్ణ, ఉపాధ్యక్షులు పిడుగు నాగరాజు, యూత్ అధ్యక్షులుగా మనిగొండ శివకుమార్‌లు ఏకగ్రీ వంగా ఎన్నికయ్యారు. కార్యక్రమంలో శామీర్‌పే ట్ మాజీ జెడ్పీటీసీ పి.బాలేష్, మాజీ వార్డు సభ్యులు గుడిసేని నారాయణ, మున్సిపల్ ఉపాధ్యక్షులు వలందాస్ మురళీ గౌడ్, కందాల రాము, ఎస్సీసెల్ అధ్యక్షులు నానిగళ్ల హరిగోపా ల్, మున్సిపల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తూంకుంట జగదీష్‌గౌడ్, ఓబీసీ సెల్ కార్యదర్శి కుక్కునూరు హరిగోపాల్, ఓబీసీ సెల్ జాయింట్ సెక్రెటరీ గంధం పాండు గౌడ్, మున్సిపల్ నాయకులు చిర్రబోయిన రామచంద ర్ యాదవ్, మోత్కుల మల్లేష్ యాదవ్, సుతార్ గూడెం దుర్గయ్య, యూత్ నాయకులు నాగిరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, గుడిసేని సాయికృష్ణ, మనిగొండ నరేష్, మోటే వేణు, ఎన్ ఎస్‌యూఐ నాయకులు కొత్తపేట్ భరత్ రెడ్డి, కట్ట హర్షరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'10 గంటలకు..10నిమిషాలు' కార్యక్రమంలో కమిషనర్



నవతెలంగాణ- మేడ్చల్

మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ ఆదేశాల మేరకు ప్రతి ఆదివారం పది గంటలకు పది నిమిషాలు కార్యక్రమం నిర్వహించినట్లు మున్సి పల్ కమిషనర్ వేముల రాములు తెలిపారు. ఆదివారం మేడ్చల్, గుండ్లపోచంపల్లి మున్సిపా ల్టీల్లో ఆయన పర్యటించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలతో సీజనల్ వ్యాధులు ప్రభలే ప్రమా దం ఉన్నందున పారిశుధ్య పనులు చేపట్టారు. వర్షపు నీటిలో బ్లీచింగ్ పౌడర్, సున్నం, ఆయిల్ బాల్స్ వేశారు. మున్సిపల్ ప్రజల ఆరోగ్యం కోసం అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంటున్నా మని కమిషనర్ వెల్లడించారు. ప్రజలు వ్యక్తిగత శుభ్రత పాటించడం ద్వారా సీజనల్ వ్యాధులకు అరికట్టవచ్చని తెలిపారు. పాత డ్రమ్ములు, పాడైపోయిన కూలర్లలో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి సానీటరి ఇన్స్‌స్పెక్టర్ రాంచందర్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

రక్త దానం చేసి.. ప్రాణ దాతలు కావాలి



- అపర్ణ తులిప్ వెల్‌ఫేర్ సొసైటీ సెక్రటరీ టీఎస్ మణి

నవతెలంగాణ-మేడ్చల్

రక్తదానం చేసి ప్రాణ దాతలు కావాలని అపర్ణ తులిప్ వెల్‌ఫేర్ సొసైటీ సెక్రటరీ టీఎస్ మణి అన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపాల్టీలోని అపర్ణ తులిప్‌వెల్ ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో దాదాపు 100మంది పాల్గొని రక్తదానం చేశారు. అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ.. రక్తదానం చేయడం ద్వారా ఆపదలో ఉన్నవారి ప్రాణాలు కాపాడిన వాళ్లం అవుతామన్నారు. ప్రతిఒక్కరూ ఇలాంటి కార్యక్రమంలో భాగస్వామ్యులై రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. ప్రతిరోజూ రక్తం అవసరం ఉండి ఎంతోమంది ఇబ్బందులకు గురౌతున్నారని వాపోయారు.

ప్రమాదాల్లో గాయపడిన వారు రక్తం కోసం పాట్లు పడుతున్నారని తెలిపారు. వారికి రక్తదానం చేయడం వల్ల ఎంతో మంది ప్రాణాలను కాపాడవచ్చని తెలిపారు. రక్తదానం చేసేందుకు మరింత మంది ముందుకు రావాలని నిర్వాహకులు కోరారు. ఈ కార్యక్రమంలో అపర్ణ తులిఫ్ ఓనర్స్ వెల్ ఫేర్ సొసైటీ ప్రెసిడెంట్ రాజశేఖర్, జనరల్ సెక్రటరీ ఉమా మహేశ్వర రావు, జాయిట్ సెక్రటరీ టీఎస్ మణి, కమిటీ సభ్యులు లింగా స్వామి, వంశీ, నరేష్, సుమలత, దాతలు శిరీష, సుమిత్‌చడా, సుధాకర్, ప్రవీణ్, పార్థసారథి, గణేష్, సురేష్ బాబు, రజిత, మనీషా, భాస్కర్, సోహదీప్, రమ్య, పావని తదితరులు పాల్గొన్నారు.

యాప్రాల్‌లోని కాలనీలో ఎమ్మెల్యే పర్యటన

నవతెలంగాణ-నేరేడ్‌మెట్



నేరేడ్‌మెట్ డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలలో మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, స్థానిక కార్పొరేటర్ కొత్తపల్లి మీనా ఉపేందర్ రెడ్డితో కలిసి పర్యటించారు. యాప్రాల్‌లోని సాయికృష్ణ ఫేజ్ 1,2,3 ఐ, కాలనీల్లో పాదయాత్ర చేసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కాలనీలోని డ్రయినేజీ, రోడ్ల నిర్మాణానికి తగిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే స్థానికులకు హామీ ఇచ్చారు. కాలనీ వాసులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పనకు కృషి చేస్తానని చెప్పారు.

స్వచ్ఛ సర్వేక్షన్ యాప్ ద్వారా ప్రజల అవసరాలు కనుగొనాలి

నవతెలంగాణ-దుండిగల్



కుత్బుల్లాపూర్ నియోజక వర్గం దుండిగల్ మున్సిపల్ కమిషనర్ కే. సత్యనారాయణ రావు ఆస్తి పన్ను వసూలులో భాగంగా ఆదివారం బిల్ కలెక్టర్స్‌కి సమావేశం నిర్వహించారు. అండర్ అసెస్మెంట్, అన్-అసెస్మెంట్ కానివి గుర్తించి వాటిని అసెస్మెంట్ చేయాలనీ, ఉదయాన్నే 8.00 వరకు టాక్స్ కలెక్షన్‌లో బిల్ కలెక్టర్స్ వుండాలని సూచించారు. అదేవిధంగా స్వచ్ఛ్ సుర్వేక్షన్ -2023 లో భాగంగా " ఫీడ్ బ్యాక్"ను హెచ్‌టీటీపీ:// ఎస్ బీఎంయు ఆర్ బి ఏ ఎం. ఓ ఆర్ జీ/ ఫీడ్ బ్యాక్ స్వచ్ఛత యాప్, మై గవర్నమెంట్పేమెంట్ యాప్ ఎస్ఎస్ 2023 ఓట్ ఫర్ యువర్ సిటీ యాప్ ద్వారా మున్సిపల్ ప్రజలనుండి తీసుకోవాలని అన్నారు.

పలు ప్రాంతాల్లో ఘనంగా బోనాల పండుగ



నవతెలంగాణ-మల్కాజిగిరి

గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని జెఎల్ఎస్ఎన్ నగర్ ఐఎన్‌నగర్ ఏరియాలలో బోనాల పండగ సందర్భగా ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత రావు ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రామూయాదవ్, సాదు పరమేష్, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నేరేడ్‌మెట్: మౌలాలి డివిజన్ పరిధిలోని హనుమాన్ నగర్‌లో ఆదివారం బోనాల పండుగ ఘనంగా జరిగింది.



బోనాల పండుగను అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. మహిళలు నూతన వస్త్రాలు ధరించి బోనాలు ఎత్తుకుని డప్పు, చప్పుళ్ల మధ్య ఊరేగింపుగా వచ్చి అమ్మవారిని దర్శించుకుని నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. శివసత్తుల పునకాలు, పోతరాజుల విన్యాసాలు భక్తులను ఆకట్టుకున్నాయి. బోనాల పండుగ ఉత్సవానికి మౌలాలి డివిజన్ కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతికి చిహ్నమైన బోనాల పండుగను కాలనీ వాసులందరూ ఒక ఇంటి కుటుంబ సభ్యులుగా జరుపు కోవడం ఆనందంగా ఉందన్నారు. డివిజన్‌లోని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నానని అన్నారు.

దుండిగల్: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లిలో బోనాల పండుగ ఉత్సవాల సందర్భంగా ఆదివారం ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ ముఖ్య అతిధిగా మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డితో కలిసి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలపై అమ్మవారి ఆశీస్సులు, దీవెనలు ఎల్లప్పుడు ఉండాలని, వారిని సుఖశాంతులతో, సిరి సంపదలతో ఉండేలా దీవించాలని వేడుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ ఆగం పాండు, ఆగం రాజు ముదిరాజ్, కాసాని సుధాకర్, వీరేష్ ముదిరాజ్ బీఆర్ఎస్ పార్టీ నిజాంపేట్ కార్పొరేషన్ అధ్యక్షుడు రంగా రాయ ప్రసాద్, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు, యువ నాయకులు, మహిళా బస్తీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



ఏఐబీఎస్ఎస్ జిల్లా కార్యదర్శిగా శంకర్ నాయక్



నవతెలంగాణ-దుండిగల్

మేడ్చల్ జిల్లా ఆల్ ఇండియా బంజారా సేవ సంఘ్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నూతన కార్యవర్గ సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం అధ్యక్షులు రామచంద్రనాయక్, తెలంగాణ గిరిజన కార్పొరేషన్ చైర్మెన్ వాల్యా నాయక్ జిల్లా ఇన్‌చార్జి దేవిదాస్ రాథోడ్‌ల ఆధ్వర్యంలో కార్యవర్గం ఎంపిక నిర్వహించారు. ఈ సందర్భంగా ఎబీఎస్ఎస్ అధ్యక్షులుగా పోచారం మున్సిపాలిటీ వైస్ చైర్మెన్ నాన వత్ రెడ్యానాయక్, ప్రధాన కార్యదర్శిగా దుండిగల్ మున్సిపాలిటీ 27వ వార్డ్ కౌన్సిలర్ కొర్ర శంకర్ నాయక్ చౌహన్ ఎన్నికైయ్యారు. ఈ సమావేశంలో వివిధ కార్పొరేషన్ కార్పొరేటర్‌లు దీప్ లాల్ చౌహన్ సుమన్ రాథోడ్, సుభాష్ రాథోడ్, బాలాజీ నాయక్ కౌన్సిలర్ నాను నాయక్, సోమ్లాల్ స్థానిక నాయకులు బంజారా సంఘ నాయకులు పాల్గొన్నారు.

సంగీత నృత్య కళా కదంబం

నవతెలంగాణ-కల్చరల్



సరస్వతి సంగీత నృత్య శిక్షణాలయం 21 వ వార్షికోత్సవం భారతీయ విద్యా భవన్ ఆడిటోరియంలో నిర్వహించారు. ముందుగా శిక్షణాలయ విద్యార్థినీ, విద్యార్థులు వీణా వాదన గోష్ఠి శ్రావ్య భరితం చేయగా వాయులీన విన్యాసం తదుపరి వాగ్గేయకారుల కృతుల గాన గోష్ఠి రసరమ్యంగా సాగింది. అనంతరం భరత నాట్య ప్రదర్శనతో కళాకారిణులు ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన సభా కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకులు రంగరాజన్ పాల్గొని భారతీయ సంస్కృతిని ప్రతిబింబించే సంగీత నృత్యాలు నేటి తరాలకు నేర్పాలన్నారు. ఆ దిశగా కృషి చేస్తున్న ప్రతిమ శశిధర్‌ను అభినందించారు. ప్రతి సంవత్సరం లాగానే సంగీత నాట్య రంగాలలో సేవ చేస్తున్న కళాకారులు జొన్నలగడ్డ ఈశ్వర ప్రసాద్, జొన్నలుగడ్డ చిద్రూప లక్ష్మిను సత్కరించారు. వేదిక పై క్షీర సాగరం ఓరుగంటి ఆనంద మోహన్, సునీత రావు, రమ రవి, జె.సత్య శ్రీరామ్, సి.వీ. ఎల్.నరసింహ రావు పాల్గొన్నారు. ఏం. సీతా రామ శర్మ వ్యాఖ్యానం సందర్భోచితంగా ఉంది.

కూచిపూడి నృత్యాలు నయన మనోహరం



నవతెలంగాణ-కల్చరల్

అలరులు కురియగా ఆడినదే, ఆడివో అల్లడివో హరి వాసము, వంటి వాగ్గేయకారుడు అన్నమయ్య కీర్తనాలోతో పాటు దుర్గా స్తుతిని కూచిపూడి నృత్య శైలిలో నర్తించి కళాకారిణిలు ప్రేక్షకుల ను ముగ్దుల చేశారు. లక్ష్మి నగర్ కాలనీ లోని శ్రీ వెంకటేశ్వర అలయంలో వెంకటేశ్వర భక్త సమాజం నిర్వహణ లో స్వామి వారి కల్యానోత్సావం అనంతరం ప్రముఖ నాట్య గురువు కె.రాజేశ్వరి శిష్య బృందం కూచిపూడి నృత్య శైలిలో నర్తించారు. ఆలయ చైర్మెన్ వై.ఎస్. ఆర్.మూర్తి కళా కారులను సత్కరించారు. ప్రముఖ నాట్యగు రువు రమణి సిద్ధి, కళా పోషకుడు డీ.శంకర్ తమ అభినందనలు తెలిపా రు.ఆలయ సభ్యులు రామచంద్రమూర్తి, కనక దుర్గ,భాను ప్రసాద్ పాల్గొన్నారు.

దోమల నివారణ పట్ల అవగాహన ర్యాలీ

- దోమల నివారణ పట్ల అవగాహన ర్యాలీ
- కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్

నవతెలంగాణ-కూకట్‌పల్లి



తెలంగాణ రాష్ట్ర పురపాలక మున్సిపల్ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ఆదేశాల మేరకు ప్రతి ఆదివారం ఉదయము 10 గంటల 10 నిమిషాలకు నిర్వహించే దోమల నివారణ పట్ల అవగాహన ర్యాలీలో భాగంగా ఆదివారం ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలో సాయి నగర్ వెస్ట్, రాఘవేంద్ర కాలనీలలో, డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, జీహెచ్ఎంసీ ఎంటమాలజీ ఏ.ఈ ఉషారాణి, ఎంటమాలజీ సిబ్బందితో కలిసి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రత్యేక ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రజలందరూ కూడా ప్రతి ఆదివారము ఉదయము 10 గంటలకు ఒక 10 నిమిషాలు, మన ఇంటి పరిసరాలలో నిలువ ఉన్న నీటి పాత్రలను పూల కుండీలు, నల్లా గుంతలు, ప్లాస్టిక్ డ్రమ్ములు, సిమెంట్ గోలాలు, పగిలిపోయిన మట్టి కుండలు, పగిలిపోయిన ప్లాస్టిక్ బకెట్లు, కొబ్బరి బొండాలు, మనం తాగి పడేసిన టీ గ్లాసులు, ప్లాస్టిక్ కప్పులు, నీటి సంపులు, వారానికి ఒకసారి తనిఖీ చేసి అట్టి నీరును తొలగించాలని అన్నారు. ప్రతి ఆదివారం ఒక పది నిమిషాల కేటాయిస్తూ నీటి నిల్వలను తనిఖీ చేసుకొని తొలగించాలని అన్నారు. దోమ కాటు ద్వారా మనకి డెంగ్యూ జ్వరం, మలేరియా జ్వరం, చికెన్ గున్యా, మెదడువాపు, బోధకాలు జ్వరా లు వచ్చే అవకాశం ఉంది కాబట్టి ప్రజలందరూ మీ కాలనీకి వచ్చే ఎంటమాలజీ సిబ్బందికి సహకరించి వారిచ్చే సూచన లు పాటించాలనీ కార్పొరేటర్ తెలియజేశారు. ఈ కార్యక మంలో డివిజన్ అధ్యక్షులు సమ్మారెడ్డి, ప్రధానకార్యదర్శి గుడ్ల శ్రీనివాస్, శివరాజ్ గౌడ్, జి.ప్రభాకర్, కాయితి నరసిం హులు, స్వరూపా రాణి, ఉమేష్, సంతోష్ బిరాదర్, సాయి గౌడ్, ఎంటమాలజి సూపర్ వైజర్ డి. నరసింహులు, ఎంటమాలజి సిబ్బంది కాలనీవాసులు పాల్గొన్నారు.

బీమా ఉంటే జీవితానికి ధీమా ఉన్నట్లే..

- టీపీసీసీ సభ్యులు గొట్టిముక్కల వెంగళరావు



నవతెలంగాణ-కూకట్‌పల్లి

నియోజకవర్గంలోని కేరళ కాలనీలోని ఎన్‌సీఎస్ గార్డెన్‌లో ఆదివారం జరిగిన తెలంగాణ సేవ టాక్సీ ఆల్ డ్రైవర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డ్రైవర్స్ బీమా పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కూకట్‌పల్లి కాంగ్రెస్ సీనియర్ నాయకులు, పీసీసీ సభ్యులు గొట్టిముక్కల వెంగల్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా డ్రైవర్స్‌కు ధీమా ఇచ్చేందుకు భీమా కార్డులను డ్రైవర్స్‌కి అందజేసారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రతి నిత్యం రోడ్ల మీద వాహనాలు నడుపుతూ బ్రతుకు బండి సాగించే వాహన డ్రైవర్‌లకు, బీమా తీసుకుంటే జీవితానికి ధీమా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌టీ డీఏ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు గాలి అనిల్ కుమార్, రాష్ట్ర అధ్యక్షులు పింగిలి సంప త్ రెడ్డి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నాగపురీ సంతోష్ గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు నూనె సుధాకర్, రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ హనుమోల్ల సంజీవులు, రాష్ట్ర సలహాదారులు మెరుగు నగేష్ తదితరులు పాల్గొన్నారు.



గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని భవని నగర్‌లో దేవిక ఫ్యాషన్ క్లాత్ షోరూంను ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత రావు ప్రారంభించారు. ఈ కార్య క్రమంలో బీఆర్ఎస్ నాయకులు రామూయాదవ్, షాప్ నిర్వాహకులు సంతోష్ కుమార్, మధుసూదన్, మౌనిక, అనిత, నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మల్కాజిగిరి



గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని ఈస్ట్ ఐఎన్‌న గర్‌లో ఇటీవల సత్యం కుమార్ 6 సం॥ బాబుకు కుక్క క రువడం జరిగింది.ఆదివారం ఎమ్మెల్యే మైనంపల్లి హన్మ ంత రావు బాలుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, 1 లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందజేస్తానని తెలి పారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మేకల రామూ యాదవ్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మల్కాజిగిరి

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని వివిధ కాలనీలకు చెందిన సంక్షేమ సంఘాల ప్రతినిధులు బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆదివారం ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్‌ని తన నివాసం వద్ద కార్యాలయంలో కలిసి పలు సమస్యలపై వినతి పత్రాలు, సమస్యలపై స్పందించిన ఎమ్మెల్యే వెంటనే సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి వాటి పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

నవతెలంగాణ-దుండిగల్/కుత్బుల్లాపూర్





ఫాస్ట్ ఫుడ్ సెంటర్‌ను ప్రారంభించిన కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, సూరారం 129 డివిజన్ పరిధిలోని రాజీవ్ గాంధీ నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన "ఫాస్ట్ ఫుడ్ సెంటర్" ను ఆదివారం స్థానిక కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొని స్థానిక బీఆర్ఎస్ నాయకులు దొడ్ల శ్రీనివాస్, విజయ్, అజయ్, టాక్ లక్ష్మణ్, చాకలి వెంకటేష్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. స్వయం ఉపాధి పై దృష్టి సాధించాలని యువతకు సూచించారు.



ప్రభుత్వ విప్, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుని కుత్బుల్లాపూర్ నియోజక వర్గం పరిధిలోని పలు ప్రాంతాలకు చెందిన ప్రజలు, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు శంభీపూర్ కార్యాలయంలో ఆదివారం కలిశారు.

నవతెలంగాణ-దుండిగల్

పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కుమారుడు గూడెం విష్ణువర్ధన్ రెడ్డి హార్ట్ స్ట్రోక్‌తో మరణించగా వారి కుటుంబాన్ని ఆదివారం మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర నాయకుడు కూన శ్రీశైలం గౌడ్ పరామర్శించారు.



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కార్మికుల పక్షాన నిలబడేది బీఆర్‌టీయు



- ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

కార్మికుల పక్షాన నిలబడిన వారికి అండగా నిలబడేది బీఆర్‌టీయు యూనియన్ అని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, గాంధీ నగర్ పారిశ్రామిక వాడలోని ఎంటీఏఆర్ కంపెనీలో ఆగష్టు 3వ తేదీన జరగబోయే కార్మిక యూనియన్ ఎన్నికలలో బీఆర్ఎస్ అనుబంధ సంస్థ (బీఆర్‌టీయు) తరుపున పోటీ చేస్తున్న మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి మర్రి రాజాశేఖర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కార్మికులకు ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఆదివారం చింతల్ డివిజన్ వైఎంఎస్ కాలనీలోని వైఎంఎస్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన కార్మికుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్మికుల శ్రేయస్సుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది అని, కార్మికులకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించడానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని హామీ ఇచ్చారు. నేడు తెలంగాణ రాష్ట్రంలో ఎన్నో పరిశ్రమలు నెలకొల్పుతూ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కనీస వేతన బోర్డ్ చైర్మెన్ నారాయణ, బీఆర్‌టీయు రాష్ట్ర నాయకులు రవి సింగ్, ఈఎస్ఐ బోర్డ్ సభ్యులు కె.వి.రమణా రెడ్డి, ఎంటీఏఆర్ పరిశ్రమ బీఆర్‌టీయు యూనియన్ సెక్రెటరీ ఎం. రాజయ్య కార్మిక నాయకులు సత్యప్రసాద్, నేతలు కార్మిక సోదరులు పాల్గొన్నారు.

25వ వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, షాపూర్ నగర్ ఎం.జె. గార్డెన్స్‌లో 129 సూరారం డివిజన్ పరిధిలోని షాపూర్ నగర్ బ్రహ్మ కుమారీస్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన 25వ వార్షికోత్సవంలో ఆదివారం ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ ముఖ్య అతిథిగా పాల్గొన్ని జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ కార్యక్రమంలో శివ శక్తి ధ్యాన యోగ వారి ఆధ్వర్యంలో చిన్నారుల చే యోగ విన్యాసాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బ్రహ్మకుమారీస్ ఏర్పాటు చేసే ప్రతి ఒక్క కార్యక్రమానికి తాను ముందుంటా అన్నారు. ప్రతి ఒక్కరూ ప్రతి రోజు ఉదయం యోగాసనాలు తప్పనిసరిగా చేయాలనీ, ఒక దినచర్యగా అనుసరించాలి అన్నారు. మానసిక ప్రశాంతత వల్ల సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి.కె. శారదా దీదీ జి, బి.కె. సరోజ దీదీ జి, జ్యోతి దీదీ జి, షాపూర్ నగర్ సెంటర్ ఇన్‌చార్జి మంజుల, మాజీ కార్పొరేటర్ పాల కృష్ణ, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, రుద్రా అశోక్, సీనియర్ నాయకులూ అత్తిరి మారయ్య తదితరులు పాల్గొన్నారు.

'ప్రగతి యాత్ర'లో భాగంగా ఎమ్మెల్యే పర్యటన



- కోటి రూపాయలతో పూర్తి చేసిన రోడ్లు, డ్రయినేజీ వంటి అభివృద్ధి పనులు పరిశీలన

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ 92వ రోజు ప్రగతి యాత్ర లో భాగంగా ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, 132-జీడిమెట్ల డివిజన్ పరిధిలోని బ్యాంక్ కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా కోటి రూపాయలతో పూర్తి చేసిన రోడ్లు, డ్రయినేజీ వంటి అభివృద్ధి పనులు పరిశీలించారు. అదే విధంగా సంక్షేమ పథకాలు ఏ విధంగా అందుతున్నాయో ప్రజలను అడిగి తెలుసుకున్నారు. కాగా తమ బస్తీల అభివృద్ధికి నిధుల కొరత లేకుండా ఎల్లవేళలా సహాయ సహకారాలు అందించినందుకు కాలనీ వాసులు ఎమ్మెల్యేకి ఘన స్వాగతం పలికి కృతజ్ఞతలు తెలిపారు. మిగిలి ఉన్న చిన్నపాటి పనులను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా ఎమ్మెల్యే మిగిలిన పనుల కోసం వెంటనే వ్యయ ప్రణాళికలు రూపొందించి వాటిని పూర్తి చేయడానికి వెంటనే చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అధికారులు హెచ్ ఎండబ్ల్యూఎస్ డీజీఎం రాజేష్, మేనేజర్ శివ ప్రసాద్, ఇంజినీరింగ్ విభాగం ఏఈ.సురేందర్ నాయక్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కుంటా సిద్దిరాములు, సంపత్ మాధవ్ రెడ్డి, గుమ్మడి మధుసూదన్ రాజు, నరేందర్ రెడ్డి, జ్ఞానేశ్వర్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

మహిళల అభ్యున్నతి కోసమే డిక్లరేషన్ చేసింది

- డా. సత్యం శ్రీరంగం

నవతెలంగాణ-బాలానగర్



టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షులు, మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు రేవంత్ రెడ్డి సమక్షంలో టీపీసీసీ అధికార ప్రతినిధి, పీసీసీ సభ్యులు డా.సత్యం శ్రీరంగం ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన కూకట్‌పల్లి నియోజకవర్గానికి చెందిన బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పుణ్యవతి తాళ్లూరి, నాదెండ్ల వీరయ్య కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్ రెడ్డి మాట్లాడుతూ మహిళలకి కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటూ సమానంగా గౌరవిస్తుందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మంత్రి మండలిలో మహిళలకు ఎక్కువ స్థానాలను ఇచ్చి గౌరవం కల్పించిందని అన్నారు. వడ్డీ లేని రుణాలను మహిళలకు అందించింది కాంగ్రెస్ పార్టీయేనని గుర్తుచేశారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మహిళా కమిటీలు ఏర్పాటు చేయాలని, ఎన్నికల సమయం కాబట్టి ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి కంకణ బద్దులై ప్రతి ఒక్కరు పాటుపడాలని కాంగ్రెస్ పార్టీ గెలుపే ధ్యేయంగా పనిచేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఏక కాలంలో రూ.2 లక్షల రుణమాఫీ, ఇంటి నిర్మాణం కోసం రూ.5 లక్షలు, ఆరోగ్యశ్రీ పథకం ద్వారా రూ.5 లక్షల వరకు ఉచిత వైద్యం, రూ.500 లకే గ్యాస్ సిలిండర్ ఇస్తామని హామీ ప్రజలోకి తీసుకువెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి పుష్పారెడ్డి, ఏ బ్లాక్ అధ్యక్షురాలు రమాదేవి, ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ అధ్యక్షురాలు విజయలక్ష్మి, కేపీహెచ్‌బీ డివిజన్ మహిళా అధ్యక్షురాలు రజిత, బాలాజీ నగర్ డివిజన్ మారుతీ, అల్లాపూర్ డివిజన్ అధ్యక్షురాలు భారతమ్మ, బేగంపేట డివిజన్ అధ్యక్షురాలు రాధా పాల్గొన్నారు.

అంటువ్యాధులు రాకుండా చర్యలు తీసుకోవాలి



- టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సొంటి రెడ్డి పున్నారెడ్డి

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

పది రోజులుగా కురిసిన వర్షాల కారణంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలో పేరకపోయిన చెత్తను ,డ్రయినేజీ వ్యవస్థను, రోడ్లను శుభ్రంగా క్లీన్ చేయించి అంటువ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, జీహెచ్ఎంసీ అధికారులను టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సొంటి రెడ్డి పున్నారెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం గాజులరామారం డివిజన్ గాజుల రామారం ప్రాంతంలో ఏర్పాటు చేసిన సమావేశం లో ఆయన మాట్లాడుతూ మురికివాడల ప్రాంతాల్లో దోమలు, ఈగలు ప్రబలకుండా ఫాగింగ్ కొట్టించాలని పలు బస్తీలలో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడంతో పాటు, విష జ్వరాలు ప్రబలకుండా పేద ప్రజలకు మందులు పంపిణీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు లాల్ మహమ్మద్, కాంగ్రెస్ యువ నాయకులు దండే సతీష్, దండే రాజు పున్నన్న అభిమాన సంఘం అధ్యక్షుడు రాజ్ కుమార్, ఉమేష్ పాల్గొన్నారు.

హన్మంత్ రెడ్డి సారథ్యంలో ఘనంగా బోనాల పండుగ



నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లిలోని కేహెచ్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో టీపీసీసీ ప్రతినిధి కొలన్ హన్మంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో విచ్చేసి, టీపీసీసీ ప్రతినిధి కోలన్ హన్మంత్ రెడ్డిని కలిసి బోనాల సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. సాయంత్రం తొట్టెల ఊరేగింపు, పోతురాజుల విన్యాసాలతో భక్తులు భారీ ర్యాలీ ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు. అనంతరం వేల మంది కార్యకర్తలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పలు డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.



ఆత్మ రక్షణకు మార్షల్ ఆర్ట్స్ ఎంతో తోడ్పడుతుంది



నవతెలంగాణ-అడిక్ మెట్

మార్షల్ ఆర్ట్స్ ఆత్మ రక్షణకు ఎంతో తోడ్పడుతుందని మార్షల్ ఆర్ట్స్ తెలంగాణ స్టేట్ జనరల్ సెక్రెటరీ వాహజ్ అలీ ఖాన్ అన్నారు. ముషీరాబాద్ నియోజకవర్గంలోని గాంధీనగర్ జీహెచ్ఎంసీ ప్లే గ్రౌండ్‌లో తెలంగాణ అసోసియేషన్ హైదరాబాద్ డిస్ట్రిక్ట్ టైక్వాండో మార్షల్ ఆర్ట్ మాస్టర్ బి కష్ణ ఆధ్వర్యంలో ,గ్రీటింగ్స్, బెల్ట్, బహుమతులు సర్టిఫికెట్స్‌ను వాహజ్ అలీ ఖాన్ చేతుల మీదగా 100 మందికి అందజేశారు. ఈ సందర్భంగా మాస్టర్ కష్ణ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు మార్షల్ ఆర్ట్స్ నేర్చుకుంటే రక్షణ కోసం ఉపయోగపడుతున్నారు. మహిళలు కూడా దీంట్లో శిక్షణ తీసుకుంటే ఉపయోగకరమన్నారు. కోచ్‌లు మనీష్ , కార్తీక్ , స్వామి ,క్రీడాకారులు పాల్గొన్నారు,

బోనాల సందర్భంగా క్రిశాంక్ ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-కంటోన్మెంట్

కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని అన్నానగర్ ఇందిరమ్మ నగర్‌లో ఆదివారం బోనాలు నిర్వహించారు. పలు ఆలయాల్లో నిర్వాహకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు ఈ సందర్భంగా బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, తెలంగాణ ఖనిజ సంపద అభివద్ధి సంస్థ కార్పరేషన్ చైర్మెన్ మన్నే క్రిశాంక్ నల్ల పోచమ్మ, ఎల్లమ్మ, బీరప్ప మైసమ్మ ఆలయం (అర్జున్ నగర్), పోచమ్మ 150 డివిజన్ లోని నల్ల పోచమ్మ ఆలయాల్లో అమ్మ వార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ కమిటీ సభ్యులు సోమయ్య, కుమార్, వినోద్, నగేష్, సైదులు, జంగిలి రాజు, నాగరాజ్, వెంకట్, భద్రి, యెల్లేష్, మాదాల యాదగిరి, మురళి, రఘు, మోని తదితరులు పాల్గొన్నారు.

బీసీల బడ్జెట్ రూ. 2 లక్షల కోట్లు కేటాయించాలి

- ఆగస్ట్ 8న ఛలో ఢిల్లీ కార్యక్రమం
- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య



నవతెలంగాణ-సిటీబ్యూరో

కేంద్ర ప్రభుత్వం బీసీల బడ్జెట్ రూ. 2 లక్షల కోట్లకు కేటాయించాలని, బీసీలకు అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలలో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలి డిమాండ్ చేస్తూ ఆగస్ట్ 8న ఛలో ఢిల్లీ కార్యక్రమం పార్లమెంట్ వద్ద భారీ ప్రదర్శన జరపాలని రాజ్యసభ సభ్యుడు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కష్ణయ్య పిలుపునిచ్చారు. ఆదివారం హైదరాబాద్ బీసీ భవన్‌లో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం అధ్యక్షతన పోస్టర్ ఆవిష్కరణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్.కష్ణయ్య మాట్లాడుతూ వచ్చే అసెంబ్లీ - పార్లమెంట్ ఎన్నికలలో అన్ని రాజకీయ పార్టీలు బీసీలకు 50 శాతం టికెట్లు ఇవ్వాలని కోరారు. బీసీలకు అన్యాయం చేసే పార్టీల భరతం పడతామని హెచ్చరించారు. అన్ని రాజకీయ పార్టీలు బీసీలను ఓటు బ్యాంకుగా వాడుకుంటున్నా యన్నారు. బీసీ జన గణన చేయాలని, బీసీలకు రిజర్వేషన్లను పెంచాలని, కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలనే అంశాలను ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. ఈ విషయంపై పార్లమెంట్‌లో నిలదీస్తామని స్పష్టం చేశారు. దేశ బడ్జెట్‌లో బీసీ నిధులు సద్వినియోగం చేయకపోవడం వల్ల మిగిలిపోతు న్నాయన్నారు. బీసీ సంక్షేమ సంఘం గుజ్జ సత్యం మాట్లాడుతూ... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీసీల పై చూపే వివక్షను తిప్పి కొడుతామన్నారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జీలపల్లి అంజి, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు చౌటుపల్లి సురేష్, జిల్లా ఉపాధ్యక్షుడు పండరినాథ్, రాష్ట్ర మీడియా కో-ఆర్డినేటర్ మురళీకష్ణ, శ్రీకాంత్ గౌడ్, మంచర్ల నాగేశ్వ రరావు, అజయ్, అల్లంపల్లి రామకోటి, దత్త ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.

'జీవితాలు రూపొందించుకోవడంలో నమ్మకానిది ముఖ్య పాత్ర'

- తెలంగాణ సైకాలజిస్టుల అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ మోతుకూరి రాంచందర్



నవతెలంగాణ-హిమాయత్ నగర్

మన జీవితాలు రూపొందించుకోవడంలో 'నమ్మకం' అనేది జీవితంలో ముఖ్య పాత్ర పోషిస్తుందని, జీవిత గమనాన్ని ప్రగతి పథంలో నడిపిస్తుందని తెలంగాణ సైకాలజిస్టుల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మోతుకూరి రాంచందర్ అన్నారు. అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం అమత క్యాజిల్ హెూటల్‌లో 'చేంజింగ్ బిలీఫ్స్' అనే అంశంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నమ్మకమంటే ఏదైనా నిజం, వాస్తవమైనది, అంగీకరించ డమని, ఇది మన విశ్వాసాలు, అవగాహన, ప్రవర్తనలను ప్రభావితం చేస్తుందన్నారు. వ్యక్తిగత అనుభవాలు, పెంపకం, విద్య, సంస్కృతి, మతపరమైన బోధనలు వంటి వివిధ ప్రభావాలకు గురికావడం వల్ల మన ఆలోచనలు, భావోద్వేగాలు వంటి చర్యను ప్రభావితం చేస్తాయన్నారు. కొన్ని నమ్మకాలు సానుకూలంగా, శక్తివంతంగా ఉన్నప్పటికీ మరికొన్ని మన ఎదుగుదల, ఆనందాలను పెంపొందించడానికి ఉపయోగపడతాయన్నారు. సానుకూల దకృథంతో ముందుకెళ్ళినట్టయితే ఉన్నత శిఖరాలను అధిగమించవచ్చునని, వ్యతిరేక ఆలోచనలతో మన అభివద్ధికి అవరోధాలు ఏర్పడతాయన్నారు. నమ్మకాలు దఢమైనవి, మార్చలేనివి కావని, పాత నమ్మకాలు ఇకపై మీ విలువలు, లక్ష్యాలకు అనుగుణంగా ఉండకపోతే వాటిని వదిలేయడమే మంచిదని సూచించారు. సైకాలజిస్టుల నైపుణ్యాభివద్ధి కోసం తమ సంస్థ నిరంతరం కషి చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ప్రముఖ శిక్షకులు క్లినికల్ సైకాలజిస్ట్ డాక్టర్ శిల్ప, సైకాలజిస్టులు ఎ.వి.శాంతి, ఎస్.నాగలక్ష్మి, జె.కనకదుర్గ, రాధిక, శైలజ, మెహ్రాన్ తస్లీమ్, మూర్తుజా, ఈశ్వర్, హరీష్ శంకర్ దాస్, జైనాబ్ జాకర్ తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి



నవతెలంగాణ-సిటీబ్యూరో

రాష్ట్రంలో ముదిరాజులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ముదిరాజ్ చైతన్య వేదిక కార్యవర్గ సభ్యులు శివ ముదిరాజ్ డిమాండ్ చేశారు. ముదిరాజులకు రాజ్యాంగబద్ధంగా రావాల్సిన హక్కుల కోసం ఆలోచనపరుల మేదమథనం సదస్సు ఆదివారం హైదరాబాద్‌లోని బీసీ సాధికారత భవన్‌లో చైతన్య వేదిక ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా శివ ముదిరాజ్ మాట్లాడుతూ రాష్ట్రంలో అత్యధికంగా ముదిరాజులు ఉన్నప్పటికీ విద్యా ఉద్యోగాల్లో చట్టబద్ధంగా రావాల్సిన వాటా కోసం ఇంకా పోరాటం చేస్తూనే ఉన్నామని తెలి పారు. ప్రభుత్వం వెంటనే ముదిరాజులకు న్యాయం చేయా లని డిమాండ్ చేశారు. ముదిరాజ్ చైతన్య వేదిక రాష్ట్ర మహిళా నాయకురాలు కోట్ల పుష్పలత మాట్లాడుతూ ముదిరాజులకు విద్యా ఉద్యోగాల్లో జరుగుతున్న అన్యా యాలపై ప్రభుత్వం వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రమేష్, కురుమూర్తి, సీతామాలక్ష్మి, సురేష్, వెంకటేష్, నరసింహ, వెంకన్న, రవీందర్, మహేష్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

'బీసీ, ఈబీసీ విద్యార్థులకు అందని ద్రాక్షలా ఉన్నత చదువులు'



నవతెలంగాణ-ఓయూ

ర్యాంకుల పరిమితి అంక్షల కారణంగా రాష్ట్రంలోని బీసీ, ఈబీసీ విద్యార్థులకు పూర్తిస్థాయిలో బోధన ఫీజులు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయకపోవడంతో విద్యార్థులకు ఉన్నత చదువులు అందని ద్రాక్షలాగా మారాయని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం10 వేల లోపు ర్యాంక్ వారికి మాత్రమే పూర్తి ఫీజు చెల్లిస్తూ మిగితా వారికి చెల్లించకపోవడంతో పేరుపొందిన మంచి ఇంజనీరింగ్ కాలేజీలో సీట్లు లభించినా అందులో పూర్తి ఫీజు రాకపోవడంతో విద్యార్థులు కట్టలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇంజనీరింగ్ కళాశాలలో దాదాపు రూ. ఒక లక్షకు పైగానే ఫీజులున్నాయి కానీ రాష్ట్ర ప్రభుత్వం చెల్లించేది మాత్రం రూ.35 వేలేనని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ విద్యార్థులకు పూర్తి ఫీజులు చెల్లిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం బీసీ విద్యార్థులకు మాత్రం మొండి చేయి చూపిస్తున్నదన్నారు. బీసీలకు కూడా ర్యాంక్ లతో సంభంధం లేకుండా పూర్తి బోధన రుసుములు చెల్లించాలని లేని పక్షంలో ఎన్నికల్లో ముఖ్యమంత్రి కేసీఆర్‌కు బీసీలు తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. బీసీ జనసైన్యం అధ్యక్షుడు సింగం నగేష్, బొడ్డుపల్లి సంజీవ్ పాల్గొన్నారు.

కార్యకర్తలు సైనికుల్లాగా పని చేయాలి

- కాంగ్రెస్ సికింద్రాబాద్ పార్లమెంట్ ఇన్‌చార్జ్ అనిల్ కుమార్ యాదవ్



నవతెలంగాణ-కంటోన్మెంట్

కాంగ్రెస్ పార్టీని అధికారంలో తెచ్చేందుకు ప్రతి ఒక్క కార్యకర్త సైనికుల్లాగా పని చేయాలని కాంగ్రెస్ సికింద్రాబాద్ పార్లమెంట్ ఇన్‌చార్జ్ అనిల్ కుమార్ యాదవ్ పిలుపునిచ్చారు ఆదివారం కాంగ్రెస్ కంటోన్మెంట్ ఇన్‌చార్జి మల్లారెడ్డి అధ్యక్షతన రాయల్ ప్యాలెస్‌లో కాంగ్రెస్ కార్యకర్తల కోఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు కార్యక్రమానికి అనిల్ కుమార్ యాదవ్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు పట్టుదలతో పని చేస్తే కాంగ్రెస్ పార్టీ తప్పకుండా అధికారంలో వస్తుందని, కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా ఉండాలని సూచించార. అంతేకా కుండా బూతు స్థాయి నుంచి బలోపేతం చేయాలని, గతంలో కాంగ్రెస్ పార్టీ వీడిన ఇతర పార్టీకి నాయకులను తిరిగి రప్పించే బాధ్యత ప్రతీ ఒక్క కార్యకర్త, నాయకులు తీసుకోవాలని సూచించారు అంతకుముందు సీనియర్ నాయకులు డివి దేవేందర్ ఆయుఖాన్ తదితరులు మాట్లాడుతూ కంటోన్మెంట్ కాంగ్రెస్ కంచుకోటగా ఉందన్నారు. గతంలో శంకర్రావు విషయంలో కార్యకర్తలు భేద భావాలను పక్కకు పెట్టి పనిచేయటం వల్ల ఆనాడు స్థానికేతుడైన శంకరరావును గెలిపించుకోగలిగామని చెప్పారు. ఇంకా సభ్యత్వ నమోదు కార్యక్రమం సక్రమంగా జరగలేదని అనేక వార్డులలో పూర్తి చేయాలని సీనియర్లు సూచించారు. అనంతరం అనిల్ కుమార్ యాదవ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులను శాలువాలతో కప్పి సన్మానించారు. మల్లారెడ్డి మాట్లాడుతూ కంటోన్మెంట్లో కాంగ్రెస్ పార్టీ ఈసారి కచ్చితంగా గెలుస్తుందని, ప్రతీ కార్యకర్త సైనికుల్లాగా పని చేస్తారని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు చేసింది ఏమీ లేదని విమర్శించారు. అలాగే రవి మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని విమర్శిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఏమీ చేయలేదన్నారు. ఆ పార్టీలో ప్రజలకు ఏమి జరగటం లేదనే తాను ఆ పార్టీ నుంచి బయటకు వచ్చి కాంగ్రెస్ లో చేరినట్లు ఈ సందర్భంగా వివరణ ఇచ్చారు. కార్యక్రమంలో నియోజకవర్గం సంబంధించిన పలు డివిజన్లో వార్డుల కార్యకర్తలు, నాయకులు భారీ సంఖ్యలో పాల్గొని వారి అభిప్రాయాలను తెలిపారు.



గోల్నాక డివిజన్ పరిధిలోని తిరుమల నగర్‌లో చెట్ల కొమ్మలు తొలగిస్తున్న బీఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దూసరి శ్రీనివాస్ గౌడ్
నవతెలంగాణ-అంబర్ పేట

హైదరాబాద్‌లో భారీగా ఇన్‌స్పెక్టర్ల బదిలీ

- 163 మంది ట్రాన్స్‌ఫర్
- సీపీ సీవీ ఆనంద్ ఆదేశాలు జారీ

నవతెలంగాణ-సిటీబ్యూరో

పోలీసు అధికారుల బదిలీపై ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలను అనుగుణంగా హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో భారీగా ఇన్‌స్పెక్టర్స్‌ను బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు హైదరాబాద్ సిటీ కమిషనర్ సీవీ ఆనంద్ ఆదేశాలు జారీ చేశారు. 163 మంది ఇన్‌స్పెక్టర్లను ఒకే సారి బదిలీ చేస్తూ ఆదేశాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్లకు సీపీ పలు సూచనలు చేశారు. మెగా సిటీ పోలీసింగ్ ప్లాన్‌లో భాగంగా ఇటీవల హైదరాబాద్ సిటీ పోలీసుల పునర్వ్యవస్థీకరణ, మౌలిక సదుపాయాలు, పోలీసింగ్ మార్పుల గురించి ఆయన వారికి వివరించారు. కొత్తగా బాధ్యతలు చేపట్టే వారికి పరిస్థితులు, పాలనాపరమైన అంశాల గురించి వివరించారు. నగరంలో శాంత్రి భద్రతలకు సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. కొత్తగా బాధ్యతలు చేపట్టే వారిని ఉద్దేశించి మాట్లాడుతూ నగర పోలీసింగ్‌పై త్వరగా అవగాహన పెంచుకుని మంచి సేవలు అందించాలని సూచించారు.

భవనం పైనుంచి పడి కార్మికుడు మృతి



నవతెలంగాణ-బంజారాహిల్స్

ప్రమాదవశాత్తు భవనంపై నుంచి పడి భవన నిర్మాణ కార్మికుడు మృతిచెందిన సంఘటన పంజాగుట్ట పోలీసు స్టేషన్ పరిధిలో ఆదివారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని శ్రీకాకుళం జిల్లా మందరాడకు చెందిన యద్దుమంటి గణపతి (34) భవన నిర్మాణ కార్మికుడిగా పనిచేస్తున్నాడు. సోమాజిగూడలో శియా అపార్ట్‌మెంట్‌లో నివసించే శ్రీనివాస్ అనే వ్యక్తి అడ్డ కూలీల ఉండే ప్రాంతం నుంచి గణపతిని పని కోసం అపార్ట్‌మెంట్‌కు తీసుకువచ్చాడు. నాలుగో అంతస్తు 405లో బాల్కనీలో గణపతి మరమ్మతులు చేస్తుండగా ప్రమాదవశాత్తు కిందపడిపోయి అక్కడికక్కడే మృతిచెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం గాంధీ ఆస్ప త్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతుడికి భార్య నరయనమ్మ, ఎనిమిది సంవత్సరాల పాప, ఆయన తల్లిదండ్రులు అప్పల నరసమ్మ, గురవయ్యలు ఉన్నారు. కాగా 20 సంవత్సరాల క్రితమే వీరు నగరానికి జీవన ఉపాధి కోసం వచ్చి ఎంఎస్ మక్త 43 లో అద్దెయ నివాసంలో ఉంటున్నట్టు వారితో పనిచేసే కార్మికులు తెలిపారు. ఇంత అన్యాయం జరిగినా కూడా ఇంటి యజమాని తన ఇంట్లో జరుగుతున్న పెయింటింగ్ మరమ్మతులను ఆపకుండా అలాగే నిర్వహించారని కార్మికులు ఆరోపిస్తున్నారు. ఇదిలా ఉండగా మరమ్మత్తుల కారణంగా భవనం కింద పార్కింగ్ చేసి ఉన్న కారుపైన ఏదైనా పడుతుందని పార్కింగ్ ప్లేస్ నుంచి పక్కకు తీశారు. కనీసం కారు ఉన్నా కూడా అతను బతికి ఉండేవాడని ఆ అపార్ట్మెంట్లో పని చేస్తున్న పలువురు కార్మికులు అంటున్నారు.

మణిపూర్‌లో హింసను ఖండిస్తూ నిరసన

నవతెలంగాణ-ఓయూ

మణిపూర్ రాష్ట్రంలో జరిగిన హింసను ఖండిస్తూ ఓయూ దళిత బహుజన మైనార్టీ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ప్లకార్డుల ప్రదర్శనతో పాటు, ర్యాలీని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా దళిత బహుజన మైనార్టీ విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే మణిపూర్ సంఘటన గురించి చర్చించాలి అని, నిందితులను కఠినంగా శిక్షించాలన్నారు. మణిపూర్ బాధితులకు యావత్తూ దేశం మొత్తం



మద్దతుగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో డి.బి.ఎస్.ఏ వ్యవస్థాపక అధ్యక్షులు నలిగంటి శరత్ చమార్,ఎం.ఎస్.ఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి కొమ్ము శేఖర్ మాదిగ, డి.ఎస్.పి రాష్ట్ర అధ్యక్షులు వలిగొండ నరసింహ , డి.బి.ఎస్.ఏ స్టేట్ కో ఆర్డినేటర్ జంగిలి దర్శన్, బి.ఎస్.ఎఫ్ స్టేట్ కన్వీనర్ బోరేల్లి సురేష్, టి.ఎస్.పి జె.ఏ.సి చైర్మన్ చంద్ర శేఖర్, ఏ.ఎస్.ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు బట్ట వెంకటేశ్వర్లు, ఎస్.ఎస్.యూ నాయకులు సతీష్,వినయ్, ఏ.ఎస్.ఎఫ్ ఓయూ అధ్యక్షులు అజయ్, నాయి బ్రాహ్మణ రాష్ట్ర అధ్యక్షులు మామిడాల రవి కుమార్, ఎం.ఎస్. ఎఫ్ నాయకులు యడవెల్లి అజయ్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

పేకాటడుతున్న ఆరుగురు అరెస్టు

- రూ.42,670 నగదు.

6ఫోన్లు స్వాధీనం

నవతెలంగాణ-హాయత్ నగర్

ఓ ఇంట్లో గుట్టు చప్పుడు కాకుండా పేకాట ఆడుతున్న వారిని ఎల్‌బీనగర్ ఎస్ఓటీ పోలీసులు అదుపులోకి తీసుకుని 42,670 నగదు,6సెల్ ఫోన్లు, 2సెట్ల పేకలు స్వాధీనం చేసుకుని ఎల్‌బీ నగర్ పోలీస్ స్టేషన్‌లో అప్పగించారు. ఎస్ఐ లింగారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. పిన్నెల్టి అనిల్ కుమార్. శివపురి కాలనీలో నివాసం ఉంటున్నాడు. పెన్మెత్స నాగరాజు కాకతీయ కాలనీ వాసి, వనస్థలిపురం ఇందిరా నగర్‌లో నివాసం ఉంటున్న యడవల్లి నాగరాజు, యడవల్లి కృష్ణారావు, యడవల్లి వెంకటేశ్వర్లు, వనస్థలి పురం కు చెందిన కొల్లాటి హరీష్ కలిసి ఆదివారం ఎల్‌బీనగర్ ఎస్‌బీహెచ్ కాలనీలో ఉన్న ఓ ఇంట్లో పేకాట ఆడుతున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు దాడులు నిర్వహించి వారి వద్ద నుంచి రూ. 42,670నగదు, 6సెల్ ఫోన్లు, 2సెట్ల పేకలు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

IN THE COURT OF ADDITIONAL JUNIOR CIVIL JUDGE CUM VII ADDITIONAL METROPOLITAN MAGISTRATE AT HAYATHNAGAR.
O.S.NO. 290 of 2020

Between:-
Ale Madhusudhan ... Plaintiff
And
J.Angada Rao and another ..Defendants

To,
1. Angada Rao S/o.J.Sopan Rao, Aged about 41 years, occ: Business, R/o.4-7-411, Beside SBI, Isamiya Bazar, Hyderabad.
2. K.Manoj Reddy S/o.K.Sai Reddy, Aged about 57 years, occ: Business, R/o.Dwarakapuram Colony, Near High Court Colony, Vanasthalipuram Hyderabad. ..Defendants

Please take Notice that the suit in O.S.No.290 of 2020 filed by the Plaintiff was posted to 04.08.2023, for your appearance before the Hon'ble Court at 10:30Am either by you or through Advocate to defend the matter. If you failed to appear either personal or through an Advocate before the Hon'ble Court on **04.08.2023** at 10:30Am the matter will be decided in your absence.

//BY ORDER OF THE HON'BLE COURT //
D.Y.N.L.N CHARYULU
ADVOCATE
COUNSEL FOR THE PETITONER/PLAINTIFF
PHONE NO.9381441259.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, MEDCHAL-MALKAJGIRT DISTRICT AT: MALKAJGIRI
O.S.NO. 486 OF 2023

BETWEEN:
NAMPALLY SRINIVAS RAO
And Others ...PLAINTIFFS
AND
THE TAHSILDAR
And another ... DEFENDANTS

To,
ALL CONCERN .....DEFENDANTS

NOTICE

Please take notice that the Plaintiffs had filed the above suit for Declaration to declare them as Legal heirs of Late Smt. Nampally Latha against all concern.
Hence make it convenient to appear either personally or through authorized counsel on 29.08.2023 for making any objections or otherwise the matter will be adjudicated in due processoflaw.
Hence, this NOTICE.

[BY ORDER OF THE COURT]
MUPPU RAVINDER REDDY
ADVOCATE
#1-7-317/C-10, Kamala Nagar, ECIL Post, Hyderabad-500062
Ph: +91 99127 37999, Email: advocatemuppu@gmail.com

IN THE COURT OF THE HON'BLE II SENIOR CIVIL JUDGE, CITY CIVIL COURTS, AT: HYDERABAD.
O.S. No. 798 of 2019

Between:
M/s. Gradiente Infotainment Ltd. Formerly known as V R Mathur Mass Communications Ltd. .....Plaintiff
AND
Sri U Krupa Rao. ....Defendant

To, Defendant
Sri U Krupa Rao,
S/o. Late Ramaswamy,
Aged about: Major, occ; Business,
R/o. H. No. 6-6-440,
Gandhinagar, Secunderabad

To,
Please take notice that the Plaintiff herein has filed the above suit for Perpetual injunction against the Defendant. The above Said case is posted to 18.08.2023 at 10.30 am in the above Court. The same is posted to 18.08.2023 for your appearance before the said court at 10.30 A.M. if you failed to appear on 18.08.2023 either in person or through your Counsel before the said Hon'ble Court, the matter will be decided in your absence.

// By Order Of the Court //
MOOLA MURALI MOHAN,
Advocate
Flat No-3, Dharani Sai Shelters, Padmarao Nagar, Secunderabad-500 025.
9848238766

IN THE COURT OF THE HON'BLE XI JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURTS, AT: SECUNDERABAD.
O.S. NO. 654 OF 2023

Between:
1. Smt. Chenji Indumathi Venkatesh, W/o. Late. C.P. Venkatesh, Aged about: 91 years, Occ: Retired Doctor, R/o. A-21, Ved Vihar AWHO Colony, Subash Nagar, Trimulgherry, Secunderabad-15.
2. Sri Arvind Venkatesh Chenji, S/o. Late. C.P. Venkatesh, Aged about: 60 years, Occ: Business, R/o. A-21, Ved Vihar AWHO Colony, Subash Nagar, Trimulgherry, Secunderabad-15.
3. Smt Anuradha Venkatesh, W/o. Sri P.S. Venkatesh, D/o. Late C.P. Venkatesh, Aged about: 59 years, Occ: Retired HR Consultant, R/o. D-3, Premier Grihalakshmi Apartments No-24, 4TH, Seaward Road, Thiruvanmiyur, Chennai-600041, Tamil Nadu. .....Plaintiffs

AND

1. The Tahsildar, Trimulgherry Mandal, Hyderabad District, Secunderabad.
2. All Concerned ...... Defendants

To, Defendant No-2

To,
Whom so ever all concerned

Please take notice that the Plaintiffs herein have filed the above suit for declaration of Plaintiffs as the legal heirs of deceased C.P. Venkatesh, who died on 22.10.1989, for legal status only. The above Said case is posted to 16.10.2023 at 10.30 am. In the above Court, If anybody is having any claim or objection may approach this Hon'ble Court with valid documents, either in person or through an Advocate, failing which the case will be heard and decided on merits in your absence.

// By Order Of the Court //
MOOLA MURALI MOHAN,
Advocate
Flat No-3, Dharani Sai Shelters, Padmarao Nagar, Secunderabad-500 025.
9848238766

IN THE COURT OF THE MV ACT CUM HON'BLE X ADDL CHIEF JUDGE: CITY CIVIL COURT HYDERABAD
O.P.NO. 1567 of 2021

Between:
Kanish Pratap Singh .....Petitioner
AND
Hanuman Earth Movers and others ....Respondents

To,
Narender Singh R, S/o. R. Chotan Singh, R/o. 1-64, Vattinagulapally, Rajendranagar, Ranga Reddy-500020 ... Respondent No.3

Please take notice that the above Case Vide OP no. 1567/2021 is filed by the petitioner ie.. Kanish Pratap Singh, seeking compensation for the injuries sustained to him, in a Road Accident occurred on 11-04-2021. on 11-04-2021, while the petitioner was proceeding on his bike and on the way when he reached near Vattinagulapally Service Road, near Raghavendra Crusher, Serlingampally, one Tipper Lorry bearing No. TS 07 UH 1278, belongs to Hanuman Earth Mover, who is Respondent No. 1, You the driver ie, Respondent No. 3 dashed to petitioner's motor cycle and he sustained grievous injuries. You, Respondent No. 3, is the driver of the said Tipper Lorry is hereby directed you to appear before the Hon'ble X Addl. Chief Judge, City Civil Court at Hyderabad, on **03-08-2023 at 10.30 PM**, or else you remain exparte and the case will be heard in your absence.

By order of the Court
T. Prashanth Singh,
Advocate,
Chaitanyapuri, Hyderabad.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE-CUM-IV ADDL. METROPOLITAN MAGISTRATE UPPAL AT: L.B.Nagar
O.S.No: 119 OF 2022

Between:
Smt. Peddireddy Prema Kumari .... Plaintiff
And
Smt.Peddyreddy Chandrakala & Others .... Defendants

To,
G.Ravi Kumar, S/o: Sri. G. Rattaiah, Age:40 Years, Occ: Employee, House No. 10-19-40/1, plot No 62, Ravindranagar colony, Nacharam, Secunderabad, 500076
(Defendant No:7)

Whereas the above named plaintiff has filed the above suit for Partition against you and made you as Defendant No:7 and the Hon'ble Court has directed to publish this notice, to enable you to appear before the Hon'ble Principal Junior Civil Judge-Cum-IV Addl Metropolitan Magistrate Uppal, At: L.B.Nagar in the above suit as such this Hon'ble court pleased to post the above suit on Dated: 10.08.2023 for your appearance.
Therefore you are hereby requested to appear before the Hon'ble Principal Junior Civil Judge-Cum-IV Addl Metropolitan Magistrate Uppal, AT: L.B.NAGAR 10:30 AM on **10.08.2023** in person or by pleader duly instructed to answer the claim, failing which the said suit will be heard and determined exparte

(By order of the Court)
M/s. Aditya Law Firm
Laxmikantham T Vukkalkar
Pawan T Vukkalkar
Manoj T Vukkalkar
Vinay T Vukkalkar
Advocates
9704829022

IN THE COURT OF THE HON'BLE VI ADDL. DISTRICT JUDGE, VI ADDL. DISTRICT JUDGE, MEDCHAL-MALKAJGIRI DISTRICT AT; KUKATPALLY
O.S.No. 13 of 2023

BETWEEN:
Anoop Kumar Reddy, S/o. Late P.Venkat Reddy, Aged about 64 years, Occ: Doctor, Presently residing at 17909, Cachet Isle, Tampa, FL, USA, Represented by his G.P.A.Holder K. Madhusudhan Reddy S/o. Late Ramachandra Reddy, Aged about 82 years, Occ: Agriculture,R/o. H.No.3-4-615, Narayanguda, Hyderabad. .... Plaintiff
AND
The Tahsildar Serilingampally, Hyderabad – 500 019
All concerned ... Defendants

TO
ALL CONCERNED

Take Notice that the Plaintiff filed the above Suit for Declaration declaring the Plaintiff as the absolute Owner and possessor of the Suit Schedule Property i.e. Plot No.68, admeasuring 1000 Sq.yds Sy.No.5/3, situated Raidurg Panmaktha Village, Serilingampally Mandal, Ranga Reddy District being the Legal Heir and Successor of Late P.Venkat Reddy (P.V.Reddy), Who died on 31-12-2010 and the said suit is stands posed to 10-08-2023. If any person or persons having any objections or claims they may appear on **10-08-2023** at **10.30 A.M.** either in person or through an advocate before the learned VI Addl. District Judge, Medchal Malkajgiri District at Kukatpally, failing which the matter will be decided basing on the documents available on record.

(BY ORDER OF COURT)
Sd/-
R.Swaranatha@Brahmandandi Swaranlatha,
Matla Venu, Vadthya Shiva
Advocates, Hyd.
Counsel for Plaintiff
Off: 3-4-472, Narayanguda, Hyderabad - 500 027.
Ph: 8247060870

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT AT: IBRAHIMPATNAM
O.S. NO. 85 OF 2021

Between:-
K. Nirmala .....Plaintiff
AND
S. Papaiah (died per LR's) and Others .....Defendants

To,
1. M/s. City Square Enterprises Private Limited, Rep. by S. Raghavendra, S/o. P.V. Sathyanarayana, Aged about 45 yea, Occ: Employee, R/o. 505, Fifth Floor Pavani Prestige, Ameerpet, Hyderabad - 500080. - DEFENDANT NO. 11
2. Pattem Nageshwar Rao, S/o. Late Pattem Venkat Swamy, Aged about 66 years, Occ: Business, R/o. 1-1-118, Sringeri Colony, Mohan Nagar, Saroornagar, Ranga Reddy District - 500035. - DEFENDANT NO. 14.
3. Krothapally Chella Kumari, W/o. K. Sudhakara Babu, Aged about 63 years, Occ: House Wife, R/o. Q. No. C/7 Senior Staff Quarters, A.G.N.R Agriculture Univercity, Rajendhra Nagar, Hyderabad - 500030. - DEFENDANT NO. 18

Take notice that the Plaintiff herein have filed the above suit for Partition and Separate Possession against the Defendants In respect of the suit schedule property. The above Suit is posted on 17-08-2023 for your appearance before the Honourable Court. Therefore you are hereby called upon to appear before the Honourable Court at 10:30 a.m. **17-08-2023** in person or through an advocate, failing which the matter will be decided on merits.

//By order of the Hon'ble court//
V.LAXMAN
V. Raju Goud
Advocates
Flat No.G1, Vijetha Laxmi Residency, Saleemnagar, Malakpet, Hyderabad.
Counsel for Plaintiff

IN THE COURT OF ADDITIONAL JUNIOR CIVIL JUDGE CUM VII ADDITIONAL METROPOLITAN MAGISTRATE AT HAYATHNAGAR.
I.A.No. 540 of 2020
IN
O.S.NO. 290 of 2020

Between:-
Ale Madhusudhan ...Petitioner /Plaintiff
And
J.Angada Rao and another . Respondents/Defendants

To,
1. Angada Rao S/o.J.Sopan Rao, Aged about 41 years, occ: Business, R/o.4-7-411, Beside SBI, Isamiya Bazar, Hyderabad.
2. K.Manoj Reddy S/o.K.Sai Reddy, Aged about 57 years, occ: Business, R/o.Dwarakapuram Colony, Near High Court Colony, Vanasthalipuram Hyderabad. ...Respondents /Defendants

Please take Notice that I.A.No.540 of 2020 in O.S.No.290 of 2020 filed by the Petitioner /Plaintiff was posted to 04.08.2023, for your appearance before the Hon'ble Court at 10:30Am either by you or through Advocate to defend the matter. If you failed to appear either personal or through an Advocate before the Hon'ble Court on **04.08.2023** at 10:30Am the matter will be decided in your absence.

//BY ORDER OF THE HON'BLE COURT //
D.Y.N.L.N CHARYULU
ADVOCATE
COUNSEL FOR THE PETITONER/PLAINTIFF
PHONE NO.9381441259.

IN THE COURT OF ADDITIONAL JUNIOR CIVIL JUDGE CUM VII ADDITIONAL METROPOLITAN MAGISTRATE AT HAYATHNAGAR.
I.A.No. 541 of 2020
IN
O.S.NO. 290 of 2020

Between:-
Ale Madhusudhan ...Petitioner /Plaintiff
And
J.Angada Rao and another . Respondents/Defendants

To,
1. Angada Rao S/o.J.Sopan Rao, Aged about 41 years, occ: Business, R/o.4-7-411, Beside SBI, Isamiya Bazar, Hyderabad.
2. K.Manoj Reddy S/o.K.Sai Reddy, Aged about 57 years, occ: Business, R/o.Dwarakapuram Colony, Near High Court Colony, Vanasthalipuram Hyderabad. ...Respondents /Defendants

Please take Notice that I.A.No.541 of 2020 in O.S.No.290 of 2020 filed by the Petitioner /Plaintiff was posted to 04.08.2023, for your appearance before the Hon'ble Court at 10:30Am either by you or through Advocate to defend the matter. If you failed to appear either personal or through an Advocate before the Hon'ble Court on **04.08.2023** at 10:30Am the matter will be decided in your absence.

//BY ORDER OF THE HON'BLE COURT //
D.Y.N.L.N CHARYULU
ADVOCATE
COUNSEL FOR THE PETITONER/PLAINTIFF
PHONE NO.9381441259.

డిప్యూటీ మేయర్‌కు వినతిపత్రం



నవతెలంగాణ-ఓయూ

ఓయూ క్యాంపస్‌లోని క్యాంప్ 6 బస్తి వాసులు ఆదివారం డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి, బీఆర్ఎస్ కార్మిక విభాగ అధ్యక్షుడు మోతె శోభన్ రెడ్డిలను తార్నాక లోని డిప్యూటీ క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వారి సమస్యలపై వినతి పత్రం అందజేశారు. క్యాంప్ 6 లో గత కొద్ది వారాలుగా వీధి దీపాలు రావట్లేదని తెలిపారు. ప్రస్తుతం వారి కాలనీలో డ్రయినేజీ పైప్‌లైన్, రోడ్డు పనులను చేయాలని కోరారు. డిప్యూటీ మేయర్ సానుకూలంగా స్పందిస్తూ బస్తీ అభివద్ధిలో భాగంగా బస్తీ సమస్యలపై వెంటనే అధికారులతో సమీక్ష నిర్వహిస్తానని తెలిపారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఖాజా పాషా, ఫియాజ్, యకోడ్ షరీఫ్, పాషా పాల్గొన్నారు.

ఓయూ ఇన్‌స్పెక్టర్‌గా పి.అంజనేయులు



నవతెలంగాణ-ఓయూ

ఉస్మానియా విశ్వవిద్యాలయం నూతన ఇన్‌స్పెక్టర్‌గా పి.ఆంజనేయులు నియమితులైనారు.ఆయన ప్రస్తుతము ఓయూ పిఎస్‌లో గత కొంతకాలంగా డీఐ గా పని చేస్తున్నారు. అంతకుముందు ఆయన రైయిన్ బజార్‌లో ఇన్‌స్పెక్టర్‌గా సేవలందించారు. ఇక ఓయూలో మే నెలలో ఇన్‌స్పెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన జె.భాస్కర్ బేగంపేట పీఎస్ కు బదిలీపై వెళ్లారు. ఓయూలో విద్యార్థుల స్థానికులు, పోలీసు ఉన్నతాధికారులు, పోలీసు సిబ్బంది సహకారాన్ని తీసుకొని శాంతిభద్రతల పరిరక్షణ కోసం కృషి చేస్తానని ఆంజనేయులు తెలిపారు. ఆయనకు పలువురు శుభాకాంక్షలు తెలిపి సత్కరించారు. మరొక వైపు ఓయూ పీఎస్ కు నూతన డీఐగా సైదులు బదిలీ పై వచ్చారు.

ఆర్ఎంపీ డాక్టర్ల సమస్యల పరిష్కారానికి కృషి

- ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్
- కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్, ఆర్ఎంపీ డాక్టర్ల అవగాహన సదస్సు



నవతెలంగాణ-అంబర్‌పేట

అంబర్ పేట నియోజకవర్గంలో ఉన్న కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్, ఆర్ఎంపీ డాక్టర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. ఆదివారం స్థానికంగా గల ధ్రువ హెూటల్లో అంబర్‌పేట జోన్ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్, ఆర్ఎంపీ డాక్టర్ల అవగాహన సదస్సు జరిగింది. దీనికి హైదరాబాద్ జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి (డీఎంఅండ్‌హెచ్‌ఓ) డాక్టర్ జె. వెంకటి, అంబర్‌పేట డ్రగ్స్ ఇనస్పెక్టర్ డాక్టర్ లక్ష్మీనారాయణలతో కలిసి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో గల మెడికల్ షాపుల నిర్వాహకులు, ఆర్ఎంపీ డాక్టర్లను నేరుగా కలిసి వారి సమస్యలు తెలుసుకునేందుకు ఈ అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. డ్రగ్స్ ఇన్స్పెక్టర్ సూచించిన చిన్న చిన్న విషయాలను అవగతం చేసుకుంటే మెడికల్ షాపుల నిర్వహణ ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందుకు సాగుతుందన్నారు. అలాగే ఆర్ఎంపీ డాక్టర్లు మానవత్వ దృక్పథంతో సేవ చేయాలని సూచించారు. పర్సెంటేజీల కోసం రక్తం పిండే దవాఖానలకు రోగులను పంపిం చకుండా, మంచి వైద్య సేవలు అందించే దవాఖానలకు రెఫర్ చేయాలన్నారు. గతంలో కంటే వైద్య సేవలు ప్రభుత్వ దవాఖానల్లో అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం పేదలకోసం మెరుగైన వైద్యాన్ని ప్రభుత్వ దవాఖానల్లో అందిస్తున్నదన్నారు. జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డా. వెంకటి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు అందించే వైద్యం పై పూర్తి అవగాహన కలిగి ఉందని చెప్పారు. ప్రజలకు అవసరమైన వైద్యాన్ని ప్రభుత్వం బస్తీ దవాఖానలు, పెద్ద దవాఖానల్లో అంది స్తున్నదని తెలిపారు. సూపర్ స్పెషాలిటీ దవాఖా నలను కూడా అందుబాటులోకి తీసుకువస్తున్నదని చెప్పారు. షాపుల నిర్వాహ కులు నాగునూరి రమేష్ గుప్తా, జిల్లా రవీందర్ గుప్తా, జిల్లా హరిబాబు గుప్తా, ఆర్ఎంపీ డాక్టర్లు ఆర్.రవీందర్, ఎండీ పాషా, బీఆర్ఎస్ నాయకులు పి. గెల్వయ్య, మధుసూధన్‌రెడ్డి, చిట్టెడి నర్సింహారెడ్డి, ప్రదీప్ రావు, కనివేట నర్సింగ్ రావు, కవితారావు, భారతిరెడ్డి, పద్మజ, సునీల్, రమేష్, నవీన్ యాదవ్, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వినియోగాన్ని అరికట్టాలి : ఎమ్మెల్యే

ప్లాస్టిక్ వినియోగాన్ని అరికట్టి పర్యావరణాన్ని కాపాడాలని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. ఆదివారం బాగ్ అంబర్ పేట డివిజన్ పరిధిలోని డీడీ కాలనీలో సామాజిక సేవా నాయకురాలు కవిత రావు ఆధ్వర్యంలో ప్లాస్టిక్ వాడకాన్ని అరికట్టడంపై చేపట్టిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాలనీలోని వివిధ వీధుల్లో ఎమ్మెల్యే ప్రజలతో కలిసి పాదయాత్ర చేస్తూ ప్లాస్టిక్ వ్యర్థాలను గుర్తించి వాటిని తొలగించారు. ప్లాస్టిక్ ఉపయోగాన్ని తగ్గించాలని, వ్యర్థాలను నిర్లక్ష్యంగా పారవేయకూడని, తడి చెత్త - పొడి చెత్త వేరు చేసి



పారిశుద్ధ్య కార్మికులకు అందించాలని ఎమ్మెల్యే కోరారు. ప్రకతి సమతుల్యాన్ని కాపాడేందుకు కీషి చేస్తున్న కవిత రావు వారి బందాన్ని ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం డీడీ కాలనీ పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం చేసి, వారు మరింత బాగా పనిచేయాలని ప్రోత్సాహం అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పులిజాల గెల్వయ్య, మిర్యాల రవీందర్, కనివేట నర్సింగ్ రావు, రమేష్ నాయక్, నవీన్ యాదవ్, శివకుమార్ గుప్తా, కిషోర్ కుమార్ తదితర నాయకులు పాల్గొన్నారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలి

- మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్



నవతెలంగాణ-బేగంపేట

ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతను పాటించడంతో పాటు పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పిలుపునిచ్చారు. పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తూ ప్రత్యేకంగా రూపొందించిన కరపత్రాలు, డోర్ స్టిక్కర్‌లను ఆదివారం వెస్ట్ మారేడ్ పల్లిలోని తన నివాసం వద్ద మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలోనే అధికంగా వివిధ రకాల వ్యాధుల భారిన పడే అవకాశం ఉంటుందని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం వల్ల వ్యాధుల బారిన పడకుండా కాపాడుకోవచ్చని వివరించారు. ఇంటి పరిసరాలలో మురుగునీరు, పిచ్చి మొక్కలు, వ్యర్థాలు లేకుండా చూసుకోవాలన్నారు. మురుగునీరు, వ్యర్థాల కారణంగా దోమలు వద్ధి చెంది డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా వంటి వ్యాధుల భారిన పడే అవకాశం ఉంటుందని చెప్పారు. జీహెచ్ఎంసీ ఎంటమాలజీ విభాగం ఆధ్వర్యంలో దోమల నివారణకు ప్రతిరోజూ ఫాగింగ్ చేయడం జరుగుతుందని తెలిపారు. పరిసరాల పరిశుభ్రత పాటించే విధంగా ప్రజలకు అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పారిశుద్ధ్య నిర్వహణలో ప్రజలు జీహెచ్ఎంసీ సిబ్బందికి సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీ శంకర్, ఎంటమాలజీ ఎస్ఈ దుర్గాప్రసాద్, ఏఈ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆగస్టు 7న జాతీయ ఓబీసీ మహాసభకు కదిలి రండి

- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజులు శ్రీనివాస్ గౌడ్



నవతెలంగాణ-బంజారాహిల్స్

ఆగస్ట్ 7న అఖిల భారత జాతీయ ఓబీసీ సభ ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతి ఎస్వీ యూనిర్సిటీ స్టేడియంలో నిర్వహిస్తున్నట్టు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజులు శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. బీసీ సంక్షేమ సం ఘం ఆధ్వర్యంలో సోమాజిగూడ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చలో తిరుపతి పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సభకు దేశంలోని 29 రాష్ట్రాల బీసీలు రాజకీయాలకు అతీతంగా కదలి రావాలన్నారు. 26 రాజకీయ పార్టీల నాయకులు కార్యక ర్తలు పాల్గొనే అవకాశం ఉందని, దేశ రాజకీయాల్లో ఈ సమావేశం ఓ కనువిప్పు కాబోతుందన్నారు. 1991లో ఉద్యోగ రంగాల్లో మార్పు కోసం బీహార్ మాజీ సీఎం బిందేశ్వర్ ప్రసాద్ మండాల్ దేశ వ్యాప్తంగ పర్యటించి 27 శాతం రిజర్వేషన్ కల్పించిన సందర్భంగా 1992 నుంచి మండల్ డే ఆగస్ట్ 7 న నిర్వహిస్తామని తెలిపారు. కాంగ్రెస్ దేశంలోనే అత్యంత పాలించిన పార్టీ.. మండల కమిషన్‌ను కూడా 10 సంవత్సరాలు తుంగలో తొక్కిందని ప్రస్తుతం ఆ పార్టీ బీసీలకు ఇచ్చే 34 సీట్లు కేటాయిస్తే ఓటు వేసే అవకాశం ఉండదని స్పష్టం చేశారు. 60 శాతం ఉన్న బీసీ కులాలను ఎందుకు చిన్న చూపు చూస్తున్నారని ప్రశ్నిం చారు. విబజించి పాలించే పార్టీలకు తగిన విధంగా బుద్ధి చెబుతామని హెచ్చరించారు. జనాభా దామాషా ప్రకారం ఎన్నికల్లో సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఒక వేళ తమ ఓట్లు కావాలంటే తమ డిమండ్స్ నెరవేర్చాలని, తిరుపతిలో జరిగే సభ రెండు తెలుగు రాష్ట్రాల బీసీ సంక్షేమ సంఘలు,మహారాష్ట్ర రాష్ట్ర ఓబీసీ దల్ సంగ్, జాతీయ సంఘాల ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో బీసీలు హాజరై విజవంతంగా చేయాలని కొరారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు బైరి రమేష్ గౌడ్,విజయ భాస్కర్,విద్యార్థి సంఘ అధ్యక్షులు విక్రమ్ గౌడ్, సింగం నగేష్, శామ్ కుర్మా, వర్కింగ్ ప్రెసిడెంట్ కుల్క చర్ల శ్రీనివాస్ గౌడ్,మహేష్యా దవ్,సంపత్,సుజాత, హేమలత,స్వర్ణ తదితరులు పాల్గొన్నారు.

అమరవీరుల ఆశయాల సాధనకు టీజీవీపీ పోరాటం

- టీజీవీపీ రాష్ట్ర అధ్యక్షుడు పశాంత్



నవతెలంగాణ-ఓయూ

తెలంగాణ విద్యార్థి పరిషత్ 11 ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని ఆర్ట్స్ కాలేజ్ ఆవరణలో రాష్ట్ర అధ్యక్షుడు శివరాత్రి ప్రశాంత్ జెండా ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. తెలంగాణ విద్యార్థి పరిషత్ 2012 జూలై 30న బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో పురుడు పోసుకొని తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనే ఏకైక ధ్యేయంగా ఉద్యమంలో కీలకంగా పనిచేసిందన్నారు. తెలంగాణ ఉద్యమం కీలకంగా నడుస్తున్న రోజుల్లో విద్యార్థి జేఏసీ నిర్వీర్యం అవుతున్న సమయంలో డాక్టర్ బట్టు శ్రీహరి నాయక్ అధ్వర్యంలో బావసారూప్యం గల ఉద్యమకారులు చేత తెలంగాణ విద్యార్థి పరిషత్ ఏర్పడిందన్నారు. అయితే రాష్ట్రం ఏ ఆకాంక్షలతో ఏర్పడిందో ఆకాంక్షలు ఇంకా నెరవేరలేదని, ఉద్యమంలో విద్యార్థులను అడ్డుపెట్టుకుని గద్దెనెక్కినటువంటి కేసీఆర్ తర్వాత విద్యార్థులను పట్టించుకున్న పాపన పోలేదని మండిపడ్డారు. విద్యా వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసి నిరుద్యోగులకు ఇస్తానన్న నిరుద్యోగ భతి ఇంతవరకు ఇవ్వలేదని తెలిపారు. విద్యారంగ సమస్యల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ ప్రభుత్వ యూనివర్సిటీ లను నిర్వీర్యం చేస్తూ ప్రయివేటు యూనివర్సిటీలను పెంచి పోషిస్తూ పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను దూరం చేస్తున్న కేసీఆర్‌ను గద్దె దించేంతవరకు తెలంగాణ విద్యార్థి పరిషత్ పోరాటం చేస్తూ ఉంటుందని హెచ్చరించారు. అమరవీరుల ఆశయాలు సాధన కొరకు టీజీవీపీ మరో పోరాటాన్ని నిర్మిస్తుందని, రాబోయే రోజుల్లో విద్యారంగ సమస్యల పట్ల కార్యాచరణ తీసుకొని వాటి సాధనకు నిరంతరం పోరాటం చేస్తుందని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యారంగ సమస్యల పట్ల నిరసన కార్యక్రమాలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి. రాష్ట్ర కార్యదర్శి నాగయ్య ఓయూ అధ్యక్షుడు రాజేష్, రవీంద్ర రాజు ,రఘు, సతీష్, మహేందర్ టి జి వి పి నాయకులు పాల్గొన్నారు.

మందలించాడని తండ్రిని చంపిన కూతురు

నవతెలంగాణ-అంబర్‌పేట

అంబర్‌పేటలో దారుణం చోటు చేసుకుంది. మందలించాడని సవతి తండ్రిని కూతురు గొంతు కోసి చంపింది. అంబర్ పేట ఎస్సై విజయ్ తెలిపిన వివరాల ప్రకారం. అంబర్‌పేట తులసి రామ్ నగర్‌లోని లంక బస్తీలో నివాసం ఉంటున్న ఓ మహిళకు ముగ్గురు పిల్లలు. 20 సంవత్సరాల క్రితం భర్త చనిపోవడంతో జగదీశ్వర్(40) అనే వ్యక్తితో సహజీవనం చేస్తోంది. ఇద్దరు కూతుర్ల పెండ్లి చేసింది. మూడో కూతురు నికితకు సవతి తండ్రికి గత కొన్ని రోజులుగా గొడవలు చోటుచేసుకుంటున్నాయి. ఈ క్రమంలో శనివారం అర్ధరాత్రి విసిగిపోయిన ఆమె కోపంతో అద్దం పగలగొట్టి గాజు వక్కతో..అతని గొంతు లో పొడిచింది. దాంతో తీవ్రంగా గాయపడ్డ జగదీశ్వర్‌ను ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి ఆదివారం తెల్లవారుజామున మృతి చెందాడు. నిఖిత అఫ్జల్ గంజ్‌లో ఫ్రూట్స్ దుకాణంలో పని చేస్తోంది. నిందితురాలిని పోలీసుల అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



బీఆర్ఎస్ మహారాష్ట్ర ఇన్‌చార్జిగా నియమితులైన కల్వకుంట్ల వంశీధర్ రావు ను ఆదివారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో హైదరాబాద్ , సిద్దిపేట్ కు చెందిన పలువురు మర్యాదపూర్వకంగా కలిసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.
నవతెలంగాణ-సిటీబ్యూరో



కేజీబీవీ, మోడల్ స్కూల్ హాస్టల్ వర్కర్స్ వేతనాలు పెంచాలి

- ఐఎఫ్‌టీయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.జనార్ధన్



నవతెలంగాణ-అడిక్‌మెట్

కేజీబీవీ, యుఆర్ఎస్, మోడల్ స్కూల్ హాస్టల్ వర్కర్స్ కు కనీస వేతనాలను అమలు చేయకుండా పాలకులు వెట్టి చాకిరి చేయిస్తున్నారని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.జనార్ధన్ అన్నారు.విద్యా నగర్ లోని మార్క్స్ భవన్‌లో కేజీబీవీ, యూఆర్ఎస్, మోడల్ స్కూల్ హాస్టల్ వర్కర్స్ అసోసియేషన్‌ల ఉమ్మడి సమావేశాన్ని ఆదివారం నిర్వహిం చారు. ఈ సమావేశానికి ఆర్.జనార్ధన్ హాజరై మాట్లా డుతూ. కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ విధానాన్ని రాష్ట్రంలో బొంద పెడతాననికేసీఆర్ ప్రభుత్వం ప్రకటించి నేడు కొత్త సచివాలయంలో ఖాళీ పోస్టులను అవుట్ సోర్సింగ్ పద్ధతిలో నియామకాలు జరపాలని ప్రకటించడం సిగ్గు చేటన్నారు. తక్షణమే కాంట్రాక్ట్ , అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల ను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. కేజీబీవీ, మోడల్ స్కూల్ హాస్టల్ వర్కర్స్‌ను కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ పద్ధతిలో నియామకాలు జరిపి తక్కువ వేతనాలు చెల్లిస్తూ శ్రమ దోపిడీకి పాల్పడుతున్నారు. ఈ విద్యా సంస్థలలో మొత్తం మహిళా కార్మికులు పని చేస్తున్నారని, వీరిపై పని ఒత్తిళ్లు,వేదింపులు నిత్య కత్యం అయ్యాయని, వీటిని అరికట్టేందుకు అధికారులు చర్యలు చేపట్టాలని కోరారు. పీఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా సౌకర్యాలు కల్పించాలని అన్నారు. వీక్లీ ఆఫ్‌లు నిర్దిష్టంగా అమలు చేసి పని గంటలు తగ్గించాలని, అప్ గ్రేడ్ అయిన స్కూల్స్‌లో, ఖాళీగా ఉన్న వర్కర్స్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే సమస్యల పరిష్కరిం చకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ సమావేశంలో ఐఎఫ్‌టీయు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు అరుణ ,తెలంగాణ ప్రగతిశీల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ నాన్ టీచింగ్ వర్కర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గంటా నాగయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై. గీత, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర నాయకులు డి.వెంకటనారాయణ, అసోసియేషన్ రాష్ట్ర సహాయ కార్యదర్శులు కళావతి, శ్రీలత ,అరుణ,గీత,వాని,మోడల్ స్కూల్ హాస్టల్ వర్కర్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ సభ్యులు రాణి,కళావతి తదితరులు పాల్గొన్నారు

కిమ్స్ సన్‌షైన్ హాస్పిటల్‌లో లంగ్ క్యాన్సర్‌పై జాతీయ సదస్సు



నవతెలంగాణ-బేగంపేట

లంగ్ క్యాన్సర్‌ను ప్రాథమిక దశలో గుర్తించడం ద్వారా ఇప్పుడున్న ఆధునిక చికిత్సలతో నయం చేయవ చ్చని, ఈ చికిత్సలో ఫల్మోనాలజీ, ఆంకాలజీ, రేడియాలజీ, సెథాలజీ విభాగాలకు చెందిన వైద్యులంతా కలిసి పనిచే యాల్సి ఉంటుందని వైద్యులు సూచించారు. ఆదివారం సికింద్రాబాద్‌లోని కిమ్స్ సన్‌షైన్ హాస్పిటల్‌లో ఫల్మోనా లజీ విభాగం ఆధ్వర్యంలో లంగ్ క్యాన్సర్ సింపోయిజం -2023 పేరుతో నిర్వహించిన జాతీయ సదస్సులో దేశ వ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి 150 మంది వైద్యులు పాల్గొన్నారు. కిమ్స్ సన్‌షైన్ హాస్పిటల్ ఆర్‌సీఓఓ సౌరబ్ గుప్తా జ్యోతిప్రజ్వలన చేసి సదస్సును ప్రారంభించారు. కిమ్స్ సన్‌షైన్ హాస్పిటల్ సీనియర్ కన్సల్టెంట్ ఫల్మోనా లజిస్ట్‌లు డాక్టర్ జె.రఘునాథ్‌రెడ్డి, డాక్టర్ వి.లక్ష్మణ్‌బాబు, డాక్టర్ యుగవీర్ గౌడ్‌లు మాట్లాడుతూ లంగ్ క్యాన్సర్‌ను ప్రాథమిక దశలో గుర్తిస్తే చికిత్సలు అందుబాటులో ఉన్నాయని, చాలా వరకు చివరి దశలో నాలుగో స్టేజ్‌లో డాక్టర్‌ను సంప్రదించడం వల్ల రికవరి చాలా కష్టంగా మారుతుందన్నారు. గతంలో లంగ్ క్యాన్సర్‌కు క్రీమోథె రఫి, రేడియోథెరఫి చికిత్సలు ఇచ్చేవారమని, ఆధునిక టెక్నాలజీ అందిపుచ్చుకోవడంతో ఇప్పుడు టార్గెట్ థెరఫి, ఇమ్యూనో థెరఫి చికిత్సలు అందుబాటులో ఉన్నాయ న్నారు. టార్గెట్ థెరఫిలో రోగికి ట్యాబ్లెట్‌ల రూపంలో కూడా అందజేయవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ సెషన్లలో క్లినికల్ కండీషన్ ఇన్ ఇమేజింగ్ లంగ్ క్యాన్సర్, మెడికల్ టెక్నాలజీ, లంగ్ క్యాన్సర్ క్లినిక్, లంగ్ క్యాన్సర్ స్క్రీనింగ్ చాలెంజెస్ ఇన్ ఇండియా పాపులేషన్, ఇమ్యూనోథెరఫి లంగ్ క్యాన్సర్ వంటి అంశాలపై వైద్యులు 'పవర్ పాయింట్ ప్రజెంటేషన్ల ద్వారా అవగాహన కల్పించారు. ఆగస్టు 1 లంగ్ క్యాన్సర్ డే సందర్భంగా కిమ్స్ సన్‌షైన్ సికింద్రాబాద్ హాస్పిటల్‌లో లంగ్ క్యాన్సర్ క్లినిక్‌ను ప్రారంభిస్తున్నట్లు డాక్టర్ లక్ష్మణ్ బాబు తెలిపారు. జాతీయ సదస్సులో సీనియర్ పల్మోనా లజిస్ట్‌లు డాక్టర్ ఆర్.విజయ్‌కుమార్, డాక్టర్ సుభాకర్, డాక్టర్ దీపక్ తల్వార్, డాక్టర్ మహబూబ్ ఖాన్, డాక్టర్ పరంజ్యోతి, శ్రీకాంత్‌గౌడ్, డాక్టర్ శిరీష్‌కుమార్, డాక్టర్ స్వాతిరెడ్డిలతో పాటు వైద్యులు పాల్గొన్నారు.

మనువాదానికి వ్యతిరేకంగా ఉద్యమించడమే మార్క్సిజం- అంబేడ్కరిజంల మూల సిద్ధాంతం

- ప్రొఫెసర్ జయధీర్ తిరుమలరావు

నవతెలంగాణ-ముషీరాబాద్

మనువాదానికి వ్యతిరేకంగా ఉద్యమించడమే మార్క్సిజం- అంబేద్కరిజంల మూల సిద్ధాంతమని ప్రొఫెసర్ జయధీర్ తిరుమల రావు అన్నారు. ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో దండి వెంకట్ రచించిన బహుజన వర్తమానం పుస్తకావిష్కరణ కార్యక్రమాన్ని బీఎల్ఎఫ్ రాష్ట్ర నాయకులు ఎస్ సిద్ధిరాములు అధ్యక్షతన నిర్వహించారు. ప్రొఫెసర్ జయధీర్ తిరుమలరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ దేశంలో కులం, వర్గం పెనవేసుకున్న ఆధిపత్య దోపిడి వ్యవస్థ స్థానంలో బహుజన శ్రామిక వర్గ ప్రజాస్వామ్య వ్యవస్థ నిర్మాణం జరగాలంటే సామాజిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక రంగంగాలు సర్వ బహుజనీకరణ జరిగే విధంగా సాహిత్యాన్ని విరివిగా సృష్టించాలని పిలుపునిచ్చారు. బీఎల్ఎఫ్ చైర్మెన్ నల్లా సూర్యప్రకాష్ మాట్లాడుతూ మార్క్సిజం - అంబేద్కరిజం జమిలి సైద్ధాంతిక దృక్పథంతో రచనలు చేస్తున్న దండి వెంకట్ లాంటి రచయితలు వందల సంఖ్యలో తయారు కావాల్సిన అవసరం నేటి సమాజానికి ఎంతైనా ఉందని చెప్పారు. ప్రొఫెసర్ ప్రభంజన్ యాదవ్ మాట్లాడుతూ ఈ రోజు దేశం ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం మహాత్మా జోతిబా ఫూలే,సావిత్రమ్మ ఫూలే, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, నారాయణ గురు పెరియార్ ల సైద్ధాంతిక వెలుగులో బహుజన ఉద్యమాలు ముఖ్యంగా బీసీ ఉద్యమం నిర్మాణానికి దండి వెంకట్ లాంటి రచయితలు కవులు కళాకారులు సమాజానికి వేల సంఖ్యలో అవసరముందన్నారు. కవి,రచయిత దండి వెంకట్ లాల్ నీల్ మైత్రి వేదిక రాష్ట్ర నాయకులు బొజ్జా బిక్షమయ్య బహుజన మహిళా సంఘం రాష్ట్ర కన్వీనర్ సబ్బని లత, బహుజన కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి కె.పర్వతాలు, బహుజన పొలిటికల్ సెంటర్ రాష్ట్ర నాయకులు తొకల సంజీవ్ తదితరులు పాల్గొన్నారు

తెలుగు భాష సాహిత్యాన్ని కాపాడిన సినారే

- సినారేకు ప్రజా నాట్య మండలి నివాళి



నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రజానాట్యమండలి గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ ఆధ్వర్యంలో జ్ఞానపీఠ అవార్డు గ్రహీత ప్రముఖ కవి రచయిత డాక్టర్ సి నారాయణ రెడ్డి జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి ప్రజానాట్యమండలి కళాకారులు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ తెలుగు భాష సాహిత్యాన్ని కాపాడడంలో, ప్రజలందరికీ భాష పై మక్కువ పెంచడం కోసం సినారే తన వంతు కృషి చేశారన్నారు. ప్రజా సంస్కృతిని ప్రజా కళలను ప్రేమించడంలో ముందు ఉండేవారని, తన రచనల ద్వారా సమాజంలో ఉన్న అసమానతలను ప్రతిబింబించే రచనలు చేశారని తెలిపారు. ఎన్నో బహుమతులు తీసుకున్న ప్రజా కవి రాజ్యసభ సభ్యుడిగా ఉంటూ సంస్కృతిని కాపాడడంలో రాజ్యసభలో కూడా తన వానిని వినిపించినటువంటి వ్యక్తి అన్నారు. రష్యాలో విప్లవం కూలిపోయినప్పుడు కొంతమంది విప్లవం పట్ల దుష్ప్రచారం చేస్తున్నప్పుడు ప్రజా రచయితగా స్పందిస్తూ 'ఎవడురా అన్నది కమ్యూనిజం చచ్చిపోయిందని ఎవడురా కూసింది ఎర్రజెండా నేలకు ఒరిగిందని తూర్పున సూర్యుడు పొడిచినంత కాలం మనిషి రక్తం ఉన్నంతవరకు అజయం విప్లవం దాన్ని ఆపడం ఎవడబ్బ తరం " అన్న ధీరుడు సి నారాయణ రెడ్డి అని గుర్తు చేశారు. ప్రజానాట్యమండలి రాష్ట్ర మాజీ అధ్యక్షులు ఎస్ మారన్న, గ్రేటర్ హైదరాబాద్ సెంటర్ సిటీ కమిటీ కార్యదర్శి డి మహారాజు., నగర నాయకులు రాజయ్య గౌడ్, మౌనిక, శ్రీలత, సూర్య, భరత్, అశోక్, పీ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్ చెక్కులు పంపిణీ



నవతెలంగాణ- జూబ్లీహిల్స్

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో 30 సంవత్సరాలుగా కష్టానగర్‌లో నివసిస్తూ అంచలంచెలుగా ఎదిగి, పేదవారికి సహాయం చేయాలని ఉద్దేశంతో టీ హెూప్ స్వచ్ఛంద సంస్థను స్థాపించి, అనేకమంది పేద విద్యార్థులకు ట్యూషన్లు చెప్పిస్తూ, స్కూలు ఫీజులు చెల్లిస్తూ తన కుటుంబ సభ్యుల సహకారంతో అనేక సేవలు చేస్తూ వస్తున్నారు టి. హెూప్ సంస్థ చైర్మెన్ కె ఉపేందర్ రెడ్డి. ఆదివారం యూసుఫ్ గూడా లోని మహమ్మద్ ఫంక్షన్ హాల్‌లో టీ హెూప్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గ్రాడ్యుయేషన్, స్కాలర్షిప్ ఉత్సవాలలో ఆయన పాల్గొని పదో తరగతిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు 221 మందికి స్కాలర్‌షిప్ చెక్కులను ఇచ్చి ప్రోత్సహించారు. అందులో టి. హెూప్ సంస్థ ఆర్థిక సహాయంతో చదివిన 121 మంది ఉత్తమ ఫలితాలు సాధించినందుకు వారికి ఒక్కొక్కరికి పదివేల రూపాయల చెక్కులను అందించారు. మిగిలిన 100 మంది (జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని ఆరు డివిజన్లో ప్రయివేటు పాఠశాలల్లో చదివి ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు)కి రూ. 5000 చెక్కులను ఇచ్చి ప్రోత్సహించారు. అదేవిధంగా స్కిల్ డెవలప్మెంట్ లో భాగంగా ఎంబ్రాయిడరీ వర్క్ నేర్చుకున్న 106 మంది మహిళలకు సర్టిఫికెట్స్ ఇచ్చి ప్రోత్సహించారు. ఈ సందర్భంగా టి. హెూప్ సంస్థ చైర్మెన్ కె ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ, సంస్థ స్థాపించినప్పుడు తాను, తన కుమారుడు మాత్రమే ఉన్నామని, ఇప్పుడు వేలాదిమంది నియోజకవర్గంలోని కుటుంబాలు తమ సంస్థలో భాగస్తులైనారని, అనేక కుటుంబాలకు వివాహాలు జరుపుకున్నప్పుడు, ఆరోగ్య సమస్యలు వచ్చినప్పుడు , తన వంతు ఆర్థిక సహాయం చేస్తున్నానని అన్నారు. ఈ సంవత్సరం జరిగే ఎన్నికలలో ప్రముఖ జాతీయ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచి పోటీలో ఉంటానని, పది రోజుల్లో పార్టీ పేరు ప్రకటించి త్వరలో సమావేశం ఏర్పాటు చేస్తానని తెలిపారు. తప్పకుండా జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేగా గెలుస్తానని మహిళల ఆదరణ తనకు ఉంటుందని, ప్రతి ఒక్కరూ ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమానికి సుమారు 2000 మంది మహిళలు, విద్యార్థినులు స్థానిక నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం అందరికీ భోజన ఏర్పాట్లు చేశారు.

దోమల నివారణకు కృషి చేయాలి

- కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్



నవతెలంగాణ-అంబర్‌పేట

దోమల నివారణకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని అంబర్‌పేట కార్పొరేటర్ ఇ. విజయ్ కుమార్ గౌడ్ అన్నారు. ఆదివారం అంబర్‌పేట డివిజన్ పరిధిలోని పటేల్ నగర్‌లో శానిటేషన్ సిబ్బందిచే నీరు నిల్వ ఉన్న ప్రాంతాలలో కార్పొరేటర్ శానిటేషన్ చేయించారు. ఆయన మాట్లాడుతూ మంత్రి కేటీఆర్ పిలుపుమేరకు మనం చేయవలసిన ప్రతీ చిన్న పని మనల్ని మనం రక్షించుకోవడానికి, మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడానికి సమయం కేటాయిద్దామని పిలుపునిచ్చారు. ఇండ్లలో నిల్వ ఉన్న నీటిని తొలగించుకుందాం, ఇంటి పరిసర ప్రాంతాలని పరిశుభ్రంగా ఉంచుకుందామని తెలియజేస్తూ దోమల ద్వారా వ్యాప్తి చెందే మలేరియా, డెంగ్యూ,చికెన్ గున్యా,బారిన పడకుండా ఉందామన్నారు. కార్యక్రమంలో శానిటేషన్ సిబ్బంది, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు లవంగు ఆంజనేయులు,వంజరి నాగరాజు,జమీల్,సంతోష్ చారి, తదితరులు పాల్గొన్నారు.

ట్యాంక్ బండ్ పై కారు బీభత్సం

- అదుపు తప్పి హుస్సేన్ సాగర్ రేలింగ్ కు ఢీ
- ఎయిర్ బెలూన్స్ తెరుచుకోవడంతో తప్పిన ప్రమాదం



నవతెలంగాణ-హిమాయత్‌నగర్/బంజారాహిల్స్

నగరంలోని ట్యాంక్ బండ్ పై ఓ కారు బీభత్సం సృష్టించింది. ఆదివారం ఉదయం వేగంగా దూసుకొచ్చిన కారు ట్యాంక్ బండ్ ఎన్టీఆర్ మార్గ్ లో అదుపుతప్పి రేలింగ్ ను ఢీకొట్టి ఆగిపోయింది. సైఫాబాద్ పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. బాచుపల్లికి చెందిన కరీముల్లా (26) ఐమాక్స్ చౌరస్తా నుంచి తిరుమలగిరి వైపు కారులో వేగంగా వెళ్తున్నాడు. ఎన్టీఆర్ గార్డెన్ వద్ద వేగం అదుపులోకి రాకపో వడంతో బేక్‌కు బదులు ఎక్స్ లేటర్ తొక్కాడు. దాంతో కారు మరింత వేగంతో సాగర్ రేయిలింగ్‌ను ఢీకొట్టింది. కారులో ఎయిర్ బెలూన్స్ తెరుచుకోవడంతో ప్రాణాపాయం తప్పింది . అనంతరం కరీముల్లా అక్కడి నుంచి పారిపోయాడు. కాగా ప్రమాదం ధాటికి కారు ముందు భాగం నుజ్జు నుజ్జు అయింది. ఫుట్ పాత్ పై ఉన్న ఒక చెట్టు కూలిపోయింది సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని, క్రేన్ సహాయంతో కారును అక్కడి నుంచి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్టు పోలీసులు తెలిపారు.

నవతెలంగాణ మానవి హైదరాబాద్
www.navatelangana.com
11 సోమవారం 31 జులై 2023

డ్రైవింగ్ నేర్పిస్తూ.. జీవనోపాధి కల్పిస్తూ...

జై భారతి... ఓ బైక్ రైడర్. 2019లో 17,000 కి.మీ యాత్రలో నలుగురు మహిళా రైడర్‌లతో కూడిన ఉద్వేగభరితమైన సమూహంలో భాగమయింది. బైక్ రైడింగ్ మహిళల జీవితాలను ఎంతగా మారుస్తుందో అప్పుడే ఆమె గుర్తించింది. ఈ యాత్ర భారతదేశం, బంగ్లాదేశ్, మయన్మార్, కంబోడియా లావోస్, వియత్నాంల మీదుగా థాయ్‌లాండ్‌లోకి ప్రవేశించింది. అక్కడ ఆమె 40-50 ఏండ్ల మధ్య వయసు గల మహిళలు బైక్, టాక్సీ డ్రైవర్లుగా రోడ్లపై వేచి ఉండటం చూసింది. ఆ దృశ్యం ఆమెలో ఆశ్చర్యంతో పాటు ఓ ఆలోచనకు పునాది వేసింది. అదే హైదరాబాద్‌లో 'మూవింగ్ ఉమెన్'గా ఆవిర్భవించింది. దీని ఆధ్వర్యంలో ఎంతో మంది మహిళలను రైడర్లుగా తీర్చిదిద్దుతున్నారు. అలాగే వారికి డ్రైవింగ్ నేర్పిస్తూ జీవనోపాధి చూపిస్తున్నారు. ఆ వివరాలేంటో మనమూ తెలుసుకుందాం...

హైదరాబాద్‌కు చెందిన భారతి వృత్తిరీత్యా ఆర్కిటెక్ట్. అయితే బైక్ రైడింగ్ అంటే ప్రాణం. కాలేజీ రోజుల్లో ఆమె సరదాగా రైడింగ్ ప్రారంభించారు. గత పదేండ్లలో ఆగ్నేయాసియా, యుఎస్‌లో లక్ష కిలోమీటర్లు ప్రయాణించారు. రోడ్ టు మెకాంగ్ యాత్రలో ఆమె రైడింగ్ చేస్తున్న మహిళలను ఎక్కువగా చూశారు. ఇక థాయిలాండ్, కంబోడియా, వియత్నాం వంటి దేశాల్లో ఇది సర్వసాధారణంగా కనిపించింది. కానీ భారతీయ రహదారులపై లింగ అసమతుల్యత స్పష్టంగా ఉంది. భద్రతా సమస్యలు కూడా ఉన్నాయి. "డ్రైవింగ్‌లో లింగ సమానత్వం సాధించేందుకు ఏకైక మార్గం మహిళలకు డ్రైవింగ్ నేర్పించడం. దీని ద్వారా మనం ఎలాంటి సామాజిక ప్రభావాన్ని సృష్టించగలమో చూడడానికే మూవింగ్ ఉమెన్(MOWO) ప్రారంభించాను" అని ఆమె అంటున్నారు.

డ్రైవింగ్ ఓ నైపుణ్యం

2019లో ఒక మహిళతో ప్రారంభమైన MOWO శిక్షణ 2030 నాటికి పది లక్షల మంది మహిళలకు చేరుకోవాలనే లక్ష్యంతో భారతి దీన్ని ప్రారంభించారు. దిగువ మధ్య తరగతి మహిళలకు కనీసం టూ వీలర్ నడపడంలో కూడా ప్రవేశం లేదు. అందుకే అలాంటి మహిళలకు డ్రైవింగ్ కచ్చితంగా నేర్పించాలని భావించారు. "ప్రస్తుత కాలంలో డ్రైవింగ్ నేర్చుకోవడం మహిళలకు చాలా అవసరం. అయితే వారిని డ్రైవింగ్ నేర్చుకునేలా ప్రోత్సహించడానికి వారి భర్తలు, పిల్లలకు కూడా అవగాహన కల్పించాల్సి వచ్చింది. డ్రైవింగ్ అనేది ఒక నైపుణ్యం. డ్రైవింగ్ వస్తే ఒక స్త్రీ తనకు కావలసినది చేసుకోగలదు. సొంత వ్యాపారం చేసుకోవచ్చు. పిల్లలను పాఠశాలకు పంపొచ్చు. జీవనోపాధి పొందవచ్చు. అలాంటి నైపుణ్యాన్ని ఆమెకు ఇవ్వడం చాలా ముఖ్యం" అంటున్నారు ఆమె.



"ఉత్తర థాయ్‌లాండ్‌లో టాక్సీ, ఫుడ్ డెలివరీ డ్రైవర్‌లుగా పని చేస్తున్న మహిళలను చూసి ఆశ్చర్యపోయాను. ప్రపంచవ్యాప్త నా ప్రయాణాలలో చాలా మంది మహిళలను చూశాను. కానీ ఈ సంఘటన మాత్రం నా మనసులో నిలిచిపోయింది. ఆ క్షణంలోనే నాకు ఓ ఆలోచన వచ్చింది. జీవనోపాధి కోసం బయటకు వెళుతున్న మహిళలు భారతదేశంలో ఎందరో ఉన్నారు. కానీ ఎక్కువ మంది వాహనాలు నడపడం లేదు. దీనికి కారణం ఏంటి అనే ప్రశ్న మొదలయింది. ఈ ప్రశ్నే MOWO (మూవింగ్ ఉమెన్) సోషల్ ఇనిషియేటివ్‌ను స్థాపించేలా చేసింది. ఇది లాభాపేక్షలేని సంస్థ. సాధికారికంగా మహిళలను శక్తివంతం చేసే లక్ష్యంతో ఇది పని చేస్తున్నది. ప్రస్తుతం మేము MOWO ఫ్లీట్‌ను కూడా నిర్మిస్తున్నాము. రవాణా రంగంలో కూడా మహిళల సంఖ్య పెంచాలనే లక్ష్యంతో నడుస్తున్నది.

మహిళలను శక్తివంతం చేసేందుకు

శ్రామికశక్తిలో భాగమవుతారు

భారతదేశం అంతటా 20 నగరాలను కవర్ చేస్తూ 2021లో మూవింగ్ బౌండరీస్ యాత్ర చేసి ఆమె మహిళల్లో మరింత అవగాహన పెంచగలిగారు. ఓ వాట్సాప్ గ్రూపు కూడా క్రియేట్ చేశారు. మహిళలకు మద్దతు ఇవ్వడానికి ప్రభుత్వ సంస్థలతో పాటు ఇతర సంస్థలతో కూడా మాట్లాడారు. "చాలా మంది స్త్రీలు నేర్చుకోవడానికి సిద్ధంగా ఉన్నారు. కానీ సమస్య ఏమిటంటే వారికి నేర్పించడానికి ఎవరూ లేరు. వీరు డ్రైవింగ్ నేర్చుకోగలిగితే రవాణా రంగ శ్రామికశక్తిలో పురుషులతో సమానంగా మహిళలు కూడా ఉంటారు" అంటున్నారు ఆమె. ఇకామర్స్ ప్లాట్‌ఫారమ్‌లతో భాగస్వాములు కావాలంటే నైపుణ్యంతో పాటు డాక్యుమెంటేషన్ కూడా అవసరం. దీన్ని దృష్టిలో ఉంచుకుని MOWO సోషల్ వాట్సాప్ గ్రూప్‌ను రూపొందించింది. ఇది డ్రైవర్లుగా పని చేయడానికి 2,000 మంది మహిళలను తయారు చేసింది.

దేశంలో మొదటి శిక్షణా కేంద్రం



ఈ సంస్థ ఇప్పటి వరకు హైదరాబాద్‌లో 2,500 మంది మహిళలకు టూవీలర్ డ్రైవింగ్, 200 మందికి పైగా ఎలక్ట్రిక్ ఆటోరిక్షాలు నడపడంలో శిక్షణ ఇచ్చింది. ఆసక్తి ఉన్నవారికి కార్ డ్రైవింగ్‌లో కూడా శిక్షణ ఇస్తున్నారు. శిక్షణ కోసం మహిళా, శిశు సంక్షేమ శాఖ వారి మోటార్ శిక్షణా కేంద్రాన్ని ఉపయోగిస్తున్నారు. భారతదేశంలోనే మహిళల కోసం ఏర్పాటు చేసిన మొట్టమొదటి మోటారు శిక్షణా కేంద్రం ఇది. "మహిళలు ఇక్కడికి వచ్చేందుకు ఇష్టపడతారు. ఎందుకంటే వారు నేర్చుకోవడానికి సురక్షితమైన వాతావరణం మా వద్ద ఉంటుంది" అని భారతి అంటున్నారు. శిక్షణా కేంద్రం ప్రభుత్వ డిపార్ట్‌మెంట్‌లో ఉండడంతో ఇతర నైపుణ్యాలు నేర్చుకోవడానికి వచ్చే మహిళలందరూ మోటారు శిక్షణా కార్యక్రమంలో కూడా భాగం అవుతున్నారు. శిక్షణ కూడా ఉచితం. అయితే MOWO సోషల్ లైసెన్స్ దరఖాస్తు చేసుకోవడంలో సహకరిస్తుంది.



ఉపాధి పొందడం ముఖ్యం

ఈ సంస్థ గ్రామీణ ప్రాంతాల్లో కూడా శిక్షణా శిబిరాలను ఏర్పాటు చేస్తుంది. హైదరాబాద్‌లోని బిట్స్ పిలానీ క్యాంపస్‌లో 150 మంది మహిళా సిబ్బందికి శిక్షణా శిబిరాలను నిర్వహించింది. ఢిల్లీలో జీఎంఆర్ ఫౌండేషన్, ETO మోటార్స్ భాగస్వామ్యంతో శిక్షణను నిర్వహిస్తుంది. ఇక్కడ మహిళలు EV ఆటోలను నడపడంలో శిక్షణ ఇస్తారు. ఇతర రాష్ట్ర ప్రభుత్వాలతో కూడా భాగస్వాములై ప్రభుత్వ భవనాల్లోనే కేంద్రాలను నిర్మించాలని, తద్వారా ఎక్కువ మంది మహిళలు శిక్షణ పొందేలా చూడాలని భారతి యోచిస్తున్నారు. "శిక్షణ తర్వాత మహిళలు ఉపాధి పొందడం మాకు ముఖ్యం. అయితే చాలా మంది ఒక అడుగు ముందుకేసి వివిధ ప్లాట్‌ఫారమ్‌లతో కలిసి పని చేస్తున్నారు" అని భారతి అంటున్నారు.

వీరు 2022లో MOWO ఫ్లీట్‌ను ప్రారంభించారు. ఇది లాభాపేక్షతో కూడిన స్టార్టప్. మహిళా డ్రైవర్‌లను నియమించుకోవడం, రవాణా రంగంలో మెరుగైన జీవనోపాధి కల్పించడంపై దృష్టి సారించారు. మహిళా డ్రైవర్లకు అవకాశాలు వస్తున్నప్పటికి వాష్‌రూమ్ వంటి సౌకర్యాలు లేకపోవడం కొంత ఇబ్బందిగా వుంది. ఇలాంటి సమస్యలు పరిష్కరించే ప్రయత్నంలో ఉన్నారు. మహిళలకు అన్ని విధాలుగా ఉత్తమ ప్లాట్‌ఫారమ్‌లు ఏమిటో గుర్తించడానికి MOWO ఫ్లీట్ ప్రయత్నిస్తోంది. శిక్షణ తర్వాత ఈ స్టార్టప్ 50 మంది మహిళలకు బ్లూ డార్ట్‌లో ఉపాధి కల్పించింది. అలాగే ఉబెర్‌తో పైలట్‌ను కూడా నడుపుతోంది. హైదరాబాద్‌కు చెందిన ఒంటరి తల్లి కల్పన MOWO ఫ్లీట్‌కు రాక ముందు అనేక ఇబ్బందులు ఎదుర్కొంది. "శిక్షణ తర్వాత నేను MOWO ఫ్లీట్‌తో కలిసి పని చేస్తున్నాను. ఇందులోకి వచ్చి ఇప్పటికి ఆరు నెలలు అవుతుంది. చాలా సంతోషంగా, గౌరవంగా జీవిస్తున్నాను. నా ఆదాయం కూడా పెరిగింది. పిల్లల్ని చక్కగా చదివించుకుంటున్నాను" ఆమె చెప్పింది.

మెరుగైన జీవనోపాధి

కనిపెట్టడమెలా...?!

ఈ రోజుల్లో ప్రతీ వస్తువు కల్తీమయమే. ఏది అసలో.. ఏది నకలో... తెలియని పరిస్థితి ఏర్పడింది. ఇలాంటి కల్తీ సరుకులే వాడడం వల్ల అప్పటికి ఏ సమస్యా ఏర్పడకపోవచ్చు కానీ భవిష్యత్‌లో అనేక రకాల అనారోగ్య సమస్యలు ఎదురు కావొచ్చు. కాబట్టి కొనేటపుడే కాస్త జాగ్రత్తగా ఉండడం మంచిది. మరి కొన్ని కల్తీ వస్తువులను ఏ విధంగా పసిగట్టొచ్చో చూద్దామా....

- సాధారణంగా పసుపు లేత పసుపు రంగులో ఉంటుంది. ఈ రంగు కంటే కాస్త ఘాఢంగా ఉంటే అది కల్తీ అయ్యే అవకాశం ఉంది. ఎందుకంటే రసాయనాలు కలిపి తయారు చేసిన పసుపును వంటల్లో వాడితే మనం రోగాలకు స్వాగతం పలికినట్లే. ఒక గ్లాస్ నీటిలో పసుపు వేసి చూస్తే... స్వచ్ఛమైన పసుపు అయితే కొద్దిగా రంగును విడుదల చేస్తూ అడుగుకు చేరుకుంటుంది. అదే కల్తీ అయితే కలపకుండానే నీరు మొత్తం పసుపు రంగుకు మారిపోతుంది.
- ధనియాల పొడిలో గడ్డి గింజల పొడి కలుపుతారు. లేదా ఎండబెట్టిన పేడను కలుపుతారు. ఈ కల్తీని తెలుసుకునేందుకు ధనియాల పొడి వాసన



చూడాలి. చక్కటి ధనియాల పొడి వాసన రాకపోతే అందులో కల్తీ జరిగిందన్నమాటే.
- నిత్యం వాడే వంటల్లో కారం చాలా ముఖ్యమైంది. ఇందులో పలు రసాయనాలతో పాటు రంపపు పొట్టు, ఇటుక పొడి వంటివి కలుపుతున్నారు. దీనిని గుర్తించేందుకు ఓ గ్లాస్‌లో నీళ్ల పోసి అందులో కారం వేయాలి. కారం నీళ్లపై తేలియాడితే.. అందులో రంపపు పొట్టు ఉన్నట్లు లెక్క. ఒకవేళ నీరు ఎరుపు రంగులోకి మారితే కెమికల్ కలిసిందని చెప్పచ్చు. అదే స్వచ్ఛమైన కారం కొద్దిగా రంగును విడుదల చేసి నీటి అడుగున ఉండి పోతుంది. ఇటుకపొడి ఉందా? లేదా? అన్న విషయం తెలుసుకోవాలంటే.. కారాన్ని చేతి వేళ్లతో తీసి కాస్త నలపాలి. ఇసుక మాదిరిగా అనిపిస్తే.. కారంలో ఇటుక పొడి కలిసిందని చెప్పచ్చు.
- ఆవాల్లో కల్తీని కనుక్కోవాలంటే ఓ గాజు గ్లాసులో నీళ్ల తీసుకొని అందులో ఆవాలు వేయాలి. బ్రహ్మ జెముడు విత్తనాలు నీటిలో తేలతాయి. ఆవాలు అడుగున చేరుకుంటాయి.
- మిరియాల్లో కల్తీని గుర్తించేందుకు గాజు గ్లాసులో నీళ్ల పోసి అందులో వేయాలి. బొప్పాయి గింజలయితే నీటిపై తేలతాయి. మిరియాలయితే అడుగుకు చేరుకుంటాయి.
- ఇంగువ పొడిలో చాక్‌పీస్ పొడి కలుపుతారు. దీన్ని గుర్తించేందుకు కాస్త యాసిడ్‌ను దానిలో కలిపాలి. పొగలు వస్తే కల్తీ జరిగినట్లు.. రాకపోతే స్వచ్ఛమైనది అన్నట్లు లెక్క.

లింగ సమానత్వం తర్వాతే ఏకత్వం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

'ఉమ్మడి పౌరస్మృతి కంటే ముందు వ్యక్తిగత చట్టాల్లో మార్పులు రావాలి. భిన్న మతాలు, సంస్కృతులకు నిలయమైన భారత దేశంలో వివిధ మతాల వ్యక్తి గత చట్టాల్లో (పర్సనల్‌లాస్) గల వివక్షను తొలగించిన అనంతరం మాత్రమే ఉమ్మడి పౌరస్మృతి అమలు సాధ్యమౌతుంది. అయితే రాజకీయ ప్రయోజనాల కోసం ఎన్నికలకు ముందు బీజేపీ ప్రభుత్వం పౌరస్మృతిని ముందుకు తీసుకోస్తోంది' అని సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ.రాఘవులు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్‌యూటీఎఫ్) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె.జంగయ్య అధ్యక్షతన 'ఉమ్మడి పౌరస్మృతి, మణిపూర్ పరిణామాలు' అంశంపై నిర్వహించిన అధ్యయన వేదిక సమావేశంలో ఆయన మాట్లాడారు. అన్ని మతాల్లో వ్యక్తి గత చట్టాల్లో మహిళల పట్ల వివక్ష ఉందని, కులాల అంతరాలు, సామాజిక వివక్ష కొనసాగుతోందన్నారు. స్త్రీ, పురుషుల మధ్య సమానత్వం వస్తేనే ఏకత్వం సాధ్యమవు తుందని తెలిపారు. భారత రాజ్యాంగం ద్వారా పౌరులకు కల్పించిన హక్కులకు అనుగుణంగా మతాల వ్యక్తిగత చట్టాలు లేవని, మెజారిటీ మతం వ్యక్తిగత చట్టాలనే తమపై రుద్దుతారనే భావన మైనారిటీల్లో ఉందని చెప్పారు. ఇటువంటి అసమానతలు, అభద్రతా భావాల మధ్య తీసుకువచ్చే ఉమ్మడి పౌరస్మృతి జాతీయ సమైక్యతకు మేలు కంటే కీడు ఎక్కువ చేస్తుందన్నారు. ఉమ్మడి పౌరస్మృతి ముసాయిదాను విడుదల చేయకుండా చర్చ పెట్టటం కేవలం భావోద్వేగాలను రెచ్చగొట్టి, ప్రజా సమస్యలను పక్కదారి పట్టించడానికేనని విమర్శించారు. గోవాలో ఉమ్మడి పౌరస్మృతి అమలవుతుందని బీజేపీ తప్పుడు ప్రచారం చేస్తుందన్నారు. ఉత్తరఖాండ్‌లో గిరిజనులకు, ఈశాన్య రాష్ట్రాలకు ఉమ్మడి పౌరస్మృతి వర్తించదని కేంద్ర ప్రభుత్వం చెబుతున్నదని తెలిపారు. దీన్ని దేశం కోసం కాకుండా ముస్లింల కోసమే తీసుకురావడానికి బీజేపీ సర్కార్ కుట్ర చేస్తున్నదని అన్నారు. మేధావులు, లౌకిక, ప్రజాస్వామిక వాదులు పాలకుల ఎత్తుగడలను అవగాహన చేసుకుని ప్రజల మధ్య ఐక్యతకు కృషి చేయాలని కోరారు. డబుల్ ఇంజన్ సర్కార్ వైఫల్యమే మణిపూర్ మారణహోమానికి కారణమన్నారు. మణిపూర్‌లోని కుకీ తెగ ప్రజలపై మెజారిటీ తెగ మైథీలు దాడులు చేస్తున్నారని అన్నారు. ఆస్తుల ధ్వంసం, మహిళలపై పైశాచిక వేధింపులకు రాష్ట్ర ప్రభుత్వం పరోక్షంగా సహకరించిందని ఆరోపించారు. గిరిజన ప్రాంతాల్లోని అటవీ, ఖనిజ సంపదపై కన్నేసిన కార్పొరేట్ వ్యాపారుల ప్రయోజనాలకోసం ప్రజల మధ్య మత చిచ్చు రగిల్చి దారుణ మారణహోమానికి పాల్పడుతున్నారన్నారు. ప్రధాన మంత్రి మౌనం సమర్థనీయం కాదన్నారు. అఖిల పక్షం పర్యటించి శాంతి, సామరస్యం నెలకొల్పాలని, బాధితులకు బాసటగా నిలవాలని, దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. సెమినార్‌లో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావరవి, స్టడీ సర్కిల్ కన్వీనర్ కె.సోమశేఖర్, కోశాధికారి టి.లక్ష్మారెడ్డి, పత్రిక సంపాదకులు పి.మాణిక్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శులు ఈ.గాలయ్య, కె.రవికుమార్, జి.నాగమణి, ఎ.సింహాచలం, డి.సత్యానంద్, ఎస్‌వై.కొండలరావు, వివిధ జిల్లాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

మణిపూర్ హింస కట్టడిలో విఫలం

(మొదటిపేజి తరువాయి)

మణిపూర్‌లో సాధారణ స్థితిని సత్వరమే పునరుద్ధరించాలని గవర్నర్‌ను కోరారు. అనంతరం రాజ్ భవన్ వద్ద కాంగ్రెస్ ఎంపీ అధిర్ రంజన్ చౌదరి మీడియాతో మాట్లాడుతూ ఘర్షణలకు సత్వరమే తెర దించకపోతే, దేశ భద్రతకు సంబంధించిన సమస్యలు ఉత్పన్నమవుతాయని హెచ్చరించారు. శని, ఆదివారాల్లో తాము రాష్ట్రంలో పర్యటించామని, తాము అనేక అంశాల గురించి తెలుసుకున్నామని అన్నారు. ఈ వివరాలను తాము గవర్నర్ వద్ద ప్రస్తావించామని తెలిపారు. గవర్నర్ స్పందిస్తూ, రాష్ట్రంలోని పరిస్థితులపై తన బాధను, ఆవేదనను వ్యక్తం చేశారన్నారు. తాము చెప్పిన మాటలతో గవర్నర్ ఏకీభవించారని తెలిపారు. అన్ని తెగల వారితోనూ సమావేశాలను ఏర్పాటు చేసి, సమస్యకు పరిష్కారాన్ని కనుగొనాలని ఆమె చెప్పారన్నారు. అధికార, ప్రతిపక్షాలు కలిసి రాష్ట్రానికి అఖిలపక్ష ప్రతినిధి బృందాన్ని పంపించాలని సలహా ఇచ్చారని చెప్పారు. ప్రజల్లో ఉన్న అపనమ్మకాన్ని పారదోలడానికి, సమస్యను పరిష్కరించడానికి అన్ని తెగల ప్రతినిధులతోనూ సమావేశాలు ఏర్పాటు చేయాలని చెప్పారన్నారు. ఈ సలహాకు తాము కూడా అంగీకారం తెలిపామని చెప్పారు. మణిపూర్ పర్యటనలో తాము తెలుసుకున్న అంశాలను పార్లమెంటులో కూడా చెప్పేందుకు, కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు ప్రయత్నిస్తామని తెలిపారు. రాష్ట్రంలో పరిస్థితి రోజు రోజుకూ క్షీణిస్తోందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వల్ల జరిగిన లోపాలను పార్లమెంటులో ప్రస్తావిస్తామన్నారు. దీనిపై పార్లమెంటులో చర్చించాలని పట్టుబడతామన్నారు. లోయలో నివసిస్తున్న మెయితీలు రాష్ట్రంలోని కుకీలు నివసిస్తున్న కొండ ప్రాంతాల్లోకి వెళ్లలేకపోతున్నారని, అదేవిధంగా కుకీలు లోయ ప్రాంతంలోకి రాలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రేషన్ సరుకులు, పశువుల దాణా, పాలు, చిన్న పిల్లల ఆహారం వంటి నిత్యావసర వస్తువుల కొరత తీవ్రంగా ఉందని పేర్కొన్నారు. విద్యార్థుల చదువుకు ఆటంకం కలుగుతోందన్నారు. ఈ సమస్యలన్నిటినీ గవర్నర్ దృష్టికి తీసుకెళ్లామని చెప్పారు. ఈ సమస్యలను కలిసికట్టుగా పరిష్కరించాలని గవర్నర్ చెప్పారన్నారు.

పూర్తిగా స్తంభించిన డబుల్ ఇంజిన్ సర్కార్... సీపీఐ(ఎం) ఎంపీ ఎఎ రహీం

మణిపూర్‌లో అన్నివ్యవస్థలు పూర్తిగా స్తంభించిపోయాయని, డబుల్ ఇంజిన్ సర్కార్ పూర్తిగా స్తంభించిందని, విఫలం అయిందని సీపీఐ(ఎం) ఎంపీ ఎఎ రహీం అన్నారు. తాము కుకీ, మెయితీ సహాయ శిబిరాలు సందర్శించామని, దురదష్టవశాత్తు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి సహాయ శిబిరాలకు ఎలాంటి ఆర్థిక సహాయం అందడం లేదని విమర్శించారు. ఆహారం, మెడిసన్ వంటి నిత్యావసరాలు సహాయ శిబిరాల్లోని బాధితులకు అందటం లేదని అన్నారు. చాలా మంది మహిళలపై లైంగికదాడులు జరుగుతున్నాయని, చాలా మందిని నరికి చంపుతున్నారని పేర్కొన్నారు. ప్రధాని మోడీ వందేభారత్ రైళ్లకు జెండా ఊపడానికి దేశమంతా తిరుగుతున్నారని, కానీ మణిపూర్‌కు ఎందుకు వెళ్లరని, అక్కడి ప్రజల బాధలను ఎందుకు వినరని ప్రశ్నించారు. ఎందుకంటే అక్కడ విద్వేష రాజకీయాలకు ఆర్ఎస్ఎస్, బీజేపీలే కారణమని విమర్శించారు. అక్కడ శాంతి పునరుద్ధరణకు ప్రభుత్వం హామీ ఇవ్వాలని అన్నారు. తాము ప్రజలతో మాట్లాడామని, ఆ అంశాలు పార్లమెంట్‌లో లేవనెత్తుతామని పేర్కొన్నారు. ఆర్ఎస్పీ ఎంపీ ఎన్‌కె ప్రేమ్‌చంద్రన్ మాట్లాడుతూ మణిపూర్‌పై కేంద్రం జోక్యం చేసుకోకపోతే మరింత దిగజారుతాదని అన్నారు. అన్ని వర్గాల మధ్య శాంతిని పునరుద్ధరించాలని తాము డిమాండ్ చేస్తున్నామని ఆర్జేడీ ఎంపీ మనోజ్ కుమార్ ఝా పేర్కొన్నారు. టీఎంసీ ఎంపీ సుస్మిత దేవ్ మాట్లాడుతూ మణిపూర్ ముఖ్యమంత్రి బీరెన్ సింగ్‌పై ప్రజలు పూర్తిగా విశ్వాసం కోల్పోయారని, సామాన్య ప్రజలు ఇకపై మణిపూర్ సీఎంకు మద్దతు ఇవ్వటం లేదని అన్నారు. తాను జులై 19న మణిపూర్‌లో పర్యటించానని, మళ్లీ ఇప్పుడు పర్యటించానని, కానీ అక్కడ ఏమాత్రం పరిస్థితుల్లో మార్పు లేదని పేర్కొన్నారు. సూర్య అస్తమయం కాగానే లోయ, కొండ ప్రాంతాల సరిహద్దుల్లో రెండు వైపుల కాల్పులు జరుగుతున్నాయని తెలిపారు. సహాయ శిబిరాల్లో చాలా మంది మహిళలు, చిన్నారులు ఉన్నారని, ప్రజలు అభద్రతలోఉన్నట్లు భావిస్తున్నారని తెలిపారు. ఆయా గ్రూపుల వద్దనున్న ఆయుధాలను ఇంకా స్వాధీనం చేసుకోలేదని పేర్కొన్నారు. ఎవరైనా సహాయ శిబిరాల నుంచి ఇండ్లకు వెళ్తే.. ప్రజలపై ఆ ఆయుధాలనే ఉపయోగిస్తున్నారని తెలిపారు.

60 వేల మంది నిరాశ్రయులు

"మణిపూర్‌లో హింస కారణంగా ప్రభావితమైన వ్యక్తుల ఆందోళనలు, అనిశ్చితులు, బాధలను విని చాలా షాక్‌కు గురయ్యాం. విచారంగా ఉంది. అన్ని వర్గాల మధ్య ఘర్షణలు ప్రారంభమైనప్పటి నుంచి రెండు వైపులా కోపం, పరాయీకరణ భావం ఉంది. వారికి న్యాయం, శాంతి కావాలి. వీటిని ఆలస్యం చేయకుండా పరిష్కరించాలి" ప్రతినిధి బృందం వినతిపత్రంలో పేర్కొంది. "రెండు వర్గాల ప్రజల ప్రాణాలకు, ఆస్తులకు రక్షణ కల్పించడంలో విఫలమైనందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ బాధ్యత వహించాలి. గత మూడు నెలల్లో 60,000 మందికి పైగా ప్రజలు నిరాశ్రయులయ్యారు. 140 మందికి పైగా మరణించారు. 500 మందికి పైగా తీవ్ర గాయాలపాలయ్యారు. ఐదు వేలకు పైగా ఇళ్లు దగ్ధం అయ్యాయి" అని పేర్కొంది. "గత కొన్ని రోజులుగా నిరంతరాయంగా కాల్పులు, ఇండ్ల దహనాలు జరుగుతున్నాయి" అని తెలిపింది. సహాయక శిబిరాల "దయనీయమైన" పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా అక్కడ నివసిస్తున్న పిల్లల పరిస్థితి అగమ్యగోచరంగా ఉంది. అన్ని పాఠశాలలు, విద్యాసంస్థలు మూసివేయబడినందున విద్యార్థులు అనిశ్చిత భవిష్యత్తును ఎదుర్కొంటున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రాధాన్యతా ప్రాతిపదికన సమస్యను పరిష్కరించాలి" అని కోరింది. "గత మూడు నెలలుగా కొనసాగుతున్న ఇంటర్నెట్ నిషేధం నిరాధారమైన పుకార్లకు సహాయం చేస్తోంది. ఇది ఇప్పటికే ఉన్న అపనమ్మకాన్ని పెంచుతోంది" అని పేర్కొంది. "గత 89 రోజులుగా మణిపూర్‌లో శాంతి భద్రతలు పూర్తిగా దెబ్బతిన్నాయని కేంద్ర ప్రభుత్వానికి గవర్నర్‌గా మీరు తెలియజేయాలి. మణిపూర్‌లో జరిగిన హింసాకాండపై ప్రధానమంత్రి మౌనం ఆయన ఉదాసీనతను తెలియజేస్తోంది" అని విమర్శించింది. "శాంతి, సామరస్యాన్ని నెలకొల్పడానికి, "పునరావాసం, పరిహారం" అత్యవసర ప్రాతిపదికన ప్రారంభించడం చాలా అవసరం" అని వినతిపత్రంలో స్పష్టం చేసింది. మణిపూర్ పర్యటనలోఎంపీలు అధిర్ రంజన్ చౌదరి, గౌరవ్ గొగోయ్, కె.సురేష్, ఫూలో దేవి నేతమ్ (కాంగ్రెస్), సుస్మిత దేవ్ (టీఎంసీ), మహువా మాఝీ (జేఎంఎం), కనిమొళి (డీఎంకే), సంతోష్ కుమార్ (సీపీఐ), మహమ్మద్ ఫైజల్ (ఎన్సీపీ), రాజీవ్ రంజన్ లలన్ సింగ్, అనిల్ ప్రసాద్ హెగ్డే (జేడీయూ), జావేద్ అలీ ఖాన్ (ఎస్పీ), చౌదరి జయంత్ సింగ్ (ఆర్ఎల్డీ), మనోజ్ కుమార్ ఝా (ఆర్జేడీ), అరవింద్ సావంత్ (శివసేన-యూబీటీ) ఎన్‌కె ప్రేమ చంద్రన్ (ఆర్ఎస్పీ), టి. తిరుమవలవన్, డి. రవి కుమార్ (వీసీకే), ఈటి మహమ్మద్ బషీర్ (ఐయూఎంఎల్), సుశీల్ గుప్తా (ఆప్) తదితరులు ఉన్నారు.

ఆగస్టు 18న బీఆర్ఎస్ తొలి జాబితా..!

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

'వ్యక్తులు కాదు.. పార్టీ ముఖ్యం.. మంత్రులు, ఎమ్మెల్యేల ప్రతిష్ట, మనోభావాలు కాదు.. ఎన్నికల్లో గులాబీ జెండాను ఎగరేయటం ముఖ్యం...' అని కారు సారు, సీఎం కేసీఆర్ ఎమ్మెల్యేలు, ఇతర ప్రజా ప్రతినిధులకు తేల్చి చెప్పారు. అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గరపడుతున్న నేపథ్యంలో...పార్టీ ప్రాధాన్యతలు, అవసరాల ప్రాతిపదికనే సీట్ల కేటాయింపు ఉంటుందంటూ ఆయన వారికి చెబుతున్నట్టు సమాచారం. అదే సమయంలో ఎంత సీనియర్ అయినా, జూనియర్ అయినా పార్టీ పట్ల విశ్వాసం, విధేయత కలిగున్న వారికే ఎక్కువ ప్రాధాన్యతనిస్తామంటూ ఆయన కుండబద్ధలు కొడుతున్నట్టు బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి. మంత్రి అయినా, అనుభవమున్న ఎమ్మెల్యే అయినా నియోజకవర్గంలో అతడి బలాబలాలు, 'సామర్థ్యాలు..', గెలుపోటములు కూడా కీలక పాత్ర పోషిస్తాయని ఇటీవల నిర్వహిస్తున్న అంతర్గత సమావేశాల్లో ఆయన చెప్పినట్టు తెలిసింది. ఇలాంటి ప్రాతిపదికల ఆధారంగానే సీట్ల కేటాయింపు ఉంటుందంటూ స్పష్టం చేసినట్టు వినికిడి.

బీఆర్ఎస్ రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ పార్టీలోకి వలసలు ఎక్కువయ్యాయి. ముఖ్యంగా ప్రతిపక్ష కాంగ్రెస్‌తోపాటు టీడీపీ, బీజేపీ, ఇతర పార్టీలకు చెందిన వారు ఎక్కువగా గులాబీ తీర్థం పుచ్చుకున్నారు. వీరిలో పలువురికి మంత్రి పదవులు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మెన్లు, ఇతర నామినేటెడ్ పోస్టులనిచ్చినా పదవుల కోసం ఎదురు చూస్తున్న వారి జాబితా ఎక్కువగానే ఉంది. దీంతో పాటు గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచే పోటీ చేసి ఓడిపోయిన వారు కూడా ఐదేండ్ల నుంచి ఎలాంటి పదవుల్లేక ఖాళీగా ఉన్నారు. వీరందరూ ఇప్పుడు రాబోయే అసెంబ్లీ ఎన్నికలపై గంపెడాశలు పెట్టుకున్నారు. 'సారు ఈసారి కచ్చితంగా తమకే టిక్కెట్ ఇచ్చి న్యాయం చేస్తారు...' అని ఆశగా ఎదురు చూస్తున్నారు. ఈ క్రమంలో ఇటు ఓడిపోయిన పాత కాపులు, అటు ఇతర పార్టీల్లోంచి వచ్చి గులాబీ కండువా కప్పుకున్న వలస నేతలు, వీరితోపాటు ఈసారి ఎలాగైనా టిక్కెట్ దక్కించుకుని, గెలిచి అసెంబ్లీలో అడుగు పెట్టేందుకు ఉవ్విళ్లూరుతున్న యువ నేతలు, ఆశావహులతో 'కారు'కు లోడెక్కువైంది. ఇలా సామర్థ్యానికి మించి నిండిపోయిన బండిని వచ్చే ఎన్నికల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా నడపాలంటే కొన్ని షరతులు, నిబంధనలు, కఠిన నిర్ణయాలు తప్పబోవంటూ గులాబీ దళపతి స్పష్టం చేస్తున్నారట.

ఈ క్రమంలో ఒకటికి, రెండు మూడు సార్లు క్షేత్రస్థాయిలో సర్వేలు చేయించిన ఆయన... ప్రతీ నియోజకవర్గానికి సంబంధించిన స్పష్టమైన సమాచారంతో సీట్ల కేటాయింపు చేయబోతున్నారని ఆ పార్టీ శ్రేణుల్లో చర్చ సాగుతున్నది. ఆ రకంగా 75 నుంచి 105 మంది జాబితాను సీఎం ఇప్పటికే సిద్ధం చేసుకున్నట్టు తెలుస్తోంది. ఆగస్టు మూడు నుంచి అసెంబ్లీ సమావేశాలు నిర్వహించనున్న నేపథ్యంలో... అవి ముగిసిన వెంటనే ఆయన మరోసారి అభ్యర్థుల బలాబలాలను మరింతగా బేరీజు వేయనున్నారనీ, అప్పటి పరిస్థితులకనుగుణంగా ఆనెలలోనే అభ్యర్థుల జాబితాను ప్రకటించే అవకాశముందని తెలంగాణ భవన్ వర్గాలు చెబుతున్నాయి. అన్నీ కుదిరితే ఆగస్టు 18న ఆ లిస్టును ప్రకటించే అవకాశాలు ఎక్కువగా ఉన్నట్టు విశ్వసనీయ సమాచారం.

పెండింగ్ హామీలపై నజర్

(మొదటిపేజి తరువాయి)

కొనసాగనున్న దని అభిప్రాయపడుతున్నాయి. విపక్షాలు, ముఖ్యంగా కాంగ్రెస్ తన ఎన్నికల ప్రణాళికలో ఏయే అంశాలను చేర్చబోతోంది..? కర్నాటకలో ఆ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీల్లో ముఖ్యమైనవి ఏవి..? వాటిని హస్తం పార్టీ కంటే ముందుగానే ఇక్కడ ప్రభుత్వం తరపున ప్రకటిస్తే ఎలా ఉంటుందనే దిశగా కేసీఆర్ దృష్టి సారించనున్నారనీ, కీలకాంశాలపైనే క్యాబినెట్‌లో చర్చ కొనసాగనుందని తెలిసింది. మొత్తం 40 నుంచి 50 ముఖ్యమైన అంశాలపై మంత్రివర్గంలో చర్చించి.. నిర్ణయాలను ప్రకటిస్తామంటూ ముఖ్యమంత్రి కార్యాలయం ఇటీవల ప్రకటించిన సంగతి తెలిసిందే. వాటిలో ప్రధానంగా రైతులకు రుణమాఫీ, మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం, ఆర్టీసీ ఉద్యోగులకు జీత భత్యాల పెంపు, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు వేతన సవరణ (పీఆర్సీ), మధ్యంతర భృతి (ఐఆర్), ఉపాధ్యాయుల హేతుబద్ధీరణ తదితరాంశాలపై క్యాబినెట్ భేటీలో చర్చించబోతున్నట్టు సమాచారం. సాధ్యాసాధ్యాలు, ఆర్థిక పరిస్థితిని బేరీజు వేసుకుని నిర్ణయాలను ప్రకటించే అవకాశముందని ఓ సీనియర్ అధికారి అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా ఇప్పటికిప్పుడు ఓట్లు గుమ్మరించే పథకాలు, కార్యక్రమాలకు మంత్రివర్గం అధిక ప్రాధాన్యతనిచ్చి... పచ్చజెండా ఊపనుందని ఆయన వ్యాఖ్యానించారు. అయితే 2014లో తొలిసారిగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన సమయంలో కేసీఆర్... దళితులకు మూడెరకాల భూమి, డబుల్ బెడ్ రూం ఇండ్లు, కేజీ టూ పీజీ ఉచిత విద్య తదితర హామీలనిచ్చారు. ఇవి పేరుకే ఉన్నాయి తప్ప పూర్తి స్థాయిలో అమలు కాలేదన్న విమర్శలు ఎప్పటి నుంచో వెల్లువెత్తుతున్నాయి. వీటితోపాటు 2018లో ముందస్తు ఎన్నికల సందర్భంగా నిరుద్యోగ భృతి ఇస్తామంటూ ముఖ్యమంత్రి ప్రకటించారు. కానీ ఇది ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు. జర్నలిస్టుల ఇండ్లు, ఇండ్ల స్థలాల సమస్య కూడా ఏండ్ల తరబడి అపరిష్కృతంగానే ఉంది. ఎన్నికలకు ముందు అసెంబ్లీ సమావేశాల(ఒకరకంగా ఎలక్షన్లకు ముందు ఇదే చివరి సెషన్ కావొచ్చు)ను నిర్వహించబోతున్న గులాబీ దళపతి... ఇలాంటి పెండింగ్ అంశాలపై ఎలాంటి నిర్ణయాలను వెలువరిస్తారో చూడాలి. సోమవారం మధ్యాహ్నం రెండు గంటలకు హైదరాబాద్‌లోని సచివాలయంలో నిర్వహించబోయే క్యాబినెట్ భేటీకి మంత్రులంతా సిద్ధమవుతున్నారు.

శాకాహారులే ఇక్కడ కూర్చోవాలి

(మొదటిపేజి తరువాయి)

చూసింది. హాస్టల్ క్యాంటీన్‌లో మాంసాహారం తిన్నందుకు ఓ విద్యార్థిని మరో విద్యార్థి అవమానించాడని, గత వారం హాస్టల్ 12లో ఈ ఘటన జరిగినట్టు కొందరు విద్యార్థులు తెలిపారు. మాంసాహారం తింటున్నామంటూ తమపై వివక్ష చూపుతున్నారని పలువురు విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేశారు. క్యాంటీన్ గోడలపై పోస్టర్లు వెలిశాయని, మాంసాహారులెవరైనా అక్కడ కూర్చుంటే వారిని బలవంతంగా ఖాళీ చేయిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెజ్, నాన్‌వెజ్‌పై నిబంధనలు ఏవైనా ఉన్నాయా? అనే విషయంపై మూడు నెలల క్రితం సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) కింద ప్రశ్న అడిగామని విద్యార్థులు తెలిపారు. విద్యార్థులు తీసుకునే ఆహారం ఆధారంగా ఎలాంటి విభజన లేదనే సమాధానం వచ్చినట్టు వివరించారు. అయినప్పటికీ నాన్ వెజిటేరియన్స్‌ను అక్కడ కూర్చోనివ్వడం లేదని ఓ విద్యార్థి తెలిపాడు. . ఇది తమకు అవమానకరంగా ఉందని కొందరు విద్యార్థులు ట్విట్టర్‌లో పోస్టులు పెట్టారు. ఈ వివాదంపై ఐఐటి యాజమాన్యం స్పందించలేదు. హాస్టల్ వద్ద పోస్టర్లు ఎవరు అంటించారనే విషయం తమకు తెలియదని, వెజిటేరియన్, నాన్ వెజిటేరియన్స్ అంటూ విభజించి సీట్లు కేటాయించే పద్ధతి లేదని ఇనిస్టిట్యూట్‌కు చెందిన ఓ అధికారి తెలిపారు. 2018లోనూ మాంసాహారం తీసుకునే విద్యార్థులు విడిగా ప్లేట్లు వాడాలంటూ జారీ అయిన ఓ సర్క్యులర్‌పై పలువురు ఆందోళన వ్యక్తం చేశారు.

చాంపియన్ హాకీ ఇండియా

- స్పెయిన్‌పై 3-0తో ఘన విజయం
- స్పానీశ్ శతాబ్ది ఉత్సవ హాకీ టోర్నీ


స్పానీశ్ శతాబ్ది ఉత్సవాల టోర్నీ విజేత భారత మహిళల హాకీ జట్టు

బార్సిలోనా : భారత మహిళల హాకీ జట్టు అదరగొట్టింది. స్పానీశ్ హాకీ ఫెడరేషన్ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన అంతర్జాతీయ టోర్నమెంట్‌లో విజేతగా నిలిచింది. టోర్నీల్లో తొలి రెండు మ్యాచులను ఇంగ్లాండ్, స్పెయిన్‌లతో డ్రా చేసుకున్న టీమ్ ఇండియా.. తర్వాతి రెండు మ్యాచుల్లో మెరుపు విజయాలు నమోదు చేసింది. లాల్‌రెమ్సియామి హ్యాట్రిక్‌తో గత మ్యాచ్‌లో ఇంగ్లాండ్‌పై 3-0తో గెలుపొందగా.. తాజాగా స్పెయిన్‌ను సైతం 3-0తో మట్టికరిపించింది. టోర్నీలో అజేయంగా నిలిచిన భారత జట్టు శతాబ్ది ఉత్సవాల అంతర్జాతీయ టోర్నీ విజేతగా నిలిచింది.

స్టార్ స్ట్రయికర్ వందన కటారియ (22వ నిమిషం), మోనిక (48వ నిమిషం), ఉదిత (58వ నిమిషం) భారత్‌కు గోల్స్ కొట్టారు. రెండో క్వార్టర్‌లో వందన గోల్ ఖాతా తెరువగా.. చివరి క్వార్టర్‌లో భారత్ డబుల్ ధమాకా పేల్చింది. లాల్‌రెమ్సియామి, నేహా గోయల్, దీప్ గ్రేస్ ఎక్కా, నిక్కీ ప్రదాన్, సుశీల చానులు ఆకట్టుకున్నారు.

సిరీస్ సమం!

- రెండో వన్డేలో విండీస్ గెలుపు
- నిరాశపరిచిన హార్దిక్ సేన

ఆగస్టు 1న సిరీస్ డిసైడర్

కుర్రాళ్లకు కరీబియన్లు షాక్ ఇచ్చారు. స్వల్ప ఛేదనలో షాయ్ హౌప్ (63) అజేయ అర్థ సెంచరీతో మెరువగా.. 6 వికెట్ల తేడాతో భారత్‌పై వెస్టిండీస్ గెలుపొందింది. 2019 డిసెంబర్ తర్వాత టీమ్ ఇండియాపై వన్డేల్లో కరీబియన్లు సాధించిన తొలి వన్డే విజయం ఇదే కావటం గమనార్హం. తొలుత భారత్ 181 పరుగులకు కుప్పకూలగా.. వెస్టిండీస్ 36.4 ఓవర్లలో లక్ష్యాన్ని ఛేదించింది. సిరీస్ 1-1తో సమం కాగా.. నిర్ణయాత్మక వన్డే ఆగస్టు 1న జరుగనుంది.

నవతెలంగాణ-బ్రిడ్జ్‌టౌన్

వెస్టిండీస్ ఎదురు నిలిచింది. రెండో వన్డేలో భారత్‌ను గట్టి దెబ్బ కొట్టింది. కెన్సింగ్టన్ ఓవల్‌లో ఖతర్నాక్ ప్రదర్శన చేసిన కరీబియన్లు 2019 (డిసెంబర్) తర్వాత భారత్‌పై వన్డేల్లో తొలి విజయం సాధించింది. కెప్టెన్ షాయ్ హౌప్ (63 నాటౌట్, 80 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లు) కెప్టెన్సీ ఇన్నింగ్స్‌కు తోడు కీసీ కార్టీ (48 నాటౌట్, 65 బంతుల్లో 4 ఫోర్లు) రాణించాడు. 182 పరుగుల లక్ష్యాన్ని 36.4 ఓవర్లలోనే ఛేదించిన వెస్టిండీస్ 6 వికెట్ల తేడాతో గెలుపొందింది. తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ 40.5 ఓవర్లలో 181 పరుగులకే కుప్పకూలింది. ఓపెనర్ ఇషాన్ కిషన్ (55, 55 బంతుల్లో 6 ఫోర్లు, 1 సిక్స్) అర్థ సెంచరీతో మెరిసినా.. ఇతర బ్యాటర్లు విఫలమయ్యారు. శుభ్‌మన్ గిల్ (34) ఫర్వాలేదనిపించగా.. సంజు (9), అక్షర్ (1), హార్దిక్ (7), జడేజా (10), సూర్య (24) నిరాశపరిచారు. విండీస్ కెప్టెన్ హౌప్ 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్'గా నిలిచాడు.

కరీబియన్లు కొట్టేశారు

182 పరుగుల స్వల్ప ఛేదనలో ఆతిథ్య విండీస్‌కు మంచి ఆరంభం దక్కింది. బ్రాండన్ కింగ్ (15), కైల్ మేయర్స్ (36, 28 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్స్‌లు) తొలి వికెట్‌కు 53 పరుగులు జోడించారు. అలిక్ అతానేజ్ (6), షిమ్రోన్ హెట్‌మయర్ (9) నిరాశపరిచినా.. కెప్టెన్ షాయ్ హౌప్ (63 నాటౌట్), కీసీ కార్టీ (48 నాటౌట్) ఐదో వికెట్‌కు అజేయంగా 91 పరుగులు జోడించారు. తొలి వన్డేలో ఇదే పిచ్‌పై స్పిన్ మాయజాలం నడువగా.. రెండో వన్డేలో మాత్రం పేస్‌కు అనుకూలించింది. శార్దుల్ ఠాకూర్ ఒకే ఓవర్లో రెండు వికెట్లతో భారత శిబిరంలో ఆశలు రేపాడు. కానీ హౌప్, కార్టీ జోడీ కరీబియన్లకు మెరుపు విజయాన్ని అందించారు. శార్దుల్ మూడు వికెట్లు తీసుకోగా.. కుల్దీప్ యాదవ్ ఓ వికెట్ పడగొట్టాడు.

కిషన్ మెరిసినా

తొలుత బ్యాటింగ్ చేసిన టీమ్ ఇండియా ఓపెనర్ల దూకుడుతో భారీ స్కోరు దిశగా సాగింది. ఇషాన్ కిషన్ (55), శుభ్‌మన్ గిల్ (34) తొలి వికెట్‌కు 90 పరుగులు జోడించారు. కానీ ఆ తర్వాత భారత మిడిల్ ఆర్డర్ కుప్పకూలింది. సంజు శాంసన్ (9), అక్షర్ పటేల్ (1), హార్దిక్ పాండ్య (7), రవీంద్ర జడేజా (10), శార్దుల్ ఠాకూర్ (16), సూర్య కుమార్ యాదవ్ (24) అంచనాలను అందుకోలేదు. విండీస్ స్పిన్నర్లు మోటీ (3/36), యానిక్ (1/5) మాయ చేయగా.. రోమారియో షెఫర్డ్ (3/37), అల్జారీ జోసెఫ్ (2/35)లు రాణించారు. కెప్టెన్ రోహిత్ శర్మ, విరాట్ కోహ్లిలు రెండో వన్డే మ్యాచ్‌కు విశ్రాంతి తీసుకున్న సంగతి తెలిసిందే.

స్కోరు వివరాలు

భారత్ ఇన్నింగ్స్ : కిషన్ (సి) అతానేజ్ (బి) షెఫర్డ్ 55, గిల్ (సి) జోసెఫ్ (బి) మోటీ 34, సంజు (సి) కింగ్ (బి) యానిక్ 9, అక్షర్ (సి) హౌప్ (బి) షెఫర్డ్ 1, హార్దిక్ (సి) కింగ్ (బి) సీల్స్ 7, సూర్య (సి) అతానేజ్ (బి) మోటీ 24, జడేజా (సి) యానిక్ (బి) షెఫర్డ్ 10, శార్దుల్ (ఎల్బీ) జోసెఫ్ 16, కుల్దీప్ నాటౌట్ 8, ఉమ్రాన్ (సి) కార్టీ (బి) జోసెఫ్ 0, ముకేశ్ (సి) హెట్‌మయర్ (బి) మోటీ 6, ఎక్స్‌ట్రాలు : 11, **మొత్తం :(40.5 ఓవర్లలో ఆలౌట్) 181.**

వికెట్ల పతనం : 1-90, 2-95, 3-97, 4-113, 5-113, 6-146, 7-148, 8-167, 9-167, 10-181.

బౌలింగ్ : కైల్ మేయర్స్ 5-0-18-0, జేడెన్ సీల్స్ 6-0-28-1, అల్జారీ జోసెఫ్ 7-0-35-2, జి మోటీ 9.5-0-36-3, రొమిరియో షెఫర్డ్ 8-1-37-3, యానిక్ 5-0-25-1.

వెస్టిండీస్ ఇన్నింగ్స్ : కింగ్ (ఎల్బీ) శార్దుల్ 15, మేయర్స్ (సి) ఉమ్రాన్ (బి) శార్దుల్ 36, అతానేజ్ (సి) కిషన్ (బి) శార్దుల్ 6, హౌప్ నాటౌట్ 63, హెట్‌మయర్ (బి) కుల్దీప్ 9, కార్టీ నాటౌట్ 48, ఎక్స్‌ట్రాలు : 5, **మొత్తం : (36.4 ఓవర్లలో 4 వికెట్లకు) 182.**

వికెట్ల పతనం: 1-53, 2-54, 3-72, 4-91.

బౌలింగ్ : హార్దిక్ పాండ్య 6.4-0-38-0, ముకేశ్ కుమార్ 3-0-17-0, ఉమ్రాన్ మాలిక్ 3-0-27-0, శార్దుల్ ఠాకూర్ 8-0-42-3, కుల్దీప్ యాదవ్ 8-0-30-1, రవీంద్ర జడేజా 6-0-24-0, అక్షర్ పటేల్ 2-1-4-0.


బౌండరీతో విండీస్‌కు విజయాన్ని అందించిన కార్టీ (48 నాటౌట్). నైరాశ్యంలో భారత కెప్టెన్ హార్దిక్ పాండ్య

పూవమ్మ పునరాగమనం

- ముందుగానే ముగిసిన రెండేండ్ల సస్పెన్షన్



న్యూఢిల్లీ : భారత సీనియర్ స్ప్రింటర్ మాచెట్ట రాజు పూవమ్మ మళ్లీ ట్రాక్‌పై పునరాగమనం చేసింది. శ్రీలంక జాతీయ చాంపియన్‌షిప్స్‌లో మహిళల 400 మీటర్ల రేసులో పూవమ్మ పోటీ పడింది. 56.20 సెకండ్లతో ఏడో స్థానంలో నిలిచిన ఎం.ఆర్ పూవమ్మ ట్రాక్‌పై పతకం సాధించకపోయినా.. ట్రాక్ బయట సరికొత్త చర్చకు తెరతీసింది. గతంలో డోపింగ్‌లో పట్టుబడిన పూవమ్మపై డోపింగ్ వ్యతిరేక క్రమశిక్షణ ప్యానెల్ (ఏడీడీపీ) గత ఏడాది జూన్‌లో మూడు నెలల నిషేధం విధించింది. ఏడీడీపీ నిర్ణయంపై అప్పీల్‌కు వెళ్లిన నాడా (నేషనల్ యాంటీ డోపింగ్ ఏజెన్సీ) యాంటీ డోపింగ్ అప్పీల్ ప్యానల్ (ఏడీఏపీ)లో పూవమ్మకు రెండేండ్ల సస్పెన్షన్ విధించేలా చేసింది. దీంతో పూవమ్మ రెండేండ్ల నిషేధం జూన్ 15, 2024న ముగియాల్సి ఉంది. కానీ తాజాగా పూవమ్మ శ్రీలంక జాతీయ చాంపియన్‌షిప్స్‌లో పోటీపడటంతో అందరి దృష్టి నిషేధం కాలం తగ్గటంపైనే పడింది. ఏడీఏపీలో పూవమ్మకు రెండేండ్ల నిషేధం విధించినా.. సస్పెన్షన్ కాలాన్ని శాంపిల్ సేకరించిన తేది నుంచి (18 ఫిబ్రవరి 2021) అమలు చేసింది. దీంతో నిషేధం ఈ ఏడాది ఫిబ్రవరి 17తోనే ముగిసింది. ఈ విషయంపై నాడా నుంచి భారత అథ్లెటిక్ సమాఖ్యకు లేఖ సైతం అందింది. ఏడీఏపీ, ఏడీడీపీలను సంప్రదించకుండా నాడా ఏకపక్షంగా పూవమ్మ సస్పెన్షన్ కాలాన్ని ఏడాది ముందు నుంచి అమలు చేయటంపై ప్రస్తుతం విమర్శలు వినిపిస్తున్నాయి.

కిరాక్ హైదరాబాద్ బోణీ

- బరోడా బాద్‌షాస్‌పై 12-5తో గెలుపు
- ప్రొ పంజా లీగ్ సీజన్-1

న్యూఢిల్లీ : ప్రొ పంజా లీగ్ (ఆర్మ్ రెజ్లింగ్) తొలి సీజన్లో కిరాక్ హైదరాబాద్ బోణీ కొట్టింది. అండర్ కార్డ్, మెయిన్ కార్డ్ ఈవెంట్లలో బలమైన విభాగాలను ఎంచుకున్న కిరాక్ హైదరాబాద్.. ఆశించిన ఫలితాలను రాబట్టింది. న్యూఢిల్లీలోని ఇందిరాగాంధీ ఇండోర్ స్టేడియంలో జరిగిన గ్రూప్ దశ మ్యాచ్‌లో బరోడా బాద్‌షాస్‌పై కిరాక్ హైదరాబాద్ 12-5తో ఘన విజయం సాధించింది. ప్రొ పంజా లీగ్ ఆరంభ మ్యాచ్‌లో లూథియాన లయన్స్‌తో పోరులో కిరాక్ హైదరాబాద్ ఓటమి చెందినా.. రెండో మ్యాచ్‌లో పుంజుకుని సత్తా చాటింది. మంగళవారం జరిగే మరో మ్యాచ్‌లో రోహతక్ రౌడీస్‌తో కిరాక్ హైదరాబాద్ పోటీపడనుంది.

అండర్ కార్డ్ పోటీల్లో కిరాక్ హైదరాబాద్ ఓ మ్యాచ్‌లో గెలుపొందగా.. మెయిన్ కార్డ్ ఈవెంట్‌లో ఏకంగా రెండు విజయాలు నమోదు చేసింది. మెయిన్ కార్డ్‌లో మెన్స్ 80 కేజీల విభాగంలో ధీరజ్ సింగ్ 5-0తో అఫ్సల్ టీపీపై అలవోకగా నెగ్గాడు. మెన్స్ 60 కేజీల విభాగంలో నవీన్ ఎంపీ సైతం 5-0తో మోనుపై మెరుపు విజయం సాధించాడు. మెన్స్ 100 కేజీల విభాగంలో అహ్మద్ ఫైజా 1-3తో సమీర్ ఖాన్ చేతిలో పోరాడి ఓడాడు. అండర్ కార్డ్ ఈవెంట్‌లో 100 కేజీల విభాగంలో బంబాట్జుబా, మహిళల 65 కేజీల విభాగంలో కిర్తీక బమెల్‌లు వరుసగా 0-1తో నిరాశపరిచారు. కానీ 100 కేజీల విభాగంలో ఉజ్వల్ కీలక విజయం నమోదు చేశారు. మెయిన్ కార్డ్ మ్యాచుల్లో రెండు విజయాలు సహా 11 పాయింట్లు, అండర్ కార్డ్ మ్యాచుల్లో ఓ విజయంతో ఓ పాయింట్ సాధించిన కిరాక్ హైదరాబాద్ 12-5తో బరోడా బాద్‌షాస్‌ను చిత్తు చేసింది. మెయిన్ కార్డ్ మ్యాచుల్లో మెరుపు ప్రదర్శన చేసిన ధీరజ్ సింగ్, నవీన్ సహా ఇతర మ్యాచుల్లో మంచి పోటీతత్వం కనబర్చిన కిరాక్ హైదరాబాద్ ఆర్మ్ రెజ్లర్లను ఫ్రాంచైజీ సీఈవో త్రినాథ్ రెడ్డి అభినందించారు.



నవచిత్రం

హుకుం.. మరో పవర్‌ఫుల్ సాంగ్

రజనీకాంత్, దర్శకుడు నెల్సన్ తొలిసారి కలిసి చేస్తున్న ప్రాజెక్ట్ 'జైలర్'. యాక్షన్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా రూపొం దుతున్న ఈ చిత్రాన్ని సన్ పిక్చర్స్‌పై కళానిధి మారన్ నిర్మిస్తున్నారు. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రంలోని సెకండ్ సింగిల్ 'హుకుం' పాటని మేకర్స్ ఆదివారం విడుదల చేయగా, తెలుగు వెర్షన్ పాటను అగ్ర కథానాయకుడు వెంకటేష్ లాంచ్ చేశారు.

'ప్రేక్షకులను ప్రతిసారి అలరించే అనిరుధ్ 'హుకుం 'పాట కోసం థంపింగ్ ట్యూన్ చేశారు. బీట్‌లు వోకల్స్ హైలీ ఎనర్జిటిక్‌గా ఉన్నాయి. ఈ పాటకు భాస్కరభట్ల చక్కని సాహిత్యం అందించారు. రజనీకాంత్ పూర్తి మాస్ అవతార్‌లో తుపాకులు పేల్చుతూ కనిపించారు. రజనీకాంత్ పవర్ ఫుల్ స్క్రీన్ ప్రెజెన్స్,స్వాగ్, డైలాగ్ డెలివరీ ఖచ్చితంగా అభిమానులను ఉర్రూతలూగిస్తాయి.

'కావాలయ్యా..' పాట ఇప్పటికే బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. 'హుకుం' పాట కూడా ఇన్‌స్టంట్ హిట్ అయ్యింది. బిగ్ స్క్రీన్స్‌పై పూర్తి విజువల్స్‌తో పాటను చూసినప్పుడు కచ్చితంగా డబుల్ ఇంపాక్ట్‌ని ఇస్తుంది.


రజనీకాంత్

ఈ సినిమా ఆగస్ట్ 10న విడుదల కానుంది. ఏషియన్ మల్టీప్లెక్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఈ సినిమా తెలుగు వెర్షన్‌ను విడుదల చేస్తోంది' అని చిత్ర బృందం తెలిపింది. జాకీ ష్రాఫ్, శివ రాజ్‌కుమార్, సునీల్, రమ్యకృష్ణ, వినాయకన్, మర్నా మీనన్ కీలక పాత్రలు పోషిస్తుండగా, మోహన్‌లాల్ అతిథి పాత్రలో కనిపించనున్నారు. విజయ్ కార్తీక్ కన్నన్ కెమెరామెన్‌గా పని చేస్తున్న ఈ చిత్రానికి ఆర్ నిర్మల్ ఎడిటర్‌గా వ్యవహరిస్తున్నారు.

మాస్ ఎంటర్‌టైనర్

దుల్కర్ సల్మాన్ హీరోగా నటిస్తున్న పాన్ ఇండియా మాస్ ఎంటర్‌టైనర్ 'కింగ్ ఆఫ్ కోత'. జీ స్టూడియోస్, వేఫేరర్ ఫిల్మ్స్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి అభిలాష్ జోషి దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఈ చిత్రంలోని ప్రమోషనల్ కంటెంట్‌కు మంచి రెస్పాన్స్ వచ్చింది.

తాజాగా 'కింగ్ ఆఫ్ కోత' మ్యూజికల్ జర్నీ ప్రారంభమైంది. జేక్స్ బిజోయ్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రం నుంచి 'హల్లా మచారే..' అనే పాటని మేకర్స్ ఆదివారం విడుదల చేశారు ఫుల్ ఎనర్జిటిక్ ఫుట్ ట్యాపింగ్ నెంబర్‌గా ఈ పాటని జేక్స్ బిజోయ్ స్వరపరిచారు.

ఎల్వి రేవంత్, సింధూజ శ్రీనివాసన్ ఎనర్జిటిక్‌గా పాడిన ఈ పాటకు కృష్ణకాంత్ సాహిత్యం మరింత ఆకర్షణగా నిలిచింది.

ఈ పాటలో దుల్కర్ సల్మాన్ మాస్ డ్యాన్స్ మూమెంట్స్ ఎంతగానో ఆకట్టుకున్నాయి.


దుల్కర్ సల్మాన్, డ్యాన్సింగ్ రోజ్

జీ స్టూడియోస్, వేఫేరర్ ఫిల్మ్స్ నిర్మించిన ఈ చిత్రం యూనిక్ కంటెంట్, ఎంటర్‌టైన్‌మెంట్‌తో ప్రేక్షకులను అలరించనుంది.

'వైవిధ్యమైన సినిమాలతో దుల్కర్ సల్మాన్ తెలుగు ప్రేక్షకులకు మరింత దగ్గరయ్యారు. రీసెంట్‌గా రానా నిర్మాణంలో దుల్కర్ కూడా నిర్మాతగానే కాకుండా లీడ్ యాక్టర్‌గా 'కాంత' చిత్రం తెరకెక్కుతోంది. ఇలా ప్రతీదీ భిన్నమైనది కావడంతో దుల్కర్ సినిమాలపై అందరిలోనూ అంచనాలు పెరిగాయి. అలాగే ఈ సినిమాపై కూడా భారీ అంచనాలు ఉన్నాయి. ఓనం కానుకగా రిలీజ్ చేస్తున్నాం' అని మేకర్స్ తెలిపారు.

డ్యాన్సింగ్ రోజ్, ప్రసన్న, ఐశ్వర్య లక్ష్మి, నైలా ఉష, చెంబన్ వినోద్, గోకుల్ సురేష్, షమ్మి తిలకన్, శాంతి కృష్ణ, వడ చెన్నై శరణ్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రాన్ని ఓనం పండుగ కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు.

మిస్టర్ ఎక్స్‌లో కీలక పాత్ర

అగ్ర కథానాయకులు ఆర్య, గౌతమ్ కార్తీక్ ప్రధాన పాత్రలలో మను ఆనంద్ దర్శకత్వం వహిస్తున్న పాన్ ఇండియన్ మూవీ 'మిస్టర్ ఎక్స్'. మంజు వారియర్ కీలక పాత్ర పోషిస్తున్న ఈ చిత్రనాన్ని ప్రిన్స్ పిక్చర్స్ పతాకంపై ఎస్.లక్ష్మణ్ కుమార్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా ఫస్ట్ లుక్ మోషన్ పోస్టర్ కు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. తాజాగా మేకర్స్ మరో బిగ్ అప్డేట్ ఇచ్చారు. ఈ చిత్రంలో శరత్ కుమార్ కీలక పాత్రలో నటిస్తున్నట్లు మేకర్స్ అనౌన్స్ చేశారు. అనౌన్స్‌మెంట్ పోస్టర్‌లో స్టైలిష్ అండ్ ఇంటెన్స్ లుక్‌లో శరత్ కుమార్ కనిపిస్తున్నారు. హై ఆక్టేవ్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈ చిత్రంలోని యాక్షన్ సన్నివేశాల్ని మన దేశంతోపాటు ఉగాండా, అజర్‌బైజాన్, జార్జియా దేశాల్లో చిత్రీకరిస్తున్నారు. స్టంట్ సిల్వా యాక్షన్ కొరియోగ్రఫీ చేస్తున్నారు. ధిబు నినాన్ థామస్ ఈ చిత్రానికి సంగీతం సమకూరుస్తుండగా, తన్వీర్ మీర్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. ఈ సినిమా తమిళం, తెలుగు, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో విడుదల కానుంది. ఈ చిత్రానికి రచన - దర్శకత్వం: మను ఆనంద్, ఎడిటర్: ప్రసన్న జికె, ప్రొడక్షన్ డిజైన్: రాజీవ్, ఆర్ట్: ఇందులాల్ కవీద్, అదనపు స్క్రీన్ ప్లే: దివ్యాంక ఆనంద్ శంకర్, రామ్ హెచ్ పుత్రన్, ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్: ఏపీ పాల్ పాండి, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: శ్రవంతి సాయినాథ్, సహ నిర్మాత: ఎ. వెంకటేష్, నిర్మాత: ఎస్ లక్ష్మణ్ కుమార్.


శరత్‌కుమార్


ఫేక్ రియల్ స్టోరీ


పలు అంశాలపై తప్పుడు కథనాలు

- నకిలీ వార్తలతో బీజేపీ అనుకూల ప్రచారాలు
- పెగాసస్ నుంచి సెంట్రల్ విస్టా వరకు..అన్నీ అలాగే
- ప్రజలను తప్పుదారి పట్టిస్తున్న వైనం : రాజకీయ విశ్లేషకులు, సామాజికవేత్తల ఆందోళన

దేశంలో లోక్‌సభ ఎన్నికలు దగ్గర పడుతున్నాయి. షెడ్యూల్ ప్రకారం.. 2024లో లోక్‌సభ ఎన్నికలు జరగాల్సి ఉన్నది. ఈ నేపథ్యంలో రాజకీయ పార్టీల కార్యక్రమాలు ముమ్మరంగా సాగుతున్నాయి. ఇందులో సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్‌లను కూడా రంగంలోకి దింపి ఆన్‌లైన్ మార్కెటింగ్‌కు సంబంధించిన అన్ని అస్త్రాలను ప్రయోగించడం ఈసారి ఈ కార్యక్రమాల ప్రత్యేకత. అయితే,ఈ షో ద్వారా మిగతా రాజకీయపార్టీలతో పోలిస్తే ఈ విషయంలో బీజేపీ ముందంజలో ఉన్నది. దీనికి సంబంధించి బీజేపీ "రియల్ స్టోరీ" అనే కొత్త షోను ప్రారంభించింది. "జిందగీ విత్ రిచా" అనే యూట్యూబ్ ఛానెల్‌ను నడుపుతున్న రిచా అనిరుధ్ ఈ షోను హెూస్ట్ చేస్తున్నారు. అయితే, రియల్ స్టోరీ పేరుతో తప్పుడు ప్రచారం జరుగుతున్నదని విశ్లేషకులు చెప్తున్నారు.







న్యూఢిల్లీ : ఈనెల 25న బీజేపీ అధికారిక ట్విటర్ హ్యాండిల్ ద్వారా 'రియల్ స్టోరీ'కి సంబంధించిన వీడియోను ట్వీట్ చేశారు. ఇందులో బీబీసీ, పెగాసస్, రాఫెల్, ద్రవ్యోల్బణం, నిరుద్యోగం, భారత్-చైనా సరిహద్దు వివాదం, సెంట్రల్ విస్టా ప్రాజెక్ట్.. ఇలా పలు అంశాలు ఉన్నాయి. ఈ సమస్యలపై వీడియో చాలా వివాదాస్పదమైన, తప్పుదారి పట్టించేలా ఉన్నదని నెటిజన్లు, విశ్లేషకులు తెలిపారు. నకిలీ ప్రచారం చేయటం, దాని ద్వారా లబ్ది పొందాలనే ఉద్దేశంతోనే బీజేపీ ఇలాంటి సులభమైన మార్గాలను అన్వేషిస్తున్నదన్నారు.పెగాసస్ స్టోరి విషయానికొస్తే.. రిచా అనిరుధ్ రియల్ స్టోరీ పెగాసస్ సమస్యపై అనేక వాదనలు చేసింది, ఇది బీజేపీ యొక్క అధికారిక ట్విట్టర్ హ్యాండిల్ నుంచి ట్వీట్ చేయబడింది. రెండు ప్రధాన వాదనలు ఈ క్రింది విధంగా ఉన్నాయి. పెగాసస్‌పై దర్యాప్తులో భాగంగా సుప్రీంకోర్టు ముందు 29 ఫోన్‌లలో ఎందులోనూ పెగాసస్ వైరస్ కనిపించలేదని అందులో వివరించబడింది. దేశం, దాని భద్రతా సంస్థల పరువు తీసేందుకు ప్రతిపక్షం, దాని అనుబంధ వ్యవస్థ చేసిన కుట్రగా అభివర్ణించబడింది. పెగాసస్ వంటి తీవ్రమైన సమస్యపై తప్పుడు సమాచారంతో రిచా బీజేపీ అనుకూల కథనాలను చక్కగా అల్లారని విశ్లేషకులు వివరించారు. అయితే పెగాసస్ కథ అంతా ఇదేనా? పెగాసస్ వ్యవహారంలో కేంద్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టు క్లీన్ చిట్ ఇచ్చిందా? దర్యాప్తులో కేంద్రంపాత్రపై సుప్రీంకోర్టు, విచారణ కమిటీ ఏం చెప్పాయి? పెగాసస్ సమస్య నిజంగా బూటకమా? నిజానికి పెగాసస్ గురించి సుప్రీంకోర్టు విచారణ కమిటీ నివేదిక ఏం చెబుతోంది? పెగాసస్‌కు సంబంధించిన ప్రశ్నలు రాజ్యసభలో ఎందుకు అనర్హంగా ప్రకటించబడ్డాయి? పెగాసస్ అంశం దేశం పరువు తీసేందుకు ప్రతిపక్షాలు చేసిన కుట్ర కాదా? ఈ ప్రశ్నలన్నింటికీ సమాధానాలు తెలుసుకోవడం ముఖ్యమని విశ్లేషకులు తెలిపారు. అయితే, పెగాసస్ అంశంపై లోతుగా అధ్యయనం చేయకుండా కేవలం రెండు, మూడు ముక్కల్లో బీజేపీకి అనుకూలంగా కల్పిత వార్తలను ప్రచారం చేయటం సరికాదని అన్నారు. పెగాసస్ విషయం దేశ రాజకీయాలను ఒక కుదుపు కుదిపిన విషయాన్ని నిపుణులు, విశ్లేషకులు గుర్తు చేశారు. ఈ విషయంలో పలు జాతీయ, అంతర్జాతీయ నివేదికలను వారు ఉటంకించారు. మోడీ సర్కారు హస్తం ఉన్నదన్న కథనాలను వారు గుర్తు చేశారు. పెగాసస్ అంశం ఒక భారత్‌కు సంబంధించిన అంశం మాత్రమే కాదనీ.. ఇది ఒక అంతర్జాతీయ సమస్య అని చెప్పారు. ఇజ్రాయెల్‌కు చెందిన ఎన్ఎస్ఓ అనే గూఢచారి సాఫ్ట్‌వేర్ పెగాసస్ ద్వారా మొబైల్ ఫోన్లు, ఇతర పరికరాలను హ్యాక్ చేయటం ద్వారా రాజకీయ నాయకులు, కార్యకర్తలు, జర్నలిస్టులు, వ్యాపారవేత్తలు, ఇతర చట్టపరమైన స్థానాల్లో పని చేస్తున్న వ్యక్తులపై ప్రభుత్వాలు అక్రమంగా గూఢచర్యం చేశాయని ఆరోపణలు ఉన్నాయి. పెగాసస్ దాడి వెనక గల కుట్రకు బయటకు తీసుకురావటంలో పది దేశాలలో 17 మీడియా సంస్థలకు చెందిన 80 మంది జర్నలిస్టుల కృషి ఉన్నదని విశ్లేషకులు గుర్తు చేశారు. ప్రపంచవ్యాప్తంగా 15-16 దేశాలు ఈ పెగాసస్ బాధిత దేశాలుగా మిగిలాయనీ, అందులో భారత్ కూడా ఒకటని విశ్లేషకులు, స సామాజిక కార్యకర్తలు తెలిపారు. భారత్‌లో పెగాసస్ దాడికి గురైన 174 మంది వ్యక్తుల జాబితా కూడా ఉన్నదనీ, అందులో మానవ హక్కుల కార్యకర్తలు, దళిత ఉద్యమకారులు, ప్రతిపక్ష నాయకులు, మంత్రులు, పాత్రికేయులు, రాజకీయ వ్యూహకర్తలు, వ్యాపారవేత్తలు, రాజ్యాంగ పదవుల్లో ఉన్న వ్యక్తుల పేర్లు ఉన్నాయన్నారు. ప్రభుత్వం తమపై అక్రమంగా నిఘా పెట్టిందని వారు ఆరోపించారు. ఇలాంటి పెగాసస్ సమస్యను ఇప్పుడు "ది రియల్ స్టోరీ"లో బీజేపీ, అనిరుధ్‌లు సమర్థించుకునే ప్రచారాలు చేయటం గమనార్హమని చెప్పారు. పెగాసస్ విషయంలో మోడీ సర్కారుకు సుప్రీంకోర్టు క్లీన్‌చిట్ ఇచ్చిందనే ప్రచారం అవాస్తవమన్నారు. ఇక పెగాసస్ ఎందులోనూ కనుగొనబడలేదన్న ప్రకటన సత్య దూరమని అన్నారు. 2021, అక్టోబర్ 27న విచారణ కమిటీ దర్యాప్తులో తన ముందుకు వచ్చిన పరికరాల్లో ఐదింటిలో మాల్వేర్ బయటపడిన విషయాన్ని ఈ సందర్భంగా నిపుణులు, విశ్లేషకులు గుర్తు చేశారు. జాతీయ వార్త సంస్థలు సైతం దీనిపై కథనాలను ప్రచురించాయని తెలిపారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ.. తన ఏకపక్ష విధానాలతో దేశానికి తీవ్ర నష్టాన్ని చేస్తున్నదని విశ్లేషకులు ఆందోళన వ్యక్తం చేశారు. అయితే, తన తప్పులను కప్పిపుచ్చుకొని, తప్పుడు వార్తలను ప్రచారం చేసుకొని జనాలను నమ్మించటం ద్వారా వచ్చే ఎన్నికల్లో లబ్ది పొందాలని బీజేపీ చూస్తున్నదని తెలిపారు. అందులో భాగమే 'రియల్ స్టోరీ' వంటి సత్య దూర కథనాలను వారు అన్నారు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

తెల్లబంగారానికి నష్టమే

- భారీ వర్షాలకు దెబ్బతిన్న పత్తి మొలకలు
- రైతుపై విత్తన భారం
- తగ్గనున్న దిగుబడి



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

తెల్లబంగారం సాగు చేస్తున్న రైతులకు అవస్థలు తప్పడం లేదు. కాలం మంచిగైతే కష్టాలు తీరుతాయని భావించిన వారి ఆశలపై వానాకాలం మొదట్లోనే నీళ్ల జల్లింది. వాణిజ్య పంటల్లో అగ్రగామిగా ఉన్న పత్తి పంట భారీ వర్షాలతో తీవ్ర నష్టం వాటిల్లింది. గతేడాది అతివృష్టితో లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయి. ఈసారి రుతుపవనాలు ఆలస్యం కావడంతో ఎరువాక కూడా ఆలస్యమైంది. తొలకరి జల్లులకు పత్తి విత్తనాలు విత్తిన తర్వాత సకాలంలో వానలు పడక కరువుఛ్చాయలు నెలకొన్నాయి. వాతావరణం మార్పుల కారణంగా తీవ్రమైన ఎండలున్నాయి. దీంతో పత్తి విత్తనాలు మొలకెత్తలేదు. కొన్నిచోట్ల విత్తనం దుక్కుల్లోనే కలిసిపోయింది. తీవ్రమైన సంకటస్థితిలో ఉన్న రైతులకు మేఘాలు తీపికబురు పంపాయి. అన్నదాతలు మళ్లీ పత్తి విత్తనాలు నాటారు. అవి మొలకెత్తుతున్న దశలో భారీ వానలు కురిశాయి. గత వారంలో రోజులుగా కురుస్తున్న వర్షాలకు పత్తిమొలకలు ఎర్రబారాయి. చెలకల్లో వాననీరు నిలిచి కొన్ని చోట్ల విత్తనం మొలకెత్తలేదు. మరికొచ్చి చోట్ల పైరు పెరిగి పూతకు వస్తున్న దశలో వాన దెబ్బతీసింది. మరోవైపు కాండం తెగుళ్ల చెలరేగుతున్నాయి. పంట దిగుబడి కూడా బాగా తగ్గే అవకాశం ఉందని వ్యవసాయ నిపుణులు చెబుతున్నారు. దీంతో పత్తి సాగు చేసిన రైతులు తీవ్ర ఆవేదనతో ఉన్నారు. సకాలంలో సీజన్ ప్రారంభం కాకపోవడంతో ఒకటికి, రెండుసార్లు విత్తనాలు వేశారు. ఇదే అదనుగా భావించిన విత్తన కంపెనీలు పత్తి విత్తన ధరలు విపరీతంగా పెంచేశాయి. ఇదిచాలదన్నట్టు ఎరువుల ధరలను సైతం రెట్టింపయ్యాయి. ఇదే సమయంలో మూలిగే నక్కపై తాటికాయపడినట్టు అన్నదాతలను భారీ వానలు దెబ్బతీస్తున్నాయి. వానలకు పత్తి పంట దెబ్బతింటున్నప్పటికీ వ్యవసాయ శాఖ మాత్రం పంట విత్తన దిశలో ఉందనీ, వాటికి ఎలాంటి తెగుళ్ల లేవంటూ నివేదిక ఇవ్వడం గమనార్హం. మరోవైపు గతేడాది జూలైలో 51 లక్షల ఎకరాల్లో పత్తి సాగైంది. ప్రస్తుతానికి 44 లక్షల ఎకరాల్లో ఆ పంట సాగు కావాల్సి ఉండగా, 40 లక్షల ఎకరాల్లోనే సాగైంది. ఈసారి దాదాపు నాలుగున్నర లక్షల ఎకరాల్లో సాగు తగ్గింది. మిగతా పంటల సాగు కూడా ఆందోళన కరంగా ఉన్నది. 17 జిల్లాల్లో 26 శాతం నుంచి 50 శాతమే సాగైంది. మరో 7జిల్లాల్లో 25శాతం వర్షపాతం నమోదుకాగా, మరో ఏడు జిల్లాల్లో 51శాతం నుంచి 75 శాతం వర్షం కురిసింది. ఒక జిల్లాల్లోనే వంద శాతం వర్షం నమోదైంది. ఖమ్మం, నాగర్‌కర్నూల్, సూర్యాపేట, నల్లగొండ జిల్లాల్లో సాధారణ వర్షపాతం నమోదైనట్టు వ్యవసాయ శాఖ తన నివేదికలో పేర్కొంది. మిగతా జిల్లాల్లో భారీ వర్షాలు పడటంలో పత్తి పంటకు తీవ్ర నష్టం వాటిల్లింది.

ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాల్లో గతేడాదితో పోల్చితే సరాసరి సాగైంది. కుమురంభీమ్ ఆసిఫాబాద్‌లో మాత్రం గతం కంటే పెరిగింది. నిజామాబాద్, కరీంనగర్, సిరిసిల్ల, జయశంకర్ భూపాలపల్లి, ఖమ్మం, జనగామా జిల్లాలతోపాటు మరికొన్ని జిల్లాల్లో బాగా తగ్గింది. వనపర్తి జిల్లాలో 5619 ఎకరాల్లోనే సాగైంది. హైదరాబాద్ పక్క నున్న మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల్లో కేవలం 101 ఎకరాల్లో పత్తి పంట వేశారు. వాస్తవానికి సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో పత్తి చేతికి రావాల్సి ఉండగా, ఈసారి ఆలస్యంగా నవంబర్‌లో పత్తి చేతికి రానుంది. అయితే అతివృష్టి వల్ల పంట దిగుబడి బాగా తగ్గే అవకాశం ఉందని వ్యవసాయ శాఖ వర్గాలు చెబుతున్నాయి.

అహ్మదాబాద్ ఆసుపత్రిలో అగ్నిప్రమాదం

- 125 మంది రోగుల తరలింపు

అహ్మదాబాద్ : గుజరాత్‌లోని అహ్మదాబాద్ నగరంలోని ఒక ఆసుపత్రిలో ఆదివారం తెల్లవారు జామున అగ్ని ప్రమాదం సంభవించింది. షాహిబాగ్ ప్రాంతంలో ఉదయం 4:30 గంటలకు 10 అంతస్తులతో ఉన్న రాజస్థాన్ ఆసుపత్రి భవనంలో జరిగిన అగ్ని ప్రమాదంతో మంటలు, పొగ వ్యాపించాయి. దీంతో ఆసుపత్రి నుంచి సుమారు 125 మంది రోగులను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. అగ్ని ప్రమాదం కారణంగా ఎలాంటి ప్రాణనష్టం గానీ, వ్యక్తులు గాయపడిన సంఘటనలు జరగలేదని అధికారులు తెలిపారు. బేస్‌మెంట్‌లో పార్క్ చేసిన ఉన్న ఒక నాలుగు చక్రాల వాహనం ధ్వంసమయిందని చెప్పారు. సమాచారం తెలిసిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి వెళ్లి మంటలను అదుపులోకి తీసుకుని వచ్చారు. ఉదయం 8 గంటల సమయానికి మంటలు అదుపులోకి వచ్చాయి. అగ్ని ప్రమాదం జరగడానికి గల కారణాలను ఇంకా గుర్తించలేదు. ఒక చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఈ ఆసుపత్రి నిర్వహించబడుతుంది.

2019 - 2021 మధ్యకాలంలో 13.13 లక్షల మంది బాలికలు, మహిళలు దృశ్యం

- పార్లమెంట్‌లో వెల్లడించిన కేంద్రం

న్యూఢిల్లీ : 2019 నుంచి 2021 మధ్య కాలంలో దేశంలో 13.13 లక్షల మంది బాలికలు, మహిళలు అదృశ్యమయ్యారు. ఈ విషయాన్ని స్వయంగా కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో వెల్లడించింది. అదృశ్యమైన వారిలో మహిళలు (18 ఏళ్లకు పైబడినవారు) 10,61,648 మంది, బాలికలు (18 ఏళ్ల లోపువారు) 2,51,430 మంది ఉన్నారు. గతవారంలో పార్లమెంట్‌లో కేంద్ర హోం శాఖ ఈ వివరాలను వెల్లడించింది. ఈ నివేదికను నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో(ఎన్‌సిఆర్‌బి) రూపొందించింది. మధ్యప్రదేశ్ నుంచి అత్యధికంగా 1,98,414 మంది, తరువాత స్థానంలో ఉన్న పశ్చిమబెంగాల్ నుంచి 1,93,511 మంది, మహారాష్ట్ర నుంచి 1,91,433 మంది అదృశ్యమయ్యారు. ఒడిశాలో 86,871 మంది అదృశ్యమయ్యారు. ఛత్తీస్‌గఢ్ నుంచి 59,933 మంది అదృశ్యమయ్యారు. కేంద్ర పాలిత ప్రాంతాల్లో విషయంలో ఢిల్లీలో 83,973 మంది అదృశ్యమయ్యారు. జమ్ముకాశ్మీర్ నుంచి 9,765 మంది అదృశ్యమయ్యారు. దేశవ్యాప్తంగా లైంగిక నేరాలకు వ్యతిరేకంగా సమర్థవంతమైన చట్టాలు, మహిళ భద్రతకు అనేక కార్యక్రమాలు చేపట్టామని ప్రభుత్వం పార్లమెంట్‌కు తెలిపింది.

మాస్కోపై ఉక్రెయిన్ డ్రోన్ దాడి

మాస్కో : రష్యా రాజధాని నగరం మాస్కోపై ఉక్రెయిన్ డ్రోన్లు దాడి చేశాయని మాస్కో నగర మేయర్ సెర్గి సోబియానిన్ ఆదివారం ఉదయం తెలిపారు. నగరంలోని ఆఫీస్ టవర్లు రెండు స్వల్పంగా దెబ్బతిన్నాయని, ఎవరూ గాయపడలేదని సోబియానిన్ తన టెలిగ్రామ్ చానెల్‌లో తెలిపారు. ఈ దాడిలో మొత్తంగా మూడు డ్రోన్లు పాల్గొన్నట్లు రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. మాస్కో వెలుపల గాల్లోనే ఒక డ్రోన్ ధ్వంసమైందని, మిగిలిన రెండింటినీ వైమానిక రక్షణ వ్యవస్థలు నిర్వీర్యం చేశాయని ఆ ప్రకటన పేర్కొంది. దాంతో ఆ రెండు డ్రోన్లు నగరంలోని నివాసయేతర కాంప్లెక్స్ ప్రాంతంలో పడిపోయాయని తెలిపింది. 50 అంతస్తుల ఐక్యూ కార్టర్ కాంప్లెక్స్‌లో ఐదు, ఆరవ అంతస్తుల మధ్య పెద్ద పేలుడు సంభవించిందని స్థానిక మీడియా తెలిపింది. ఏడు మంత్రిత్వ శాఖలు, ప్రభుత్వసంస్థలకు చెందిన కార్యాలయాలు ఆ కాంప్లెక్స్‌లో వున్నాయి. ఒకో- 2 భవనంలో రెండో పేలుడు సంభవించిందని, అక్కడ సెక్యూరిటీ గార్డు ఒకరు గాయపడ్డారని తెలిపింది. దెబ్బతిన్న భవనాలను వెంటనే ఖాళీచేయించారు.

ముడి చమురుపై లాభాలు ఆర్జిస్తోన్న మోడీ సర్కార్ : కాంగ్రెస్ విమర్శ

న్యూఢిల్లీ : చవకబారు చమురును ఖరీదైన రేట్లకు అమ్ముకోవడం ద్వారా మోడీ ప్రభుత్వం భయంకరమైన లాభాలు ఆర్జిస్తోందని, తద్వారా ద్రవ్యోల్బణ విష వలయంలోకి దేశాన్ని నెడుతోందని కాంగ్రెస్ ఆదివారం విమర్శించింది. ఈ సందర్భంగా ప్రభుత్వ రంగ చమురు కంపెనీలు గతేడాది రూ.33 వేల కోట్లు సంపాదించగా, ఈ ఏడాది ఏకంగా లక్ష కోట్లు సంపాదించాయని పేర్కొంటున్న క్రిసిల్ నివేదికను కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేష్ ఉటంకించారు. ప్రభుత్వ, ప్రైవేటురంగ చమురు కంపెనీలు డీజిల్, పెట్రోల్‌పై లీటరుకు రూ.10కి పైగా లాభం సంపాదిస్తున్నాయని రమేష్ పేర్కొన్నారు. గతేడాదికాలంలో అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు 35శాతం మేరకు ధర తగ్గిందని చెప్పారు. ముడి చమురు ధరలు తగ్గిన మేరకు వచ్చే లాభాలను ప్రజలకు పంచడానికి బదులుగా మోడీ ప్రభుత్వం ఆ మొత్తాన్ని కొల్లగొడుతోందని విమర్శించారు. మోడీ ప్రభుత్వ తొమ్మిదేళ్ల పాలనలో, బ్యారెల్ ముడిచమురు సగటు ధర 65 డాలర్ల వరకు వుంది. గత మూడు మాసాల్లో అయితే ఈ ధర 70-80డాలర్ల మధ్యనే వుంది. ప్రభుత్వం మాత్రం రిటైల్ ధరలను తగ్గించలేదని అన్నారు. దీంతో దేశం ద్రవ్యోల్బణమనే విష వలయంలోకి నెట్టబడుతోందని, కూరగాయలు, పళ్లు, వంటనూనెల ధరలు ఆకాశాన్నంటుతున్నాయని రమేష్ విమర్శించారు. పెట్రోలియం ఉత్పత్తుల ధరలు తగ్గితే, ఇతర నిత్యావసరాల ధరలు ఆటోమేటిక్‌గా తగ్గుతాయని పేర్కొన్నారు.

టీఆర్టీపై నిర్ణయం తీసుకోవాలి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

మంత్రి వర్గ సమావేశంలో ఉపాధ్యాయ ఖాళీల భర్తీకి నోటిఫికేషన్ జారీ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర డీఎడ్, బీఎడ్ అభ్యర్థుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు రావుల రామ్మోహన్‌రెడ్డి డిమాండ్ చేశారు. అసెంబ్లీలో 80 వేల ఉద్యోగాలు భర్తీ చేస్తామని ప్రకటించి నేటి వరకు కూడా పాఠశాల విద్యాశాఖ పరిధిలోని 13500 ఖాళీలకు ఆర్థిక శాఖ అనుమతి ఇవ్వలేదన్నారు. మరో రెండు నెలల్లో ఎన్నికల కోడ్ వస్తుందని, ఆ లోపే టీచర్ పోస్టులకు నోటిఫికేషన్ జారీ చేయాలని, టెట్‌తో పాటు టీఆర్టీ షెడ్యూల్ విడుదల చేయాలని కోరారు.

మయన్మార్ అక్రమ వలసదారుల బయోమెట్రిక్ డేటా సేకరణ షురూ

- ప్రారంభించిన మణిపూర్ ప్రభుత్వం

ఇంఫాల్ : జాతి హింసతో కఠిన పరిస్థితులను ఎదుర్కొంటున్న ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లో అక్రమ వలసదారుల బయోమెట్రిక్ సమాచారణ సేకరణ శనివారం ప్రారంభమైంది. మయన్మార్ నుంచి వచ్చిన అక్రమ వలసదారుల బయోమెట్రిక్ సమాచారాన్ని సేకరించాలని కేంద్ర హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ నుంచి వచ్చిన ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని మళ్లీ కొనసాగించింది. ఈ ఏడాది సెప్టెంబర్ నాటికి దీనిని పూర్తి చేయాలన్న కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఆదేశాలు ఉన్నాయి. ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఒక అధికారిక ప్రకటనలో వివరించింది. ఇంఫాల్ ఈస్ట్ జిల్లాలో అక్రమ వలసదారులు బయోమెట్రిక్ డేటా సేకరణలో నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో అధికారుల బృందం.. రాష్ట్ర ప్రభుత్వాధికారులకు సహకరించిందని పేర్కొన్నది. ఈ ప్రక్రియ రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో కొనసాగుతుందనీ, దీనిని ఈ ఏడాది సెప్టెంబర్ నాటికి పూర్తి చేయాలన్న టార్గెట్ ఉన్నదని ప్రకటన వివరించింది.

38 ఎకరాలను అప్పగించేలా ఆదేశాలివ్వండి

- సీఎం కేసీఆర్‌కు జేఎన్‌జే విజ్ఞప్తి
- ఆగస్టు 10లోపు అప్పగించకుంటే నిరవధిక దీక్షలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పేట్ బషీరాబాద్ సర్వే నెంబర్ 25/2లోని 38 ఎకరాలను సొసైటీకి అప్పగించేలా సంబంధిత అధికారులను ఆదేశించాలని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావుకు జవహర్‌లాల్ నెహ్రూ జర్నలిస్టు మ్యూచువల్లీ ఎయిడెడ్ కో ఆపరేటివ్ హౌజింగ్ సొసైటీ విజ్ఞప్తి చేసింది. ఆదివారం సొసైటీ జనరల్ బాడీ సమావేశం జరిగింది. సొసైటీ 2011లో 70 ఎకరాలకుగాను రూ.12.33 కోట్లను ప్రభుత్వానికి చెల్లించింది. ముఖ్యమంత్రి సూచనలను అనుసరించి రాష్ట్ర ప్రభుత్వం 2018లో నిజాంపేట్‌లోని సర్వే నెంబర్ 332లో 32 ఎకరాలను సొసైటీకి అప్పగించింది. మిగిలిన 38 ఎకరాలను అప్పగించాలని 2022 ఆగస్టు 25న సుప్రీంకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఆ మేరకు ఆగస్టు 10లోపు అప్పగించకుంటే హెచ్‌ఎండీఏ ప్రాంగణంలో నిరవధిక దీక్షలకు కూర్చుంటామని.. సమావేశం హెచ్చరించింది. ఇప్పటికే 60 మంది సొసైటీ సభ్యులు చనిపోయారని గుర్తు చేశారు. రాష్ట్రంలో పలు వర్గాల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలను సమావేశం ప్రశంసించింది.

అదే విధంగా సొసైటీ చట్టబద్ధంగా చేస్తున్న వినతిని ఆమోదించాలని కోరింది. సీఈవో ఎస్.వంశీ శ్రీనివాస్ మాట్లాడుతూ రెవెన్యూ సిబ్బంది సహకారంతో నిజాంపేట్‌లో ఆక్రమణలు తొలగించేందుకు తీసుకున్న చర్యలను వివరించారు. అదే విధంగా పేట్ బషీరాబాద్‌లో ఆక్రమణలు, న్యాయవివాదాల పరిష్కారానికి చర్యలు తీసుకున్నట్టు తెలిపారు. ఈ సమావేశంలో సొసైటీ ఉపాధ్యక్షులు పల్లె రవికుమార్, కమిటీ సభ్యులు బీ.ఎస్.జ్యోతి ప్రసాద్, కె.రవికాంత్ రెడ్డి పాల్గొన్నారు.

ఎంతటి త్యాగాలకైనా సిద్ధం

వైజాగ్ స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ పాదయాత్రల్లో వక్తలు • పోరాటం ప్రారంభించి నేటికీ 900 రోజులు



ఉక్కు నిర్వాసిత కాలనీలో పాదయాత్ర చేస్తున్న పోరాట కమిటీ నేతలు, స్టీల్‌ప్లాంట్ కార్మికులు

ఉక్కునగరం : వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌ను కాపాడుకోవడానికి ఎంతటి త్యాగాలకైనా సిద్ధంగా ఉన్నామని నాయకులు, కార్మికులు తేల్చి చెప్పారు. వైజాగ్ స్టీల్‌ప్లాంట్ పరిరక్షణకు పోరాటం మొదలుపెట్టి సోమవారం నాటికి 900 రోజులవుతున్న నేపథ్యంలో విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ, ఉక్కు నిర్వాసితుల సంఘం ఆధ్వర్యాన గంగవరం, పెదగంట్యాడ, వడ్లపూడి, కూర్మన్నపాలెం, అగనంపూడి, ఉక్కునగరం ప్రాంతాల్లో ఆదివారం పాదయాత్రలు జరిగాయి. ఉక్కు కార్మిక చైతన్య భేరి పేరిట జరిగిన ఈ పాదయాత్రల్లో పెద్ద సంఖ్యలో ఉక్కు కార్మికులు, నిర్వాసితులు పాల్గొన్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని, నిర్వాసితులకు శాశ్వత ఉపాధి కల్పించాలని, ఉక్కు కర్మాగారానికి సొంత గనులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ నిర్వాసిత కాలనీల్లో పెద్ద పెట్టున నినదించారు. ఆయా చోట్ల జరిగిన సభల్లో పోరాట కమిటీ చైర్మన్లు డి.ఆదినారాయణ, మంత్రి రాజశేఖర్, కన్వీనర్ కెఎస్ఎన్.రావు, కో-కన్వీనర్ జె.అయోధ్యరామ్ మాట్లాడారు. సుదీర్ఘకాలంగా పోరాటం కొనసాగుతున్నా కేంద్రంలోని మోడీ ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమన్నారు. లక్షలాది మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి కల్పిస్తోన్న ప్లాంట్‌ను ప్రయివేటుపరం చేయడం తగదన్నారు. ప్లాంట్‌ను అమ్మేస్తామని పదేపదే బిజెపి మంత్రులు చెప్పడం శోచనీయమన్నారు. ప్రజల సంపదైన ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మే హక్కు వారికి ఎవరిచ్చారని ప్రశ్నించారు. పాదయాత్రల్లో పోరాట కమిటీ నాయకులు నీరుకొండ రామచంద్రరావు, జె.రామకృష్ణ, ఎ.మసేనురావు, యు.రామస్వామి, వైటి.దాస్, వై.మస్తానప్ప, చిత్రాడ సన్యాసిరావు, శ్రీనివాసనాయుడు, జెర్రిపోతుల ముత్యాలు, దొమ్మేటి అప్పారావు, పిట్టా రెడ్డి పాల్గొన్నారు.

దాచుకున్న డబ్బులు.. ఉక్కు పోరుకు..

ఉక్కు పరిరక్షణ పోరాటానికి ఓ విద్యార్థిని తాను దాచుకున్న డబ్బులు అందజేసి అందరికీ స్ఫూర్తిగా నిలిచింది. స్టీల్‌ప్లాంట్ నిర్వాసితుల సంఘం పూర్వ ప్రధాన కార్యదర్శి కీర్తిశేషులు మంత్రి సత్యారావు మనవరాలు, నాయకులు మంత్రి గోపి నారాయణ కుమార్తె చార్మిల తాను కూడబెట్టుకున్న డబ్బులను ఆదివారం పోరాట కమిటీ నేతలకు అందజేసింది. ఇంటర్మీడియట్ చదువుతున్న ఆమె మాట్లాడుతూ విశాఖ ఉక్కు పోరాటం తప్పక విజయం సాధిస్తుందనే నమ్మకం తనకు ఉందన్నారు.

హాస్టళ్లు,పీజీ వసతిపై 12శాతంజీఎస్టీ

బెంగళూరు .హాస్టల్ వసతిపై 12శాతం జీఎస్టీ చెల్లించాల్సిందేననిఅథారిటీ ఆఫ్ అడ్వాన్స్ రూలింగ్(ఏఏఆర్)బెంగళూరు బెంచ్ తాజాగా తీర్పు వెలువరించింది.హాస్టళ్లు,పేయింగ్గెస్ట్,క్యాంపైట్లను నివాస గృహాలుగాపరిగణించలేమని స్పష్టంచేసింది.వాటినిర్వాహకులు నెల నెలా వసూలుచేసుకునే మొత్తంపై జీఎస్టీ తప్పకుండా చెల్లించాలని తెలిపింది.దీంతో హాస్టళ్లలో ఉండే వారిపై మరింతభారం పెరగనుంది.రోజుకురూ.వెయ్యి అంతకంటే ఎక్కువ వసూలు చేసేహాస్టళ్లు,పేయింగ్గెస్ట్ సముదాయాలు,క్లబ్బులు,హొటళ్లనునివాస గృహాల కేటగిరీలోకి రావని ఏఏఆర్ బెంగళూరు బెంచ్తెలిపింది.అందువల్లవాటికి జీఎస్టీ నుంచి మినహాయింపుఇవ్వలేమని స్పష్టం చేసింది.ఈమేరకు శ్రీసాయి లగ్జరీయస్ స్టేఎల్ఎల్పీ కేసులో తీర్పువెలువరించింది. రోజుకురూ.వెయ్యివరకు చార్జి చేసే హొటళ్లు,క్లబ్బులు,క్యాంప్‌సైట్లకు 2022జులై17వరకే జీఎస్టీ నుంచి మినహాయింపుఉందని ఏఏఆర్ పేర్కొంది.శాశ్వతనివాస సముదాయాలనే రెసిడెన్షియల్ యూనిట్లుగా పరిగణిస్తారనివివరించింది.హాస్టళ్లలోఉండే వారికి వంట,వసతివంటివి విడివిడిగా ఉండవని,ఉమ్మడిగాసదుపాయాలు కల్పిస్తూ నెలనెలా చార్జి చేస్తారనిగుర్తుచేసింది.దీంతోవాటిని నివాస గృహాలుగాగుర్తించలేమని ఏఏఆర్ వివరించింది.నోయిడాకుచెందిన వీఎస్ ఇన్స్టిట్యూట్అండ్ హాస్టల్ ప్రైవేట్‌లిమిటెడ్ కేసులోనూ ఏఏఆర్ లక్నో బెంచ్ ఇదే తరహా తీర్పునువెలువరించింది.అయితే,హాస్టల్వసతికి ఛార్జ్ చేసే మొత్తంరూ.వెయ్యికంటే తక్కువ ఉన్నప్పటికీ జీఎస్టీ పరిధిలోకి వస్తుందనిస్పష్టం చేసింది.కాగా,హాస్టళ్లపై12శాతంజీఎస్టీ విధించడం వల్లవిద్యార్థులపై అదనపు భారంపడుతుందని ఏఎంఆర్‌జీ అండ్అసోసియేట్స్ సీనియర్‌పార్ట్‌నర్ రజత్ మోహన్‌ఆవేదన వ్యక్తం చేశారు.దీనిపైజీఎస్టీ కౌన్సిల్ పునరాలోచించాలనిఆయన విజ్ఞప్తి చేశారు.

సెలవులకోసం ఇంటికొచ్చిన జవాను అదృశ్యం

కాశ్మీర్ : సెలవులకోసం ఇంటికి వచ్చిన ఓ జవాను తన వాహనం నుంచి కిడ్నాపయ్యాడు.కాశ్మీర్‌లోనికుల్గాం జిల్లాలో జరిగిందీ ఘటన.కుల్గాంజిల్లాలోని అచతల్ ప్రాంతానికిచెందిన 25ఏండ్ల సైనికుడు జావేద్ అహ్మద్ వాని గత రాత్రి అదృశ్యమయ్యాడు.ఆయనకారు ఆ తర్వాత పర్నహాల్ సమీపంలో లభ్యమైంది.సమాచారంఅందుకున్న వెంటనే రంగంలోకి దిగిన ఆర్మీ అధికారులు సెర్చ్‌ఆపరేషన్ ప్రారంభించారు.సరుకులుతెచ్చేందుకు తన కారులోచౌవల్‌గామ్ వెళ్లిన జావేద్ఎంతకూ తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందారు.ఆయనకోసం చుట్టుపక్కల గ్రామాల్లోగాలించారు.ఈసందర్భంగా పర్నహాల్ గ్రామంలోఆయన కారును గుర్తించారు.వాహనంలాక్ చేసి ఉండగా లోపల ఆయనచెప్పులు,రక్తపుమరకలు కనిపించాయి.జావేద్ కిడ్నాప్‌పై సమాచారం అందుకున్నఆర్మీ చుట్టుపక్కల గ్రామాల్లోపెద్ద ఎత్తున గాలింపు చర్యలుచేపట్టారు.

అమెరికాఅధ్యక్ష రేసులో మరో భారత సంతతివ్యక్తి

వాషింగ్టన్: 2024లోజరిగే అమెరికా అధ్యక్ష ఎన్నికలబరిలో మరో భారత సంతతి వ్యక్తినిలిచారు.ఇంజినీర్‌అయిన హర్షవర్ధన్ సింగ్2024 అధ్యక్షఎన్నికల్లో రిపబ్లికన్‌పార్టీ తరపున పోటీ చేయదలచుకున్నట్లుగురువారం ప్రకటించారు.ఆమేరకు తన అభ్యర్థిత్వాన్ని ఫెడరల్ ఎలక్షన్ కమిషన్‌వద్ద నమోదు చేసుకున్నారు.ఇప్పటికేఇద్దరు భారతీయ అమెరికన్లునిక్కీ హేలీ(51), వివేక్‌రామస్వామి(37)ఈబరిలో ఉన్న విషయం తెలిసిందే.అయితే,ఈముగ్గురు కూడా రిపబ్లికన్‌పార్టీ తరపున పోటీకి దిగేందుకుప్రయత్నిస్తుండడం గమనార్హం.ఈపార్టీకే చెందిన అమెరికామాజీ అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ మళ్లీ పోటీ చేస్తాననిప్రకటించిన విషయం తెలిసిందే.అధ్యక్షపదవికి పోటీ చేసే అభ్యర్థులవిషయంలో రిపబ్లికన్లలో తీవ్రపోటీ నెలకొన్న విషయం దీంతోస్పష్టమవుతోంది.ఆపార్టీ అభ్యర్థిగా పోటీలోఎవరు ఉండాలో రిపబ్లికన్లజాతీయ సదస్సుతేల్చనున్నది.

కడప చిన్నారికి అంతర్జాతీయ అవార్డు



ప్రొద్దుటూరు : వైఎస్ఆర్ జిల్లాకు చెందిన ఆరు నెలల చిన్నారి అంతర్జాతీయ అవార్డు సాధించాడు. ప్రొద్దుటూరు పట్టణ పరిధిలోని శాస్త్రినగర్‌కు చెందిన పవన్‌కుమార్, సౌమ్య ప్రియ దంపతులకు కుమార్తె, కుమారుడు ఉన్నారు. జంతువులు, పండ్లు, వాహనాలు, అంకెలు, పక్షులు, కూరగాయల ఫొటోలను చూపించి వాటి పేర్లను కుమారుడికి తల్లి నేర్పించేవారు. బుడతడు అన్ని పేర్లను గుర్తించుకుని, ఠక్కున సమాధానం చెప్పేవాడు. ఇందుకు సంబంధించిన వీడియోను ఈ నెల 19న నోబెల్ వరల్డ్ రికార్డ్ సంస్థకు తల్లిదండ్రులు పంపారు. పరిశీలించిన నిర్వాహకులు ఆ చిన్నారి ప్రతిభను మెచ్చి ఈ నెల 29న ఆన్‌లైన్ ద్వారా అవార్డు అందించారు. కుమార్తె వినీష కూడా నాలుగేళ్ల వయస్సులోనే ఐదు అవార్డులు సాధించిందని తల్లిదండ్రులు తెలిపారు. ప్రజ్వల్ తండ్రి వస్త్ర వ్యాపారి, తల్లి గృహిణి.

క్రమం తప్పని పరీక్షలతో హైరిస్క్‌ప్రెగ్నెన్సీకి చెక్

- డాక్టర్ వసంత్ కుమార్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

గర్భధారణ తర్వాత క్రమం తప్పకుండా పరీక్షలు చేయించుకునేందుకు సంక్లిష్టమైన ప్రసవ సమస్యలు (హైరిస్క్ ప్రెగ్నెన్సీ) తలెత్తకుండా కాపాడుకోవచ్చని ప్రముఖ నియోనాటాలజిస్ట్, బటర్ ఫ్లై హాస్పిటల్ ఎమ్‌డీ డాక్టర్ వసంత్ కుమార్ చకిలం తెలిపారు. గత రెండు సంవత్సరాలుగా ప్రతి శనివారం హైదరాబాద్ మెహిదీపట్నం సమీపంలో ఉచిత క్లినిక్ నిర్వహించి అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. రెండేండ్లు పూర్తయిన సందర్భంగా ఉచిత మెడికల్ హెల్త్ చెకప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇన్ఫెక్షన్, జారీ పడటం తదితర కారణాలతో నెలలు తక్కువగా ఉండే శిశువుల జననాలు జరుగుతుంటాయని తెలిపారు. అయితే ఏడు నెలలు గడిస్తే తప్ప డెలివరీ చేసేందుకు దేశంలో సదుపాయాలు, అనుభవం కలిగిన డాక్టర్ల సంఖ్య తక్కువగా ఉందని తెలిపారు. ఆరు నెలలు నుండి హైరిస్క్ ఉన్న వారికి కూడా డెలివరీ చేసి కాపాడే అత్యాధునిక సదుపాయాలు, అనుభవం కలిగిన వైద్యులతో సేవలందిస్తున్నట్టు తెలిపారు. త్వరలోనే ఈ సేవలను రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలకు కూడా విస్తరించనున్నట్టు తెలిపారు.

దేశవ్యాప్తంగా చేనేతలు ఐక్యమవ్వాలి

- డబ్ల్యుడబ్ల్యుఒ వ్యవస్థాపక సభ్యులు రమేష్



మంగళగిరి : దేశవ్యాప్తంగా చేనేతలు ఐక్యం కావాలని వరల్డ్ వీవర్స్ ఆర్గనైజేషన్ (డబ్ల్యుడబ్ల్యుఒ) వ్యవస్థాపక సభ్యులు మునుకుంట్ల రమేష్ కోరారు. గుంటూరు జిల్లా మంగళగిరిలో వరల్డ్ వీవర్స్ ఆర్గనైజేషన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం సదస్సు జరిగింది. ఈ సదస్సులో రమేష్ మాట్లాడుతూ కోవిడ్ సమయంలో దేశ వ్యాప్తంగా ఉన్న చేనేతలను ఆదుకునేందుకు డబ్ల్యుడబ్ల్యుఒను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విద్యకు అవసరమైన సహాయ సహకారాలపై ఈ సదస్సులో చర్చిస్తామని, సభ్యుల అభిప్రాయాల మేరకు నిర్ణయాలు తీసుకుంటామని చెప్పారు. ఇప్పటికే దేశ వ్యాప్తంగా అనేక సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. దీనిలో భాగంగానే తెలంగాణ రాష్ట్రంలో పేద చేనేత కుటుంబాలకు సహకారం అందిస్తామన్నారు. తెలుగు రాష్ట్రాల్లో చేనేత సామాజిక తరగతికి సంబంధించి ఒక్క ఎమ్మెల్యే కూడా లేరన్నారు. శాసనసభ, పార్లమెంట్‌లో చేనేతలకు ప్రాధాన్యత పెరిగే విధంగా చర్యలు చేపడతామని తెలిపారు. దీంతో చేనేత రంగ సమస్యలు చట్ట సభల్లో వినిపించడానికి అవకాశం ఏర్పడుతుందన్నారు. అంతర్జాతీయంగా ఎన్ఆర్ఐల సహాయం తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో వరల్డ్ వీవర్స్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక చైర్మన్ కె అంజన్, వ్యవస్థాపక సభ్యులు ఎ రాజ్, ఎబిపిఎస్ అధ్యక్షులు కె స్వామి, ఎమ్మెల్సీలు పోతుల సునీత, ఎల్ రమణ, పి అనురాధ, మురుగుడు హనుమంతరావు, కర్నూలు ఎంపి ఎస్ సంజీవ రాయుడు, మధ్యప్రదేశ్ ఐఎఎస్ అధికారి పి నరహరి, ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి, దేవాంగ కార్పొరేషన్ చైర్మన్ బి సురేంద్ర, పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ జి విజయలక్ష్మి, ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ అధ్యక్షులు బి ఆనంద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

చేనేత సదస్సు తీర్మానాలు

చేనేత సామాజిక వర్గాలకు అన్ని రాజకీయ పార్టీలు చట్ట సభల్లో తగినన్ని సీట్లు కేటాయించాలని సదస్సు ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. శాసనసభ స్థానాలు చీరాల, మంగళగిరి, రాజమండ్రి రూరల్, ఎమ్మిగనూరు, వెంకటగిరి, ధర్మవరం, గాజువాక, పిఠాపురం, పార్లమెంట్ స్థానాలు హిందూపురం, కర్నూలు, రాజమండ్రి కేటాయించాలని పేర్కొంది. చేనేత ఉత్పత్తులపై, చిలపల నూలుపై జీఎస్‌టి పూర్తిగా తొలగించాలని, నేషనల్ హండ్లూమ్ బోర్డుతోపాటు కేంద్ర ప్రభుత్వ చేనేత సంస్థలను పునరుద్ధరించాలని, 1985 చేనేత రిజర్వేషన్ యాక్ట్‌ను పటిష్టంగా అమలు చేయాలని, చేనేత సహకార సంఘాల బకాయిలు వెంటనే చెల్లించి చేనేత పరిశ్రమను ఆదుకోవాలన్నాయి.

వైద్యారోగ్యశాఖలో కాంట్రాక్టు సిబ్బందిని రెగ్యులర్ చేయాలి

- వైద్య ఆరోగ్య సంఘాల ఐక్యవేదిక

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

వైద్యారోగ్యశాఖలో 2014కు ముందు నుంచి ఉన్న కాంట్రాక్టు సిబ్బంది అందరిని రెగ్యులర్ చేయాలని వైద్యసంఘాల ఐక్యవేదిక ప్రతినిధులు డిమాండ్ చేశారు. డాక్టర్ కత్తి జనార్ధన్ నేతృత్వంలో ప్రతినిధులు సీఎం ఓఎస్‌డీ డాక్టర్ గంగాధర్, టీఎస్ఎంఐడీసీ చైర్మెన్ ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను కలిసి చర్చించారు. గురువారం మంత్రి హరీశ్ రావును కలిసిన తర్వాత ఆయన ఆదేశాలతోనే ఈ సమావేశం జరిగినట్టు వారు తెలిపారు. మిగిలిన కాంట్రాక్టు సిబ్బందికి వంద శాతం గ్రాస్ శాలరీ, సీనియార్టీ ప్రకారం వెయిటేజీ, కోవిడ్‌లో పని చేసిన వెయిటేజీ, వయో సడలింపు, పరీక్షలను రాసే భాషను ఇంగ్లీషు నుంచి తెలుగులోకి మార్చాలని కోరారు. తామిచ్చిన ప్రతిపాదనలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని ప్రభుత్వ ప్రతినిధులు చెప్పినట్టు వెల్లడించారు.

ఎల్లుండి పలు జిల్లాల్లో భారీ వర్షాలు

- హెచ్చరించిన వాతావరణ శాఖ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో వచ్చే రెండు రోజుల పాటు తేలిక పాటి నుంచి మోస్తరు వానలు ఎక్కువ ప్రదేశాల్లో పడే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రధాన అధికారి కె.నాగరత్న తెలిపారు. ఆగస్టు ఒకటో తేదీన ఆదిలాబాద్, కొమ్రంభీమ్ అసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో అక్కడక్కడా భారీ వర్షాలు పడే అవకాశముందని హెచ్చరించారు.

నవతెలంగాణ

అమరవీరులను గౌరవించటానికే...

- మేరీ మాటి మేరా దేశ్ ప్రచారం..మన్ కీ బాత్‌లో ప్రధాని
- మణిపూర్ గురించి ఒక్క మాట మాట్లాడని మోడీ



నవతెలంగాణ-న్యూఢిల్లీ

దేశ రక్షణ కోసం ప్రాణత్యాగం చేసిన వారిని గౌరవించుకునేందుకు 'మేరీ మాటి మేరా దేశ్' పేరుతో ప్రచారం చేయనున్నట్టు ప్రధాని మోడీ తెలిపారు. ఆదివారం మన్ కీ బాత్ 103 ఎపిసోడ్‌లో మాట్లాడారు. ఇందులో భాగంగా దేశ వ్యాప్తంగా అమరవీరుల గౌరవార్థం పలు కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు చెప్పారు. అమరవీరులకు గౌరవ సూచకంగా దేశంలోని వివిధ గ్రామాల్లో ప్రత్యేక శాసనాలను ఏర్పాటు చేస్తామన్నారు. దాంతోపాటు అమృత్ కలశ యాత్ర పేరుతో దేశంలోని వేర్వేరు ప్రాంతాల నుంచి 7,500 కలశాల్లో మట్టి, మొక్కలను సేకరించి ఢిల్లీలోని జాతీయ యుద్ధ స్మారక స్థూపం పక్కనే అమృత్ వాటిక పేరుతో ప్రత్యేక స్థూపాన్ని నిర్మించనున్నామన్నారు. అకాల వర్షాల కారణంగా దేశంలోని వేర్వేరు రాష్ట్రాల్లో సంభవించిన వరదల్లో చిక్కుకున్న వారిని ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాలు కాపాడిన తీరును ప్రధాని అభినందించారు. తన పర్యటన సందర్భంగా భారత్‌లోని వివిధ ప్రాంతాలకు చెందిన సుమారు 100కు పైగా కళాఖండాలను అమెరికా తిరిగి వెనక్కు ఇచ్చిందని చెప్పారు. 2016, 2021లో తన అమెరికా పర్యటన సందర్భంగా కూడా అమెరికా కొన్ని కళాఖండాలను భారత్‌కు తిరిగి ఇచ్చినట్టు తెలిపారు. సుమారు రూ.12 వేల కోట్ల విలువైన 10 లక్షల కేజీల మత్తు పదార్థాలను భారత్ నాశనం చేసి రికార్డు సృష్టించిందని అన్నారు. డ్రగ్స్‌కు వ్యతిరేకంగా దేశ యువత సమష్టిగా చేస్తున్న పోరాటం అభినందనీయమని అన్నారు. వర్షాలొచ్చే ఈ సమయమే 'చెట్ల పెంపకం, నీటి సంరక్షణ'లు ప్రధానమైనవని, దేశ ప్రజలు పూర్తి చైతన్యంతో, బాధ్యతతో 'జల సంరక్షణ' కోసం కొత్త ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. అయితే ప్రధాని తన మన్ కీ బాత్ ప్రసంగంలో దాదాపు 90 రోజులుగా కాలిపోతున్న, అనిశ్చితి నెలకొన్న మణిపూర్ గురించి ఒక్క మాట కూడా మాట్లాడకపోవడం కొసమెరుపు.

పాక్‌లో పేలుడు...40 మంది మృతి

- 120 మందికి గాయాలు
- జెయుఐ-ఎఫ్ సదస్సు రక్తసిక్తం



ఇస్లామాబాద్ : ఆఫ్ఘనిస్తాన్ సరిహద్దును ఆనుకుని ఉన్న పాకిస్తాన్‌లోని ఖైబర్-పంఖ్తూన్‌ఖవా (కెపి) ప్రావిన్స్‌లోని బజౌర్ జిల్లా ఖర్ పట్టణంలో జమాతే ఉలేమా ఇస్లామ్-ఫజిల్ (జెయుఐ-ఎఫ్) నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో భారీ పేలుళ్లు సంభవించాయి. ఈ ఘటనలో 40మంది మరణించగా, 120మంది గాయపడ్డారు. వీరిలో 17 మంది పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. జెయుఐ-ఎఫ్ అనేది పాకిస్తాన్‌లో దియోబండ్ సున్నీ తెగకు చెందిన ఒక రాజకీయ పార్టీ. ఆ పార్టీ కార్యకర్తల సమావేశం జరుగుతుండగా ఈ దారుణం చోటుచేసుకుంది. ఈ విషయాన్ని కెపి ఆపద్ధర్మ సమాచార శాఖ మంత్రి ఫిరోజ్ షా జమాల్ ధ్రువీకరించారు.క్షతగాత్రులను పెషావర్, ఇతర ఆస్పత్రులకు హెలికాప్టర్ల ద్వారా తరలించారు. పేలుడు జరిగిన ప్రదేశాన్ని భద్రతా దళాలు సీల్ చేశాయి. సహాయక చర్యల్లో పాకిస్తాన్ సైన్యం, ఇతర విభాగాలు పాల్గొంటున్నాయని జమాల్ తెలిపారు. ఈ పేలుడులో జెయుఐ-ఎఫ్ నేత మౌలానా జియాఉల్లా జాన్ కూడా మరణించినట్లు బజౌర్ జిల్లా అత్యవసర విభాగ అధికారి సాద్ ఖాన్ మీడియాకు తెలిపారు. టెంట్ కింద నిర్వహించిన ఈ సమావేశానికి సుమారు 400 మంది దాకా జెయుఐ-ఎఫ్ సభ్యులు, మద్దతుదారులు హాజరైనట్లు ప్రత్యక్ష సాక్షి ఒకరు తెలిపారు. పెద్ద శబ్దంతో పేలుడు సంభవించిందని, వెంటనే తాను స్పృహ తప్పిపడిపోయానని, తిరిగి మెలకువ వచ్చేసరికి ఎక్కడ చూసినా నెత్తురోడుతున్న వారే కనిపించారని చెప్పారు.



గతేడాది కంటే తక్కువే !

- పెరగని జలశయాల నీటిమట్టాలు
- శ్రీశైలం, తుంగభద్రలో వరద అంతంత మాత్రమే

కర్నూలు : శ్రీశైలం, తుంగభద్ర జలాశయాల్లో నీటి మట్టాలు పెరగడం లేదు. గతేడాది కంటే చాలా తక్కువ స్థాయిలో నీటి మట్టాలు నమోదయ్యాయి. జురాల, హంద్రీ, సుంకేసుల ద్వారా మొత్తంగా శ్రీశైలానికి 82.055 క్యూసెక్కులు, కర్ణాటకలో కురుస్తున్న వర్షాలకు తుంగభద్రకు 48,058 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. శ్రీశైలం జలాశయంలో విద్యుదుత్పత్తి పేరుతో అటు తెలంగాణ, ఇటు ఎపి ప్రభుత్వాలు ఇష్టానుసారంగా నీటిని తోడేయడంతో ఈ పరిస్థితి వచ్చింది. పదేళ్లుగా ఇదే తంతు కొనసాగుతోంది. కీలకమైన సమయంలో సాగు నీరందక ఇరు రాష్ట్రాల రైతులూ ఆందోళన చెందుతున్నారు. శ్రీశైలం ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం 885 అడుగులు. ప్రస్తుతం 846.70 అడుగులు ఉండగా... గతేడాది ఇదే సమయానికి 881.60 అడుగుల నీటి మట్టం నమోదైంది.

పూర్తి స్థాయి నీటి నిల్వ సామర్థ్యం 215.807 టిఎంసిలు. ప్రస్తుతం 73.2313 టిఎంసి ఉండగా... గతేడాది ఇదే సమయానికి 196.5611 టిఎంసిల నీటి నిల్వ ఉన్నాయి. ఏటా ఈ ప్రాజెక్టులో నీటిమట్టం 854 అడుగులు, నీటి నిల్వ 53 టిఎంసిలు మెయింటెన్ చేయాలని బచావత్ ట్రిబ్యునల్ ఆదేశించింది. కానీ, రాష్ట్ర విభజన సమయం నాటి నుంచి ఏ యేడాదీ ఈ సీజన్లో 854 అడుగుల నీటిమట్టం లేదు. ఏటా 600 టిఎంసిల నుంచి 2 వేల టిఎంసిల వరకూ వరద నీరు వథాగా సముద్రంలోకి పోతోంది. రాయలసీమ ప్రాంత పరిధిలో కృష్ణా నది వెంట ఎక్కడా రిజర్వాయర్లు లేకపోవడమే దీనికి ప్రధాన కారణం. శ్రీశైలం డ్యామ్ నీటి నిలువ డెడ్ స్టోరేజీకి పడిపోతే జీవరాశులకు నీటి లభ్యత తగ్గిపోతుంది. దీంతోపాటు వాతావరణం వేడెక్కి పర్యావరణ సమతుల్యత కూడా దెబ్బతినే ప్రమాదం ఉంది. శ్రీశైలం జలాశయంపై ఆధారపడి రాయలసీమలోని గాలేరు నగరి, తెలుగుగంగ, హంద్రీనీవా, కెసి కెనాల్, ఎస్ఆర్‌బిసి కింద లక్షల ఎకరాల్లో వివిధ రకాల పంటలు సాగు చేస్తున్నారు. మరోవైపు కర్ణాటక రాష్ట్రంలో ఇప్పటి వరకు మంచి వర్షాలు కురవకపోవడంతో తుంగభద్ర డ్యాం వెలవెలబోతోంది. ప్రాజెక్టు నీటి నిల్వ సామర్థ్యం 105.788 టిఎంసిలు కాగా ప్రస్తుతం కేవలం 74.003టిఎంసిల నీరు మాత్రమే నిల్వ ఉన్నాయి. గతేడాది ఇదే సమాయానికి నీటి నిల్వ 104.905 టిఎంసిలుగా ఉంది. జలాశయ గరిష్ట నీటి మట్టం 1633 అడుగులు కాగా, ప్రస్తుతం 1624.80 అడుగులుగా నీటి మట్టం ఉంది. గతేడాది ఇదే సమయానికి జలాశయ నీటి మట్టం 1632.78 అడుగులుగా ఉంది. దీంతో ఈ ఏడాది ఎల్ఎల్‌సి కింద వరి సాగు ప్రశ్నార్థకంగా మారింది.

వికలాంగుల రోస్టర్ 10లోపు తగ్గించాలి

స్వయం ఉపాధి కోసం ఐదు లక్షల ఆర్థిక సాయం చేయాలి

- వికలాంగుల 'బంధు' ప్రవేశపెట్టాలి
- ధరల పెరుగుదలకు అనుగుణంగా పెన్షన్ రూ.10వేలు పెంచాలి
- సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర వ్యాప్త ఉద్యమాలు
- వికలాంగుల సంఘాల సమన్వయ కమిటీ ఏర్పాటు
- రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

వికలాంగుల రోస్టర్ 10లోపు తగ్గించాలని వికలాంగుల సంఘాల సమన్వయ కమిటీ నేతలు డిమాండ్ చేశారు. ఆదివారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. రాష్ట్రంలో వికలాంగులు ఎదుర్కొంటున్న సమస్యలపై రాష్ట్ర వాప్త పోరాటాలు నిర్వహించాలని తీర్మానం చేశారు. వికలాంగుల సంఘాల సమన్వయ కమిటీని ఏర్పాటు చేశారు. వక్తలు మాట్లాడుతూ రాష్ట్రంలో 43.02 లక్షల మంది వికలాంగులు ఉన్నారని తెలిపారు. ఐదు లక్షల పదహారువేల మందికి మాత్రమే ఆసరా పింఛన్లు వస్తున్నాయన్నారు. వికలాంగులపై వేధింపులు అరికట్టేందుకు ప్రత్యేక రక్షణ చట్టం చేయాలని డిమాండ్ చేశారు ప్రభుత్వం భర్తీ చేస్తున్న అన్ని రకాల ఉద్యోగాల్లో వారికి నాలుగు శాతం కేటాయించి అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. వికలాంగుల హక్కుల చట్టం 2016, తెలంగాణ ప్రభుత్వం నియమాల ప్రకారం దళిత బంధు, గృహలక్ష్మి, డబుల్ బెడ్ రూమ్, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, రూరల్, వ్యవసాయ, రైతు తదితర అన్ని పథకాల్లో వికలాంగులకు 5శాతం తక్కువ కాకుండా రిజర్వేషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. 25శాతం అధిక ఆర్థిక లబ్ధిని కల్పించాలనీ, ఓహెచ్ వికలాంగులకు ఉద్యోగాల్లో తీవ్ర అన్యాయం జరుగుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని శాఖల్లో గ్రూప్ 1,2, 3, 4 క్యాడర్ స్థాయిల్లో 4 శాతం అమలు చేయాలని కోరారు. ఆయా శాఖల్లో ఉద్యోగాలు గుర్తించి, అవసరమైన వెంటనే క్యారి ఫార్వార్డ్, సూపర్ న్యుమరి ద్వార వికలాంగులకు ఉద్యోగ కల్పనలో సంపూర్ణ న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ స్టేట్ సబ్ ఆర్డినేట్ సర్వీస్ రూల్స్‌ని సవరించాలని చెప్పారు. కార్యక్రమంలో ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె వెంకట్, ఎం అడివయ్య, ఎన్‌పీడీఓ నాయకులు ఎం శ్రీనివాసులు, అందుల సంఘం నాయకులు గంగారాం, టీవీహెచ్ఎస్ నాయకులు జి కిరణ్, సెడ్ నాయకులు నారా నాగేశ్వరరావు, డిక్కి నుంచి శ్రీనివాస్‌గౌడ్, దివ్యాంగ్ మహా సంఘటన రమేష్, ఎన్‌డీడబ్ల్యుఏ లింగస్వమి,టీఎండీఏ రవికుమార్, రోస్టర్ సాధన కమిటీ నాయకులు గణేష్, మరుగుజ్జుల సంఘం నాయకులు గణేశ్, తదితరులు పాల్గొన్నారు.

ఐటీ కమిటీ నివేదికను ఉభయ సభల్లోపెట్టొద్దు

లోక్‌సభ స్పీకర్, రాజ్యసభ చైర్మెన్లకు సీపీఐ(ఎం) ఎంపీ లేఖ



న్యూఢిల్లీ : డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ బిల్లుపై వ్యాఖ్యలతో కూడిన పార్లమెంటరీ కమిటీ నివేదికను సభలో ప్రవేశపెట్టడానికి అనుమతించవద్దని సీపీఐ(ఎం) ఎంపీ జాన్ బ్రిట్టాస్ లోక్‌సభ స్పీకర్, రాజ్యసభ చైర్మెన్‌లను కోరారు. ఈ మేరకు వారికి ఒక లేఖ రాశారు. ఉభయ సభలకు మార్గనిర్దేశనం చేసే నిబంధనలను తన లేఖలో ఉటంకిస్తూ ఆయన, బిల్లులను ప్రవేశపెట్టిన తర్వాత లోక్‌సభ స్పీకర్ గానీ లేదా రాజ్యసభ చైర్మెన్ గానీ పార్లమెంటరీ కమిటీలకు నివేదించనప్పుడు వాటిని పరిశీలించే అధికారం ఆ పార్లమెంటరీ స్థాయీ సంఘాలకు లేదని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుత కేసులో డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ బిల్లును ఇప్పటివరకు ఎన్నడూ పార్లమెంట్ ఉభయ సభల్లోనూ ప్రవేశపెట్టలేదు. అలాగే వాటిని పరిశీలన నిమిత్తం స్థాయీ సంఘాలకూ నివేదించలేదని తెలిపారు. శివసేన ఎంపీ ప్రతాప్ రావు జాదవ్ నేతృత్వంలోని కమ్యూనికేషన్స్, సమాచార సాంకేతిక పరిజ్ఞానంపై స్థాయీ సంఘంలో బ్రిట్టాస్ సభ్యుడిగా ఉన్నారు. ఈ నెల 26నాటి సమావేశంలో ఆమోదించబడిన కమ్యూనికేషన్స్, సమాచార సాంకేతిక పరిజ్ఞానంపై స్థాయీ సంఘం నివేదికకు కూడా ఎలాంటి చట్టపరమైన ఆమోదముద్ర లేదని ఆయన తెలిపారు. ఇది స్థాయీ సంఘం అధికారాలకు పూర్తి విరుద్ధంగా వుందని అన్నారు. జులై 26నాటి స్థాయీ సంఘ సమావేశాన్ని బ్రిట్టాస్‌సహా పలువురు ప్రతిపక్ష సభ్యులు బహిష్కరించారు. బ్రిట్టాస్ అసమ్మతి పత్రాన్ని అందజేశారు. కేంద్ర మంత్రివర్గం అభీష్టానికి అనుగుణంగా ఆ బిల్లును స్థాయీ సంఘం ఆనాటి సమావేశంలో ఆమోదించిందని తెలిపారు.

ప్రతిపక్ష ఎంపీలు లేవనెత్తిన అభ్యంతరాలను కమిటీలోని బీజేపీ సభ్యులు తోసిపుచ్చారు. "ఈ బిల్లుపై వ్యాఖ్యలు, సిఫారసులను చేర్చడంలో కమిటీ తీసుకున్న చర్య దాని అధికార పరిధికి మించిందని, పైగా ఈ నివేదికను నిర్వీర్యం చేయడానికి బాధ్యత వహిస్తుందన్నది నిస్సందేహం." అని బ్రిట్టాస్ పేర్కొన్నారు. లోక్‌సభ, రాజ్యసభల్లో నివేదికను ప్రవేశపెట్టడానికి అనుమతించవద్దని ఆయన రాజ్యసభ చైర్మెన్, లోక్‌సభ స్పీకర్‌లను కోరారు. ప్రస్తుత వర్షాకాల సమావేశాల్లో ఈ బిల్లుపై పార్లమెంట్ చర్చ చేపట్టే అవకాశం వున్న నేపథ్యంలో ఆయన ఈ లేఖ రాశారు.

రైతు సమస్యలపై రెండో దశ ఉద్యమం

మతోన్మాద శక్తులను తరిమికొట్టాలి : కార్మిక, కర్షక సదస్సులో వక్తలు



రాష్ట్ర సదస్సులో మాట్లాడుతున్న హన్నన్‌మొల్లా, వేదికపై వడ్డే శోభనాద్రీశ్వరరావు, అతుల్ కుమార్ అంజన్, మేధాపట్కర్, వెంకట్ తదితరులు

అమరావతి : దేశంలోని రైతాంగ సమస్యల పరిష్కారం కోసం రెండో దశ ఉద్యమం చేపట్టాల్సిన అవసరం ఉందని సదస్సులో వక్తలు పిలుపునిచ్చారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలు కార్మిక, కర్షకులపై తీవ్రమైన ప్రభావం చూపుతున్నాయని పేర్కొన్నారు. కార్పొరేట్ శక్తులకు దేశాన్ని దోచిపెట్టే ఈ విధానాలకు వ్యతిరేకంగా కార్యాచరణ రూపొందించాలని కోరారు. మతోన్మాద శక్తులను దేశం నుంచి తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. ఇందుకు కార్మికులు, కర్షకులు కలిసికట్టుగా ఐక్య ఉద్యమాలను పెద్దఎత్తులో చేపట్టాలని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘాల సమన్వయ సమితి, ఆంధ్రప్రదేశ్ ట్రేడ్ యూనియన్ల ఐక్య వేదిక ఆధ్వర్యంలో కర్షక, కార్మిక రాష్ట్ర సదస్సు విజయవాడలోని పిబి సిద్ధార్థ కళాశాల ఆడిటోరియంలో ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి రైతు సంఘాల సమన్వయ సమితి కన్వీనర్ వడ్డే శోభనాద్రీశ్వరరావు అధ్యక్షత వహించారు. ఎఐకెస్ జాతీయ ఉపాధ్యక్షులు హన్నన్ మొల్లా మాట్లాడుతూ రైతాంగం నిర్వహించిన సుదీర్ఘ పోరటం ఫలితంగా పండించిన పంటకు మద్దతు ధర కల్పన, రైతు రుణమాఫీ, విద్యుత్ చట్ట సవరణ చట్టం ఉపసంహరించుకుంటామని కేంద్రప్రభుత్వం హామీ ఇచ్చిందని అన్నారు. ఏడాది గడిచినా ఇప్పటి వరకు వీటిలో ఒక్క హామీని కూడా అమలు చేయలేదని ఆగ్రహించారు. జాతీయ డిమాండ్లతో పాటు రాష్ట్ర సమస్యలను జోడించి దేశ రాజధాని ఢిల్లీతో పాటు రాష్ట్రాల రాజధానుల్లో నవంబర్ 26,27,28 తేదిల్లో పెద్దఎత్తున ఆందోళనలు చేయాలని పిలుపునిచ్చారు. మూడు రోజుల పాటు జరిగే కార్యక్రమం ఈ ప్రభుత్వాలకు హెచ్చరికగా ఉండేలా ఐక్య రైతాంగ ఉద్యమాన్ని నిర్మించాలని తెలిపారు. క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో ఆగస్టు 9న 'క్విట్ కార్పొరేట్-క్విట్ ఫాసిస్ట్-క్విట్ కమ్యూనల్' నినాదంతో ఆందోళనలు చేపట్టాలని కోరారు. కార్పొరేట్, మతోన్మాద, ఫాసిస్ట్ శక్తులు వెనక్కి పోవాలంటూ ప్రతి జిల్లాల్లో ఈ కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు. స్వాతంత్ర ఉద్యమ స్ఫూర్తిని బిజెపి ధ్వంసం చేసిందని, ఆ ఉద్యమ స్ఫూర్తితో ఆగస్టు 15న అన్ని ప్రాంతాల్లో నిరసనలు చేపట్టాలని అన్నారు. సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో ప్రతి గ్రామంలో, ప్రతి రైతు వద్దకు ఉద్యమ స్ఫూర్తిని తీసుకెళ్లాలని కోరారు. ఎఐకెఎస్(అజయ్ భవన్) జాతీయ కార్యదర్శి అతుల్ కుమార్ అంజన్ మాట్లాడుతూ రైతాంగ సమస్యలపై రాజీలేని పోరాటం చేయాలని కోరారు. దేశం కోసం పోరాడేందుకు సైన్యంలో ఎక్కువగా ఉండే ఈశాన్య రాష్ట్రాల్లో బిజెపి మత చిచ్చు రేపుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ రోజుకొక మాట చెబుతున్నారని, శారీరకంగా, మానసికంగా ఆయన ఆరోగ్యంగా లేరని పేర్కొన్నారు. కార్మిక, కర్షక శక్తులు ఏకమై మోడీ సర్కార్‌ను, బిజెపిని దేశం నుంచి తరమాల్సిన అవసరం ఉందన్నారు. అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బి వెంకట్ మాట్లాడుతూ బిజెపి డబుల్ ఇంజన్ సర్కార్‌ను ఓడించేందుకు త్రిబుల్ ఇంజన్ (రైతులు, కార్మికులు, వ్యవసాయ కార్మికులు) ఒకే వేదికపైకి వచ్చారని అన్నారు. ప్రజాపంపిణీ వ్యవస్థను బిజెపి చిన్నాభిన్నం చేస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ వ్యవస్థకు గత బడ్జెట్‌లో రూ.90వేల కోట్లు కోత పెట్టిందని తెలిపారు.వ్యవసాయ కూలీలకు కనీస వేతనం అందించాలంటే రైతులకు మద్దతు ధర ఉండాలని చెప్పారు. కులాలు, మతాలు పేరుతో గొడవలు సృష్టించి బిజెపి ఓట్లు రాబట్టేందుకు ప్రయత్నిస్తోందని విమర్శించారు. ఎపిలో కూడా క్రైస్తవులపై దాడి చేసేందుకు బిజెపి ప్రయత్నిస్తోందని పేర్కొన్నారు.

ప్రభుత్వ విద్యను రాష్ట్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుంది

- విద్యాసంస్థల ఆధునీకరణకు నిధులు కేటాయించాలి : ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు
- కసిరెడ్డి మణికంఠరెడ్డి, పుట్టలక్ష్మణ్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో బీఆర్ఎస్ సర్కార్ ప్రభుత్వ విద్యను పూర్తిగా నిర్వీర్యం చేస్తుందని, రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, సంక్షేమ, గురుకులాల హాస్టల్స్ సమస్యలకు నిలయంగా ఉన్నాయని మారాయని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు మణికంఠరెడ్డి, పుట్టలక్ష్మణ్ తెలిపారు. శిథిలావస్థకు చేరిన ప్రభుత్వ విద్యాసంస్థల భవనాల ఆధునీకరణకు ప్రభుత్వం వెంటనే నిధులు కేటాయించాలని, వారం రోజులుగా కురిసిన భారీ వర్షాల వరదల వల్ల రాష్ట్రంలో అనేక ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ హాస్టల్స్ చెరువులను, కుంటలను తలపించే విధంగా వరద నీరు చేరిందని తెలిపారు. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, లెక్చరర్, నాన్ టీచింగ్, వార్డెన్, ఇతర పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.

రెగ్యులరైజ్ చేయండి

- యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ల జేఏసీ విజ్ఞప్తి
- మంత్రులకు వినతి పత్రాలు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో 12 విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న యూనివర్సిటీ కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లను క్రమబద్ధీకరించాలని జేఏసీ విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు మంత్రులు జగదీష్‌రెడ్డి, నిరంజన్‌రెడ్డి, కొప్పులఈశ్వర్, ఎర్రబెల్లి దయాకర్‌రావులకు జేఏసీ ఆధ్వర్యంలో ఆదివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దష్టికి తీసుకెళ్తానని హామీనిచ్చారు. జేఏసీ నాయకులు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ మానవీయ ముఖ్యమంత్రి అని, ఎంతోమంది కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరించారని గుర్తుచేశారు. ఈ నేపథ్యంలోనే యూనివర్సిటీలో పనిచేస్తున్న కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్లను రెగ్యులరైజ్ చేయాలని కోరారు. సోమవారం జరిగే రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో తమ రెగ్యులరైజేషన్ గురించి నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసీ చైర్మెన్ డాక్టర్ పరుశరామ్, చీఫ్ కో-ఆర్డినేటర్ డాక్టర్ బైరినిరంజన్, వైస్ చైర్మెన్ డాక్టర్ దత్తహరి, వెంకటేశ్వర్లు, కో-కన్వీనర్స్, శివారెడ్డి, డాక్టర్ నారాయణ గుప్తా, డాక్టర్ కాంతారెడ్డి, శశికాంత్, సుధాకర్ కో-ఆర్డినేటర్స్ డాక్టర్ అర్జున్, గంగాకిషన్, కిరణ్ రాథోడ్, నాగేశ్వరరావు, తిరుపతి, ఆనంద్, పరంధాం తదితరులు ఉన్నారు.

వరద బాధితులను ఆదుకోవాలి

- సీపీఐ(ఎంఎల్) ప్రజా పంథా

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో కురిసిన అతి వర్షాల వల్ల వేల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయనీ, కుటుంబాలు నష్టపోయాయనీ, ఆ బాధితులను తక్షణం ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. సుమారు 2 లక్షల ఎకరాల్లో పంట ధ్వంసమయిందని తెలిపారు. ఇండ్లు కూలిపోవటంతో ప్రజలు కట్టు బట్టలతో మిగిలారని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యత వహించి యుద్ధ ప్రాతిపదికన పునరావాస చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రాజకీయ విన్యాసాలు వదిలి బాధితులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. నెల రోజులకు సరిపడా ఆహారపదార్థాలను అందించాలనీ, రూ. 25వేల ఆర్థిక సాయం చేయాలని డిమాండ్ చేశారు.

నమోదు, రెన్యూవల్ కు 3 నెలల గడువు పొడిగించాలి

- మంత్రి హరీశ్ రావుకు ఫార్మా సొసైటీ వినతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఫార్మసీ కౌన్సిల్‌లో పేర్లు నమోదు, రెన్యూవల్ కోసం దరఖాస్తు చేసుకునేందుకు గడువును మరో మూడు నెలలు పొడిగించాలని తెలంగాణ ఫార్మా సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు ఆకుల సంజయ్ రెడ్డి కోరారు. ఈ మేరకు వైద్యారోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావుకు లేఖ రాశారు. ఈ నెల 31తో గడువు ముగుస్తుండగా చాలా మంది ఫార్మసిస్టులకు రిజిస్ట్రేషన్, రీ-రెన్యూవల్ కోసం స్లాట్లు పొందలేకపోయారని తెలిపారు. ఫార్మసిస్టుల సౌకర్యార్థం మరో మూడు నెలలు గడువు పెంచాలని కోరారు.

ఢిల్లీ షూ ఫ్యాక్టరీలో భారీ అగ్నిప్రమాదం



న్యూఢిల్లీ : దేశరాజధాని ఢిల్లీలో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది.ఉద్యోగ్‌నగర్ ఏరియాలోని ఓ షూ ఫ్యాక్టరీలో ఒక్కసారిగా మంటలు ఎగిసిపడ్డాయి.దాంతోఆ ఫ్యాక్టరీ పరిసర ప్రాంతాల్లోదట్టంగా పొగ వ్యాపించింది.ఆందోళనకుగురైన స్థానికులు పోలీసులకుసమాచారం అందించారు.వెంటనే ఘటనా ప్రాంతానికి చేరుకున్నపోలీసులు.. అగ్నిమాపకసిబ్బందిని రప్పించారు. హుటాహుటినఫైర్ ఇంజిన్‌లతో ఘటనాప్రాంతానికి చేరుకున్నఅగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పారు. ఈప్రమాదంలో భారీగా ఆస్తి నష్టంసంభవించి ఉంటుందని అధికారులుఅంచనా వేస్తున్నారు.

అంతర్జాతీయం

ఉక్రెయిన్ తటస్థ దేశంగా ఉండటం

రష్యాకు 'మౌలికావసరం'



మాస్కో : నాటో కూటమిలో ఉక్రెయిన్ చేరటం రష్యా జాతీయ భద్రత అస్తిత్వానికి ప్రమాదకరమని, అటువంటి చర్యను రష్యా సహించబోదని అధ్యక్షుడు వ్లాడీమీర్ పుతిన్ సెయింట్ పీటర్స్ బర్గ్ సమావేశంలో పాల్గొన్న ఆఫ్రికా దేశాల ప్రతినిధులకు చెప్పారు. సోవియట్ యూనియన్ నుంచి ఉక్రెయిన్ విడిపోయేముందు ఉక్రెయిన్ తటస్థ దేశంగా ఉంటుందని స్పష్టమైన హామీ ఇవ్వటం జరిగిందని పుతిన్ ఆఫ్రికన్ దేశాల ప్రతినిధులకు గుర్తుచేశారు.

1990లో సోవియట్ ఉక్రెయిన్ సార్వభౌమ రాజ్యంగా ప్రకటింపబడినప్పుడు ఉక్రెయిన్ 'శాశ్వతంగా తటస్థ దేశంగా కొనసాగుతుంది' అని ప్రకటించటం జరిగింది. ఈ ప్రకటన ప్రాముఖ్యత రష్యాకు చాలావుంది. ఉక్రెయిన్ ను నాటో కూటమిలో చేర్చుకోవాలని ఎందుకు అనుకుంటున్నారో తమకు అర్థం కావటంలేదని, కానీ దానితో రష్యా భద్రతకు తీవ్రమైన ముప్పు ఏర్పడుతందని పుతిన్ అన్నారు. రష్యాకు వ్యతిరేకమైన సైనిక కూటమికి చెందిన సైన్యం రష్యా సరిహద్దులలో మోహరించబడే సాధ్యతను రష్యా ఏమాత్రం ఆమోదించటం లేదు.

సెయింట్ పీటర్స్ బర్గ్ లో 49ఆఫ్రికా దేశాల ప్రతినిధులు పాల్గొన్న రష్యా-ఆఫ్రిగా సదస్సు తరువాత ఉక్రెయిన్ యుద్ధం గురించి చర్చించటానికి ఆఫ్రికా శాంతి మిషన్ సభ్యులతో పుతిన్ సమావేశమయ్యారు. రష్యా శాంతి చర్చలకు సంసిద్ధంగా ఉండగా, ఉక్రెయిన్ రష్యాతో చర్చలు జరపటాన్నే నిషేధిస్తూ చట్టం చేసింది. అంతకు ముందు2022 మార్చిలో టర్కీ రాజధాని ఇస్తాంబుల్ లో చేసుకున్న ఒప్పందాన్ని పక్కన బెట్టిందని ఆఫ్రికా శాంతి మిషన్ సభ్యులకు పుతిన్ చెప్పారు. టర్కీలో చేసుకున్న ఒప్పందం ప్రకారం ఉక్రెయిన్ తటస్థ దేశంగా ఉండటానికి అంగీకరించింది. భారీ ఆయుధాలపైన పరిమితిని విధించుకునేందుకు ఉక్రెయిన్ సిద్ధపడింది. ఆ తరువాత అలా చేసుకున్న ప్రాథమిక ఒప్పందాన్ని తుంగలో తొక్కింది. రష్యా-ఉక్రెయిన్ మధ్య ఘర్షణ మొదలవటానికి ప్రధాన కారణం 2014లో ప్రజలచేత ఎన్నుకోబడిన ప్రభుత్వాన్నిరష్యాకు అనుకూలంగా ఉన్నదన్న ఈర్ష్యవల్ల అమెరికా, ఇతర పశ్చిమ దేశాల ప్రభుత్వాల 'క్రియాశీల మద్దతు'తో ఒక 'రాజ్యాంగ వ్యతిరేక, సాయుధ తిరుగుబాటు'తో కూలదోయటాన్ని కారణంగా చెప్పవచ్చు. ఆ తరువాత రష్యా రిఫరెండంను నిర్వహించి క్రిమియాను తనలో కలుపుకుంది. ఒడెస్సా, ఖార్కోవ్ లలో నిరసనలను ఉక్రెయిన్ సైన్యంతోను, జాతీయవాద సాయుధ దళాలతో అణచివేసింది. కానీ డోనెస్క్, లుగాన్స్క్ లు ప్రతిఘటించి స్వాతంత్ర్యాన్ని ప్రకటించుకున్నాయి. ఆ తరువాత 2015లో మిన్స్క్ ఒప్పందాలు కుదిరాయి. ఈ ఒప్పందాల ప్రకారం ఈ రెండు ప్రాంతాలు స్వయం ప్రతిపత్తి ఆధారంగా తిరిగి ఉక్రెయిన్ లో చేరటానికి అంగీకరించాయి. కానీ ఉక్రెయిన్ ఈ ఒప్పందాలను అసలు అమలు చేయలేదు. ఉక్రెయిన్ ను సైనికంగా బలోపేతం చేసి రష్యాతో యుద్ధానికి సంసిద్ధంచేసేందుకోసం పశ్చిమ దేశాలు ఈ ఒప్పందాలను అమలుచేయకుండా కావాలనే కాలయాపన చేసినట్టు మాజీ జర్మన్ నాయకురాలు అంజెలా మెర్కెల్ గత డెసెంబర్ లో గుట్టువిప్పింది. మాజీ ఫ్రెంచ్ అధ్యక్షుడు ఫ్రాంకో హెూలాండ్ ఈ విషయాన్ని నిజమేనని ధ్రువీకరించారు.

ఏడు ఆఫ్రికా దేశాధినేతల చొరవతో ఉక్రెయిన్ లో శాంతి స్థాపన కోసం చేసిన ప్రయత్నాలను రష్యా అభినందించినప్పటికీ ఉక్రెయిన్ ముందస్తు షరతుల కారణంగా అది ముందుకు సాగటంలేదు.



తైవాన్ కి అమెరికా

భారీ సైనిక సాయం

న్యూయార్క్ : తైవాన్ కు 345మిలియన్ డాలర్ల విలువైన ఆయుధాలను, మందుగుండును, సేవలను అందించనున్నట్టు అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ నిర్ధారించారు. ఇలా అందించనున్న ఆయుధాలలో రీపర్ డ్రోన్లు కూడా ఉన్నట్టు మీడియాలో వార్తలు వచ్చాయి. ఈ ఆయుధ సరఫరాను 1961 విదేశీ సహాయ చట్టం ప్రకారం చేయనున్నట్టు అధ్యక్ష భవనం విదేశాంగ శాఖకు తెలియజేసింది.

తైవాన్ కోసం ఇటువంటి సహాయాన్ని అందించనున్నట్టు మే నెలలోనే రక్షణ కార్యదర్శి లాయిడ్ ఆస్టిన్ అమెరికన్ కాంగ్రెస్ కి తెలియజేశారు. తైవాన్ కు ఈ ఆర్థిక సంవత్సరంలో 1బిలియన్ డాలర్ల విలువైన సైనిక సహాయాన్ని అందించటానికి అమెరికన్ కాంగ్రెస్ ఇప్పటికే ఆమోదించింది. అమెరికా ఆమోదంతో తైవాన్ జూన్ నెలలో చేసిన 440మిలియన్ డాలర్ల విలువ చేసే ఆయుధాల కొనుగోలుకు ఈ సహాయం అదనం.

ఈ ఆయుధ సరఫరాపైన అమెరికాకు చైనా తన తీవ్ర నిరసనను తెలియజేసింది. చైనా తైవాన్ ను 'ఒక చైనా విధానం' ప్రకారం తనలో అంతర్భాగం అని ప్రకటించింది. 1949లో చైనా విప్లవం విజయవంతం కావటంతో తైవాన్ దీవికి పారిపోయిన చాంగై షేక్ అమెరికా సహకారంతో అక్కడ తన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. 1979దాకా తైవాన్ నే అసలు చైనా('రిపబ్లిక్ ఆఫ్ చైనా')గా అమెరికా గుర్తిస్తూ వచ్చింది. 1979లో బైజింగ్ లోని ప్రభుత్వమే అసలు చైనాగా అమెరికా గుర్తించినప్పటికీ తైవాన్ భద్రతకు హామీ ఇవ్వటం, ఆయుధ సరఫరా చేయటం అమెరికా నిరంతరం చేస్తూనే ఉంది.

ఉద్యమాలు వర్ధిల్లాలి...

'పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప' అంటారు ప్రపంచ మేధావి, తత్త్వవేత్త కార్ల్‌మార్క్స్. మానవాళి హక్కుల సాధన కోసం, దోపిడీ - అణచివేతల నుండి రక్షణ కోసం... ఆయన సూత్రీకరించిన సిద్ధాంతం నేటికీ, ఏనాటికీ సజీవమైనది, ఆచరణ యోగ్యమైనది. పాలకుల, యజమానుల నియంతృత్వ ధోరణులు, విశృంఖల పోకడలు, దోపిడీ విధానాలు పెచ్చరిల్లుతున్న తరుణంలో వాటి నుండి విముక్తి కోసం, హక్కుల సాధన కోసం ఉద్యమాలు ఊపందుకుంటాయి, ఉవ్వెత్తున ఎగిసిపడతాయి. ఇది చరిత్ర చెప్పిన, చెబుతున్న నిత్య సత్యం.



వరగంటి అశోక్
9493001171

భారత రాజ్యాంగంలోని 19(1)(ఎ) అధికరణం వాక్ స్వాతంత్రం, భావ ప్రకటన స్వేచ్ఛను హక్కుగా ప్రసాదిస్తున్నది. అధికరణం 19 (1)(బి) అందుకు అవసరమైన సంఘాలను, రాజకీయ సంస్థలను ఏర్పాటు చేసుకొనే అవకాశాన్ని కలిగిస్తున్నది. ప్రదర్శనలు, ఆందోళనలు, బహిరంగ సభల ద్వారా ప్రభుత్వాల చర్యలను, పాలకుల విధానాలను ప్రశ్నించడానికి, దీర్ఘకాలిక ఉద్యమాలను రూపొందించడానికి శాంతియుతంగా సమావేశమయ్యే హక్కును కల్పిస్తున్నది రాజ్యాంగంలోని 19(1)(సి) అధికరణం. ప్రజల ప్రయోజనాలకు భిన్నంగా, కొన్ని వర్గాలకు మేలు చేకూర్చాలన్న తాపత్రయంతో పాలకులు తీసుకునే ఎలాంటి నిర్ణయాలనైనా ప్రశ్నించే అవకాశం ప్రజలకు ఉండాలి. సదరు నిర్ణయాలను సరిచేసుకోవాలనీ, విధానాలను మార్చుకోవాలని డిమాండ్ చేసే అధికారం, అందుకు అవసరమైన పోరాటాలను నిర్మించుకునేందుకు సానుకూల వాతావరణం ఉండాలి. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(2), 19(3)ల ప్రకారం సహేతుకమైన పరిమితులకు లోబడి మాత్రమే నిరసనలు ఉండాలనీ, పరిమితులను అధిగమించే పోరాటాలకు అనుమతులివ్వరాదనే నిబంధనలను ఉన్నమాట వాస్తవమే. అయితే... వీటిని సాకుగా చూపుతూ ప్రజాస్వామ్యబద్ధంగా, నిబంధనలకు లోబడి, న్యాయబద్ధమైన నిరసనలను, సామాజిక ప్రయోజనాల కోసం, హక్కుల సాధన కోసం చేసే పోరాటాలను సైతం అణచివేసే ప్రయత్నాలు చేయడం అమానుషం.

ఈ మధ్య కాలంలో చూస్తే... పౌరసత్వ సవరణ చట్టాన్ని వ్యతిరేకిస్తూ 2019లో అస్సాంలో మొదలైన నిరసనలు మేఘాలయ, అరుణాచల్ ప్రదేశ్, త్రిపుర, కేరళ రాష్ట్రాలకు విస్తరించాయి. ఢిల్లీలోని షహీన్‌బాగ్ వద్ద చేపట్టిన పోరాటం ఉధృతంగా సాగింది. ఎన్ఆర్‌సికి వ్యతిరేకిస్తూ ఉద్యమం దేశమంతటా వ్యాపించిన తరుణంలోనే కోవిడ్ మహమ్మారి మనదేశంలోకి ప్రవేశించడం, దాన్ని నియంత్రించే లక్ష్యంతో విధించిన లాక్‌డౌన్ కారణంగా ఈ పోరాటాన్ని నిలుపుదల చేయడం అనివార్యమైంది. వ్యవసాయాన్ని కార్పొరేట్ శక్తులకు ధారాదత్తం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన వ్యవసాయ చట్టాలను వ్యతిరేకిస్తూ 2021లో ఢిల్లీ కేంద్రంగా సాగిన రైతుల పోరాటం అద్వితీయమైనది. 13నెలల పాటు సాగిన ఈ పోరాటాన్ని అణచివేయడానికి పాలకులు శతవిధాలా ప్రయత్నించింది. ఇనుపకంచలు వేయడం, రోడ్లను తవ్వడం, ఉద్యమకారులు ఖలిస్తానీ తీవ్రవాదులంటూ దుష్ప్రచారం చేయడం ఘోరమైనచర్య. కుట్రలు, కుతంత్రాలు ఎన్ని చేసినా... అవి పోరాటాన్ని కట్టడి చేయలేక పోయాయి. చివరకు ప్రధాన మంత్రిగారే వచ్చి, ఇకనైనా పోరాటాన్ని ముగించాలనీ, వ్యవసాయ చట్టాలను నిలిపివేస్తున్నామని స్వయంగా ప్రకటించడం రైతు ఉద్యమానికి లభించిన ఓ గొప్ప విజయం. ప్రజా పోరా టాలకు దక్కిన ఓ అపూర్వ గౌరవం. ఐదువేల మంది రైతులతో 2023 మార్చిలో నాసిక్ నుండి మొదలుకొని ముంబై వరకు చేసిన 'లాంగ్ మార్చ్' మరో అద్భుతమైన పోరాటంగా నిలిచింది. మహారాష్ట్ర ప్రభుత్వం దిగివచ్చి, రైతు సంఘాలతో చర్చలు



జరిపింది. వారి న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి భరోసానిచ్చింది.

వెనుకబాటుకు గురవుతున్నామనే భావనతో... నూతన రాష్ట్ర ఏర్పాటే సరైన పరిష్కారమనే భావనతో కొనసాగిన తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం మేధావులు ఉద్యోగులు, ఉపాధ్యాయులతో పాటు సబ్బండవర్గాలను మిళితం చేసింది, పోరాటంలోకి నడిపించింది. సకల జనుల సమ్మెగా మారి ఊరూరా, పల్లె పల్లెనా ఉరకలేస్తూ కదం తొక్కుతూ కదిలిన పోరాటంతో ప్రభుత్వాలు దిగివచ్చి ప్రత్యేక రాష్ట్రాన్ని ఇవ్వక తప్పలేదు. నీళ్లు, నిధులు, నియామకాల ప్రాతిపదికన "మన వనరులు మనకు మాత్రమే" అనే నినాదంతో అధికారంలోకి వచ్చిన పాలకులు ఆ లక్ష్యం నుండి క్రమంగా దూరం జరుగుతూ వచ్చారు. 'సొంత రాష్ట్రంలో పరాయి పాలన' అంటూ నాడు దెప్పిపొడిచివారే నేడు 'మన రాష్ట్రంలో మనది కానిపాలన'తో విసుగు పుట్టిస్తున్నారు. ఎంప్లాయిస్ ఫ్రెండ్లీ ప్రభుత్వంగా ఉంటామనే హామీనిచ్చి, అధికారంలోకి వచ్చాక క్రమంగా ఉద్యోగులను తొలగిస్తూ, వారి ప్రయోజనాలను పక్కన పెడుతూ కనీసం ఒకటవ తారీఖున వేతనాలు కూడా చెల్లించలేనంత పరాయివారుగా భావిస్తున్నారు. "స్వరాష్ట్రం సాధించాక అందరి ఆకాంక్షలను నెరవేరుస్తూ పాలన సాగిస్తాం. నిరసనలు లేని రాష్ట్రంగా తెలంగాణ ఆవిర్భవించబోతోంది అంటూ చెప్పిన గొప్పలు, చేసిన మాటలు నేడు నీటి మూటలుగా మిగిలిపోయాయి. అక్కడ ధర్నాలు లేని రోజంటూ లేకుండా పోయిందనేది కాదనలేని వాస్తవం. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, కర్షకులు కాంట్రాక్టు ఉద్యోగులు, స్కీం వర్కర్లు ఇలా ప్రతినిత్యం ఎవరో ఒకరు తమ హక్కుల సాధన కోసం ఉద్యమిస్తున్న సంగతి తెలియంది కాదు. పోరాటం చేస్తే ఉద్యోగాల నుండి ఊడబీకుతామనే బెదిరింపులు, ఉద్యమాలు చేయడానికి హక్కే లేదంటూ బుకాయింపులు, నిరసనలు మాని విధుల్లో చేరితేనే మీ సమస్యలు పరిష్కారిస్తామంటూ మాయమాటలు చెబుతూ పోరాటాలను నిర్వీర్యం చేసే ప్రయత్నాలు చేస్తున్నారు. ఉద్యమాలు చేసే క్రమంలో ఎక్కడికక్కడ అరెస్టులు చేస్తూ, నిర్బంధిస్తూ పోరాట లక్ష్యాలను నేరుగార్చే ప్రయత్నాలు చేస్తున్నారు.

ఉద్యమాలను అణచడానికి ఎన్ని ప్రయత్నాలు చేసినా, అంతే బలంగా పోరాటాలు నిర్మిస్తూ పాలకుల విధానాలను ఎండగట్టే ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. బలమైన పోరాటాలకు పాలకులు సైతం తలొగ్గాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. నెలన్నర రోజులు నిరవధికంగా సాగిన వీఆర్ఏల సమ్మె విజయవంతమైంది. దాదాపు 20వేల మందితో చలో అసెంబ్లీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టి, కదం తొక్కిన అనంతరం, మంత్రిగారు చర్చలు జరిపి, వివిధ శాఖల్లో వారిని సర్దుబాటు చేయాలని నిర్ణయించడం శుభ పరిణామం. నాలుగు సంవత్సరాల సర్వీసు పూర్తి చేసుకున్నా జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయకుండా దాటవేస్తున్న సందర్భంలో... సమ్మెకు దిగి, 16 రోజుల పాటు పోరాడిన అనంతరం సానుకూల ఫలితమే వచ్చింది. గత కొన్ని సంవత్సరాలుగా తమను రెగ్యులర్ చేయాలని పోరాటాలు, ఆందోళనలు చేస్తున్న కాంట్రాక్ట్ లెక్చరర్లను అర్ధరాత్రి జీఓతో, ఆగమేఘాల మీద క్రమబద్ధీకరణ చేయడం ముదావహం. ఈ పోరాటాల స్ఫూర్తితో అణచివేతకు గురవుతున్న జాతులు - వర్గాలు, హక్కులు కోల్పోతున్న జనాలు ఉద్యమాలకు పూనుకోవాలి. వివిధ రూపాల్లో, వేరువేరు ప్రాంతాల్లో కొనసాగుతున్న ఒకే సమస్యకు సంబంధించిన ఉద్యమాలన్నింటినీ ఏకఛత్రం కిందకు తీసుకురావాలి. అంశాలవారీగా వివిధ సమూహాలుగా కొనసాగుతున్న పోరాటాలన్నీ సంఘటితమవ్వాలి. వ్యక్తిగత ప్రయోజనాల కోసం కాకుండా, సమిష్టి హక్కుల కోసం, వ్యవస్థల మనుగడ కోసం పోరాటాలను నిర్మించాలి. పాలకులు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రశ్నిస్తూ, పిడికిలెత్తి నినదిస్తూ, మున్ముందుకు సాగిపోవాలి. ప్రభుత్వాలు కూడా వారి సమస్యల్ని పరిష్కరించాలి. ■

ఒకప్పుడు సమాజంలో ఎవరికైనా ఆపద వస్తే ఒకరికి ఒకరు తోడుగా ఉండేవారు. నేడు పరిస్థితులు మారిపోయాయి ఏది జరిగినా మనకెందుకులే అనుకునే సంస్కృతి సమాజంలో పెరిగిపోయింది. వ్యక్తి ఎంత సేపు ఆర్థిక సంబంధాలు కొరకు మాత్రమే మానవ సంబంధాన్ని కొనసాగిస్తున్నారు. ప్రతిరోజు ఒకరితో మనం కలిసి ఉంటే మనకు వారు ఏ విధంగా ఉపయోగపడతారు అనే ఆలోచన సమాజంలో పెరిగిపోయింది. చివరికి కుటుంబ సభ్యుల అనుబంధాలు కూడా ఆర్థిక సంబంధాలుగా మారిపోవడం చాలా బాధాకరం. ఉమ్మడి కుటుంబాలు ఉన్నప్పుడు కుటుంబ సభ్యులందరూ కలిసి ఉండేవారు. ఆ కుటుంబంలో ఉండే పెద్దవారు కుటుంబ సభ్యులకు వారికి తెలియ కుండానే వ్యక్తిత్వ వికాస బోధన చేసేవారు. వారి ప్రవర్తన చూసి పిల్లలు నేర్చుకునే వారు. భవిష్యత్తులో సమాజంలో ఏ విధంగా ఉంటే మంచి పౌరులుగా తీర్చిదిద్దబడతారో వారికి దిశ నిర్దేశం చేసేవారు. నేటి ఆధునిక యుగంలో ఉమ్మడి కుటుంబాలు కనుమరుగయ్యాయి. న్యూక్లియర్ ఫ్యామిలీస్ ఏర్పడ్డాయి. ఆధునిక ప్రపంచంలో మానవ సంబంధాలు ఆర్థిక సంబంధాలుగా మారడానికి ప్రధాన కారణాలు తను మాత్రమే ఎదగాలని వ్యక్తిగత స్వార్థం, సామాజిక స్పృహ లోపించడం,



పాకాల శంకర్‌గౌడ్
9848377734

ఇది వ్యక్తి సమగ్ర అభివృద్ధికి, వికాసానికి గొడ్డలి పెట్టులాంటిది. స్టేట్ ఆఫ్ మొబైల్ -2023 ప్రకారం భారతీయులు ప్రతిరోజు 4.9గంటల పాటు స్మార్ట్ ఫోన్లు ఉపయోగిస్తూ ఆన్‌లైన్‌లో గడుపుతున్నారు. అత్యధికంగా స్మార్ట్‌ఫోన్లు ఉపయోగిస్తున్న వారిలో ప్రపంచంలోనే ఎనిమిదవ స్థానంలో భారతీయులు ఉన్నారు. దేశజనాభాలో 470.1 మిలియన్ల మంది ప్రజలు సోషల్ మీడియాలో రోజు యాక్టివ్‌గా ఉంటున్నారు. భారతీయ జనాభాలో యాక్టివ్‌గా సోషల్ మీడియా ఉపయోగిస్తున్న ప్రజలు 33.4శాతం. వీరు సగటున 2.6గంటలు ప్రతీ రోజు సోషల్ మీడియాలో గడుతున్నారు. ఇది గమనించిన రాజకీయ పార్టీలు రాబోయే ఎన్నికల్లో సోషల్ మీడియా వేదిక ద్వారానే అత్యధిక ప్రచారం చేయనున్నాయి. ఎన్నికల టైంలో ప్రజలు ఇంకా ఎక్కువ కాలం సోషల్ మీడియాలో గడిపే అవకాశం ఉంది. ప్రజల అవసరాలను గమనించిన సోషల్ మీడియా కంపెనీల యజమానులు వారి కాసులపంట పండించు కుంటున్నారు. కోట్ల రూపాయలకు పడగెత్తుతున్నారు.

ఒక వ్యక్తి పరిపూర్ణమైన వ్యక్తిత్వం కలవారుగా రూపొందడంలో తల్లిదండ్రులు, సమాజం, నేర్చుకునే విద్య, చదివే పుస్తకాలు, చేసే వృత్తి పాటించే నైతిక విలువలు చాలా ముఖ్యమైనవి. వీటన్నిటికీ దూరమై కేవలం సోషల్ మీడియా లోనే వారి జీవితాన్ని గడుపుతూ పరిపూర్ణమైన వ్యక్తిగా రూపొందలేకపోతున్నారు. ప్రేమ ఆప్యాయత అనురాగాలకు దూరమవుతున్నారు. కేవలం ధనార్జనే ధ్యేయంగా

'మారుతున్న మానవ సంబంధాలు'


సోషల్ మీడియా, ఉమ్మడి కుటుంబాలకు దూరంగా ఉండడం వంటివి.

ఆరోగ్యకరమైన వాతావరణంలో ఇద్దరు వ్యక్తుల మధ్య జరిగే సంభాషణల వల్ల వారిద్దరి మధ్య మానవ సంబంధాలు బలపడే అవకాశాలు ఉన్నాయి. సోషల్ మీడియా ప్రభావానికి లోనై ప్రజలు భౌతికంగా సంభాషించడం మానేసి చాలా రోజులైంది. వారి హావభావాలకు వేదికగా సోషల్ మీడియాని ఉపయోగించు కుంటున్నారు. వారికి సంతోషం వచ్చినా బాధలు వచ్చినా సోషల్ మీడియా వేదికగా పంచుకుంటున్నారు. ఫేస్బుక్, ట్విట్టర్, యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్, టెలిగ్రామ్ వంటి సోషల్ మీడియా సాధనాలలో ఎక్కువ సమయం గడుపుతూ భౌతికంగా వ్యక్తుల మధ్య ఉండే సంభాషణలు, ప్రేమ, అనురాగాలు, ఆప్యాయతలకు దూరమవుతున్నారు. సామాజిక మాధ్యమాలలో ఉండే స్నేహితులే వారికి నిజమైన స్నేహితులుగా భావిస్తున్నారు. తద్వారా భౌతికంగా విద్యార్థి దశలో, ఉద్యోగంలోనూ సామాజిక జీవనంలో కూడా స్నేహితులకు దూరమవుతున్నారు. సామాజిక మాధ్యమంలో పోస్టులు పెడుతూ వాటిలో వచ్చే లైకులు, కామెంట్లను చూసి సంబరపడిపోతున్నారు. అవి రాకపోతే బాధపడుతున్నారు. మానసికంగా కుంగిపోతున్నారు. ప్రత్యక్ష అనుభూతులకు దూరమవుతున్నారు. సోషల్ మీడియాలో పెట్టే పోస్టుల్లో నిజాలు గోరంతయితే దాన్ని కొండంతగా చూపించే పద్ధతికి అలవాటు పడుతున్నారు. ఊహాలోకంలో విహరిస్తున్నారు. అదే సర్వస్వం అనుకుంటున్నారు.



బతుకుతున్నారు. సోషల్ మీడియా వల్ల అన్ని అనర్థాలే ఉన్నాయి అని చెప్పడం నా ఉద్దేశం కాదు, కొన్ని సందర్భాల్లో ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు వారి ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని సామాజిక మాధ్యమాల్లో అందరూ స్పందించి వారికి సహాయం చేస్తున్నారు. ప్రభుత్వ యంత్రాంగం కూడా ట్విట్టర్ వంటి సామాజిక మాధ్యమాలను సమస్యల పరిష్కారానికి వాడుతుండడం గమనార్హం. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు విద్యార్థులకు విషయ అవగాహన కల్పించడం కోసం కూడా సామాజిక మాధ్యమాలు ఉపయోగ పడుతున్నాయి. ఒకప్పుడు విద్యార్థులకు, ఉద్యోగులకు ఏదైనా సజనాత్మక ఆలోచన వచ్చినప్పుడు దాని గురించి ఆలోచించి మిత్రులతో చర్చించి దానికి పరిష్కారం కనుగొనేవారు. కానీ ప్రస్తుతం ఏ సందేహం వచ్చినా ఏ ఆలోచన వచ్చినా దానికి సంబంధించి గూగుల్, యూట్యూబ్లో వెతకడం పరిపాటిగా మారింది.

బాల్యంలోనే విద్యార్థులకు నైతిక విలువలు, మానవ సంబంధాలు, ప్రేమ, అనురాగం, ఆప్యాయతలు బోధించాల్సిన బాధ్యత ఉపాధ్యాయుల పైన, వీటిని విద్యా విధానంలో చేర్చాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంది. విద్యార్థులను, యువకులను ధనార్జక యంత్రాలుగా కాక మానవీయత కలిగిన వారుగా, మంచి పౌరులుగా రూపొందించాల్సిన బాధ్యత సమాజం పైనా ఉంది. అదే రేపటితరానికి మార్గదర్శకమవుతుంది. ■



నెమలి కన్నుల శోకం...

("కాళ్లు కడిగి నెత్తిన సల్లుకుంటే -
కిరీటం కింద పడతదా!
అహంకారం తలకెక్కినకాడ-
అంటరానితనం పోతదా!!")

కడకడలకు మూలమూలకు ఓకరింత లోకానికి
వాచ్చారలపొంటి పంచలకు నెట్టిన
మెరిగే పరిగే పరిగడుపులం
కలోగంజో తాగి కాలానికి ఎదురెక్కే
ఎండిన డొక్కలోలే మండే ల్యాత పొద్దులం

కొండ కోనలు అఖండ
అస్తిత్వపు ఆదిస్వరాల
జీవనదల నవ్వుల ఊటసెల్మేల
అలల మీద ఉయ్యాలలూగే
రేలా పువ్వుల రాగాలం

ఏ !పాయదేరులోడు ..
పాపుతుండో? ప్రపంచాన్ని ..
వాని నోట్లే మన్నువోసి వాని సేతులకు కంపగొట్ట!
మనిషిని మనిషిగా సూడని-
వానిమీద ఇస్సిని యిసిరికొట్ట!!

దోపిడికొండ్రిగాడు ఖండ ఖండాలుగా
బొండిగొర్కే కొనవూపిరితో జక్మీ దేహాలు

ఆవాసాల ఆనవాళ్లకు గూడెం గుండెకు
అడవి ఆత్మకు దూరంగా
సిల్లక సిత్తుర్లు సిందరవందరగా
యిసిరివేయబడుతున్న జిందగీలు
పచ్చి పరదేశిలం వనవాసులం
ఈ దేశ మూలవాసులం

జమీన్ జంగల్ పస్క ఫలం ఆకు అలం
ఆత్మగౌరవాన్నిఅడధరిమిగా గుంజుకుంటే
అర్ధంద్రమై కాటగల్సి దిక్కు దీములేని
నెమలి కన్నుల శోకాలమైతిమీ!
ఏడ! పూలగం పొత్తివోసి
కూరాడు బెట్టి కూడుందామంటే!
ఈ !దునియంతా..విషపు కొండిలనెత్తి
కాటేసే ఇంగిలికాల తావురాలే!!

పురుకాషిపురుగు పుల్లెందల మనిషి మీద
ఎక్కువ కులం అని ఎగసిపడే కొండెంగ
మొకపోడు కండ్లకు కావురమెక్కి
అతిలావు జులుం తోటి
ఇప్పపువ్వు శిరస్సు మీద ఇకారంగా ఉచ్చ పోస్తే!

కడుపంతా మసులుకుంట
ఆగ్రహంతో భగభగమండి రగులుతున్న
గూడాల కొర్రాయిల సెగకు
కొత్తగా సింగారించుకున్న సింగోలు ఇజ్జత్తో
యాడ !తల పెట్టుకోను జాగలేక
నక్కింది అశోకుని పాదాల కింద దేవులాడుకో ...

కలం కత్తిపట్టి లడాయిసేయనంతవరకే మీ బడాయి
మేముబ్యాతగీసి పోరాడనంతకాలమే ఈ బానిసత్వం
... ...
గుల్లేడు పేగులు నెత్తికెత్తుకోని
గుడ్డి దీపాలు ముట్టిచ్చుకోని
కాశెగోసి పోసుకోని కైరత్గా బదురుకున్నం
ఇప్ప సారదాగి ఇల్లంబులు పట్టి ఇసిరెలు నూరుకున్నం

తుడుం దెబ్బలు దుల్లుమ్మలు బరిసెలుఎత్తి
దండు దండులుగా జంగుకు కదులుతున్నం
లఫంగుల్లారా లాగులు పూడేదాకా తన్ని తరుముతం
ఏడికేలి సేపోయచ్చింద్రో..! ఆడికి పురికేదాకా....! ■

- డా.పొన్నాల బాలయ్య, 9908906248

భారత దేశంలో బ్రిటీష్ పాలనకు పునాది వేసిన మొదటి యుద్ధం?


దీపిక

- కె. నాగార్జున
ఇండియన్ హిస్టరీ
9490352545



బెంగాల్‌లోని భాగీరథీ తీరంలోని ప్లాసి (ప్రస్తుతం పలాషి) వద్ద జరగడం వలన ఈ యుద్ధాన్ని ప్లాసి యుద్ధం అంటారు.

అత్యంత సారవంతమైన ధనిక బెంగాల్ పై బ్రిటీష్ కంపెనీ కన్ను పడింది. దాని కోసం సిరాజుద్దౌలా బెంగాల్ నవాబు కావడాన్ని వ్యతిరేకించిన ఘసీటీ బేగం, షౌకత్ జంగ్ లాంటి వారితో మంతనాలు జరిపి, నవాబు ఆజ్ఞలను ధిక్కరిస్తూ ఈస్టిండియా కంపెనీ కలకత్తాలోని విలియమ్స్ కోటను ఆధునీకరణ చేపట్టింది. నవాబు శిక్షించిన కృష్ణవల్లభ్‌కు ఆశ్రయం కల్పించింది. అంతే కాకుండా మొగల్ చక్రవర్తి ఫరలాఖ్ షియార్ 1717 లో కంపెనీ సుంకాలను తొలగిస్తూ ఇచ్చిన ఫర్మానాను ఉల్లంఘించింది.



ఈ పరిణామాలు అనంతరం ఖాసింబజార్‌లోని ఇంగ్లీష్ ఫ్యాక్టరీని సిరాజుద్దౌలా ఆక్రమించాడు. తర్వాత విలియం కోటను స్వాధీనం చేసుకున్నాడు. కంపెనీ సైన్యం సిరాజుద్దౌలా కు లొంగిపోయింది. మద్రాస్ కౌన్సిల్‌కు ఈ విషయం తెలిసి రాబర్ట్ క్లైవ్, అడ్మిరల్ వాట్సన్ ఆధ్వర్యంలో సైన్యాన్ని బెంగాల్‌కు పంపింది. ఈ ఘర్షణలో సిరజుద్దౌలా ఓడిపోయి 1757 ఫిబ్రవరిలో ఆంగ్లేయులతో ఆలీఘర్ సంధిచేసుకున్నాడు. దీనితో కంపెనీ కోటలను నిర్మించుకునే హక్కు పొందింది.

బ్రిటీషర్లు సిరాజుద్దౌలాను పదవి నుంచి తొలగించేందుకు సిరాజుద్దౌలా వ్యతిరేకులైన మాణిక్ చంద్, అమీన్ చంద్, జగత్ సేత్ లాంటి వారితో కలిసి వ్యూహాలు పన్ని మీర్ జాఫర్‌ను నవాబు చేయాలని నిర్ణయించుకున్నారు. అలా పథకం ప్రకారం సిద్ధం చేసుకుని, అలీఘర్ సంధి ఉల్లంఘన నెపంతో సిరాజుద్దౌలాపై కంపెనీ యుద్ధం ప్రకటించింది. 1757 జూన్ 23 న ప్లాసి వద్ద కంపెనీ సైన్యాన్ని సిరాజుద్దౌలా ఎదుర్కొన్నాడు. పథకం ప్రకారం సిరాజుద్దౌలాను ఓడించి చంపివేశారు. మీర్ జాఫర్‌ను బెంగాల్‌కు నవాబును చేశారు. దీనికి ప్రతిఫలంగా మీర్ జాఫర్ బెంగాల్‌లోని 24 పరగణాలను కంపెనీకి దానం చేశాడు.

ప్లాసి యుద్ధం ఫలితంగా బెంగాల్‌ని బ్రిటీష్ పాలనకు పునాది పడింది. బెంగాల్ సంపద నిరంతరం ఇంగ్లాండ్‌కు తరలిపోయింది. ఈ యుద్ధం కేవలం బెంగాల్‌లోనే కాకుండా యావత్ భారతదేశంలో బ్రిటీష్ ఆదిపత్యానికి బాటలు వేసింది.

1. బెంగాల్ లోని ప్లాసి యుద్ధం జరిగిన ప్రాంతమయిన ప్లాసి ప్రస్తుత నామం:
ఎ. పలాస బి. పలాషి సి. ప్లాస్కి డి. ప్లాసియాబాగ్

2. సిరాజుద్దౌలా ఆజ్ఞలను ధిక్కరిస్తూ ఈస్టిండియా కంపెనీ ఏ కోటకు ఆధునీకరణ చేపట్టింది?
ఎ. విలియమ్స్ కోట బి. బ్రైమ్ బాల్ టవర్ పోర్ట
సి. పంచరహ డి. కిచనర్ హౌస్

3. 1717లో కంపెనీ సుంకాలను తొలగిస్తూ ఏ మొఘల్ చక్రవర్తి ఫర్మానా జారీ చేశాడు?
ఎ. ఔరంగజేబు బి. ముర్షీద్‌కుత్‌ఖాత్
సి. ఫరూఖ్ షియర్ డి. ఆలీ వర్దీఖాన్

4. 1757లో సిరాజుద్దౌలా ఓడిపోయి ఆంగ్లేయులతో చేసుకున్న సంధి?
ఎ. పోర్ట్ విలియం సంధి బి. బెంగాల్ సంధి
సి. కొలకత్తా సంధి డి. ఆలీఘర్ సంధి

5. ఏ సంధి ఫలితంగా కంపెనీ కోటలను నిర్మించుకునే హక్కులను తిరిగి పొందింది?
ఎ. అలీఘర్ సంధి బి. బెంగాల్ సంధి
సి. పోర్ట్ సంధి డి. కొలకత్తా సంధి

6. బ్రిటీషర్లు సిరాజుద్దౌలాను తొలగించేందుకు ఎవరితో కలిపి వ్యూహాలు పన్నారు?
ఎ. ఫ్రెంచ్ వారితో బి. సిరాజుద్దౌలా వ్యతిరేకులతో
సి. సిరాజుద్దౌలా సైనికాధికారితో డి. బెంగాల్ వ్యాపారులతో

7. బ్రిటీషర్లు ఎవరిని బెంగాల్‌కు నవాబుగా నియమించాలని పథకం వేశారు?
ఎ. మాణిక్ చంద్ బి. అమీన్ చంద్
సి. మీర్ జాఫర్ డి. జగత్ సేత్

8. దేనిని కారణంగా చూపి కంపెనీ సిరాజుద్దౌలా పై యుద్ధం ప్రకటించింది?
ఎ. చీకటి గది ఉదంతం బి. అలీఘర్ సంధి ఉల్లంఘన
సి. విలియం కోట ఆక్రమణ డి. పైవేవీ కావు

9. ప్లాసి యుద్ధం ఎప్పుడు జరిగింది?
ఎ. 1752 జూన్ 23 బి. 1757 జూన్ 23
సి. 1757 జనవరి 23 డి. 1767 జూన్ 23

10. ప్లాసి యుద్ధంలో రాబర్ట్‌క్లైంక్ సైన్యం, సిరాజుద్దౌలా సైన్యం ఎంతెంత మంది పాల్గొన్నారు?
ఎ. 3,000 - 18,000 బి. 30,000 - 18,000
సి. 3,000 - 2,000 డి. 3,000 - 15,000

11. ప్లాసి యుద్ధం కంపెనీ కుట్ర వలన ఎంత సమయంలో ముగిసింది?
ఎ. కేవలం 60 నిమిషాలు బి. కేవలం 40 నిమిషాలు
సి. కేవలం 10 నిమిషాలు డి. కేవలం 30 నిమిషాలు

12. సిరాజుద్దౌలా మరణం తరువాత కంపెనీ బెంగాల్ నవాబుగా ఎవరిని ప్రకటించింది?
ఎ. మీర్ జాఫర్ బి. మానిక్ చంద్ సి. ఆమీన్ చంద్ డి. రాబర్ట్ క్లైవ్

13. మీర్ జాఫర్‌ను బెంగాల్ నవాబుగా చేసినందుకు కృతజ్ఞతగా ఎన్ని పరగణాలను కంపెనీకి దారాదత్తం చేశాడు?
ఎ. 28 బి. 24 సి. 25 డి. 26

14. భారత దేశంలో బ్రిటీష్ పాలనకు పునాది వేసిన మొదటి యుద్ధం?
ఎ. కర్ణాటక యుద్ధం బి. బెంగాల్ యుద్ధం
సి. ప్లాసి యుద్ధం డి. పై వేవీ కావు

15. చరిత్రలో ఒక గొప్ప ద్రోహంగా ఏ యుద్ధాన్ని పేర్కొంటారు?
ఎ. కర్ణాటక యుద్ధం బి. బాక్సర్ యుద్ధం
సి. ప్లాసి యుద్ధం డి. పైవేవీ కావు

16. ఏ రెండు యుద్ధాలు ఆంగ్లేయుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచాయి?
ఎ. ప్లాసి, బక్సార్ బి. ప్లాసి, కర్ణాటక యుద్ధం
సి. బక్సార్, ఆంగ్లో - మరాఠా యుద్ధం డి. పైవేవీ కావు

17. సిరాజుద్దౌలాను హత్య చేయించింది ఎవరు?
ఎ. మీర్ జాఫర్ బి. మీర్ జాఫర్ సోదరుడు
సి. మీర్ జాఫర్ కొడుకు (మిరాన్) డి. పై వేవీ కావు

18. ప్లాసి యుద్ధం ఫలితంగా 1985లో సిమ్మన్స్ క్లింగింగ్ స్మిత్, విలియమ్ సన్ చేసిన పరిశోధనల్లో ప్రపంచ స్థూల ఉత్పత్తిలో 1750లో 24.5 శాతంగా వున్న భారత్ వాటా ఎంతకు పడిపోయింది?
ఎ. 1880 నాటికి కేవలం 2.8 శాతం బి. 1880 నాటికి కేవలం 3 శాతం
సి. 1880 నాటికి కేవలం 3.8 శాతం డి. 1880 నాటికి కేవలం 2 శాతం


19. ప్లాసి యుద్ధ వీరుడు అని ఎవరిని పిలుస్తారు?
ఎ. సిరాజుద్దౌలా బి. మీర్ జాఫర్
సి. రాబర్ట్ క్లైవ్ డి. జగత్ సేత్

20. బ్రిటీష్ ఈస్టిండియా కంపెనీ బెంగాల్ నవాబు, అతడి ఫ్రెంచి మిత్రుల కూటమిపై 'నిర్ణయాత్మక విజయం' సాధించిన యుద్ధం :
ఎ. బక్సార్ యుద్ధం
బి. ప్లాసి యుద్ధం
సి. చిన్సూరా యుద్ధం
డి. పై వేవీ కావు

సమాధానాలు

1.బి	2.ఎ	3.సి	4.డి	5.ఎ
6.బి	7.సి	8.బి	9.బి	10.ఎ
11.బి	12.ఎ	13.బి	14.సి	15.సి
16.ఎ	17.సి	18.ఎ	19.సి	20.బి

కరెంట్ అఫైర్స్



ఆపరేషన్ (త్రినేత్ర) 2 : ఉగ్రవాదులను మట్టుబెట్టేందుకు జమ్మూకాశ్మీర్‌లోని సిందార, సూరన్ కోట్ తాలూకా మైదానాల్లో జులై 17న ఆపరేషన్ (త్రినేత్ర) 2 ను చేపట్టారు. జమ్మూకాశ్మీర్ సరిహద్దులోని పూంచ్ జిల్లాలో దాక్కున్న ఉగ్రవాదులను గుర్తించేందుకు సైన్యం, పోలీసులు సంయుక్తంగా త్రినేత్ర 2 పేరుతో గాలింపు చర్యలు చేపట్టారు. జులై 16, 17 తేదీల మధ్య రాత్రి పూంచ్ కృష్ణ ఘాటీ సెక్టార్‌లో నియంత్రణ రేఖ వెంబడి భద్రతా దళాలు జరిపిన ఎదురు కాల్పుల్లో నలుగురు ఉగ్రవాదులు హతమయ్యారు.

జకార్తాలో ద్వైపాక్షిక విన్యాసాలు : ఇండోనేషియా నావికా దళంతో కలిసి ద్వైపాక్షిక విన్యాసాలలో పాల్గొనేందుకు భారత నౌకాదళానికి చెందిన ఐఎన్ఎస్ సహ్యాద్రి, ఐఎన్ఎస్ కోల్‌కతా నౌకలు జకార్తాకు చేరుకున్నాయి. పరస్పర సహకారం, అవగాహనను బలోపేతం చేసే లక్ష్యంతో భారత్, ఇండోనేషియా నౌకాదళాలు వృత్తిపరమైన పరస్పర చర్యలు, ఉమ్మడి యోగా సెషన్స్, క్రీడా కార్యక్రమాలు, క్రాస్ డెక్ సందర్శనల విస్తృత కార్యక్రమాలలో పాల్గొంటాయి. దక్షిణ చైనా సముద్రంలో ఇటీవల సముద్ర శక్తి 2023 పేరుతో భారత్, ఇండోనేషియా నావికా దళాలు ద్వైపాక్షిక విన్యాసాలు నిర్వహిస్తున్నాయి.



ప్రపంచంలో అత్యంత శక్తివంతమైన పాస్‌పోర్ట్ 'సింగపూర్' : హెన్లీ పాస్‌పోర్ట్ ఇండెక్స్ ప్రకారం ప్రపంచంలో అత్యంత శక్తివంతమైన పాస్‌పోర్ట్ హోదా సింగపూర్ కలిగి వుంది. 227 ప్రపంచ ప్రయాణ గమ్య స్థానాలలో 192 గమ్య స్థానాలకు వీసా రహిత ప్రవేశాన్ని సింగపూర్ అందిస్తుంది.



ఇటలీ, జర్మనీ, స్పెయిన్ ఈ మూడు యూరోపియన్ దేశాలు 190 వీసా రహిత ప్రవేశంతో రెండవ స్థానంలో వున్నాయి. 189 గమ్య స్థానాలకు వీసా రహిత ప్రవేశాన్ని కల్పిస్తున్న జపాన్ మూడవ స్థానంలో వుంది. ఇక భారత్ 57 దేశాలకు వీసా రహిత ప్రవేశాన్ని కల్పిస్తూ 80 వ స్థానంలో వుంది.

ప్రపంచం మునిగిపోయే నివారణ దినోత్సవం జులై 25 : ఏటా సుమారు 2,36,000 మంది నీటిలో మునిగి ప్రాణాలు కోల్పోతున్నారని 5 నుంచి 14 ఏళ్ల లోపు పిల్లలు ఈ దుర్ఘటనకు ఎక్కువగా గురి అవుతున్నారని, మునిగిపోవడం, నోరు ముక్కు నీటితో నిండి ఊపిరి ఆడక పోవడం లాంటి ఇతర బాధితులకు సహాయం చేయడం... ఇలాంటి పరిస్థితులను నివారించుట కోసం 2021 ఏప్రిల్‌లో ఐక్యరాజ్య సమితి అసెంబ్లీ తీర్మానం A/RES/75/273 ద్వారా ప్రపంచ మునిగిపోయే నివారణ దినోత్సవాన్ని ఏర్పాటు చేశారు. ఇటువంటి సంఘటనలను నివారించడానికి ప్రజలకు అవగాహన కల్పించే లక్ష్యంతో ప్రతి సంవత్సరం జులై 25న ప్రపంచ మునిగిపోయే నివారణ దినోత్సవం జరుపుకుంటున్నారు.

తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ అలోక్ అరాధే : తెలంగాణ హైకోర్ట్ ప్రధాన న్యామూర్తి జస్టిస్ అలోక్ ఆరాధే జులై 23న నియమితులయ్యారు. హైదరాబాద్ రాజ్ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ అలోక్ చేత ప్రమాణ స్వీకారం చేయించారు. జస్టిస్ భుయాన్ స్థానంలో జస్టిస్ అలోక్ ఆరాధే నియమితులయ్యారు. ఈయన 2009 డిసెంబర్‌లో మధ్యప్రదేశ్ హైకోర్ట్ అదనపు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2011 ఫిబ్రవరిలో శాశ్వత న్యాయమూర్తిగా నియమితులయ్యారు.



ICC వరల్డ్‌కప్ 2023 బ్రాండ్ అంబాసిడర్ - షారుక్‌ఖాన్ : ఐసిసి వరల్డ్ కప్ 2023 కు బ్రాండ్ అంబాసిడర్‌గా బాలీవుడ్ నటుడు షారూక్ ఖాన్ నియమితులయ్యారు. బాలీవుడ్ సూపర్‌స్టార్ షారూక్ ఖాన్ తన ఐకానిక్ వాయిస్ ఓవర్‌తో వరల్డ్ కప్ 2003 క్యాంపెయిన్ 'ఇట్ టేక్ వన్ డే' ను ప్రారంభించారు. ICC వరల్డ్ కప్ 2023 షెడ్యూల్ ప్రకారం 2023 ICC పురుషుల క్రికెట్ ప్రపంచ కప్ 2023 అక్టోబర్ 5 నుండి నవంబర్ 19 వరకు భారత్‌లో జరగనుంది. ఇందులో మొత్తం 10 జట్లు పాల్గొంటాయి. 2023 అక్టోబర్ 5 నుండి భారత్‌లో ఈ ప్రపంచ కప్ జరుగుతుంది. అక్టోబర్ 8న ఆస్ట్రేలియాతో, అక్టోబర్ 15న అహ్మదాబాద్‌లో నరేంద్రమోడీ స్టేడియంలో రోహిత్ శర్మ సారథ్యంలో టీమిండియా పాకిస్తాన్‌తో తలపడనుంది.



అంతర్జాతీయ పులుల దినోత్సవం జులై 29 : సెయింట్ పీటర్ బర్గ్ టైగర్ సమ్మిట్ సందర్భంగా 2010 లో ప్రారంభమైనప్పటి నుండి ఏటా జులై 29న అంతర్జాతీయ పులుల దినోత్సవం జరుపుకుంటున్నారు. అడవి పులుల సంఖ్య గణనీయంగా క్షీణించడంపై అవగాహన పెంచడం ఈ రోజు ప్రధాన వుద్దేశ్యం. పులులు వాటి సహజ ఆవాసాలను పరిరక్షించడంపై దృష్టి సారించే సమగ్ర అంతర్జాతీయ ఫ్రేమ్‌వర్క్ రూపొందించడం దీని ప్రధాన లక్ష్యం.